THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY

OU_206118

UNIVERSAL
LIBRARY

ఆశ్చర్య రామాయణము.

బాలకాండ ప్రథమ భాగము.

(ఆంధ్ర తాత్పర్య సహితము.)

ఇయ్యది

శ్రీరామకథావిశేషములఁ దెలిసికొనఁగోరువార్కు

కత్యంతోపయుక్తమగునటుల

బెజవాడ పురనివాసులును, రామాయణ కేసరిత్యాది బిరుదాంకితులు నగు

బ్రహ్మశ్రీ లక్కావఝ్ఝుల వెంకట కృష్ణశాస్త్రిగారిచే

రచింపఁబడి

పండితులచేఁ బరిష్కరింపఁబడి

వేంకట్రామ అండ్ కో., వారిచే

ప్రకటింపబడెను.

౧-3-౮౫

కాపీరైటు రిజిష్టర్డు]

[వెల రు 2-4-6

ద్వితీయ ముద్రణము

౫౦౦ ప్రతులు.

ఏలూరు శ్రీ పాండురంగ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడెను.

1945

కృతిసమర్పణము.

శ్లో॥ శ్రీభద్రాచలరామచంద్ర! చరణద్వంద్వే త్వదీయే మయా
లక్ష్మార్యఘ్నుజ కృష్ణనామక భవద్దాసేన సంగుంభితం
భక్త్యా చాంకితరూపశోభిత మిదం త్వాశ్చర్య
రామాయణం ।
జీయాదారవిచంద్రతారక మలం మచ్ఛ్రేయసే భూయసే॥

బాలకాండము.

(ప్రథమ భాగము)

విషయసూచిక.

	పుటలు.
మాహాత్మ్యము.	1-19
ప్రథమసర్గము - రామచంద్రవంశావళి ప్రారంభము, సూర్యచరిత వర్ణనము.	20-33
ద్వితీయసర్గము - వైవస్వతమను పరిపాలనము, కకుత్స్థుడు మొదలు రణాశ్వునిపర్యంతము గల సూర్యవంశపు రాజుల పరిపాలనకాల నిర్ణయము.	34-59
తృతీయసర్గము - యువనాశ్వ మాంధాత సోదరుల విచిత్ర చరిత్ర వర్ణనము.	60-73
చతుర్థసర్గము - పురుకుత్సచక్రవర్తి మొదలుకొని యంబరీషుని పర్యంతము గల సూర్యవంశరాజుల చరిత్ర వర్ణనము.	74-105
పంచమసర్గము - సింధుద్వీపుని మొదలుకొని యజమహారాజువఱకు గల రాజుల చరిత్ర వర్ణనము.	106-135
షష్ఠసర్గము - దశరథచరిత్ర, కౌసల్యాపరిణయము, శాంతాజననతత్స్వయంవరముల వర్ణనము, సుమిత్రాస్వయంవరము, నారదసమాగము.	136-155

సప్తమసర్గము-కైకేయీవివాహవర్ణనము, దశరథ శంబరుల యుద్ధము, దశరథ సాధ్యుల యుద్ధము, పుత్రోత్పత్తివిషయమై దశరథుడు వసిష్ఠాదులను సంప్రదించుట. 156-184

అష్టమసర్గము-ఋష్యశృంగుని చరిత్రవర్ణనము. 185-211

నవమసర్గము-దశరథుని యశ్వమేధపుత్రకామేష్టుల వర్ణనము, రావణుని వధింప నవతరింపు మని బ్రహ్మాది దేవతలు విష్ణుమూర్తిని ప్రార్థించుట. 212-243

దశమసర్గము-పాయసవిభాగవిచారము, శ్రీరామావతారఘట్టము, రామనామనిర్వచనము, 244-277

ఏకాదశసర్గము - కౌసల్యా, సుమిత్రా, కైకేయిల పూర్వజన్మవృత్తాంతము, దశరథపూర్వజన్మ వృత్తాంతము. 278-283

ద్వాదశసర్గము - శ్రీరామదర్శనార్థము బ్రహ్మాది దేవతలువచ్చుట, కైలాసమునుండి శివుడు భిక్షురూపముతో వచ్చుట. 284-289

త్రయోదశసర్గము-రామలీలలు. 290-293

చతుర్దశసర్గము-రామలీలావర్ణనము, కాకభుశుండోపాఖ్యానము. 294-297

పంచదశసర్గము-రాముడు మొదలగు బాలురసంతసమునకై దేవగంధర్వుని గానము రామాదుల యుపనయనము, విద్యాపరిపూర్తి. 298-314

శ్రీరస్తు — శుభమస్తు

ఉపోద్ఘాతః

భోభో విద్వద్బృందారకాః స్వీక్రియతామియం విజ్ఞప్తిః రామాయణం రామాయణమితి శిరోభిరుహ్యతే కిలాఽఽబాల గోపాలం, రఘువంశప్రశంసాపతాకికా లోకపావనీ కావి తత్కథాసుధా స్పష్టమేవ విదుషాం - తత్ప్రతిపదంచోఽపి వ్యాస వాల్మీకివిశ్వామిత్రాదికవిసత్తమై ర్మహాత్మభి స్స్వస్వభక్తి పారవశ్యాద్బహుధా వర్ణితేతి. తత్రాపి స్వస్తి భిద పరస్పరం రామాయణానామితి కారణకం కృత్వా మూలస్యాస్య ప్రమాణతాం సంపాదయంతి స్మాధునికాః - తదపనోదమిచ్ఛుభిః శ్రీరామాయణతీర్థేత్యాదిబిరుదాంకితైః లక్కావఝ్ఝల వెంకట కృష్ణశాస్త్రిభిః పరిశీల్య చత్వారింశద్రామాయణాని పరిగృహ్య సారం పరిభావ్య పరభావం దిలీపచరిత శాంతాజననస్వయంవరాదిచిత్రకథాకలనేన స్వకృతే రాశ్చర్యరామాయణమితి నామ నిర్వాహ్య వేదోపబృంహణాయేదమితిహాసమితి వాల్మీకిప్రతిజ్ఞాపి వేచనాయ తత్రతత్ర పదగతధర్మప్రవృత్తింసూత్రాదిభిః ప్రమాణయన్ వ్యాఖ్యాయ, గీర్వాణభాషానభిజ్ఞానా ముపకారాయ ప్రతిశ్లోక మాంధ్రవచనరచనయాఽనకృహ్య పరిష్కృతం పరితోఽధునా పరముపకురుతఇదం పుస్తకం పండితపామరాణాం, అపిచ భవిష్యపురాణానుసారేణ ద్వాపష్టేః రామపూర్వాణాం రాజ్ఞాం పరిపాలనకాలవిశేష శ్చ నిరధారి - తత్తత్కథాఽన్యోన్యః

శ్రీరస్తు — శుభమస్తు.

ఉపోద్ఘాతము.

ఓ పండితశ్రేష్ఠులారా! ఈ విన్నపమును స్వీకరింపుడు. రఘువంశ ప్రశంసకంబగుకావ్యమగు, లోకపావనమునగు రామకథామృతమును, రామాయణము రామాయణమని యాబాలగోపాలము తమ శిరములచే వహించుచుండెననియు, నాకథాప్రపంచమున, వ్యాసవాల్మీకి విశ్వామిత్రాది కవిసత్తములగు మహాత్ములు తమతమ భక్తిపారవశ్యముచే ననేక విధములుగ వర్ణించిరి యనియుఁ బండితులకుఁ దెలిసినవిషయమే యైయున్నది. ఆరామాయణములకును బరస్పరభేదమున్నదియని యాధునికులు మూలములనుగూడ నప్రామాణ్యమునుఁ గల్పించుచుండిరి. వాని నన్నిటినిఁ బోగొట్టదలచి రామాయణత్రిశత్యాది బిరుదాంకితులగు అక్కూపర్తుల వేంకటకృష్ణశాస్త్రిగారు నలుబదిరామాయణములనుఁ బరిశీలించి వానిలోని సారమును గ్రహించి పరభావమునుఁ బరిభవించి దిలీపచరితము, శాంతాజననము, శాంతాస్వయంవరము, మొదలగుచిత్రకథాసంకలనముచేఁ దనగ్రంథమున నాశ్చర్యరామాయణమను నామమును నిర్వహించి, రామాయణము వేదోపబృంహకమనెడి వాల్మీకి ప్రతిజ్ఞను వివరించుటకు నచ్చటచ్చట పదములయందలి సత్ప్రవృత్తికి సూత్రాదులనుఁ బ్రమాణమునగాఁజూపుచు వ్యాఖ్యానమునుఁ జేయుచు, సంస్కృతభాషను గుర్తెఱుంగనివారల యుపకారమునకై ప్రతిశ్లోకమున నాంధ్రతాత్పర్యమును వ్రాయుచు నారిచేఁ బరిష్కృతమైన యీపుస్తకము పండితపామరులకు మిక్కిలి యుపయోగకరమై యున్నది. మఱియు రామచంద్రమూర్తికిఁ బూర్వులగు నలువదియిద్దరు రాజుల పరిపాలనకాల నిర్ణయమును భవిష్యపురాణానుసారముచే నిర్ధారణము చేసిరి. ఆయాకథలకుఁ బరస్పరసంబంధము పూర్వజన్మవృత్తాంతముల వర్ణనము, మనస్సును మిక్కిలి యాశ్చర్యరసములో మునుగునట్లు చేయుచున్నందున నీగ్రంథమున కాశ్చర్య రామాయణమని నామకరణమునుఁ జేయుట యుక్తమని తలచెదను.

సంబంధః పూర్వాజన్మాదివర్ణనంచాఽతీవ మన ఆశ్చర్యనిమగ్నంతనోతీతి యుక్తమస్యాశ్చర్యరామాయణత్వ మితిమన్యే - తత్తద్ఘట్టేషు తత్తత్కృతిపరిశీలితశ్లోకైక స్సంధాన పరియోజనై స్స్వకీయైశ్చాఽన్యైస్సంగ్రథితోఽయం గ్రంథః. సంపత్త్యైవ ఏతానుపూర్వ్యా చిరకాలాభిలషితం రామాయణకథాసందేహకంటకశోధనం కుర్వంత్వార్యా ఇతి ప్రార్థయామహే - తత్ర గ్రంథకర్తా శ్రీ శాస్త్రివర్యాః కృష్ణామండలాంతర్గత పామర్రుగ్రామవాస్తవ్యాశ్చిరకాలాధ్యుషిత విజయవాటికా హైందవాంగ్లకలాశాలాపరిధాన సంస్కృతోపాధ్యాయపదవీకా స్తర్కవేదాన్తజ్యోతిరాదిశాస్త్రనిష్ణాత్యా పారదృశ్వాన స్సత్కవిత్వాద్వింశత్సు వయో విభాజితా స్తత్రతత్ర పరిశీలితస్య రామాయణానువచనేన సంపాదితానేక బిరుదా రారాజంతే సర్వవిధయా సమృద్ధ్యా- ఇత్యః పరివిశేషాః గ్రంథరాజప్రవాఽవగహయితేతి విరమ్యతాదృశ మహాకృతి సంతానం రచయాయత్రిమతోఽభ్యర్థయన్ తేషాం దీర్ఘాయురారోగ్యాది ప్రదానాయ భగవంతం ముహూకాంతం రమాకాంతంచ ధ్యాయన్ బహుపరియాసా సాదితస్యైతస్య గ్రంథస్య ముద్రణాది ద్రవ్యసాధ్యప్రయోజనేషు సర్వేఽపి సహాయా భవంత్వితి ప్రార్థయన్నితో విరత ఏవాహం- అనసూయా గ్రహాగ్రస్తహృదయేభ్య స్సర్వేభ్యోఽపిరోచతఏవాఽయం శ్లోకః- రోచతఏవాఽయం శ్లోకః

25—8—35, బెజవాడ. ఆల్ మకాం.	ఇత్థం, పండితవిధేయః తాడేపల్లి రాఘవనారాయణశాస్త్రి. శతావధానీ, చందవోలు.

ఆయాఘట్టములయందు ఆయా మహర్షి ప్రణీతములగు శ్లోకములను పునస్స్మరణశ్లోకసంధానముకొఱకు మధ్యమధ్యయందు స్వయంకృతశ్లోకములను మఱియు నితరములగు శ్లోకములనుఁగూర్చి యీగ్రంథము కూర్పఁబడినది. ఈగ్రంథము నానుపూర్విగాఁ బఠించినఁ జిరకాలమునుండి యభిలషింపఁబడు రామాయణకథాసందేహంబులకు శోధకము నార్యులు చేయుదురుగాక యని ప్రార్థించుచున్నాఁడను.

పూజ్యులగు శాస్త్రులవారు కృష్ణామండలములోని పామఱ్ఱు గ్రామనివాసులును, చిరకాలమునుండి బెజవాడ పురమునందలి హిందూ హైస్కూల్ లో ప్రధాన సంస్కృతోపాధ్యాయ పదవి నలంకరించిన వారును తర్క-వేదాంత వ్యాకరణాది శాస్త్రతత్త్వములను బాగుగఁ జూచిన వారలును. పలువురు విద్యార్థులకు విద్యాదానము చేసినవారును దమచే రచింపఁబడిన నాటకములను బ్రదర్శింపఁజేసి బిరుదములను సంపాదించినవారును సర్వసమ్మతముగ నొప్పుచుండిరి. ఇంతకంటె విశేషము నీగ్రంథము తెలియఁజేయుచున్నది యిటువంటి పుస్తకములను రచించుటకు శ్రీ శాస్త్రులవారిని బ్రోత్సహించుచు వారికి దీర్ఘాయురారోగ్యాదుల నిచ్చుటకు భగవంతుఁడైన యీ రామచంద్రుని రఘూత్తముని ధ్యానించుచు, బహుప్రయాసముచే సంపాదింపఁబడిన యీగ్రంథ మొక్క ముద్రణము మొదలగు ద్రవ్యసాహాయ్యములను భాగ్యము నందును సహాయులగుదురుగాక యని ప్రార్థనము వినతితో నేను విన్నవించుచుంటిని.

ఆయురారోగ్యైశ్వర్యములు కలవారలగుదురు నీగ్రంథము సూచించుచున్నాను. ఈగ్రంథము రుచించునను.

25—8—36,
బెజవాడ
ఆత్ మకాం.

ఇట్లు పండితవిధేయుడు,
తాడేపల్లి రాఘవనారాయణశాస్త్రి,
శతావధాని, పెండపోలు,

ఆంధ్రదేశీయవిద్వత్పరిషదభిప్రాయః—

శ్రీమద్భిః రామాయణకేసరీత్యాది బిరుదాంకితైర్విజయవాటికాహిందూన్నతాంగ్ల కళాశాలాసంస్కృత ప్రధానోపాధ్యాయై ర్లక్కావఝుల వేంకటకృష్ణశాస్త్రిభి సంగ్రథిత శ్రీమదాశ్చర్య రామాయణవిషయే విజయవాటికాసమాగతైరఖిలాంధ్రరాష్ట్ర సనాతనధర్మద్వితీయవార్షికసభాంతర్భూత విద్వత్పరిషదధ్యక్షైః కార్యదర్శిభిరితరైః పండితవర్యైశ్చ ప్రకటితోఽయ మాశయః

శ్రీమద్భిశ్శాస్త్రివర్యైర్మహతా ప్రయత్నేన చత్వారింశద్రామాయణేభ్యః పురాణాదిభ్యశ్చాఽపూర్వాన్ కథావిశేషాన్ సంగృహ్య పండితానాం పామరాణాం చ సుబోధకయా శైల్యా, ఆశ్చర్యరామాయణంనామ గ్రంథవిశేష స్సంగ్రథితః-గ్రంథోఽయంసర్వేషామాస్తికానా మాదరణీయ ఇతి మన్యామహే" తత్రత్యాన్ కథావిశేషా నపూర్వాన్ దృష్ట్వా ప్రముదితావయం సర్వేదేదమాశ్చర్య రామాయణం సార్థకసమాఖ్య మితిమన్యామహే - శాస్త్రిణాం ముద్రణోద్యమ శ్చాఽచిరకాల ఏవసఫలో భవిష్యతీత్యాశాస్మహే.

హరినాగభూషణః, విద్వత్పరిషధ్యక్షః

"తర్కవేదాంత విశారద"

ముదిగొండ వేంకటరామశాస్త్రీ.

అఖిలాంధ్రదేశీయపండితపరిషత్ కార్యదర్శిః.

"సిద్ధాంత వ్యాకరణశిరోమణి"

లంక నరసింహశాస్త్రి.

వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి,

పిఠాపుర వర్ణాశ్రమధర్మోద్ధారక సభాధ్యక్షః

చెరువు బాపన్నశాస్త్రి,

సాహిత్యవిద్యాప్రవీణః ఉభయభాషాప్రవీణశ్చ.

లంక లక్ష్మీనారాయణశాస్త్రి

సంస్కృతగ్రంథ పౌరాణిక

వెల్లపల్లి వెంకటశాస్త్రి, వేదాంతశాస్త్రాధ్యేతా.

శిష్ట్లా లక్ష్మీకాంతశాస్త్రి,

ఉభయభాషాప్రవీణః, అష్టావధానీ.

అవ్వారి రామమూర్తిశాస్త్రి,

శంకరవిద్యా సంస్కృతపాఠశాలా ప్రధానపండితః. ది 20—6—1936.

ఓం

శ్రీ ధర్మో జయతుతమామ్.

సమ్మాన పత్రికా.

అద్వైతమతస్థాపక నందిరాజు పూర్ణచంద్రశాస్త్రి, కార్యదర్శి.
వర్ణాశ్రమధర్మోద్ధారకసభా, రేపల్లె. తా 23-2-34.

శ్రీమద్రేపల్లెపురీస్థవర్ణాశ్రమధర్మోద్ధారక సభాకార్యదర్శిభి రితరైః పండితవర్యై ర్లౌకికై శ్చ సాదరం దత్తేయం సమ్మానపత్రికా – శ్రీమచ్ఛ్రీముఖవత్సరే మాఘశుక్లసప్తమీదివసే స్వయం కృత శ్రీమదాధ్యాత్మరామాయణగ్రంథప్రచారార్థం సమాగతాః ఆంధ్రదేశ్యాః కృష్ణామండలాన్తర్గతవిజయపురీవాస్తవ్యాః, రామాయణతీర్థ బ్రహ్మశ్రీతిలకాపర్తుల వేంకటకృష్ణశాస్త్రివర్యాః అస్మదీయాభ్యర్థనావశేన రామకథావిషయే మాస మేకం ప్రాయం నృత్యంచత్వారింశద్రామాయణపారంభూత నామశ్చత్వారామాణాం, రామాయణస్థతత్త్వాని పూర్వపక్షసన్మన్వితాని, సక్రమత్యపూర్వపక్షసిద్ధాన్తోపన్యాసైస్సహ సమ్యక్ వ్యాఖ్యాయ శ్రోతౄన్, ఆనందనిర్భరాంశ్చక్రుః-అస్యాశ్చసభాయాః బహవః వైదిక సనాతనధర్మశ్రద్ధాళవః లౌకికాః పండితవరిష్ఠాశ్చసమాయాతాః-బ్రహ్మశ్రీశాస్త్రివర్యాణాం ప్రవచనశైలీ న కేవలం పండితవరాన్ అపితు, లౌకికానపిసర్వానానందనిర్భరాంశ్చకార-శాస్త్రాణాంవిషయవివేచనపాటవం, ఉపపాదనమహిమా, రామకథాసంగ్రహణే అతీవ కౌశలం, సర్వమేతదతీవరమణీయం, హృదయంగమం, శ్లాఘాస్పదంచ, రామకథాప్రవచనే ఏతావత్

జ్ఞానం, ప్రత్యవిశేషవచనానాం ముఖస్థీకరణంచ, అత్రస్థ సభ్యానాం విస్మయాపాదకమజని- తేషాంచ తత్పూర్వం రామాయణతీర్థ బిరుద మనుమోద్య రామాయణకేసరీతి బిరుదాన్తరేణ బ్రహ్మశ్రీ శాస్త్రివర్యాః భూషయితు మక లమ్యతత్ప్రదం సాదరం దశామఇతశమ్—

1. అద్వైతమతస్థాపకః ందిరాజపూర్ణచంద్రశాస్త్రి- కావ్యదర్శి
2. చిట్టి సూర్యనారాయణమూర్తి, కావ్యదర్శి.
3. గొల్లపూడి హనుమంతరాయశర్మ, ఉపాధ్యాయః
4. చిట్టి వీరరాఘవయ్య
5. చిట్టి వెంకటకృష్ణయ్య

} సంఘసభ్యాః—

పామర్రు సనాతన వర్ణాశ్రమ ధర్మసంఘము

పండిత సన్మానము

విజయవాటికా హైందవాంగ్ల కళాశాలా సంస్కృత ప్రధాన పండితులగు బ్రహ్మశ్రీ లక్కావఝుల వేంకటకృష్ణ శాస్త్రిగారికి

5-9-32 తేదీనుంచి నేటి శ్రీరామ పట్టాభిషేక సమయ పర్యంతము శ్రీ వేణుగోపాలస్వామి యాలయమున సకలరామాయణ సారమైన యాశ్చర్య రామాయణమును సర్వజన మనోరంజకముగ ననేక నూతన విశేషాంశములతో పూర్వపక్ష సిద్ధాంతములతో తమరు మాకు వివరించిన పౌరాణికోపన్యాసములకు మాకుగల భక్తిసూచకముగ తమకు "రామాయణతీర్థ" అను బిరుదమును భక్తిపూర్వకముగ సమర్పించుచున్నాము.

స్వీకరింప ప్రార్థితులు.

ఇట్లు సనాతనసంఘ పక్షమున

1 ఘడియారం వేంకటాచలం (సభాపతిః)

2 తమ్మా వేంకటాద్రిరెడ్డి (పూర్వపురపాలకాధ్యక్షః)

3 వేమూరి సీతారామశాస్త్రి

పామర్రు 27—10—32

శ్రీమత్పరదేవతాయై నమః.

ప్రశంసాపద్యములు.

మ॥ పదియేఁడుల్ పలుశాస్త్రముల్ చదివి, సంపాదింపఁగా రానిపు
ణ్యదచిత్రాతివిచిత్ర రామకథనన్నా! రెండుమాసమ్ములన్
మృదుగంభీరవచోవిశేషముల నెమ్మిన్ వ్రాల్చి గ్రామస్థులన్
ముద మొందించితి వెట్లు తీర్తుఁగొ? ఋణమ్మున్ గృష్ణవిద్వన్మణీ॥

మ॥ అనుగుం బుత్రిక యిర్వదేండ్లపయి ప్రాయంబందు గ్రూరంపు
దైవనియోగమ్మున జేసి కాలగతికిం బాలైన నాదుఃఖమున్
మనమందుంచక కృష్ణపండితుఁడు సన్మాన్యుండు, రామాయణం
బును విన్పించె గలంపఁజాలునె సుఖమ్మున్ దుఃఖమున్ విజ్ఞులన్॥

చం॥ అనుపన మేఁగుదెంచి సనాస్మకుతూహలముండెఁగాని జీ
వనమున నేఁ మాట నటు పాల్పడదయ్యెను; గాక శ్రేష్ఠమున్
వెతఁగొనియుండు విఘ్నము పెద్దలు వాక్రుచ్చుచుండ్రు గాదెనె
మ్మనమున దేమియుం దలఁపకె మాయభివాదమిదే గ్రహింపుమా॥

మ॥ ప్రజకెల్లన్ శుభమబ్బుగాక, నెల మువ్వానల్ పడుంగాక ని
త్యజయంబబ్బుత సత్యాగ్రహులకున్ దారిద్ర్యముల్ క్షోభముల్
రుజలున్ బాయును గాక, లోకమునఁ గూడంగాక యన్యోన్యవా
ర్ధజ, ముద్యద్భుత మైకమత్యము మహాత్మా రామచంద్రప్రభూ॥

ఇట్లు

విద్వద్విధేయుఁడు

వేమూరి సీతారామశాస్త్రి 27-10-32.

పామర్రు బోర్డుహైస్కూలు ప్రథానాంధ్రోపాధ్యాయుఁడు.

శ్రీ ర స్తు.
శు భ మ స్తు.

వి జ్ఞ ప్తిః.

భోభోః విపశ్చిద స్తత్రభవద్భిర్భవద్భి ర్విదితమేవైతత్. యత్పరాధీనే౽పి భారతే వర్షే, సనాతనధర్మవిచ్ఛేదాయ విరుద్ధాచరణై ర్బహుభి ర్బహుధా కృతే౽పి క్రియమాణే౽పి కరిష్యమాణే౽పి యత్నే, వాల్మీకివ్యాసాదిమహర్షి కృపాసముల్లస ద్ధర్మావబోధక రామాయణాదీతిహాసప్రచారప్రవచనేన పర్యాప్తం వర్షే౽స్మిన్ కథమపి కదా౽పి నహి ధర్మలోప స్సంజాతేతి" చిరా ద్భారతవర్ష వాసినో ధర్మైకశరణో భారతవర్ష ఇతిచ" మనువచనా" ధర్మోరక్షతి రక్షిత ఇతి మహావాక్యం తు నహి కదా౽పి మిథ్యా౽భూత్, నభవతి, నభవితా చేతి, దృఢంవక్తవ్యం - తతఏవ తే౽పి భారతీయా మహాజనా స్సర్వేత్ర సాంప్రతికా౽పరవిద్యాః గిరికందర విపినాంతరాళైకాంతస్థలే ష్వవస్థాయ తత్రత్యా పరవిద్యా సాధనేనా౽నపాయధర్మ సాధకా ఏవా౽భవన్, యతః" అథపరా యయా తదక్షర మధిగమ్యతే" యేనా౽హం నా౽మృతా స్యాం కిమహం తేన కుర్యా మితిశ్రుతి, శ్రమా దక్షరప్రాపకవిద్యాయా ఏవ పరత్వం, మనక్షరప్రాప్తిహేతూనామనర్థతాం చ బ్రూతః'

ఏవంచ బహువిధేషు సత్స్వప్యక్షరప్రాప్తి సాధనేషు కలిమలవిజృంభితే కలికాలే చిరాయురభావేన తపోయోగ

శ్రీరస్తు.
శుభమస్తు.
శ్రీరామకృష్ణార్పణమస్తు.

విజ్ఞప్తి

ఓవిబుధులారా! భారతవర్షము పరాధీనమై యుండినను, సనాతనధర్మవిచ్ఛేదనమునకై విరుద్ధధర్మాచరణముగల యనేకు లనేకపథములఁగాఁ బ్రయత్నములనఁ జేసినను జేయుచున్నను జేయనున్నను నాస్తికేతర మహాత్ముల కృపారసముచే విలసిల్లుచున్న ధర్మబోధకములగు రామాయణము మొదలగు నితిహాసముల ప్రచారమున్నంతపర్యంతము, భారతవర్షమున ధర్మలోపమెన్నఁడును రాఁగానేరదనియుఁ జిరకాలమునుండి భారతవర్షమును ధర్మము, ధర్మమును భారతవర్షము రక్షించుచున్నదనియుఁ బూజ్యులగు మీకుఁ దెలిసినవిషయమే. ధర్మము మనలచే రక్షింపబడినచో ధర్మము మనలను రక్షించుచుండునను మహావాక్యము పూర్వమెన్నఁడు నసత్యము కాలేదనియు, నిప్పుడు నగుటలేదనియు ముందునుగాదనియు నేను దృఢముగఁ జెప్పఁగలను.

ఏవిద్యవలన బ్రహ్మప్రాప్తి కలుగునో యదియే పరవిద్యయని శ్రుతివాక్యముచే. బ్రహ్మప్రాపకమగు విద్యనుఁ బరత్వమున, ఏధనముచే నేను ముక్తినిఁ జెందనో యాధనముచే నేమిప్రయోజనము. అను శ్రుతివాక్యముచే బ్రహ్మప్రాప్తికి సాధనముకాని పదార్థములకు నిరర్థకత్వము చెప్పఁబడినదిగనుక నీ మొదటనుంచియు. ధర్మనిష్ఠులగు మహాత్ములు దృష్టఫలములను నపేక్షింపక విద్యకొఱకు సద్గతిగుహలు, జనశూన్యప్రదేశములు మొదలగు నేకాంతస్థలములయం దనన్యమనస్కులై పరవిద్యను సాధించుటచే ధర్మసాధనులైరి. ఇట్టివిధములగు పరమపురుషార్థసాధనము లుండినను పాపభూయిష్ఠమగు నీకలికాలమున చిరాయుష్కులచే ననుష్ఠింపఁదగిన తపోధ్యానయోగకర్మానుష్ఠానము అల్పాయుష్కులకాచరింప నశక్యమని తలఁచి కృపారసముకలవాడును, లోకహితార్థియు నగు శంకర

కర్మప్రతాద్యనుష్ఠాన మచిరాయుషా మాచరితు మశక్య మితి కృపాలునా లోకహితకామేన శంకరభగవత్పాదపూజ్యేనాఽపి "రామస్మరణా దన్యోపాయం నహి పశ్యామో భవతరణే" ఇత్యభిహితం - తదాచరణరూపేణ ప్రవర్తయితు కామానా మివ, ధర్మవిప్లవసమయేఽప్యస్మి న్నహర్నిశం రామో రామో రామ ఇతి రామభజనరూప మన్యాన్యా పంచమానాం జనానాం కలకలం శ్రూయమాణ మేవ నివేదయతి రామకథామహిమాన మభిరుచించ జనానా ముత్, సర్వవ్యాపకస్య శ్రీరామచరితాత్మకస్యైకైకాక్షర స్యాప్రశ్రవణ కృతామపి సకలమునిశేఖరశంకరస్య రామాయ ణస్యాఽబాలగోపాలవిదితస్య మహిమానువర్ణనే సహస్ర వదనేన వినా నకోఽపి క్షమ ఇత్యుక్తి రతిశయోక్తిర్న భవ తీతి మన్యే.

కిం బహునా, రామాయణ మితి స్వనామైవ స్వమా హాత్మ్యం ప్రకటయతీత్యత్రాపి నకశ్చి దప్యతిశయః॥ (కుశలతి చేమ వ్యతే) రామ మయతి ప్రాప్నోతి రామాయణం, యస్మాత్ రామః అయ్యతే ప్రాప్యతే ఽ నేనేతి రామాయణం, "అథ వా" రామ మయతి జ్ఞాపయతీతి రామాయణం ఇతి వా. రామకథా మయతి జ్ఞాపయతీతి వా రామాయణ మితి, యస్మా ద్రామస్యాయనం స్థానమితి రామాయణమితి, వ్యుత్పత్త్యా తస్య స్వనామ సార్థకేనైవ రామచంద్రస్య మాపపరమపు రుషార్థ ప్రతిపాదకత్వేనైవ రామాయణస్య సర్వోత్కృష్టతా సకలశాస్త్రాంతరేమ్యతా నిశ్శేషపురుషార్థప్ర దాయకతా చ - తాదృశం రామాయణం" మహర్షిణా ప్రవృత్తయో

భగవత్పాదపూజ్యుని చే, సంసారసముద్రమును దాటుటకు రామనామ స్మరణముకంటె వేఱు సాధనము లేదని చెప్పబడిన వాక్యమును సదాచారరూపముగఁ బ్రవర్తింపఁజేయుఁగోరికచే ననుబంధములకరకుగ జనులచే నీ ధర్మవిప్లవ సమయమందును రాత్రింబవళ్ళయందుఁ జేయబడుచున్న రామ, రామ, రామ, అను రామభజనరూపకమగు కలకలధ్వనియే రామకథామహిమను జనులకు గల రామకథాభిరుచిని దెలియఁజేయుచున్నది. కాన సర్వవ్యాపకమును, సాంకేతికయక్షరమాత్రమును, శ్రవణముఁజేసినవారలకును సకల దురితక్షయమునుఁ జేయునదియును, నాబాలగోపాలవిదితము నగు రామచరితరూపకమగు రామాయణముయొక్క మహిమను వర్ణించుటకు సహస్రముఖములుగల యాదిశేషునకంటె నితరుఁడెవ్వఁడు సమర్థుఁడు కాఁడని చెప్పుట యతిశయోక్తి కానేరదని తలచెదను.

రామాయణము రామచరిత్రమహాత్మ్యమును బ్రకటించుచున్నదని చెప్పుట యతిశయము కాదు. (ఏలనన) రామాయణమనగా రాముని పొందించునది గాన రామాయణమని యర్థము లేక, రామాయణమన రాముని దెలియఁజేయునది గాన రామాయణమని యర్థము. లేక, రామ, అనుశబ్దమునకు రామకథయని యర్థముగుచు, లాక్షణికముగాఁజెప్పఁబడు రామకథను దెలియఁజేయునది గాన రామాయణమని యర్థము. లేక రామునకు స్థానము కాన రామాయణమని యర్థము. కాన రామాయణము స్వనామనిర్వచనము చేతనే రామచంద్రప్రాప్తిరూప పరమపురుషార్థమును దెలియఁ జేయుచుండుటవలన రామాయణము సర్వోత్కృష్టమును సకలశిష్టాచరణీయమును నగుటయు మోక్షసాధనమనియు స్పష్టమయ్యెను.

మహాత్ముల ప్రవృత్తులు లోకహితార్థమే యని లోకమునకుఁ దెలియఁజేయు

లోకహితాయైవ భవంతీతి లోకే బోధయితుకామేనేవ శ్రీరామచరితమూలాచ్ఛిష్టాచారం లోకేఽనువర్తయితుమనసేవ పరమకృపాళునా శ్రీవాల్మీకినా మహర్షిణా ధర్మతాత్పర్యేణ కావ్యరూపేణ ప్రతిపాదితమితి విదితమేవ - నను రామాయణే ధర్మతాత్పర్యప్రతిపాదన మనుపపన్నం సర్వత్ర రామాయణే రామచరితస్యైవ వర్ణితతయా ధర్మతాత్పర్య ప్రమాణాభావా దితి చేన్న.

"రామో విగ్రహవాన్ ధర్మః" ఇతి, రామస్య ధర్మస్వరూపత్వప్రతిపాదకధర్మద్వేషిమారీచవచనేన,, యస్మిన్నచలతే ధర్మో యోధర్మం నాతివర్తతే. ఇతి యుద్ధకాండే శుకవాక్యేన, (చాతుర్వర్ణ్యం చ లోకేఽస్మిన్ స్వే స్వే ధర్మే నియోక్ష్యతీతి నారదవాక్యేన.,) అయోధ్యాకాండే,, విద్ధి మాం ఋషిభిస్తుల్యం కేవలం ధర్మమాస్థితం,, ఇతి, రామవాక్యేన, ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథిర్యది పౌరుషేచాఽప్రతిద్వంద్వః శరైనం జహి రావణిం॥ ఇతి ధర్మస్వరూపత్వప్రతిపాదకశపథరూప లక్ష్మణవాక్యేన

యుద్ధకాండే,, లోకానాం త్వం పరో ధర్మః, ఇతి బ్రహ్మవచనేన,, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే, ఇతి సర్వేషాం విష్ణ్వవతారాణాం ధర్మప్రతిష్ఠాపకత్వప్రతిపాదకగీతాస్థభగవద్వచనేన చ,, ధర్మజ్ఞత్వ ధర్మానుష్ఠాతృత్వధర్మస్వరూపత్వ విశిష్టస్యైవ రామస్య చరితం వర్ణితమిత్యవగమ్యతే-తస్మాత్ ధర్మే తాత్పర్య ముపపన్నం-అతఏవ శిష్టాచార్యైరుక్తం, రామవ ద్వర్తితవ్యం నధర్మః రావణవ ద్వర్తితవ్యంపాఽధర్మఇతి-కించ" వేదః ప్రాచేతసాదాసీత్సా

వలయుననియో శ్రీరామచరితమూలమున సదాచారము లోకమునందవర్తింపజేయువలయుననియో కోరికగలవాడై కృపతో వాల్మీకిమహర్షి, రామాయణమును ధర్మతాత్పర్యముతో కావ్యరూపముగ రచించెనను విషయమందఱకు దెలిసినవిషయమే. (ఇందుపై) రామాయణమునందు ధర్మతాత్పర్యము యుక్తము కాదనియు, రామాయణమునందంతటను రామచరితము వర్ణింపబడినది యగుటచే ధర్మతాత్పర్యమునందుఁ బ్రమాణము లేదనియుఁ గొందఱు ఆశంకించెదరు. అందునకు సమాధానము చెప్పఁబడుచున్నది, అరణ్యకాండమున, ఆకారమును ధరించిన ధర్మము రాముడు, అని రాముడు ధర్మస్వరూపుడని చెప్పిన ధర్మద్వేషియగు మారీచుని వచనమువలనను; సుందరకాండమున, ఎవనియందు ధర్మము చలింపదో యెవడు ధర్మము నతిక్రమింపడో యా రామునితో విరోధము తగదని రావణునితోఁ జెప్పిన శుకుని వాక్యమువలనను; అయోధ్యాకాండమున, నేను ఋషితుల్యుడననియుఁ గేవలము ధర్మము నాశ్రయించినవాడననియుఁ జెప్పిన రామవచనమువలనను; యుద్ధకాండమున, రాముడు ధర్మాత్ముడును సత్యసంధుడునైనపక్షమున, ఓ బాణమా! మేఘనాదుని సంహరింపుము, అని రాముడు ధర్మస్వరూపుడని తెలియజేసిన శపథరూపమగు లక్ష్మణుని వచనమువలనను, యుద్ధకాండమున, నీవు పరమధర్మమూర్తివి. అని చెప్పిన బ్రహ్మవచనము వలనను, ధర్మసంస్థాపనమునకై ప్రతియుగమున నేనవతరించెదను, అను ధర్మసంస్థాపకత్వమునుఁ దెలియఁజేయు భగవద్గీతా వచనమువలనను; ధర్మజ్ఞుడును, ధర్మస్వరూపుడును, ధర్మశాస్తయు నగు రామునిచరితమే వాల్మీకిచే వర్ణింపబడినదని తోచబడుచున్నది-ఆహేతువు వలన రామాయణమున ధర్మమునందు తాత్పర్యము యుక్తమే, కావుననే రామునివలెఁ బ్రవర్తించుట ధర్మమనియు, రావణునివలెఁ బ్రవర్తించుట యధర్మమనియు, ధర్మాధర్మస్వరూపమును బోధించు భట్టాచార్యుడు చెప్పియుండెను. వేదము రామాయణరూపముగా నయ్యెననియెడి మహర్షి వచనము వలనను, రామాయణము వేదరూపమనికూడఁ దెలియుచున్నది. "వేదము

క్షాద్రామాయణాత్మనా,, ఇత్యనేన రామాయణస్య వేదరూపత్వ ముపగమ్యతే-వేదోధర్మమూల మితి, గౌతమవచన పర్యాలోచనయా వేదస్య ధర్మమూలత్వా ద్వేదస్యాఽపి ధర్మమూలత్వ మవ్యాహతం” తాదృశధర్మ శ్చ దేశకాలాధి కార్యావస్థాభేదేన వర్ణాశ్రమాదిభేదేన చ బహుధా స్మృతిషు నిబద్ధః॥ వేద స్మృతి స్సదాచారః స్వస్యచప్రియ మాత్మనః। ఏత చ్చతుర్విధం ప్రాహు స్సాక్షా ద్ధర్మస్య లక్షణం” మితి మనువచనేన సదాచారస్యాఽపి ధర్మతా ప్రతిపాదితా-తథాచ శ్రుతిః “అలూక్షాధర్మకామా స్స్యుః యథా తే తత్ర వర్తేరన్ తథా తత్రవర్తేథాః” ఇతి॥ యంత్వార్యాః క్రియమాణం ప్రశంసంతి సధర్మః యంగర్హంతే సోఽధర్మ ఇతి-సతు సదాచారః శ్రుతిస్మృతీతిహాసపురాణాదిష్వేకైకశో విశకలితతయా తేనతేన ఽచరణేన తేనతేన తత్తత్ఫలం ప్రాప్త మితి ప్రతిపాదితః-ఏకస్య పురుషస్య కృత్స్నం చరిత్ర మాఖ్యాయికారూపేణ క్రమేణ క్వాఽపి నప్రతిపాదితం-తత్తు కస్యచి త్పురుషధౌరేయస్య సమగ్రధర్మానుష్ఠానకర్తు శ్చరిత్ర మేకేన నిబంధేన కర్తవ్యంతేన సర్వోఽపి సదాచారః ప్రదర్శనీయ ఇత్యభిసంధాయ లోకోపకారాయ రఘువరచరితం కావ్యరూపేణ కృతం వాల్మీకినా మహర్షిణా-తత్ర శ్రీరామ చరితవర్ణనేన సదాచారలక్షణో ధర్మ స్సాకల్యేన ప్రతిపాదితః- నను కావ్యే అసత్వస్తునిరూపణా అసద్వస్తున స్సద్వస్తుత్వేన ప్రతిపాదన, మర్థవాద బాహుళ్యం,కావ్యాలాపాంశ్చ వర్జయే దితినిషేధ శ్చేత్యేవమాదిదోషజాతే స్థితే, ధర్మాధర్మ వివేచనం కథం కావ్యరూపేణ క్రియత ఇతి చేత్, నిషేధస్యాఽ-

ధర్మమూలము." అను గౌతమ వచనము నాలోచించిన రామాయణము వేదరూపముగాన వేదము ధర్మమూలమైనటులు, రామాయణము ధర్మమూలకమనుట సమంజసము. అట్టి ధర్మము దేశకాల దిక్కార్యకర్తృభేదముల చేతను, వర్ణాశ్రమాది భేదములచేతను బహువిధములుగ స్మృతులయందుఁ జెప్పబడినది.

వేదము, స్మృతియు, సదాచారము, ఆత్మసంతుష్టి, అను నాలుగును ధర్మస్వరూపములని మనువు చెప్పియుండుటచే సదాచారము ధర్మరూపమనియే తెలియుచున్నది. ఇవ్విధముననే శ్రుతియును చెప్పెను. ధర్మము నభిలషించెడి శిష్టులెవ్విధముగ నాచరించెదరో యవ్విధముగా నీవు ప్రవర్తింపుము, అని గురువు శిష్యునకు శాసించినట్లు తైత్తిరీయోపనిషత్తునందుఁ జెప్పఁబడినది. మఱియు, ఆర్యులచేఁగొనియాడఁబడునట్లు చేయఁబడినది ధర్మమనియు నార్యులచే నిందింపఁబడునట్లు చేయఁబడినది యధర్మమనియు శిష్టులు చెప్పియుండిరి. ఆసదాచారరూపమగు ధర్మము నొకఁడు ప్రత్యేకముగ నాచరించినట్లు తత్ఫలములను నాయా మహానుభావులు పొందినట్లును, ఇతిహాసపురాణాదులయందుఁ జెప్పఁబడినది. కాని యొకపురుషునియొక్క సమగ్రమైనచరిత్ర మాఖ్యాయికారూపముగ నెచ్చటను జెప్పఁబడియుండలేదనియు సర్వధర్మములను సంపూర్ణముగ నాచరించిన యొకానొకపురుషోత్తముని సంపూర్ణచరిత్రము నొకప్రబంధముగఁ జేసి యా సదాచారములను లోకమునకుఁ దెలియఁజేయవలయుననియు నాలోచించిలోకోపకారమునకై శ్రీరామచరితమును వాల్మీకిమహర్షి కావ్యరూపముగఁ జేసి శ్రీరామచరిత్రవర్ణనముఖముగ సదాచారరూపధర్మమునుఁ దెలియఁజేసెను.

ఇందుపైఁ గొందఱీక్రిందివిధముగ నాశంకించెదరు. (ఏమన) వాల్మీకి, రామాయణమును కావ్యరూపముగాఁ జేసెనుగదా! కావ్యమునందసద్వస్తువుల నిరూపించుటయు, అసద్వస్తువును సద్వస్తువుగా నిరూపించుటయు అర్థవాదబాహుళ్యము (అనగా స్తుతివాక్యము లధికముగ నుండుట) కావ్యాలాపములను విడువవలయునని నిషేధము, ఈ మొదలగు దోషములు కావ్యమునందుండును కదా, అట్టి దోషభూయిష్ఠము కావ్యమైనపుడు ధర్మాధర్మవివేచనము కావ్యరూపముచే నెట్లుఁజేయఁబడుననియు శంకరాగా సమాధానము చెప్పఁబడుచున్నది. కావ్యాలాపములను వర్జింపవలయునసెడి

సత్కృతాఽసన్నాయకప్రతిపాదకాఽధర్మప్రతిపాదకప్రాకృత
కావ్యవిషయత్వాత్, మహాకవిభిః కావ్యాని సన్నాయక
ప్రతిపాదకాని పురుషార్థసాధకాని కృతానిసద్భిః పరిగృహీ
తాని చ” అతఏవ కాళిదాసకృతానాం కావ్యానామపిస్మృతి
త్వేన మహతా మంగీకారః, ఏవంస్థితే మహర్షిణా పరమ
పురుషస్యచరిత్రవర్ణనద్వారా ధర్మప్రాధాన్యేన వేదోపబృంహకత్వేన
పరమపురుషార్థసాధకత్వేన చ కృతం స్మృతితుల్య మిత్య
వివాదం- తాదృశధర్మప్రతిపాదకేషు శబ్దమధురేష్వర్థగంభీ
రేషు వాల్మీక్యాదిమహర్షికృతేషు రామకథానకేషు బహుషు
సత్సు కిమర్థ మపూర్వోఽయ ముద్యమ ఇతి చే దత్రో
చ్యతే- శ్లో॥ యది క్షుణ్ణం పూర్వైరితి । జహాతి రామస్యచరితం
గుణైరేతావద్భిర్జగతి పునరన్యోజయతి కః॥ ఇతి భట్టమురారి
వచనేన తాదృశలోకోత్తరగుణవిశిష్టనాయకస్యేతరస్యా
భావాత్ రామచరితమేవస్తోత్రార్హం సర్వైర్వర్ణ్యతే ఇతి
సార్వకవిజనీనోద్యమో మామకీనోద్యమశ్చ- అపిచ, తత్ర రా
మాయణానాంమధ్యే కానిచిద్భక్తిప్రధానాని, కతిచిదధ్యాత్మ
ప్రధానాని, కానిచి ద్ధర్మప్రధానాని కానిచి ద్విచిత్రకథా
విశేషవిలసితానీతి బహుధా వర్తంతే, తాని సర్వాణ్యపి,
చతుశ్శతాయుషాం ప్రద్రష్టుమశక్యానీతి, కించ, నవంనవ
ప్రియోలోక ఇతి న్యాయేన నవనవప్రీతిమతా మధు
నాతనానాం, హరికథాదావివ విచిత్రకథాదావభిరుచిమతాం
మాధ్యమికానాం, కేవల ధర్మతత్పరాణాం మహాజనానాం చ
భక్త్యపేక్షకానాం రామభక్తానాం, చారిత్రకామానాం,
నాగరికాణా మధ్యాత్మకామానాం జ్ఞానినాం సర్వేషాంచ

నిషేధము. అయోగ్యులచేఁ జేయఁబడినట్టియు, అసన్నాయకులను నధర్మమును జెప్పునట్టియు ప్రాకృత కావ్యముల విషయము కాని, యీనిషేధము, మహాకవులచే రచింపబడి యోగ్యులగు నాయకులుగల్గి ధర్మమునుఁ దెల్పునట్టి పురుషార్థసాధకములగు సత్కావ్యముల విషయము కానేరదు. కావుననే మహాకవులచేఁ గావ్యములు రచింపఁబడుచున్నవి. అసత్కావ్యములు సత్పురుషులచేఁ బరిగ్రహింపఁబడుచున్నవి కావుననే కాళిదాసుడు చేసిన కావ్యములను స్మృతితుల్యములను గాఁ బెద్దలంగీకరించిరి.

(ఇట్లుండ) వాల్మీకిమహర్షిచే రచింపఁబడిన శ్రీరామచరిత్రరూపకమగు రామాయణము ధర్మప్రధానమనియు, వేదోపబృంహకమనియుఁ బరమపురుషార్థసాధకమనియు స్మృతితుల్యమనియుఁ జెప్పుట సర్వవాదవిషయము. ఎందుపైనొక యాశంకకలుగుచుండెను. (ఏమనగా) అట్టిధర్మప్రతిపాదకమునై శబ్దమాధుర్యము, అర్థగాంభీర్యముకలిగి రసముచే నొప్పు వాల్మీకిరామాయణము మొదలగు రామాయణములనేకములుండగా నీయపూర్వోద్యమ మెందుకని (యాశంకరాగా) మురారికవియే యందునకు సమాధానముఁ జెప్పియుండెను. (ఏమన) పూర్వులచే రామచరితము క్షుణ్ణముగా వర్ణింపబడినదని యీరామచరితమును విడిచినచో నట్టిసద్గుణపరిపూర్ణుఁడగు నాయకుఁడితఁడెవ్వఁడుండెనని చెప్పెను. కాన నట్టిసద్గుణపరిపూర్ణుఁడగు నాయకుఁడితరుఁడు లేనందుననే మహాకవులందఱును, తాముతరించుటకు నారాముని చరితమునే వర్ణించుట యుక్తమెంచిరి. నాయకమ్యము నందునకేయని యెఱుంగనగును. (ఇదియుగాక) కొన్ని రామాయణములు భక్తిప్రధానములుగాను మఱికొన్ని రామాయణము లధ్యాత్మప్రధానములుగాను, మఱికొన్ని రామాయణములు ధర్మముప్రధానముగాఁగలవిగాను, మఱికొన్ని రామాయణములు విచిత్రకథావిశేషములచే నొప్పునవిగాను బహువిధములుగ నుండుటవలన వానినన్నిటినిఁ జూచుటకు పందల సంవత్సరము లాయుర్దాయము కలవాఁడును నసమర్థుఁడనియు, మఱియు, లోకము క్రొత్తక్రొత్త వస్తువులయందుఁ బ్రీతికలిగియుండును గనుక నాచే క్రొత్తక్రొత్తగ్రంథములయందుఁ బ్రీతిగల యాధునికులకును హరికథలయందును విచిత్రకథలయందభిరుచి గలవారికిని" కేవలధర్మము నందే యాసక్తికల మహాజనులకును. భక్తినపేక్షించు రామభక్తులకును, చరిత్రలయందభిరుచికల నాగరికులకును, ఆత్మతత్త్వము నపేక్షించుజ్ఞానులకును

యథాయథ మిదముపకురుత ఇత్యాశయేనచ ధర్మ
భక్త్యాది బోధకతత్తద్రామాయణస్థిత తత్కథావిశేష సార
మేకత్ర సంగృహ్య మయాఽయం గ్రన్థో నిరమాయి.
అత్ర రామచన్ద్ర వంశావళిః, రామపూర్వాణాం రాజ్ఞాం
పరిపాలన కాల నిర్ణయః, కౌసల్యాకైకేయ్యాది వివాహవర్ణనం,
ఋష్యశృంగజననక్రమః, విశేషతః తత్రతత్ర ధర్మవిశేష
నివేదనం, శాంతాజననస్వయంవరాదివర్ణనం, పాయస
విభాగప్రచారః, శ్రీరామజన్మఘట్టః, రామనామనిర్వచనం
రామలీలావిశేషవర్ణన మిత్యేవమాదివిశేషా స్తు సంక్షి
ప్యైకత్రప్రదర్శితా ఇత్యస్తి మహాన్విశేషః ప్రాక్తనరచ
నాభ్యః ప్రకృతరచనాయాః, తమేతం సమాలోచనాదర
పఠతాం శృణ్వతాంచ సకలరామాయణకథా విశేషధర్మా
వగమ స్సుగమ శ్చ భవన్త్విత్యేతావాన్ ప్రయాసః.
సంస్కృతాంధ్రహిందీభాషా స్వనేకధాఽనేకైర్మహర్షి
భిర్మహాకవిభి రధునాతనైశ్చవర్ణితేషు సత్కథాన్వితేష్వపి
సార మాదాయ తత్రతత్ర ప్రాచీనాధునికమహాకవిశ్లోకా
న్సుబద్ధమధురా న్సద్గంభీరా న్రసవిలసితాన్సంగ్రథ్య గ్రన్థోఽ
యంనిబద్ధః న కేవలం పరకీయాణామేవ పద్యానాం పరిపాలనే
మయా భూయసీ శ్రద్ధా వ్యధాయి - పరంతు తత్రతత్ర
స్వకీయాన్యప్యర్థాధికాని పద్యగద్య వివరణాని వర్తంత ఇతి
విజ్ఞాప్యతే - అత్రరామాయణగత మాశ్చర్యం కిమ్ప్రకారమితి
ద్వపరోఽపి సంజాయేతైతద్గ్రంథనామ శ్రుతిమాత్రా
వత్రోచ్యతే- "ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనమిత్" ఆశ్చర్యో
వక్తా కుశలోఽస్య లబ్ధా" ఇతి శ్రుతివాక్యానుసారేణ ధర్మ

వందలకును నీగ్రంథముపకరించునను నభిప్రాయపడియు రామాయణ-మందలి వాల్మీకిధర్మతాత్పర్యమును బోధించవలెననియు నేనీగ్రంథమును నిర్మించితిని.

ఇచ్చట రామచంద్రవంశావళియు- రామచంద్రపూర్వులగు రాజుల పరిపాలనకాలనిర్ణయమును, కౌసల్యాకైకేయ్యాది వివాహవర్ణనము ఋష్యశృంగజననాదివర్ణనము, అచ్చటచ్చట విశేషధర్మములనుఁ దెల్పుటయు, శాంతాజననశాంతా స్వయంవరముల వర్ణనము పాయసవిభాగ విచారము, శ్రీరామజన్మఘట్టము, రామనామనిర్వచనము, రామలీలావర్ణనము, ఈ మొదలగు విశేషములన్నియు నీయొకచోటఁ బ్రదర్శింపఁబడినందునఁ బూర్వగ్రంథములకంటె నీగ్రంథమునందు విశేషముండెను. ఆయీగ్రంథమును నామూలాగ్రముగఁ జదివినవారలకును వినినవారలకును బహురామాయణములలోని కథావైచిత్ర్యములును విశేషధర్మములును సుగమములు కాగలవని యాశ్రయాసను.

సంస్కృతాంధ్ర హిందీభాషలయందనేకులగు మహర్షులు మహాకవులు నాధునికులునగు కవులచేసనేకగ్రంథములుగ వర్ణింపఁబడిన యాయాకథావైచిత్ర్యములయందలి సారమును గ్రహించి యచ్చటచ్చట శబ్దార్థముల సగ్రంథిరములగు ప్రాచీనాధునిక మహాశ్లోకములనుఁ గూర్చియుఁ సంస్కృతభాష నెఱుగనివారల యుపకృతికై యాంధ్రతాత్పర్యయుతముగ నీగ్రంథము రచింపఁబడెను. కేవలము సంస్కృత శ్లోకములను గనకూర్చియే యీగ్రంథము నిర్మింపఁబడలేదు. ఒక కోవన స్వకీయములగు పద్యగద్య వివరణ వ్యాఖ్యానములు మొదలగునవి సగముకంటె నెక్కుడుగానున్నవని యెఱుగనగు- ఇచ్చట రామాయణమునందలి యాశ్చర్యమెట్టిదని గ్రంథనామమును వినినవారలకు సంశయముండవచ్చును. అవిషయము చెప్పఁబడుచున్నది. ఈధర్మవిప్లవసమయమున భగవత్కథను జెప్పువాఁడును వినువాఁడును చెప్పుడము వినుడము సర్వము, ఆశ్చర్యముకాన నచ్చటచ్చట ధర్మవిశేషముల నీరామాయణము తెలియఁజేయుటయే రామాయణగతమైన యాశ్చర్యమని యాంతరంగికాశయము. మఱియు, ఆశ్చర్యమగు కథలతోఁ గూడియుండుట కలనసు

విప్లవసమయే తత్ర తత్ర తత్తద్ధర్మవిశేష నివేదకనివేదన
యోరపాశ్చర్యత్వాత్ తత్తద్ధర్మవిశేషనివేదకత్వమేవ
గ్రంథగతమాశ్చర్యమిత్యాంతరంగికాశయః" యద్వా,
ఆశ్చర్యకథోపేతత్వమేవ గ్రంథగతమాశ్చర్యమితి. గ్రంథేఽ
స్మిన్ గుంభితానాం కథావిశేషాణా మాలోకనేన
తత్రభవతాం భవతాం మానసం నిర్వ్యాజరమణీయం
భవేదితిమన్యే, అస్య చ సదుపయోగ మనేకదాచిరపరి
చితాః విపశ్చిద ఏవ విదంతీతి నాస్తి మే కించిదప్యత్రకథ
నీయావసరః. తత్రభవతాం సమర్ప్యమాణోఽయ
మాశ్చర్యరామాయణాఖ్యగ్రంథమాత్మమాపబాల కాండ
ప్రథమభాగ ఏవ గ్రంథనిర్మాణపరిశ్రమం రచనావిధానం చ
టజ్మాత్రతయా ప్రదర్శయిష్యతీతిమామకీనోఽయం విశ్వాసః.

మమ గ్రంథముద్రాపణే పూర్వపరిచయశూన్యత్వా
న్ముద్రాలయస్యాఽప్యసంస్కృతగ్రంథ ముద్రకత్వాత్. అనా
రోగ్యాదివశేనేతరత్రస్థితే ర్మమాఽసన్నిహితత్వా ద్గ్రంథాల
యస్య దోషజ్ఞానహితత్వాచ్చ దీర్ఘబిందువి సర్గవర్ణ్యత్వా
పాదిశబ్దస్థాలిత్యా న్యూతాధ్యస్థాలిత్యానివా, ఋకారస్య రేఫః
రేఫస్యఋకారః. అనుదరబిందుస్థలేషూదరబిందుః ఉదరబిం
దుస్థలేష్వనుదరబిందుస్థితిరిత్యేవ మాదీని వా ముద్రణప్రమాదా
న్మత్ప్రమాదా ద్వా యది దృశ్యేరన్, తాన్ గుణగ్రాహక
పాఠకమహాజనాః గుణదోషప్రతికావలోకనేన శుద్ధానికృత్వా
సంపర్ణ్య మామకీనాపరాధం క్షమధ్వమితి సుబహు ప్రార్థ్యతే
మయా, యతోఽహం నవిద్వాన్న చ గ్రంథకరణక్షమః.
పరంతు శ్రీరామచంద్రచరణకమలభక్తి పారవశ్యాత్

ఆశ్చర్యరామాయణమని నామము సార్థకము.

ఈ గ్రంథమునందుఁ గూర్పబడిన కథావిశేషములనుఁ జూచుటచేతఁ బూజనీయులగు మీదు మానసములు నిర్వ్యాజరమణీయములగునని తలచెదను. ఈ గ్రంథముయొక్క సదుపయోగమునుఁ జిరపరిచితులగు పండితులే తెలిసికొనెదరు. కాన నేనీవిషయమునఁ జెప్పఁదగిన యవసరము లేదు. మీకు సమర్పింపఁబడే యీ యాశ్చర్యరామాయణమూలస్వరూపమగు బాలకాండ ప్రథమభాగమే గ్రంథనిర్మాణ పరిశ్రమమును రచనావిధానమును దిఙ్మాత్రముగాఁ బ్రదర్శింపఁగలదని నావిశ్వాసము. నేనింతకుఁ బూర్వము గ్రంథముల ముద్రింపించుటలో బరిచయము లేనివాఁడగుటవలనను, ముద్రణాలయమును సంస్కృతగ్రంథ ముద్రణపరిచయము లేనిదగుటవలనను, నేననారోగ్యవశముచే సమీపమున నుండకపోవుటవలనను, ముద్రణాలయములో పండితులు లేని కారణమువలనను, దీర్ఘబిందు హ్రస్వవ్యత్యాసాది స్ఖాలిత్యములు కాని మఱియు నితర స్ఖాలిత్యములు కాని పాటలో నున్నలు లేని స్థలములందు నున్నలుపడుటయు నున్నలుండఁదగిన స్థలములయందు బడకపోవుటయు, ఋకారమునకు రేఫయు రేఫకు ఋకారము మొదలగు స్ఖాలిత్యములు కాని ముద్రణప్రమాదముచేఁగాని నాప్రమాదముచేఁగాని కన్పడిన దానినిఁ దప్పొప్పుల పట్టినిఁ జూచి శుద్ధములనుఁగాఁ జేసికొని చదివి నాయపరాధములను క్షమింపవలయునని ప్రార్థింపఁబడుచున్నది. (ఎలన.) నేను గొప్పపండితుఁడను కాని గొప్ప గ్రంథములను రచింప శక్తుఁడం కాని కాను (ఇక నేమన) శ్రీరామచంద్ర చరణకమలములయందలి భక్తిపారవశ్యము వలన నీగ్రంథమునుఁ గూర్పసాహసించితిని.

చ్చిత్రచరిత్రాత్మకగ్రంథగ్రథనే సముద్యతో ఽహం తత్రభవతాం సమర్ప్యమాణో ఽయమాశ్చర్యరామాయణగ్రంథసూక్ష్మరూపభూతబాలకాండ ప్రథమభాగఏవ గ్రంథనిర్మాణపరిశ్రమం రచనావిధానం చ దిఙ్మాత్రతయా ప్రదర్శయిష్యతీతి మామకీనో ఽయం విశ్వాసః- గ్రంథోఽపి స్వేషాం గమ్యమానానాం నానావిధానాం సంకేతఖ్య ప్రేమదుంత్వేతి దోషజ్ఞాన్ సప్రశ్రయ మహ మభ్యర్థయే-

కృ త జ్ఞ తా ని వే ద న ం

మజ్జన్మగురూణాం వాచిగురూణాం పాండా గ్రామణీనాం పశ్చాత్కార్త్యాంతిక గ్రామణీనాం తతస్తీర్థేషు రక్తానాం సంసృతౌ విరక్తానాం తాతపాదానాం సంసేవితయోగిజన భవాబ్ధిపోతపాదానాం కశ్యపరఘువంశముక్తాఫలానాం పిత్రాణాం సుబ్రహ్మణ్యసిద్ధాంతినాం చరణయుగళస్య,

శాస్త్రగురూణా మధీతపాణినీయానాం సుసంస్కృతమాజపేటిసంస్థాన స్థితశ్రీరాజోన్నతాంగ్లకలాశాలా ప్రధానపండితపదానాం బాలవ్యాఘ్ర (పూనపులి) వంశముక్తాఫలానాం సువృత్తానా మావృత్తానాం చ పూర్ణయ్యశాస్త్రిణాం చరణయుగళస్య,

న్యాయగురూణాం సకలవిద్యావాచస్పతీనాం స్వచరణకమలసంసేవనలబ్ధవైదుష్యబహుళతాం తేవాసినా నాది భట్టవంశముక్తాఫలానాం కీర్తిశేషాణాం రామమూర్తిశాస్త్రివర్యాణాం చరణయుగళస్య,

తదనంతరన్యాయగురూణా మనధీతైకశాస్త్రాణామపి స్వప్రతిభావిశేషాన్న్యాపితసకల శాస్త్రాణాం శ్రీపేరికాపురసు

గ్రంథముపైఁ దమకుఁ దోచబడే యభిప్రాయములను వ్రాసి పంప వలయునని పండితులను వినయపూర్వకముగఁ బ్రార్థించుచున్నాను.

కృతజ్ఞతానివేదనము.

నా జనకగురువులును వాక్యందు గురువులును (అనగా వాక్కులో బృహస్పతితో సమానులును.) మొదట గ్రామాధికారిపదవి నలంకరించిన వారునుఁ బిమ్మట సిద్ధాంతులలో నగ్రసరులై పంచాంగములనుఁజేయు సమర్థత గలవారై పిదప తరము సంసారనిముక్తులై పుణ్యతీరములు సేవించువారలై సంసారతారకములగు మహాయోగి పాదములను సేవించువారలై పూజనీయులైన మా తండ్రిగారగు లక్కావఝుల సుబ్రహ్మణ్యసిద్ధాంతిగారి చరణకమలములకును,

కావ్యగురువులును, వ్యాకరణశాస్త్రాధ్యేతలును, నూజవీటి సంస్థానమునందలి శ్రీ రాజా హైస్కూలులో ప్రధాన పండితులును సత్కీర్తికలవారును, నాకు బావగారు నగు కూనపులి పూర్ణయ్యశాస్త్రిగారి చరణకమలములకును,

మొదట, న్యాయశాస్త్రగురువులును సకలవిద్యావాచస్పతులును, తమ చరణకమలముల నాశ్రయించిన యనేక విద్యార్థులకుఁ బాండిత్యమునుఁ గలుగఁజేసినవారును, ఆదిభట్లవంశ ముక్తాఫలభూతులును, కీర్తిశేషులును నగు రామమూర్తిశాస్త్రులవారి చరణకమలములకును,

తదనంతరము న్యాయగురువులును, నొక శాస్త్రమునైనను జదువని వారైనను స్వప్రతిభావిశేషముచేతను సమన్వయించి సకలశాస్త్రములను సంపూర్ణముగా విద్యార్థులకు బోధములను జెప్పినవారును, శ్రీ పిఠాపుర సంస్థానమునందు న్యాయశాస్త్ర పరీక్షకుల నగు బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీనృసింహశాస్త్రిగారి పాదపద్మములకును,

స్థానన్యాయశాస్త్రపరీక్షాధికారిణాం శ్రీపాదవంశముక్తాఫలానాం లక్ష్మీనృసింహశాస్త్రిణాం చరణయుగళస్యచ,

వేదాంతగురూణాం మదధీతన్యాయనిగమాంతానామద్వైతోపన్యాసవిశేషసంతోషితసకలదేశీయానాం దిగంతవిశ్రాంతయశసాం వల్లూరిరామకృష్ణచయనినాం చ కృతజ్ఞతా పూర్వకాభివందనాని సమర్ప్యంతే యతః, యద్గురుప్రసాదాత్కించిజ్జ్ఞానవానహమభూవం. అపిచ, సత్ప్రతికార్యజాతే మదీయామభ్యర్థనా మురరీకృత్య పరిశీల్య చ గ్రంథ మేతమామూలచూడం విస్మయనీయభూమికాభిలేఖనేన ప్రసన్నభవ్య శ్వేతఘుటీకవితా విరాజమానేభ్యో విరచితానేకప్రబంధేభ్య స్తాడేపల్లిరాఘవనారాయణశాస్త్రిభ్య శ్చ కృతజ్ఞతా పూర్వకమామకీనాని నమాంసీతి విజ్ఞాప్యతే-కించ యదస్మిన్మహార్హమహాకవిప్రణీతశ్లోకజాతం మదీయరచనాసహకార్యభూత్, తత్తన్మహార్హమహాకవిజనతాయై సహస్రవందనార్పణేన వినా నహ్యస్తి తదృణనివర్తనోపాయ ఇతి చ విజ్ఞాప్యతే-పుత్రికాస్మృతిః

అపిచ, ద్వావింశతివర్షీయాయాః పితృభక్తినిరాజమానాయాః మజ్జ్యేష్ఠపుత్ర్యా స్సుబ్బమాంబాయాః ప్రేమభూమికాయాః విసృజ్యైహికం సుఖమితి బోధయితుకామాయా ఇవ గౌరీలోకం గతాయా స్సర్వాఽస్సర్వదాకరోత్వాత్మశాంతిం జానకీజానిరితి శ్రీరామచంద్రచరణయుగళప్రార్థనాం వినా నహితదీయోపకృతిపితృభక్త్యోరన్యదృణనివర్తనసాధనం దర్శ్యత ఇతి విజ్ఞాప్యతే-యతః-యద్వియోగక్లేశమసమానోఽహర్నిశమనేకరామాయణదర్శనైస్తద్గ్రంథకరణభాగ్యవానభూవం తస్మాత్సా పుత్రికాస్మృతిః కృతేతి విజ్ఞాప్యతే.

ఇత్థం గ్రంథరచయితా. లక్కావఝ్ఝుల వెంకటకృష్ణశాస్త్రీ.

వేదాంతగురువులును న్యాయవేదాంతములయందుఁ బూర్ణపాండిత్యముగల వారును, అద్వైతోపన్యాసములచే సకలదేశీయులను సంతసింపఁజేసిన వారును. సకలదిక్కులయందు వ్యాప్తమైన కీర్తిగలవారునగు బ్రహ్మశ్రీ మల్లాది రామకృష్ణచైనులుంగారి పాదపద్మములకును కృతజ్ఞతా పూర్వకమగు నాయభివందనములని విన్నవింపఁబడుచున్నది. మఱియు, తమకార్యములున్నను నాప్రార్థన నంగీకరించి యీగ్రంథమును సమగ్రముగఁ బరిశీలించి యాశ్చర్యమగు నుపోద్ఘాతమునువ్రాసి యనుగ్రహమునుఁ జూపినట్టియు గడియకు నూరుశ్లోకములనుఁ జెప్పునట్టి యాశుకవిత్వముచే నొప్పునట్టియుననేక గ్రంథములను రచించినట్టివారునగు బ్రహ్మశ్రీ తాడేపల్లిరాఘవనారాయణశాస్త్రిగారికిని నానమస్కారములని విన్నవింపబడుచున్నది. మఱియు నేయే మహర్షులచే నేయే కవులచేఁ బ్రణీతములగు పురాణరామాయణాది గ్రంథములు నాగ్రంథరచనకు సహకారములయ్యెనో యామామహర్షి మహాకవిజనసమూహమునకు సహస్రవందనముల నర్పించుటకంటె వారల ఋణమునుఁ దీర్చునుపాయము మఱియొకటిలేదని విన్నపము.

పుత్రికాస్మృతి.

మఱియు, నిరువది రెండుసంవత్సరముల వయస్సుకలిగినట్టియుఁ పితృభక్తి కలిగినట్టియు, నా ప్రేమభూమికయగు నాజ్యేష్ఠపుత్రికయైన సుబ్బమాంబ యిహలోకసౌఖ్యము వినశ్వరమేయని లోకమునకు దెలియఁ జేయునదివలె నైహికమునువిడిచి గౌరీలోకమునుఁ బొందియుండెను శ్రీరామచంద్రమూర్తి నామెయాత్మకు శాంతినిఁ గలుగఁజేయుగాకయని శ్రీరామచంద్ర చరణయుగళమునుఁ బ్రార్థించుటకంటె నామె యుపకృతి పితృభక్తులకు వేఱువిధముగ ఋణమునుదీర్చుసాధనము కన్పడదని విన్నపము. (ఏలనన) ఏసుబ్బమాంబవియోగమువలనఁ గలిగిన క్లేశమును సహింపలేక రాత్రింబవళ్ళయందుఁ దత్క్లేశపరిహారములకు నానారామాయణములనుఁ జూచుభాగ్యము నీగ్రంథమును రచించుభాగ్యము నాకుఁగలిగినదో యందువలనఁ బుత్రికాస్మృతి యవసరమని విన్నపము.

ఇట్లు గ్రంథరచయిత,

లక్కావఝ్ఝుల వెంకటకృష్ణశాస్త్రి.

అధ్యాత్మరామాయణే

బాలకాండః.

శ్రీరామ

శుభమస్తు

అవిఘ్నమస్తు

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

ఆశ్చర్యరామాయణే

మాహాత్మ్య ప్రారంభః.

శ్లో॥ శ్రుతిశాఖి పల్లవాభ్యాం। స్మృతిమాత్రప్రాపితార్థిసౌఖ్యాభ్యాం। గతిజితమత్తగజాభ్యాం నతిరస్త్వేషా గణేశచరణాభ్యాం॥ ౧.

శ్లో॥ భక్తిర్ముక్తివిధాయినీభగవతశ్శ్రీరామచంద్రస్య హేలోకాః
కామదుఘాంఘ్రిపద్మయుగళం సేవధ్వమత్యుత్సుకాః।
నానాజ్ఞానవిశేష మంత్రవితతిం త్యక్త్వాసుదూరే భృశం।
రామంశ్యామతనుంస్మరారిహృదయేభాంతంభజధ్వంబుధాః

శ్లో॥ పురా కైలాసశిఖరే। విష్ణుమారాధ్య శంకరః।
ఉపవిష్టస్తతో భోక్తుం। ద్వాదశ్యామాహ పార్వతీం॥౩

1. తత్త్వసంగ్రహ రామాయణం.

శ్రీ రస్తు
శుభమస్తు
శ్రీ గణేశాయనమః
శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

ఆశ్చర్యరామాయణమునందు

ప్రథమమున మాహాత్మ్యము చెప్పఁబడుచున్నది.

౧ తా॥ శ్రీమదఖండ విజ్ఞానరూప మగు వేద మనెడి వృక్షమునకు (ఋగ్వేదాది) శాఖలకుఁ జిగుళ్లవంటివియు, స్మరణమాత్రముచేతనే యర్థిజనులకు సర్వాభీష్టముల నొసగునట్టివియు, మదపుటేనుగుల నడకలతో సమాన మగు గమనము గలవియు నగు గణేశుని పాదములకు నా నమస్కారము.

౨ తా॥ ఓ జనులారా ! కలియుగమున సంసార మను సముద్రమును దాటుటకు భగవద్భక్తి యను నావకంటె వేఱు సాధనము లేనందున సంసారతారకమును, సర్వాభీష్టప్రదము నగు శ్రీరామచంద్ర పాదారవిందయుగళమును సేవింపుడు. ఓ విబుధులారా ! మోహకరములగు నితర మంత్రతంత్రములను దూరముగా వదలి శంకరుని హృదయకమలమున నెల్లప్పుడు భావించెడి యా శ్యామల విగ్రహుని భజింపుడు.

౩ తా॥ పూర్వకాలమునఁ గైలాసమునందు శంకరుడు ద్వాదశీదినమునందు విష్ణు నారాధించి భుజింపఁబోవుచుఁ బార్వతీదేవితో నిట్లనెను.

పార్వత్యేహి మయా సార్ధం। భోక్తుం భువన వందితే।
తమాహ పార్వతీ దేవీ। జప్త్వా నామసహస్రకం॥ ౪

తతో భోక్ష్యామ్యహం దేవ। భుజ్యతాం భవతా ప్రభో।
తత స్తాం పార్వతీం ప్రాహ ప్రహసన్పరమేశ్వరః॥ ౫

ధన్యాసి కృతకృత్యాసి। విష్ణుభక్తాసి పార్వతి।
దుర్లభా వైష్ణవీ భక్తి। ర్భాగధేయావిశేశ్వ॥ ౬

రహస్యమంత్రం తే వచ్మి। శత కోటిప్రవిస్తరే।
రామాయణే ప్రియే గుప్తం। శ్రేష్ఠం నామసహస్రతః॥ ౭

శ్రీరామరామరామేతి రమే రామే మనోరమే।
సహస్రనామ తత్తుల్యం। రామనామ వరాననే॥ ౮

రామేత్యుక్త్వామహాదేవి। భుంక్ష్వసార్ధంమయాఽధునా
పార్వతీ శ్లో॥ వామదేవేన గురుణా విష్ణోర్నామసహస్రకం
మమోపదిష్టం భగవన్। కరోమి నియతం విభో
రామేతివర్ణద్వితయే తాదృశం మహిమాస్తి కిం॥ ౯-౧౦

౪-౫. లోకవందితురాలవగు నో పార్వతీ! నాతోఁగూడ భుజించుటకు రమ్మనెను. అపుడు పార్వతీదేవి తనకు విష్ణు సహస్రనామ పారాయణము కాలేదనియుఁ, విష్ణుమూర్తి భుజించెదననియు, మీరు భుజింపుడనియుఁ జెప్పగా మందహాసముఁ జేయుచుఁ బరమేశ్వరుడు పార్వతితో నిట్లనెను. (వాసుదేవునివలన దేవి విష్ణు సహస్రనామముల నుపదేశ మునుఁ బొందినట్లును, ప్రతిదినమునందున భోజనమునకుఁ బూర్వము సహస్రనామ పారాయణము చేయుచుండెడిది యనియు, పాద్మపురాణము నందు చెప్పబడియున్నది.)

౬. ఓ పార్వతీ! విష్ణుభక్తిగలదానవగుటచే నీవు ధన్యాత్మురాలవు. పూర్వసుకృతములేనిదే విష్ణుభక్తి కలుగుట కడుదుర్లభము.

౭. శతకోటి విస్తరమగు రామాయణమున విష్ణుసహస్రనామములకంటె శ్రేష్ఠమగు గోప్యమైన రహస్యమంత్ర మొకటి కలదు. దానిని జెప్పెదను వినుము.

౮. ఓ పార్వతీ! శ్రీరామ రామ యని యుచ్చరింపుము. ఆరామ యను నామము విష్ణు సహస్రనామములతో సమానమైనది. (కనుక విష్ణు సహస్రనామ పారాయణమువలన గలుగు ఫలము రామ యను వర్ణద్వయోచ్చారణముచేతనే కలుగుచున్నదని భావము.)

౯-౧౦. ఓపార్వతీ! రామయను నామము నుచ్చరించి నాతోఁగూడ నిపుడే భుజింపుమని శివుడు పలుకగా దేవా! నాకు వామదేవుడను మహర్షి యొకానొకప్పుడు విష్ణుసహస్రనామ పారాయణము మహాఫల ప్రదముగాన నామసహస్రపారాయణముచేసి భుజించుచుండుమని చెప్పెను. రామ యనెడి వర్ణద్వయమునందే యట్టి మహిమ కలదా? యని పరమేశ్వరుని ప్రశ్నించెను.

శివః॥ అనన్యోపదేశతో రామ నామ్నో ముక్తిప్రదాయిని ।
సతి సాక్షాద్రామనామకీర్తనం ముక్తిదాయకం ।
కథం న భవతీశాని తస్మాన్నామైవ కీర్తయేత్ ।
ఇతిహాస మిమం వచ్మి శృణు దేవి సమాహితా॥ ౧౧ ౧౨

[1]వనే చరామో వసుచాహరామో । నదీస్తరామో న భయం
స్మరామః। ఇతీరయంతోఽపి వనే కిరాతాః। ముక్తిం గతా రామ
పదానుషంగాత్॥ ౧౩

[2] అత్రైవోదాహరామ్యస్య మితిహాసం పరం శృణు
అవంతివిషయే కశ్చిద్బ్రాహ్మణోఽభూత్పురా శివే॥ ౧౪

విహాయ వైదికాన్ధర్మాన్ శ్రుతి స్మృత్యురరీకృతాన్
పాషండైః కృతసంసర్గో పరదారరతోఽభవత్॥ ౧౫

నష్టేషు ద్రవ్యజాతేషు స్వాచారనిరతోఽభవత్
సాపి తీవ్రక్షుధా దగ్ధా పంచత్వం చ గతా శుభా॥ ౧౬

---

1 బ్రహ్మాండ పురాణం. 2 తత్త్వసంగ్రహ రామాయణం.

౧౧-౧౨. ఓ పార్వతీ! అన్యాపదేశముననే రామ యను నామము మోక్షప్రదమగుచుండఁగ, సాక్షాద్రామనామ సంకీర్తనము మోక్షప్రద మెట్లుకానేరదు? కాన రామ యను నామమునుఁ గీర్తించినచాలనెను. మఱియు నీకొక యితిహాసమును జెప్పెదను వినుమనెను.

౧౩. (అర్థము) (వనే) అడవియందలి (కిరాతాః) బోయలు (వనేచరామః) అడవిని సంచరించెదము. (వసుచాహరామః) ధనమును దీసుకొనివచ్చెదము (నదీస్తరామః) నదులనుదాటుదుము (నభయంస్మరామః) భయమును దలపకుందుము.[1]

(ఇతి) ఈ ప్రకారముగ (రహస్యంతోఽపి) చెప్పుకొనుచున్న వారైనప్పటికి (రామపదానుషంగాత్) రామయనుపదము కలియుట వలన (ముక్తింగతాః) మోక్షమునుబొందిరి. (పూర్వమున కొంత మంది చోరులుకూడినవారై (వనేచరామ ఇతి) (వసుచాహరామ ఇతి) నదీస్తరామ ఇతి (నభయంస్మరామ ఇతి) అను మాటలను క్రమముగా వనమున సంచరించెదము. ధనమునపహరించెదము. నదులను దాటెదము, భయమును దలపము- అను నభిప్రాయములతోఁ జెప్పుకొనినను రామయను పదమా మాటలలో నుపయోగించుటచే మోక్షమును బొందిరని యభిప్రాయము.)

౧౪. ఓ పార్వతీ! ఈ విషయమున నీకు మఱియొక యితిహాసమునుఁ జెప్పెదను వినుము. అవంతిదేశమునందుఁ బూర్వకాలమునందొక బ్రాహ్మణుడుండెను. అతనిని విద్యాధరుడను నామముతోఁ బిలిచెదరు.

౧౫. ఆబ్రాహ్మణుడు, వేదశాస్త్రములయందుఁ జెప్పఁబడిన వైదికధర్మములను విడిచి వేదబాహ్యులతో సంబంధము గలవాడై పర స్త్రీలోలుడై భార్యను విడిచియుండెను.

౧౬. ద్రవ్యమంతయుఁ బోయినపిదప దుర్వృత్తిని వదలి స్వకళత్రమునం దపేక్షగలవాడయ్యెను. కాని యామె యన్నపానాదులు లేనికతమున నప్పటికే మృతినొందెను.

హా తా రామేతి విజ్ఞాయ చింతయానో దివానిశం
విషయేష్వనురక్తోఽసౌ । హా రామేతి రురోద హా॥ ౧౭

హా రామ మమ రామేతి । క్వ రామేతి మనోరమే
ఇమం శబ్దం సుబహుశః । కుర్వన్సంచరతి క్షితౌ ౧౮

ఏవం కాలే బహు గతే గతకల్మషపంజరః
నామస్మరణమాహాత్మ్యాత్ జీవన్ముక్తశ్చచార సః॥ ౧౯

ఏవంభూతం ద్విజవరం కింకరాః కాలచోదితాః
సంగృహ్య సర్వతః ప్రాణాన్ కష్టముద్యోగమాస్థితాః॥ ౨౦

పాశం ప్రాణేషు సంయోజ్య । ప్రాణాం స్తేజసి యోజితాః
తేజస్యాకృష్యమాణేతు । తత్రైవ విలయం గతః॥ ౨౦

విద్యాధర మదృష్ట్వా తే । క్వ గతో బ్రాహ్మణాధమః
ఇతి శంకిత చిత్తాస్తే । మార్గంతేస్మ పరస్పరం॥ ౨౨

మార్గిత్వా బహుకాలం తు దూతాః ఖిన్నముఖా భృశం
రాజ్ఞే నివేదయామాసుః బ్రాహ్మణానయనక్రియాం॥ ౨౩

దూతాః॥ శృణు ప్రేతపతే యుష్మద్గణకస్య విచేష్టితం
వాక్యమాకర్ణ్యహి వయం। గతాస్మ బ్రాహ్మణాంతికం॥ ౨౪

౧౭. భార్య మృతినొందెనని తెలిసి యహోరాత్రములయందు, నామెనే తలచుచు విషయలోలుఁడై ఓ రామాయని (అనగా, ఓ ప్రియురాలా యని) యేడ్వసాగెను.

౧౮తా. ఆబ్రాహ్మణుడు హా ప్రియురాలా, నా ప్రియురాలా, నా ప్రియురాలెక్కడ, నామనోరమ యేమయ్యెనని, యర్థమును బోధించు (హారామా) మమరామా, క్వరామా, యను శబ్దములను తఱచుగా నుచ్చరించుచు, భూమియందు, సంచరించుచుండెను.

౧౯తా. ఈ ప్రకారము బహుకాలము గతింపగా నాబ్రాహ్మణుడు, పాప రహితుడై రామాయను నామోచ్చారణమువలన జీవన్ముక్తుడయ్యెను. (అనగా పైనచెప్పబడిన (హారామా) (మమరామా) క్వరామా) అను పదముల నుచ్చరించుటలో రామ యను నక్షరములు మిళితములై, యున్నందున నతడు, వేఱువిధమగు నర్థముతో నుచ్చరించినను రామనామస్మరణమాహాత్మ్య ఫలముగలిగి జీవన్ముక్తుడయ్యెనని భావము.

౨౦తా. ఇట్టి బ్రాహ్మణునకుఁ గాలమాసన్నముకాగా యమకింకరులువచ్చి యతని ప్రాణములమీదఁ బాశములను ప్రసరింపజేసిరి.

౨౧తా. పైవిధముగ యమకింకరులు, యమపాశములను ప్రాణములయందుఁ బ్రసరింపఁజేసి యా ప్రాణములను తేజస్సునందు సంయోజనము చేయుచుండ నాజీవుడు బ్రహ్మతేజస్సునందు లయమై యదృశ్యుడయ్యెను.

౨౨తా. కింకరులకు నాజీవుడు కన్పడనందున నీ బ్రాహ్మణాధముడేమయ్యెనని సంశయచిత్తులై వెదకిరి.

౨౩తా. బహుకాల మివ్విధమున వెదకినను కన్పడనందున ఖేదమునొందినవారలై యమపురమునకువచ్చి యీబ్రాహ్మణవిషయమునంతయుఁ దమ ప్రభువునకు నిట్లుజెప్పిరి.

౨౪తా. యమధర్మరాజా! మీచిత్రగుప్తుని చేష్టితమునువినుము మమ్ములను విద్యాధరుడను బ్రాహ్మణునిఁ బాశబద్ధునిజేసి తీసికొనిరమ్మని వంపగా మేము వెళ్ళితిమి.

బహుశో యత్నమాస్థాయ బ్రాహ్మణగ్రహణే కృతే
తం తత్ర కంచనాదృష్ట్వా నిరాశా జీవితే వయం॥ ౨౪

ఇత్యుక్తో దూతముఖ్యైస్తు । చిత్రగుప్తముపాహ్వయత్
యమః॥ ఆలోక్యాచక్ష్వ గణక । కృతం కర్మ ద్విజేన వై॥ ౨౫

గణకః॥ అయం విద్యాధరో విప్రః పాపినామగ్రణీర్భృశం
వృషలీగమనాద్విప్రః కుంభీపాకేషు పచ్యతాం॥ ౨౬

యతీనాం నిందకశ్చాయం మహతాం దూషకస్తథా
ఏవమాదీని పాపాని కృతవాన్ బుద్ధిపూర్వకం॥ ౨౭

తస్మాద్విదేహ నిర్వాణ పదవీం నార్హతి ద్విజః॥ ౨౮

చిత్రగుప్తేనైవముక్తః కాలో దండధరో రుషా
దండం ముద్రాంచ సంగృహ్య వేధసోంతికమాగమత్॥ ౨౯

యమః॥ భగవన్దేవ దేవేశ మహాపాతకినాం వరః
విద్యాధరః కథం విప్రః సాయుజ్యం మోక్షమన్వగాత్॥ ౩౦

బ్రహ్మ॥ ధర్మరాజ । ప్రవక్ష్యామి విప్రస్య చరితం మహత్
యస్య స్మరణమాత్రేణ । జీవన్ముక్తో భవేన్నరః॥ ౩౧

౨౩తా. మేము పాశములతో బ్రాహ్మణుని బంధించుటకు బహుప్రయత్న మును జేసితిమి. కాని యతడు తేజస్సునందే లయమై యదృశ్యుడగుట వలన నిరాశ జెంది వచ్చితిమి.

౨౬తా. ఇట్లు కింకరులు చెప్పగా యముడు చిత్రగుప్తుని బిలిపించి, యో చిత్రగుప్తా విద్యాధరుడను నా బ్రాహ్మణునిచే జేయబడిన శుభాశుభ కర్మను జెప్పుమని యడిగెను.

౨౭తా. చిత్రగుప్తుడు లెక్కలను జూచి యమునితో నిటుల జెప్పెను. ఓ రాజా! ఈ విద్యాధరుడను బ్రాహ్మణుడు పాపాత్ములలో నగ్రేసరుడు, స్వభార్యను విడిచి శూద్రస్త్రీలతో నెప్పుడునుండువాడు కాన కుంభీపాకమున బచనము చేయబడవలెను. (అనగా కాగుచున్న నూనెతొట్టెలో పడవేసి పచనము చేయబడవలెను.)

౨౮తా. మరియు నా బ్రాహ్మణుడు యతులను నిందించువాడు మహాత్ములను దూషించువాడు, ఇట్టిపాపముల ననేకముగా బుద్ధిపూర్వకముగా జేసెను.

౨౮౫ తా. ఆ కారణములవలన విదేహనిర్వాణపదవికి (అనగా బ్రహ్మయందు లయమగునట్టి విదేహకైవల్యమునకు) నా బ్రాహ్మణుడనర్హుడని చిత్రగుప్తుడు చెప్పెను.

౨౯౫. చిత్రగుప్తు డివ్విధముగ జెప్పగా యముడు కోపమొంది బ్రహ్మదేవుడు తనకు బూర్వమిచ్చిన దండమును, ముద్రను (శీలను) తీసికొని బ్రహ్మదేవు నొద్దకు వెళ్లెను.

౩౦౫. యముడు బ్రహ్మదేవునితో నిట్లు జెప్పదొడగెను. దేవదేవా! మహాపాతకులలో శ్రేష్ఠుడగు విద్యాధరుడను బ్రాహ్మణుడు మోక్షము నెట్లు పొందెను) ఇట్టి మహాపాతకులకు మోక్షమిచ్చుచుండినచో నాయధికారమేల? మీరిచ్చిన దండమును శీలనుగూడ దెచ్చితిని. తీసికొను డనెను.

౩౧౫. బ్రహ్మ యిట్లు చెప్ప నారంభించెను. "ఓ ధర్మరాజా! ఆ బ్రాహ్మణుని చరిత్రము మహత్తరమైనది. చెప్పెదను వినుము. ఆబ్రాహ్మణుని స్మరించిన మనుజుడు జీవన్ముక్తుడగును.

అయం బ్రాహ్మణదాయాదో రామనామ సదాస్మరత్
సహస్రనామసదృశో రామనామాత్మకో మనుః॥ 3౨౪

కోటియజ్ఞసమో రామభద్రచంద్రేత్యయం మనుః
రామేతి రామభద్రేతి రామచంద్రేతి వా మనుం
యావజ్జీవం జప న్మర్త్యో జీవన్ముక్తో న సంశయః॥ 33-3౪

తస్మాత్కౌశికగోత్రోఽయం జపన్వై పరమం మనుం
రామచంద్రస్య సతతం ముక్తి మాప సుదుర్లభాం॥ 3౫

యమః॥ అనేన సర్వపాపంచ కృతం బుద్ధిపురస్సరం।
బుద్ధిపూర్వకృతేపాపే ప్రాయశ్చిత్తం నవిద్యతే॥ 3౬

బ్రహ్మ॥ శ్రీరామనామానదృశ మపఠేచాపి సంగృణన్।
ముక్తింప్రాప్నోతి మనుజః కింపున ర్బుద్ధిపూర్వకం॥ 3౭

రాశబ్దోచ్చారణే జాతే వక్త్రాత్పాపస్య నిర్గమః।
మకార శ్రవణే జాతే భస్మీభావం గమిష్యతి॥ 3౮

బ్రహ్మహత్యాసహస్రాణి స్వర్ణస్తేయశతానిచ।
సురాపానశతంచాపి నశ్యంతే రామకీర్తనాత్॥ 3౯

రఘునాధస్య నామాని యే గృణంతి నరా భువి।
విముక్త సర్వపాపాస్తే మోదంతే విష్ణు మందిరే॥ ౪౦

౩౨౫. ఈ బ్రాహ్మణుడు మొదట దుర్వృత్తికలవాడైనను బిమ్మట రామ నామము నెల్లప్పుడును స్మరించెను. ఆ రామనామమును మంత్రము విష్ణుసహస్రనామములతో సమానమైనది, పావనమైనది.

౩౩-౩౪. మఱియు, "రామభద్ర" రామచంద్ర" యను మంత్రము కోటి యజ్ఞములతో సమానమైనది. "రామ" యని గాని, "రామభద్ర" యని గాని, "రామచంద్ర" యనిగాని యీమంత్రములను యావజ్జీవము జపించిన మనుజుడు జీవన్ముక్తుడగుటకు సంశయములేదు.

౩౫. ఆ హేతువువలనఁ గౌశికగోత్రుడైన యా బ్రాహ్మణుడు పరమ మంత్రమగు రామనామమును జపించిన కతమున దుర్లభమగు మోక్షమునుఁ బొందెను. అని బ్రహ్మదేవుడు యమునితోఁ జెప్పెను.

౩౬. అప్పుడు యముడు బ్రహ్మతో నిట్లనెను. ఈబ్రాహ్మణుడు బుద్ధిపూర్వకముగ సర్వపాపములను జేసెనుగదా? బుద్ధిపూర్వకముగఁ బాపములనుఁ జేసినపుడు ప్రాయశ్చిత్తములేదని శ్రుతులయందు కలదు" గదా యనెను.

౩౭. అపుడు బహ్మ యమునితో నిట్లనెను. "శ్రీ రామనామ మసదృశమైనది. దానిని బుద్ధిపూర్వకముగా నుచ్చరింపకపోయినను నన్యాపదేశముచే రామనామోచ్చారణము జేసినను మనుజుడు ముక్తినిఁ బొందును. బుద్ధిపూర్వకముగ రామనామముఁ జేసిన మనుజుడు ముక్తినిఁబొందునని చెప్పునదియేమి యని యనెను.

౩౮. మఱియు "రా" యను శబ్దము నుచ్చరించుటతోడనే లోనిపాపములు బయలువెడలును. "మ" కారము నుచ్చరించుటతోఁ బాపములు భస్మమగును.

౩౯. మఱియు(రామ)అను నామము నుచ్చరించుటవలన సహస్ర బ్రహ్మహత్యా పాపములను నూరుసువర్ణస్తేయ పాతకములను, సురాపానశతకమువలన సంభవించిన కల్మషములను నశించును.

౪౦. తా॥ శ్రీరఘునాధుని నామములను యేమనుజులు కీర్తించెదరో వారు సర్వపాపవిముక్తులై విష్ణుమందిరమునందు బ్రహ్మానందముతో నుండెదరు.

శ్రుత్వా యమో విశ్వసృజశ్చ వాక్యం । నివృత్తకోప శ్చతు
రాననస్య । భృత్యై స్తత స్సంయమనీ । మగాత్పురీం పున
స్తథా విశ్వసృజం ప్రణమ్య॥ ౪౧

ఏవం శ్రుత్వా రామనామ ప్రభావం పరమేశ్వరాత్ ।
తుష్టా రామేతి నామోక్త్వా భక్త్యాఽథ పతిమాహ సా॥ ౪౨

[1]ధన్యాస్మ్యనుగృహీతాస్మి కృతార్థాస్మి దయానిధే ।
యద్రామనామమాహాత్మ్యం శ్రుతం త్వన్ముఖఃసృతం॥ ౪౩

దేవేశ మహిమ స్త్వేవం రామనామ్న స్త్వవ కేవలం ।
శ్రీరామచరితే కీదృక్ఫలం రామాయణే వద ॥ ౪౪

శివః॥ రామాయణ ఫలం దేవి రామో వేత్తి నచాపరః ।
తథాపి ద్యథాబుద్ధి వక్ష్యే శృణు సమాహితా॥ ౪౫

రామాయణకథా దేవి శతకోటిప్రవిస్తరా ।
శ్రుత్వాయత్రాక్షరం మర్త్య స్సర్వపాపైః ప్రముచ్యతే॥ ౪౬

బ్రహ్మలోకేచ సతతం శతకోటి ప్రవిస్తరం ।
బ్రహ్మణాశ్రూయతేనిత్యంమార్కండేయాద్ద్విజోత్తమాత్॥ ౪౭

1. తత్త్వసంగ్రహణ రామాయణే.

౪౧. తా॥ యముడు బ్రహ్మవాక్యములను వినినవాడై కోపరహితుడై బ్రహ్మదేవునకు నమస్కరించి తదానతిఁ బొంది తనపట్టణమునకు వెళ్లెను.

౪౨. తా॥ ఇవ్విధముగఁ రామనామమహాత్మ్యమును పరమేశ్వరునివలనఁ బార్వతి విని యాశ్చర్యసంతోషములఁ బొంది రామయను నామోచ్చారణముఁ జేసి భుజించి తిరిగి పరమేశ్వరునితో నిట్లనెను.

౪౩. తా॥ ఓదయానిధీ! నీముఖారవిందమునఁ బయలువెడలిన రామనామ మహాత్మ్యమనెడి మకరందమును గ్రోలుటచే నేనుధన్యాత్మురాలను కృతార్థురాలనైతిని

౪౪. తా॥ మహాదేవా? కరుణా సముద్రా? రామయను నామమునందే యిట్టిమహిమ యుండెనే యీరామచరితమగు రామాయణమునందెట్టి మహిమ యుండెనో యనుగ్రహించి నాకుఁజెప్పుమని పార్వతి పరమేశ్వరునిఁ బ్రశ్నించెను.

౪౫. తా॥ పరమేశ్వరుడు పార్వతితో నిటులఁజెప్పనారంభించెను ఓదేవి! రామాయణ మహిమయును, రాముడొక్కడే పూర్తిగ నెఱుగును. గాని యితరుడెప్పుడును బూర్తిగ నెఱుగడు.
అట్లయ్యును నాబుద్ధికిఁదగినటులఁ జెప్పగలను సావధానచిత్తము గలిగి వినుమనియెను.

౪౬. తా॥ మఱియు నోదేవి, రామచరితము శతకోటి విస్తృతమై యుండెను. ఆ రామాయణమునందొక యక్షరమును వినినను సమస్తపాపములు నశించును.

౪౭. తా॥ ఓదేవి! శతకోటి విస్తరమగు నీ రామచరితము నెల్లప్పుడు బ్రహ్మలోకమున బ్రహ్మదేవుడు, మార్కండేయ మహర్షివలన వినుచుండును.

బ్రహ్మలోకే విష్ణులోకే కైలాసే విష్ణుమందిరే ।
అష్టదిక్పాల లోకేషు నాగాదీనాం చ సద్మసు॥ ౪౮

జనభ్వాద్యేషు లోకేష్వావ్యాప్య విశ్వం వ్యవస్థితా ।
సకృద్రామాయణం శ్రుత్వా జన్మ పావన ముత్తమం ॥ ౪౯

రామాయణకథామేవ యే శృణ్వంతి నరా భువి ।
విధూతపాపాస్తే యాంతి విష్ణులోకం సనాతనం ॥ ౫౦

శృణ్వన్ రామాయణం భక్త్యా యః పాదం పదమేవ వా ।
స యాతి బ్రహ్మణ స్థానం బ్రహ్మణా పూజ్యతే సదా ॥ ౫౧

అత్రైవోదాహరంతీమ మితిహాసం పురాతనం ।
విప్రః కశ్చిన్మహాబుద్ధిః రామార్చన పరోఽభవత్ ॥ ౫౨

గచ్ఛన్ గ్రామాంతరం మధ్యేమార్గం వటతరో రధః ।
స్నాత్వా సరసి తత్తీరే రామాయణ మథాపఠత్ ॥ ౫౩

తులాద్రవ్య గ్రహోద్భూతాద్బ్రాహ్మణా బ్రహ్మరాక్షసాః ।
సంస్థితా స్తత్ర బహవో వట వృక్షే సువిస్తరే ॥ ౫౪

---

1 తత్త్వసంగ్రహరామాయణము

౪౮-౪౯. తా॥ బ్రహ్మలోకమునను, వైకుంఠమునందును, కైలాసమునందును అష్టదిక్పాలక లోకమునందును నాగలోకమునందును జనలోకము, భూలోకము మొదలగు లోకముల యందును, వ్యాపించి యుండెను. ఒకపర్యాయమైనను రామాయణమును వినినవాని జన్మము పావనమని చెప్పనొప్పును.

౫౦. తా॥మఱియు రామాయణకథను నేమనుజులు శ్రవణముఁజేయుదురో వారలు సర్వపాపవిముక్తులై శాశ్వతమగు వైకుంఠమునుఁబొందగలరు.

౫౧. భక్తిపూర్వకముగ రామాయణమునందలి శ్లోకమునైనను, నొక పాదమునైనను నొకపదమునైనను వినినవాడును, బ్రహ్మలోకమునుఁ బొంది బ్రహ్మచేఁ బూజింపఁబడుచుండు నన రామాయణమునుఁ బూర్తిగ వినువారిఫలముఁజెప్పునది యేమియనెను.

౫౨. తా॥ ఓదేవీ! నేను చెప్పునదంతయు స్తోత్రపరమని తలపకుము. ఇవ్విషయమునఁ బురాణములందు చెప్పిన పురాతనమైన యితిహాసమునుఁజెప్పెదవినుము. పూర్వకాలమునందొక బ్రాహ్మణుడు రామార్చనపరుడైయుండెను.

౫౩. తా॥ ఆబ్రాహ్మణుడు గ్రామాంతరము వెళ్ళుచు మార్గమధ్యమున నొక సరోవరము కన్పడగా నాసరస్సులో స్నానమునుఁజేసి తత్తీరమునందలి వటవృక్షముక్రింద కూర్చొని రామాయణ పారాయణముఁ జేయుచుండెను.

౫౪. తులాభారము తూగిన ద్రవ్యమును గ్రహించినందునఁ గొందఱు బ్రాహ్మణులు బ్రహ్మరాక్షసులై యావటవృక్షముపై నుండిరి.

రామాయణకథాపాఠే మంగళాన్యకరో ద్విజః
రామాయణ ప్రభావేణ సర్వే నాశితపాతకాః ౯౫

దివ్యరూపధరా భూత్వా దేవానీతవిమానగాః
రామాయణపరంతం తం నమస్కృత్వా బ్రువంశ్చతే ॥ ౯౬

వైభవం భవతో౽ధీనం పరలోక విజృంభితం
శ్రుతా రామాయణకథా త్వం విశిష్టో౽పి వాచకః ॥ ౯౭

ముక్తింగతా వయం సర్వే భవతో౽స్య చ దర్శనాత్
రామాయణకథాం శ్రుత్వా వయం పాపస్య నిర్గమాత్
ఆరుహ్య స్వర్గసౌఖ్యాని భజామః కృతినో యథా ॥ ౯౮

ఇత్యుక్త్వా బ్రహ్మ రక్షాంసి పరిక్రమ్యప్రణమ్యతం ।
దేవత్వం సమనుప్రాప్యయయుర్దేవగతింతదా ॥ ౯౯
రామాయణఫలందేవి శ్రుత్వైవం ప్రాహ శంకరం ॥ ౧౦౦

పార్వతీ॥ భగవన్ దేవదేవేశ శ్రీరామాయణ వైభవం
శ్రుత్వాత్వన్ముఖతో౽భావం కృతార్థాహంనసంశయః ॥౧౦౧

ఇత్యాశ్చర్యరామాయణే
రామాయణ మాహాత్మ్యం సంపూర్ణం

తత్త్వ సంగ్రహరామాయణే రామోత్సవ రత్నాకరేచ

౫౫-౫౬. ఆవటవృక్షము క్రిందున రామాయణ పారాయణముఁ జేయుచున్న బ్రాహ్మణుడు రామాయణమునందలి మంగళ శ్లోకములనుఁ బఠించుచుండగా వటవృక్షముపై నున్న బ్రహ్మరాక్షసులు మంగళ శ్లోకములనువినినమాత్రముననే సర్వపాపవిముక్తులై దివ్యరూపములను ధరించి తమకొఱకుఁ దీసికొనిరాబడిన విమానముల నెక్కినవారలై రామాయణమునుఁజదువుచున్న బ్రాహ్మణునకు నమస్కరించి యిటులఁబల్కిరి.

౫౭. తా॥ ఓద్విజోత్తముఁడా! పరలోక వైభవము నీయధీనమైయున్నది. సర్వపాప హరమగు రామాయణకథను నీవు పఠింపగా మేము వింటిమి. నీవు గొప్ప కథకుడవు, అని యాబ్రాహ్మణుని బ్రహ్మరాక్షసులు పొగడిరి.

౫౮. మఱియు నిట్లనిరి. ఓ మహాత్మా! నీ దర్శనమునను నీవు పఠించిన రామాయణ శ్రవణము వలనను మాపాపములన్నియు నశించి మేము ముక్తినిఁబొంది విమానములనెక్కి పుణ్యవంతులవలె స్వర్గసౌఖ్యములనొందఁ బోవుచుంటిమి.

౫౯-౬౦. ఇవ్విధముగ బ్రహ్మరాక్షసులు చెప్పి బ్రాహ్మణునకు నమస్కరించి దివ్యరూపములతో దేవలోకమునకుఁబోయిరి. ఇవ్విధముగ శంకరుడు రామాయణ ఫలమునుఁ జెప్పగాఁ బార్వతి విని సంతసమునుఁబొంది శంకరునితో నిటులఁబల్కెను.

౬౧. ఓ దేవదేవా! నీ వలన రామాయణ మాహాత్మ్యమునువిని కృతార్థురాలనైతినని పరమేశ్వరునితోఁ బల్కెను.

ఆశ్చర్యరామాయణమున
రామాయణ మహాత్మ్యము సంపూర్ణము.

శ్రీమదాశ్చర్య రామాయణే

బాలకాండే ప్రథమ స్సర్గః

వందామహే మహేశానచండకోదండ ఖండనం ।
జానకీ హృదయానంద చందనం రఘునందనం ॥ ౧

*ఏకదా మునయ స్సర్వే నానారణ్యనివాసినః ।
సత్రయాగం ప్రకుర్వాణా స్సంస్థితా నైమిశే వనే ॥ ౨

*ఏతస్మిన్సమయే తత్ర సమాగాద్రోమహర్షణః ।
తం పూజయిత్వా పప్రచ్ఛు ర్వ్యాసశిష్యం తపోధనాః ॥ 3

---

* ౨ వ్యా॥ ఏకదేతి - నైమిశమితి - ఏకదా మహర్షయః వేధసోఽంతికం గత్వా తపస్తప్తు మేకం పావనం స్థలం ప్రదర్శయేతి ప్రార్థయామాసుః తదా బ్రహ్మా కుశైర్నేమిం (చక్రం) కృత్వా హస్తేన తాం గృహీత్వా మునీ నవాదీత్ భో మహర్షయః మయేయముత్సృజ్యతే యత్రేయం పతేత్ తత్స్థలం పవిత్రమిత్యుక్త్వా, నేమిందూరతస్త్యాజయామాస యత్ర నేమిః పతితా తత్స్థలం నైమిశమభూత్, తత్థలస్యారణ్యమయత్వా న్నైమిశారణ్యమిత్యాఖ్యా సమజనీతి.

నానారణ్యాని ధర్మారణ్య వింధ్యారణ్యాదీని పుణ్యారణ్యానీత్యర్థః.

* 3 వ్యా॥ రోమహర్షణ ఇతి. యస్య సుభాషితైః శ్రోతౄణాం శరీరేషు రోమహర్షణం (రోమాంచః) జాయతే సరోమహర్షణ ఇతి వాయుపురాణే 1 అధ్యాయే ప్రతిపాదితం.

ఆశ్చర్య రామాయణమునందు

బాలకాండ ప్రారంభము.

౧ తా॥ మహేశ్వరుని ధనువును ఖండించినవాడును, జానకీహృదయానంద కరుడునగు శ్రీరామచంద్రుని నమస్కరించెదను.

౨*తా॥ ఒకానొకప్పుడు నానారణ్యములయందుడెడి మహర్షులందఱును నైమిశారణ్యమునందుఁగలసి దీర్ఘ సత్రయాగమునుఁజేయుచుండిరి.

౩*తా॥ ఈసమయమునందు నచ్చటకు రోమహర్షణుఁడను వ్యాసశిష్యుడు వచ్చెను. అచ్చటి మహర్షులు వ్యాసశిష్యుడగు నా రోమహర్షణుని బూజించి ప్రశ్నించిరి.

---

*వ్యా॥ నైమిశారణ్యమనగాఁ బురాణముల యందివ్విధమునఁ జెప్పబడి నది.(ఏమన)ఒకప్పుడు మహర్షులు బ్రహ్మదేవునొద్దకువెళ్ళి మేము తపస్సు చేసికొనుటకుఁ బవిత్రమయిన స్థలమునుఁ జూపుమని ప్రార్థించిరి. అప్పుడు బ్రహ్మదేవుడు మహర్షులతో నిట్లనెను. ఓ మహర్షులారా కుశలతో నేనొక చక్రమునుఁగల్పించి దూరముగా విసరివేయుదును ఈకుశచక్రమెచ్చటబడునో యదిపవిత్ర స్థలముగా భావింపుడని చెప్పి యానేమిని (చక్రమును)ఎగరవేసెను. ఆనేమి (ఆచక్రము)పడినప్రదేశము నైమిశమయ్యెను. అది యరణ్యప్రదేశ మగుటవలన నైమిశారణ్యమని పిలువబడుచున్నది.

నానారణ్యములనగ ధర్మారణ్యము, వింధ్యారణ్యము, మొదలగు పుణ్యారణ్యములు.

✓ * (రోమహర్షణుడు) ఏమహనీయుని కథాశ్రవణముచేత భక్తులగు శ్రోతలకు, రోమహర్షణము(ఆనందముచే శరీరమున గగుర్పాటు) కలుగునో యామహాత్మునకు రోమహర్షణుడను పేరు కలిగెనని వాయుపురాణమునందు 1 అధ్యాయమునఁ జెప్పబడినది.

పౌరాణిక మహాబుద్ధే రోమహర్షణ సువ్రత
త్వత్తశ్శ్రుతామహాపుణ్యాః పురా పౌరాణికీకథాః ॥ ౪

స మనో నిర్మలం జాత మస్మాకం రోమహర్షణ ।
తస్మాద్రామకథాం బ్రూహి పాపహాం చిత్తశుద్ధిదాం ॥ ౫

రామాయణాని బహుశ స్సంతీతి శృణుమో వయం ।
తేషాం సారం సముద్ధృత్య కథాం త్వం వక్తుమర్హసి ॥ ౬

సూర్యవంశభవానాంహి రాజ్ఞాం చారిత్ర ముత్తమం ।
ప్రథమం సంగ్రహేణోక్త్వా త్త్వాసూర్యాజసుతావధి ।
పశ్చాత్త్వం రఘువీరస్య చరితం విస్తృతం వద ॥ ౭

సూతః॥ ధన్యాయూయం ద్విజశ్రేష్ఠాః యేషాంవోమతి రీదృశీ
రఘువీర పదద్వంద్వ మకరంద స్పృహావతీ ॥ ౮

సఫలం జీవితం మేఽద్య యద్రామ స్సంస్మరితః పునః ।
సురాసురకిరీటౌఘ మణి నీరాజితాంఘ్రికః ॥ ౯

రావణారికథావార్తా మశక్యో మాదృశైః కియాన్ ।
యత్ర బ్రహ్మాదయో దేవా మోహితా నవిదంత్యపి ॥ ౧౦

తథాపి వో మయా త్వద్య వక్తవ్యం స్వీయశక్తితః ।
పక్షిణ స్స్వగతిప్రాయం ఖే గచ్ఛంతి సువిస్తరే ॥ ౧౧

౪. సర్వపురాణములనుఁ దెలిసిన మహాబుద్ధిమంతుడ వగు నో రోమ హర్షణుడా! పూర్వమునందు నీవలన మేము సర్వపురాణ గాథలను విని యుంటిమి.

౫. ఓ రోమహర్షణుడా నీవలన పురాణములన్నియు వినినను నాకు చిత్త శుద్ధి కలుగనందునఁ జిత్తశుద్ధినిఁ జేయునదియును, సర్వపాప హరమునగు రామకథను జెప్పుము.

౬. తా॥ రామాయణము లనేకములుగా నున్నవని వినుచున్నాము ఆరామా యణము లన్నిటిలోని సారమునెత్తి యొక కథగా జెప్పుము.

౭½. తా॥ మఱియును సూర్యవంశపురాజుల చరిత్ర మత్యద్భుతముగాన ప్రథముడైన సూర్యుడు మొదలుగ దశరథుని పర్యంతముగల కథా భాగమును సంగ్రహముగ జెప్పి యనంతరము సూర్యవంశ మణి యగు నా రామచంద్రుని కథావృత్తాంతమును విస్తారముగ వర్ణింపుమని మహర్షులు కోరిరి.

౮½. తా॥ రోమహర్షుడు ఇట్లు చెప్పఁదొడంగెను. ఓ మహర్షులారా! మీరు చిత్తము శ్రీరాముని పాదారవిందముల యందలి మకరందమును గ్రోల నుద్యమించిన కతంబున మీరు ధన్యాత్ములైతిరి.

౯½. మఱియు రోమహర్షులారా! మీరు ధన్యాత్ముల గుటయే కాదు సురాసురుల కిరీటములందలి మణులచే నీరాజింపబడు పాద పద్మములుగల యారాముని స్మరణము నాకు లభించినందున నేనును కృతార్థుడనైతి. నా జన్మము సఫలమయ్యెను.

౧౦½. తా॥ మహర్షులారా! బ్రహ్మాది దేవతలును మాయామోహితులై యే రామకథను బూర్ణముగ దెలియజాలకుండిరో యీరామకథ యనెడి మహాసముద్రమున నాబోటియల్పు డొక దోమయని చెప్పనొప్పును (అనగా మహాసముద్రమువంటి యీ రామకథను వర్ణించిచెప్పుటకు నేనెంతవాడనని భావము.

౧౧½. తా॥ అట్లయ్యును, బహువిశాలమగు నాకాశమునందుఁ బక్షులు తమ గమనానుసారము సంచరించిన విధమునఁ నాశక్తికొలది మీకుఁ జెప్పెదను.

రఘునాథస్య సత్కీర్తిస్సమృద్ధిం నిర్మలీమసాం ।
కరిష్యతేఽగ్నిసంపర్కాత్కనకం త్వమలం యథా ॥ ౧౨

పురా కైలాసశిఖరే పార్వతీం ప్రతి శంకరః ।
తత్పృష్టో యాం కథాం ప్రాహ తామేవాద్య వదామి వః ॥ ౧౩

ఏవముక్త్వా మునిస్సర్వాన్ ధ్యానస్తిమితలోచనః ।
జ్ఞానేనాలోక్య తాం చిత్రాం కథాం వక్తుముపాక్రమత్ ॥ ౧౪

కథాప్రారంభః

1 ఆదినారాయణాద్బ్రహ్మా బ్రహ్మణోఽభూన్మరీచిర్దివ్యదేహస్సుతః ।
మరీచేః కశ్యపః పుత్రః లోకేసృష్టిప్రవర్ధకః ॥ ౧౫

2 అదితి స్సుషువే పుత్రమాదిత్యం కశ్యపా ద్ద్విజాః ।
సూర్యస్య పత్నీ సంజ్ఞాఽభూత్తనయా విశ్వకర్మణః ॥ ౧౬

అసూత తపసా సాతు మనుం జ్యేష్ఠం వివస్వతః ।
యమాపునరసూతా సా యమునంచ యమునాంతతః ॥ ౧౭

శ్యామవర్ణంచ తద్రూపం దృష్ట్వా సంజ్ఞా వివస్వతః ।
అసహంతీ స్వకాం ఛాయాం సవర్ణాం నిర్మమే తదా ।
ప్రాంజలిః ప్రయతా భూత్వా ఛాయా సంజ్ఞామభాషత ॥ ౧౮-౧౯

1 ఆనందరామాయణే 2 వాయుపురాణే 84 అధ్యాయేచ

౧౨ మహర్షులారా! సువర్ణమునందలి మాలిన్య మగ్నిసంపర్కముచేఁ బోయిన విధమున నా బుద్ధియందలి మాలిన్యము రఘువీరుని సత్కీర్తిని వర్ణించుటచే నశింపగలదు.

౧౩ తా॥ మహర్షులారా! మీరలు నన్నడిగిన విధముననే పూర్వమునఁ గైలాసపర్వతమునం దొకప్పుడు పార్వతి పరమేశ్వరుని రామ కథనుఁ జెప్పఁగోరినదిగాఁ బ్రశ్నించెను. అప్పుడు పార్వతికిఁ బరమేశ్వరుఁడు చెప్పిన కథనే నేనిప్పుడు మీకుఁ జెప్పెదను వినుఁడని రోమహర్షణుఁడు మహర్షులతో ననెను.

౧౪ తా॥ పైవిధముగ రోమహర్షణుఁడు మహర్షులతోఁ జెప్పి నేత్రములను మూసి ధ్యానముచేసి సమస్తమును జ్ఞానదృష్టిచేఁ జూచి మహర్షులకుఁ జిత్రమగు కథానకమునుఁ జెప్ప నారంభించెను.

(కథాప్రారంభము)

౧౫ ఓ మహర్షులారా! నారాయణమూర్తివలన బ్రహ్మయు బ్రహ్మవలన మరీచియు వానివలన కశ్యపుడును జనించిరి.

౧౬ కశ్యపునకదితియందు సూర్యుఁ డుద్భవించి తపస్సుచేత గ్రహరాజై యున్నాఁడు విశ్వకర్మపుత్రికయగు సంజ్ఞాదేవిఁ బెండ్లియాడెను.

౧౭ ఆ సంజ్ఞాదేవియుఁ దపముఁ జేసి యా తపోబలముచే సూర్యునివలన నొక పుత్రునిఁ గనెను అపుత్రునకు వైవస్వత మనువను నామముండెను. పిమ్మట వారిరువురకు పుత్రుఁడును పుత్రియు జన్మించిరి. ఆ పుత్రునకు యముఁడనియుఁ బుత్రికకు యమునయనియు నామములై యున్నవి. పైవిధమున మనువు, యముఁడు, యమున, అను ముగ్గురు సంజ్ఞాదేవికి సూర్యునివలనఁ గలిగిరి.

౧౮-౧౯ తా॥ సంజ్ఞాదేవి దుస్సహమగు సూర్యుని తేజస్సును సహింపలేనిదై తనతో సమానాకారముగల ఛాయను (నీడను) తన తపోమహిమచే బ్రాణవంతురాలునుగా నిర్మించెను.
అచ్ఛాయాదేవి ప్రాంజలియై సంజ్ఞాదేవితో నిట్లనెను.

1 శ్లో॥ వదస్వేతి। మయా కార్యంసా సంజ్ఞా తా మథాబ్రవీత్
అహం యాస్యామి భద్రం తే। స్వమేవ భవనం పితుః ౧౦

శ్లో॥ త్వయేహ భవనే మహ్యం వస్తవ్యం నిర్విశంకయా
ఇమౌ చ బాలకౌ కన్యా రక్షణీయా స్త్వయా మమ॥ ౧౧

శ్లో॥ భర్త్రేనైనైవ మాఖ్యేయ మిదం భగవతే త్వయా
ఏవ ముక్తాఽబ్రవీత్స్వఙ్గాంఛాయా ప్రాంజలిసంయుతా ౧౨

1శ్లో॥ ఆకేశ గ్రహణా ద్దేవి ఆశయం నైవ కర్హిచిత్
ఆఖ్యాస్యామి మతం తే త్వంగచ్ఛ దేవి! స్వమాలయం ౧౩

శ్లో॥ సమాధాయ చ తాం సంజ్ఞా తథేత్యుక్తా తయాచ సా
త్వష్టు స్సమీప మగమ ద్వ్రీడితేవ తపస్వినీ॥ ౧౪

శ్లో॥ పితా తా మాగతాం దృష్ట్వాక్రుద్ధ స్సంజ్ఞామథాబ్రవీత్
భర్తుస్సమీపం గచ్ఛ త్వం మా జుగుప్సదివాకరం॥ ౧౫

శ్లో॥ అగమ ద్బడబా భూత్వాఽచ్ఛాద్య రూప మనిందితా
ఉత్తరా న్సా కురూన్గత్వా। తృణాన్యథ చచార సా ౧౬

శ్లో॥ ద్వితీయాయాంతు సంజ్ఞాయాం సంజ్ఞేయమితి చింత్యతాం
ఆదిత్యో జనయామాస పుత్రౌ వాదిత్యవర్చసౌ॥
శనైశ్చరం మనుం చాన్యంఛాయా దేవ్యాంతపః పరం॥ ౧౭

---

1 వాయుపురాణే 84 అధ్యాయః

౨౦-౨౧ ఓ సంజ్ఞాదేవి! నన్ను నీవిటుల నిర్మించుటకు కారణముఁ గావలసిన కార్యమేదియో చెప్పుము. అని ఛాయాదేవి పల్కఁగా, సంజ్ఞాదేవి, యా ఛాయాదేవితో నివ్విధముగఁ జెప్పెను. నీకు శుభము గలుగుగాక! నేను నా పుట్టినింటికి వెళ్ళెదను. నాకుఁ బ్రతినిధిగ నీవు నా గృహంబుననుండి నా యిద్దరు పిల్లలను రక్షించుచుండుము.

౨౨ మఱియు నా వృత్తాంతమును నా భర్తయగు సూర్యునకుఁ జెప్పకుము. అని చెప్పఁగా ఛాయాదేవియుఁ జేతులు జోడించి సంజ్ఞాదేవితో నిటులం బల్కెను.

౨౩ ఓ దేవి, నాకు బ్రాణసంకటము కలుగునంతవఱకు నేను చెప్పను నీవు పితృగృహమునకు వెళ్ళుమనెను.

౨౪ అపుడు సంజ్ఞాదేవి, ఛాయను సమాధానపరచి లజ్జపడుచు, దీనురాలవలె పితృగృహమునకు వెళ్ళెను.

౨౫ తా॥ సంజ్ఞాదేవి తండ్రియగు విశ్వకర్మ, తన గృహమునకు వచ్చిన కొమార్తెనుఁ జూచి కోపమునొంది, యిటులఁ బుత్రికతోఁ బల్కెను, పుత్రీ! నీవు, తిరిగి, భర్తృసమీపమునకుఁ బొమ్ము. భర్తయగు సూర్యు నవమానించి యిటుల వచ్చుట, యుక్తము కాదనెను.

౨౬ పూజ్యురాలగు సంజ్ఞాదేవి, పైవిధమున తండ్రి చెప్పఁగ నచ్చటనుండి బయలుదేరి నిజరూపమునుఁ గప్పిపుచ్చి, యాడగుఱ్ఱము రూపమును ధరించి, యుత్తర కురుదేశమునొంది యచ్చట తృణములను భక్షించుచుండెను.

౨౭।౮ తా॥ సంజ్ఞాదేవికిఁ బ్రతినిధియగు ఛాయను సంజ్ఞాదేవియని తలచి యామెతో సూర్యుడు సుఖించుచుఁ నామెవలన శనైశ్చరుడు సావర్ణిమనువను నిద్దఱు పుత్రులనుఁ బడసెను.

శ్లో॥ ఛాయా తు పార్థివే సా వై । స్వపుత్రే ద్వితయే యథా
చకారాభ్యధికం స్నేహం న తథా పూర్వజేషు వై॥
మనుస్తచ్చాక్షమత్తస్యాం యమస్తస్యైవచాక్షమత్॥ ౨౮-౨౯

శ్లో॥ ఏవమాసీచ్చబహుశో సాపత్న్యాద్దతిదుఃఖితః ।
తాం వై రోషాచ్చ బాల్యాచ్చ భావినోఽర్థస్య వై బలాత్ ।
పదా సంతర్జయామాస ఛాయాం వైవస్వతో యమః ॥ ౩౦

1 శ్లో॥ సా శశాప తతః క్రోధాత్ సవర్ణా జననీ యమం ।
పదా తర్జయసే యస్మాత్ పితృభార్యాం యశస్వినీం॥
తస్మాత్తవైష చరణః పతిష్యతి నసంశయః। ౩౧-౩౨

శ్లో॥ యమస్తు తేన శాపేన। భృశం పీడితమానసః ।
మనునా సహ ధర్మాత్మా పితుః సర్వం న్యవేదయత్॥ ౩౩

శ్లో॥ ఆదిత్యస్త్వాహ పుత్రేజ్ఞా । సమగ్రం తనయేషు వై ।
తుల్యేష్వప్యధికః స్నేహః కేషుచిత్క్రియతే త్వయా॥ ౩౪

శ్లో॥ సా తత్పరిహరంతీ వై । నాచచక్షే వివస్వతః॥ ౩౫
తాం శప్తుకామో భగవాన్నాశాయ కుపితః ప్రభుః।
సా తస్మై సర్వం యథావృత్తం ఆచచక్షే వివస్వతః॥ ౩౬

శ్లో॥ దదర్శ యోగమాస్థాయ । స్వాం భార్యాం వడబాం తథా।
అదృశ్యాం సర్వభూతానాం । తేజసా యమితాం చ॥ ౩౭

---

1. వా॥ పు॥ 84 అ. లింగపురాణే 85 అ. శివరామాయణేచ.

౨౮-౨౯ ఛాయాదేవి తన పుత్రులయందెట్టి ప్రేమతో నుండెనో, సంజ్ఞా దేవిపుత్రులయందట్టి ప్రేమతో నుండకపోయెను. ఛాయాదేవిదుష్కృత్యమును మనువు సహించెను కాని యముడు సహింపకపోయెను.

౩౦. యముడు ఛాయాదేవివలన ననేకపర్యాయము లవమానింపబడి బహుదుఃఖితుడై రోషముచేతను, బాల్యముచేతను, భావికార్యబలముచేతను, కాలితో దన్నెదనని ఛాయను భయపెట్టెను.

౩౧-౩౨. పిమ్మట ఛాయాదేవి కోపముతో యముని శపించెను. ఓరీ యముడా! యశస్విపత్నురాలను తల్లియగు నన్ను పాదముతో దన్నెదనని భయపెట్టినకతంబున నీపాదము పడిపోగాక యని శపించెను.

౩౩. తా॥ యముడా శాపముచేతను మిక్కిలి పీడింపబడిన మనస్సుగలవాడై తన సోదరుడగు వైవస్వత మనువుతోగూడ దండ్రిసమీపమునకు వెళ్లి వృత్తాంతమునంతను దెలియజేసెను.

౩౪. తా॥ సూర్యుడు ఛాయాదేవితో నిట్లు బల్కెను. ఓ ప్రియురాలా! నీకు కొడుకులందఱు సమానులైనను, గొందఱియందే యధిక ప్రేమతో నుండుటకు గారణంబేమనెను.

౩౫. తా॥ వైవిధముగ భర్తయగు సూర్యుడు ఛాయాదేవిం బ్రశ్నించినను సమాధానము జెప్పకుండెను.

౩౬. తా॥ ఛాయాదేవి సమాధానము చెప్పని కారణమున సూర్యుడు కోపించి నశింపుమని శపింప నుద్యుక్తుడు కాగా నప్పుడు భయమొంది ఛాయాదేవి సూర్యునకు జరిగిన వృత్తాంతము నంతను యథార్థముగా జెప్పెను

౩౭. తా॥ అప్పుడు సూర్యుడు యోగదృష్టిచేత తన భార్యయగు సంజ్ఞాదేవి నాడగుఱ్ఱము రూపముతో సర్వభూతములకు నవధ్యురాలై యుత్తరకురుదేశమునందున్న దానినిగా దెలిసికొనెను.

శ్లో॥ అశ్వరూపేణ మార్తాండ స్తత్రగత్వాశ్వయాన్వితః
జనయామాసనాసత్యం దస్త్రింతస్యామశ్వినౌ॥ ౩౭

సంజ్ఞాదేవీం సమాశ్వాస్య రవి స్తాం గృహ మానయత్

విశ్వకర్మా సుతాం ద్రష్టుం సమాగాద్రవిమందిరం॥ ౩౮

రవి మాహ తత స్త్వష్టా సాంత్వపూర్వం ద్విజోత్తమాః ౩౯

1 తవాసహంతీ భగవన్ మహత్తేజ స్త్వమానుదం ।
బడబారూప మాస్థాయ గతా సంజ్ఞా దివాకర॥ ౪౦

అపనేష్యామి తే తేజో యంత్రే కృత్వాదివాకర ।
తథేత్యుక్త స్స రవిణా భ్రమం కృత్వా దివాకరం॥ ౪౧

పృథక్చకార తత్తేజః విష్ణోశ్చక్ర మకల్పయత్ ।
త్రిశూలంచైవ శర్వస్య వజ్ర మింద్రస్య చాధికం॥ ౪౨

ఏవం శ్రుత్వా రవే ర్వృత్తం పప్రచ్ఛూ రోమహర్షణం ।
ఋషయ స్తుష్టమనసో మహాశ్చర్యకరం తదా॥ ౪౩

శ్లో. సూర్యపుత్రకథాం శ్రోతుంపరం కౌతూహలంహి నః
యమస్యశాపముక్తించ వద న స్సూత సత్వరం॥ ౪౪

---

1 మాత్స్య 11 అధ్యాయే

౩౭. తా॥ అనంతరము సూర్యుఁ డశ్వరూపమునొంది బడబారూపముతో (ఆడగుఱ్ఱపు రూపముతో) నున్న సంజ్ఞాదేవియొద్దకు వెళ్ళి యామెనుఁ గలిసి యామెయందు దేవవైద్యులగు నశ్వినీదేవతల నిద్దఱను బుట్టించెను. (వారికే నాసత్యుడనియు దస్రుడనియు నామములు.)

౩౮. తా॥ అనంతరము సూర్యుడు సంజ్ఞాదేవితో దార్చియామెను స్వగృహమునకుఁ దీసికొనివచ్చెను విశ్వకర్మయును సంజ్ఞాదేవి సూర్యునింటికి వచ్చినదని తెలిసి తనపుత్రికయగు సంజ్ఞాదేవిం జూచుటకు సూర్యగృహమునకు వచ్చెను.

౩౯. తా॥ ఓమహర్షులారా? పిమ్మట విశ్వకర్మ. సూర్యునిఁజూచి సామవాక్యములతో నిట్లు పలికెను.

౪౦. తా॥ భగవానుడగు నో సూర్యుడా? అంధకారమునుఁ బోఁగొట్టునదియు మహత్తరమునగు నీ తేజస్సును నాకూతురు, సహింపలేక బడబారూపమునొంది (ఆడగుఱ్ఱముకూపమునొంది) కురుదేశమునకు వెళ్ళిపోయెను

౪౧-౪౨. తా॥ ఆ కారణమువలన నీ తేజస్సును యంత్రమునందుంచి కొంతభాగమును దగ్గించెదను. అని విశ్వకర్మ చెప్పగా నందుకు సూర్యుఁ డంగీకరించెను అప్పుడు విశ్వకర్మ సూర్యుని, భ్రమియందుంచి యతని తేజస్సును సానబట్టెను అట్లుసానబట్టగావచ్చిన తేజస్సుతో విష్ణుమూర్తికిఁ జక్రమును, శంకరునకుఁ ద్రిశూలమును దేవేంద్రునకు వజ్రాయుధమును విశ్వకర్మ చేసియిచ్చెను.

౪౩. తా॥ ఇవ్విధముగా మహైశ్వర్యుడగు సూర్యుని వృత్తాంతమును. రోమహర్షణుడు చెప్పఁగా మహర్షులువిని సంతసించి తిరిగి యారోమహర్షణునిఁ బ్రశంసించిరి.

౪౪. తా॥ ఓ రోమహర్షణుడా? సూర్యపుత్త్రికలకథనుఁగూడ మాకు వినుకుతూహలముండుటవలన జెప్పుము.–మఱియు. యమునకు ఛాయాదేవి వలన శాపముకలిగెనని చెప్పియుంటివి శాపవిముక్తి యతనికి నెట్లయ్యెనో యావృత్తాంతమును గూడఁ జెప్పుమని మహర్షులు సూతుని బ్రశ్నించిరి. (సూతునకే రోమహర్షణుడని నామాంతరము)

సూత॥శ్లో॥ఆరాధయ న్మహాదేవం లోకపాలత్వ ముత్తమం ।

పితౄణా మాధిపత్యం చ శాపమోక్షం యమ స్తథా

లబ్ధ్వా త్వేవ దేవస్య ప్రసాదా చ్ఛూలపాణినః॥ ౧౫౪

తథా మహాదేవసుతో యోఽసౌ ద్వితీయః కథితో మనుః।

పూర్వజస్య సవర్ణోఽసౌ సావర్ణి స్తేన కథ్యతే॥ ౧౬౪

శనిగ్రహత్వం యమునా నదీరూపం తథాఽభజత్ ।

వైవస్వతమనో ర్వృత్తం వదేయం శృణుత ద్విజాః॥ ౧౭౪

ఇత్యాశ్చర్యరామాయణే ప్రథమస్సర్గస్సమాప్తః.

౭౫-౭౬ సూతుఁడిట్లుఁ జెప్ప నారంభించెను. ఓ మహర్షులారా! యముఁడు ఛాయాదేవి వలన శపింపఁబడి యాశాపముచే నొకపాదము కళ్లిపడి పోఁగా దుఃఖితుఁడై పరమేశ్వరుని గూర్చి చిరకాలము తపముచేసి యాపరమేశ్వరుని యనుగ్రహమును సంపాదించికొని శాపవిముక్తిఁ గాంచి తిరిగి పడిపోయిన పాదమునుఁ బొందుటయే కాక యుత్తమమగు లోకపాలకత్వమును గూడ నాపరమేశుని యనుగ్రహము వలనఁ బొందఁగల్గెను.

౭౭-౭౮ తా॥ ఛాయాదేవియందు సూర్యునకుద్భవించిన రెండవ మనువు, సంజ్ఞాదేవి పుత్రుఁడగు వైవస్వత మనువుతో సమానవర్ణము గలవాఁడగుటచేతను సావర్ణి మనువని పిలువఁబడుచుండెను. (ఇందువచ్చు మన్వంతము సావర్ణిమన్వంతరమే)

౭౯-౮౦ తా॥ ఓ మహర్షులారా! ఛాయాపుత్రుఁడగు శనైశ్చరుఁడు, తపోబలముచే నవగ్రహములలో నొక గ్రహమగుటనుఁ బొందెను. సూర్యుని వలన సంజ్ఞాదేవియందు జనించిన యమున, నదీరూపమునొంది లోకోపకారిణి యయ్యె - సూర్యపుత్రులతో వైవస్వతమనువృత్తాంతమును జెప్పెదను - సావధానులై వినుఁడని సూతుఁడు శౌనకాది మహర్షులకుఁ జెప్పెను.

ఆశ్చర్యరామాయణమున

ప్రథమసర్గము సమాప్తమయ్యెను.

ద్వితీయ సర్గః.

* వైవస్వతమనుం భూమ్యాః పాలనేఽత్ర నియుక్తవాన్
తస్య శ్రద్ధా మనోః పత్నీ పతిభక్తిరతాఽభవత్ || ౧

అయోధ్యా నిర్మితా తేన పతి భూమౌ స ధర్మవిత్ |
ఏకదా స మనుర్దృష్ట్వా ముక్యక్త్వా గురుమబ్రవీత్ || ౨

యజ్ఞంకర్తుమనాశ్చాహం త్వయాఽంగక్రియతేయ ౩

అత్ర తీర్థం పరం నాస్తి నాస్తి శ్రేష్ఠా మహానదీ
ఆనయస్వ నదీం రమ్యాం మానసాత్పాపకాపహాం || ౪

తద్గురోర్వచనాద్రాజా మనుర్వైవస్వతో మహాన్
రణత్కృత్య మహాచాపం సందధే శరముత్తమం || ౫

శ్లో|| స శరో మానసం భిత్త్వా తస్మాన్నిష్కాస్య తాం నదీం
అయోధ్యామానయామాస పుధానందస్యమున్నిప|| ౬

శ్లో|| ఆనీతా సా శరేణైవ శరయూశ్చేతి కథ్యతే|
సరోవరాత్సముద్భూతా సరయూశ్చేతి కేచన|| ౭

---

* వాయుపురాణే ౮౫ అధ్యాయే శివరామాయణే.

రెండవ సర్గము.

౧౹ తా॥ బ్రహ్మదేవుడు సూర్యపుత్రుడైన వైవస్వతమనువును, భూపరిపాలనమునకు నియోగించెను. అతడు బ్రహ్మచే నియమింపఁబడి భూమండలమును ధర్మముగాఁ బరిపాలించుచుండెను ఆ వైవస్వతమనువునకు శ్రద్ధయనెడి భార్యకలదు. ఆమె పతిభక్తికలదై యుండెను.

౨ తా॥ ఆ వైవస్వతమనువు నయోధ్యయను పట్టణమును నిర్మింపఁజేసి యచ్చటనుండి రాజ్యపరిపాలనము చేయుచుండెను. వైవస్వతమనువు నొకానొకప్పుడు యజ్ఞమునుఁ జేయఁదలచి గురువగు వసిష్ఠునితో నిటుల పల్కెను

౨౹ తా॥ ఓ గురువర్యా! నీవంగీకరించితివేని నేనొక యజ్ఞమునుఁ జేయఁదలచితి ననెను.

3౹ తా॥ అప్పుడు వసిష్ఠు డిట్లనియెను. ఓ రాజా; నీవు యజ్ఞమునుఁ జేయఁబూనుట నాకు సంతోషమే కాని యిచ్చట మహానది కాని సరస్సుకాని లేదయ్యె (యజ్ఞము మహానదీ ప్రాంతమునఁ జేసినచో మహాఫలప్రదమని యాశయము) కాన మహాపాపహరమగు నొక రమ్యమగు నదిని మానస సరోవరమునుండి తీసికొని రమ్మనెను.

౪౹ తా॥ వసిష్ఠుని వాక్యమును విని వైవస్వతమనువు ధనుష్టంకారముఁ జేసి యా ధనువునందు బాణమును సంధించి విడిచెను.

౫౹ తా॥ ఆ బాణము మహావేగముగా, మానస సరోవరమును భేదించి యా సరోవరమునుండి యొకనదిని బయలుదేరఁదీసి మార్గమును జూపుచున్నదివలె నయోధ్యాపురికిఁ దీసికొనివచ్చెను.

౬౹ తా॥ ఆనది శరముచేఁ (బాణముచే) దీసికొనిరాఁబడినది కాన శరయూనది యని చెప్పఁబడుచున్నది. మఱికొందఱు మానస సరోవరమునుండి యుత్పత్తిగలది కాన సరయూ నది యని చెప్పుదురు.

అథాకరోత్పుత్రకామః పరమేష్ఠీం ప్రజాపతిః ।
తత్ర శ్రద్ధా దుహిత్రర్థం హోతారం సమయాచత ॥

తేన హోత్రపచారేణ కన్యేలానామ సాభవత్ ॥ ౨-౩

మిత్రావరుణయోస్తాసీత్ప్రసాదాత్పురుషస్తు సా ॥ ౧౪

*శ్లో॥ సుద్యుమ్న ఇతి విఖ్యాతస్త్రిషు లోకేషు పూజితః ।
గత్వా శరవణం తత్ర పునః స్త్రీరూపమాప సః ॥ ౧౫

వ్యా॥ *సుద్యుమ్న ఇతి సుద్యుమ్నస్య పునః స్త్రీరూపత్వప్రాప్తేః కారణం మత్స్యపురాణ । అధ్యాయే ప్రతిపాదితం॥ తథా హి - రమతే యత్ర దేవేశః శంభుస్సోమార్ధశేఖరః ఉమయా సమయస్తత్ర పురా శరవణే కృతః॥ పుంనామసత్త్వం యత్కించిదాగమిష్యతి తే వనే । స్త్రీత్వమేష్యతి తత్సర్వం దశయోజనమండలే । అజ్ఞాతసమయో రాజా ఇలశ్శరవణే పురా, స్త్రీత్వమాప విశన్నేవ బడబాత్వం హయస్తథా॥ ఇతి॥

---

1 వాయుపురాణే ౮౦ మహారామాయణేచ బ్రహ్మాండేచ.

౨౩ తా॥ అనంతరము వైవస్వతమనువు పుత్రకాముఁడై పుత్రకామేష్టిని జేసెను. ఆయాగమున వైవస్వతమనుభార్య యగు శ్రద్ధాదేవి, హోతను తనకుఁ బుత్రిక కలుగునట్లు హోమమునుఁ జేయవలయునని ప్రార్థింపగా నా హోతయును, శ్రద్ధాదేవి కోరిక ననుసరించి మిత్రావరుణులకు నాహుతులనిచ్చినపుడు పుత్రిక కలుగఁజేయుఁడని ప్రార్థింపగా, నా దేవతలు నట్టి విధముననే యనుగ్రహించిరి ఇవ్విధమున హోతయొక్క చారముచేతఁ బుత్రునకుఁ బదులు పుత్రిక జన్మించెను, (ఆమెకు, ఇళ యని పేరు)

౨౪ తా॥ వైవస్వతమనువు, తనకుఁ బుత్రుఁడు పుట్టునట్లు చేసిన పుత్రకామేష్టివలనఁ బుత్రిక యెట్లాయెనని విచారించి తెలిసికొని తిరిగి మిత్రావరుణులనుఁ బ్రార్థింపఁగా వారలనుగ్రహించి యిళయను వాకన్యనుఁ దిరిగి పురుషునిఁగాఁ జేసిరి.

*౨౫ తా॥ ఆపురుషుడు సుద్యుమ్నుఁడను నామముతోఁ ద్రిలోకములయందుఁ బ్రసిద్ధుఁడై యొకానొకప్పుడు వేఁటకరణ్యమునకేగి యశ్వముచే బహుమార్గము తిరిగి శరవణమను నొక వనమునుఁ జేరెను. ఆవనమునుఁ బ్రవేశించుటతోడనే తనపురుషరూపముపోయి తిరిగి సుద్యుమ్నుఁడు స్త్రీరూపమునుఁ బొందెను.

---

* సుద్యుమ్నునకుఁ దిరిగి స్త్రీరూపము కలుగుటకుఁ గల కారణము మత్స్య పురాణమున పదునొకండవ యధ్యాయమునఁ జెప్పఁబడినది (ఏమన) చంద్రశేఖరుఁడగు శంకరుఁడు పార్వతీదేవితో నొకప్పుడు శరవనము నందు క్రీడించుచుండఁగ నొకఁడు మునులు పార్వతీపరమేశ్వరుల సందర్శనమున కేగ్చుటను గాంచి పార్వతి సిగ్గుతో నా యావనము నకు త్రివిధమున శాపమిచ్చెను. దశయోజన విస్తీర్ణముగల (పదియోజనముల చతురముగల) శరవణమునకు నేపురుషజాతిజీవునుఁ బ్రవేశించినచో, స్త్రీ రూపమునుఁబొందగలడని" సుద్యుమ్నుఁడు, పార్వతీ శాపవృత్తాంతము నెఱుఁగక యవ్వనమునఁ బ్రవేశించి స్త్రీరూపమునొందెననియు సుద్యుమ్నుఁడెక్కిన మొగగుఱ్ఱముకూడ వెంటనే యాడగుఱ్ఱముయినదనియుఁ జెప్పఁబడినది.

శ్లో॥ ఋషస్యాశ్రమ మాసాద్య మైథునా యోపమంత్రితా ।
సో౽భవత్పుత్రాద్బుధా చ్చాస్య ఐళోజఙ్ఞోపురూరవాః॥ ౧౦౪

శ్లో॥ తతః పుంస్త్వాభిలాషాచ్చ మునిభి శ్చ ప్రసాదితా।
పునః పుంస్త్వం గతా నారీ స్త్రీపౌరాజ్య ద్రాజ్యభాగ్యహి॥
వశిష్ఠ వచనా చ్చాసీ త్ప్రతిష్ఠానపురేతు సః ౧౧౨

శ్లో॥ ధ్రువతశ్చ మనోః పశ్చా దిక్ష్వాకు రభినిసృతః ।
సతు రాజ్యాభిషిక్తస్స న్పాలయామాస మేదినీం॥ ౧౩

1 శ్లో॥ మంత్రిష్వాధాయ వై రాజ్యంచ కార సుమహత్తపః
సాక్షాత్కృత్య హరి స్తస్యా దదా శ్రీరంగమందిరం॥ ౧౪

శ్లో॥ స స్త్రీప్వపతీం భూమిం సశైలవనకాననాం ।
పాలయామాస ధర్మాత్మా పూర్వానుష్ఠితమార్గతః॥ ౧౫

1, వాయుపురాణే 85 అ.

౧౦ తా॥ సుద్యుమ్నుఁడు వైవిధముగ స్త్రీరూపము నొంది యచ్చటచ్చట సంచరించుచు బుధుని యాశ్రమమునకుఁ జేరి బుధునిచేఁ గామ క్రీడలకుఁ బ్రేరేపింపఁబడి యాతనితో గలసి సుఖించుచుండగా గొంతకాలమునకు నామెకు బుధునివలన నొక కొమరుడు కల్గెను. అతడే పురూరవుడని పిల్వఁబడుచుండెను. (ఇతని వలననే చంద్రవంశాభివృద్ధినిఁ జెందెను)

౧౧-౧౨ తా॥ ఇళయను పేరుతో నామె బుధుని గృహమునందుండి, పురూరవుఁడు కలిగిన పిమ్మట బురుషరూపము బొందదలచి, యచ్చటి మహర్షులను బ్రార్థింపగా, వామహర్షులనుగ్రహించిన కారణమున దిరిగి యామె పురుషరూపమునుఁ బొందెను, కాని యతడు మొదట స్త్రీరూపముతో జరించిన, హేతువుచే రాజ్యార్హుఁడు కాడయ్యె, వసిష్ఠుడు చెప్పిన కారణమున ప్రతిష్ఠాన నగరమును మనువు నిర్మింపఁజేసి, సుద్యుమ్నున కివ్వగా, నచ్చటనే, యతడు నివాసముగా నుండెను.

౧౩॥ తా॥ అనంతర మొకానొకదినమున వైవస్వతమనువు, తుమ్ముచుండగా దైవసంకల్పముచే నొకశిశువు జన్మించెను. (అనగా తుమ్మినపుడు లోపలనుండి బయల్వెడలెను.) ఆ హేతువువలననే యిక్ష్వాకుడని వానికి నామకరణము చేసిరి) ఆ యిక్ష్వాకువు రాజ్యాభిషిక్తుఁడై భూమిని ధర్మముగాఁ బరిపాలించుచుండెను.

౧౪. ఇట్లుకొంతకాలము, రాజ్యమును పరిపాలించి, యిక్ష్వాకువు రాజ్యమునుమంత్రులకప్పగించి వనమునకేగి గొప్పతపస్సు చేసెను. శ్రీహరి ప్రత్యక్షమై, యాతనికి శ్రీరంగ మందిరమును పూజానిమిత్తమొసంగెను.

౧౫. పిమ్మట తిరిగి వచ్చి మనుపుత్రుడైన యిక్ష్వాకువు, పర్వతారణ్యసహితమును సప్తద్వీపయుక్తమునగు భూమిఁ బూర్వుల మార్గము ననుసరించి ధర్మముతోఁ బాలించుచుండెను.

తస్య పుత్రశతం హ్యాసీ దిక్ష్వాకోస్తు మహాత్మనః।
తేషాం విచిత్రచరితా వికుక్షిర్నిమిదండకాః॥ ౧౩

శకునిప్రముఖా స్తస్య పుత్రాః పంచాశతస్తు తే
ఉత్తరాపథదేశస్య రక్షితారో మహీక్షితః॥ ౧౪

శ్లో॥ శేషా స్తస్య సుతా రాజ్ఞః। దక్షిణాపథరక్షిణః॥ ౧౫
తేషాం జ్యేష్ఠో వికుక్షిస్తు గుణైః శ్రేష్ఠోఽభవత్తథా॥ ౧౬

శ్లో॥ ఇక్ష్వాకుస్తు వికుక్షిం వై అష్టకాయామథాఽశత్
మాంస మానయ శ్రాద్ధార్థంమృగాన్హత్వా మహాబల॥ ౧౭

2 సగత్వా మృగయాం కృత్వా మృగాన్ హత్వా శ్రమాన్వితః
భుక్త్వా చ శశకం తత్ర వికుక్షిర్గృహమాగతః॥ ౨౧

శ్లో॥ ఆగతే తు వికుక్షౌ తు సమాంసే నరాధిపః।
వసిష్ఠం చోదయామాస మాంసం వై ప్రోక్షితామితి॥ ౨౦

శ్లో॥ స దృష్ట్వోపహతం మాంసం క్రుద్ధో రాజాన మబ్రవీత్
పుత్రేణోపహతం మాంసం పుత్రేణ తవ పార్థివ॥ ౨౨
శశభక్షణాత్ అభోజ్యం తవ మాంసం మహావ్రతే।
శశో దురాత్మనాఽనేన భక్షితో యేన వై నృప।
శశాద ఇతి లోకేస్మిన్నాఖ్యాతస్స భవేదయం॥ ౨౫

శ్లో॥ ఇక్ష్వాకుస్తు తతః క్రుద్ధో వికుక్షి మిద మబ్రవీత్॥ ౨౮

---

2. ఇక్ష్వాకోస్తు వికుక్షిర్హి శశాదశ్చ ఇవపితి, ఆనందరామాయణేచ.

౧౬. ఆతనికి నూర్గురుపుత్రులుగల్గిరి. ఆనూర్గురు పుత్రులలో విచిత్రచారిత్రముగల వారలు ముగ్గురుండిరి. (వికుక్షి, నేమి, దండుడు, అను వారలు)

౧౭. ఆపుత్రులలో శకుని మొదలగు నేఁబదిమందిపుత్రులు ఉత్తరదేశమును బరిపాలించుచుండిరి. మిగిలిన వారిలో నలుబది యెనుగురు దక్షిణదేశమునుఁ బరిపాలించుచుండిరి.

౧౮. ఇక్ష్వాకు పుత్రులలో జ్యేష్ఠుండగు వికుక్షి, గుణగణముచే శ్రేష్ఠుఁడైయుండెను.

౧౯. ఇక్ష్వాకు మహారాజొకప్పుడష్టకా శ్రాద్ధమును జేయఁదలచి, వికుక్షిని మాంసమును దెచ్చుటకు నియమించెను.

౨౦. అతఁడు తండ్రిచే నియమింపఁబడి, వేటకుఁబోయి, శ్రాద్ధార్హము లగు మృగములను గొన్నిటిని జంపి, శ్రమచే నొకచోట విశ్రమించి క్షుద్బాధచే నొకకుందేటి మాంసమును భుజించి, పిమ్మట గృహమునకు వచ్చెను.

౨౧. ఇట్లు వికుక్షి, మాంస సహితముగా గృహమునకు రాఁగా నిక్ష్వాకునకు గురువగు వసిష్ఠుతో, మాంసమును బ్రోక్షించవలెనని దిగఁ జెప్పెను.

౨౨. అవ్వసిష్ఠుఁడు వికుక్షిచే దెకొని రాఁబడిన మాంసమునుజూచి యాగ్రహించి రాజుతో నిట్లనెను, ఓరాజా! క్షుద్రబుద్ధిగల నీ పుత్రునిచే నీమాంస మపవిత్రముగాఁ జేయఁబడినది.

౨౩. ఓరాజా! దురాత్ముఁడగు నీపుత్రునిచే నొక కుందేటిపిల్లి మాంస భక్షింపఁబడిన కారణమున, ఈమాంసము భుజింపఁదగనిద య్యెను. ఇంకమీఁదట నితఁడు శశాదుఁడను నామముతోఁజెప్ప బడును.

౨౪. ఇక్ష్వాకువు పిమ్మటఁ గోపముతోఁ దనపుత్రుఁడగు, వికుక్షినిగూర్చి యిటులపలికెను.

పితృకర్మణి శిష్టో మయా త్వం మృగయాం గతః।
శశం భక్షయసే ఽరణ్యే నిర్ఘృణః పూర్వమద్యసః॥ ౨౩

శ్లో॥ తస్మాత్ పరిత్యజామి త్వాం గచ్ఛ త్వం స్వేన కర్మణా।
ఏవ మిక్ష్వాకునా త్యక్తో వసిష్ఠేన నివారితః॥ ౨౪

*1శ్లో॥ ప్రజాసంక్షోభకరణా దిక్ష్వాకు ర్దండ మత్యజత్।
పిత్రా నిష్కాసితో దండః వనం గత్వాఽటవీజనాన్
వశీకృత్య స్వయం తేషాం ప్రభుభూత స్సహావసత్॥ ౨౫

శ్లో॥ సంపాద్య రాజ్యం గహనే స్థిత స్స్వేకదా తు సః।
శుక్రకన్యాం తపస్యంతీం దృష్ట్వా మోహవశంగతః॥ ౨౬

---

* ప్రజాసంక్షోభ ఇతి — దండో నామకశ్చి దిక్ష్వాకుసుతః, స్వస్య ప్రకృత్యా క్రూరత ఏవాసీత్, తస్య ప్రజానాం పీడాకరత్వాత్, సతు పిత్రా నిష్కాసితః కస్మింశ్చిద్వనే త్వాటవికై ర్మిళిత్వా తేషా ముపరి ప్రభుర్భూత్వా క్రమేణ రాజ్యమపి సంపాద్య, స్థిత స్సన్ కదాచన శుక్రకన్యాం బలాత్కృతవాన్, తత్పిత్రా శుక్రశాపా త్సప్తాహపర్యంతం తద్రాజ్యే మృద్వృష్టిపతనా త్సర్వం తద్రాజ్యం వినష్ట మభవత్ క్రమేణ వన మప్యభూత్ తదేవ దండకారణ్యమితి, లోకే ప్రథితమితి, దండఏవ దండకః ఇతివ్యవహృతిః

---

1 విష్ణుపురాణే

౨౫. ఓరీనీచుఁడా ! పితృకర్మనిమిత్తమై నాచే నియోగింపఁబడి నీవరణ్యమునకేగి మృగములను వేటాడి యొక శశమాంసమును భక్షించి, అట్టివిడిచి, యిట్టులను చరించుచుంటివి?

౨౬. నీవిచట నుండఁగూడదు. కాన నిన్నుఁ బరిత్యజించితిని. నీ దుష్కృత్యముచే, నీ వప్పటికైనను బొమ్మని పితృవు, యిక్ష్వాకువు పరిత్యజింపఁగా, వసిష్ఠమహర్షి నివారించెను,

౨౭. ఓ మహర్షులారా! ఇక్ష్వాకుపుత్త్రులలో విచిత్రచరితము గలముఖ్యులలో వికుక్షిచరిత్రముఁ జెప్పితిని. దండుఁడను వానివృత్తాంతముఁ జెప్పెదను వినుఁడు. దండుఁడను నిక్ష్వాకుపుత్త్రుఁడు ప్రజలను హింసించుచుండుటవలన పుత్త్రుఁడగు దండుని తనదేశమునుండి యిక్ష్వాకువు వెడలఁగొట్టెను. ఇట్లు వెడలఁగొట్టఁబడిన దండుఁడు వనమునకేగి యచ్చటి మునివాసములలోఁ జొరఁబడి వారలను స్వాధీనముఁ జేసికొని తాను వారలకుఁ బ్రభువుగా నుండెను.

౨౮. అతఁడు కొంతరాజ్యమును సంపాదించి పాలించుచునొకానొకసమయమునఁ దపముఁ జేయుచున్న శుక్రాచార్యుని కొమార్తెఁ జూచి మోహాంధుఁడయ్యెను

---

* దండుఁడనువాఁడు, ఇక్ష్వాకుపుత్త్రుఁడొకఁడుండెను. అతఁడు దుర్గుణపుత్త్రులలో నొకఁడైయుండెను. ఆదండుఁడు ప్రజలను బాధించుచుండుటవలన నిక్ష్వాకుపతి నిని దేశము నుండి వెడలఁగొట్టెను. అతఁడు వనమునకేగి యాటవికులతోఁ గలిసి వారలకు ప్రభువై క్రమముగా రాజ్యమును సంపాదించి యుండి యొకానొకప్పుడు శుక్రాచార్యుని కొమార్తెను బలాత్కరించి యామెతండ్రియగు శుక్రుని శాపముచేత నాదినములున్నట్టి వానికిరియుగా వానిరాజ్యమంతయు నష్టమయ్యెను. క్రమముగా నా ప్రదేశమంతయు నరణ్యమయ్యెను. అది దండకారణ్యమని లోకమున ప్రసిద్ధమయ్యెను. దండునకే దండకుఁడని నామాంతరము.

శ్లో॥ బలాత్కృత్య చ తాం దండః శప్తస్తద్గురుణాఽభవత్ ।
శుక్రశాపాత్తు తద్రాజ్యం వినష్టమభవద్ధ్రువం
తదేవ దండకారణ్యమిత్యద్యాపి ప్రథాం గత॥౨౯, 30

*శ్లో॥ నిమిర్నామ మనోః పౌత్రః వికుక్షేరనుజస్తు యః।
స శాపేన వసిష్ఠస్య విదేహస్త్వభవత్కిల॥ 3౧

---

* నిమిరితి—ఇక్ష్వాకుసుతానాం మధ్యే త్రయో, విచిత్రచరితా, ఇతి. ప్రథమస్తత్ర, స్తావత్. ఏకః, వికుక్షిః, ద్వితీయో, దండః, తృతీయః, నేమిరితి, ద్వయో, ర్వృత్తాంత ముక్త్వా, తార్తీయీకం, బ్రవీతి నేమి, స్సర్వదా, యజ్ఞాదీ, న్కుర్వన్నాసీత్, ఏకవారం, నేమి, స్స్వగురుం, వసిష్ఠ, ముపసృత్య యాగం, కారయేత్యువాచ, స గురుస్తు, ఇతః పూర్వమేవ, యాగం కృతవానసి, పున, రిదానీమేవ, యాగం, కరోషి చేత్, యాజకస్య, మమాపి, శ్రమ, స్సంభవేత్, తస్మాత్కించిత్కాలముపేక్ష్య, పశ్చాత్కుర్విత్యువాచ, స నేమిస్తు, ధర్మస్య, త్వరితా, గతి రితిన్యాయేనా, ద్యైవ, కర్తుం, సముద్యుక్తోహం, మాన్యథావక్తవ్యమితి, ప్రార్థయామాస, స గురుస్త్వాగతు మహ్యాహమమితి యదావద ల్, తదా నేమి రన్యం గురు మాసీయ యాగం కరవాణీత్యువాచ, తదా వసిష్ఠశ్శాపత్త్వం విదేహో భవేతి.

---

౧. వాయు పురాణే॥ ౮౦ అధ్యాయము

౨౯౪-30. అదండుఁడు. శుక్రకన్యకను బలాత్కరింపఁగా నామె తండ్రి తోఁజెప్పగా నాశుక్రుఁడు దండుని నిటుల శపించెను. ఓదండుఁడా. నీరాజ్యము ఏడుదినములు మట్టివానకురిసి నష్టముగుగాక నీవును నశించెదవుగాక" ఇట్లు శుక్రశాపమువలన దండుఁడు నిజరాజ్యముతోఁగూడ నశించెను. నష్టమైన దండకరాజ్యప్రదేశ మరణ్యమయి నగుటచే దండకారణ్యమని ప్రసిద్ధినొందెను. దండునకే దండకుఁడనియు నామాంతరముకలదు.

*3౧ ఇక్ష్వాకు పుత్రులలో నిమియనురాజు వసిష్ఠునిశాపముచే విదేహుఁడయ్యెను (దేహములేనివాడయ్యెను)

---

* (నిమి, విషయము చెప్పఁబడుచున్నది)

(మనుపుత్రులలో ముగ్గురు విచిత్రచరిత్రులు కలరని ప్రథమమునఁ జెప్పఁబడినది (1 వికుక్షి, 2, దండుఁడు, 3. నిమి) ఇరువురవృత్తాంతములఁ జెప్పి, మూడవవాఁడగు నిమి వృత్తాంతము చెప్పఁబడుచున్నది.

నిమియను రాజు (రాజ్యముపాలించుచు) నెల్లప్పుడు యాగములనే చేయుచుండెను. ఒకప్పుడు నిమి తనగురువగు వసిష్ఠుని సమీపించి గురువర్యా! నేను మరల యాగము చేయుటకు సంకల్పించితి నెయింపువ న వశిష్ఠుడు నిమిరాజోత్తమా? ఇంతకుఁ బూర్వము యాగమును జేసి మరల నిప్పుడే యాగముఁ జేసితివేని, యాజకుఁడనగు నాకును కష్టముగాఁ జేయుచుందును. కావున కొంత కాలము వేచియుండి యనంతరమునఁ జేయుమనియెను అప్పుడు నిమియనురాజు నిట్లనెను ధర్మకార్యముఁ జేయువలెనని సంకల్పముపొడమి నపుడే దానిని నెరవేర్చవలెనని యార్యోక్తిచే నేనిప్పుడే చేయుటకుద్యమించితిని. మఱియొకవిధముగాఁ జెప్పకుడని ప్రార్థింపఁగా వశిష్ఠుఁడు నీవిపుడే చేసినచో నేను వచ్చుటకు వీలుకాదనఁగా, నిమిచక్రవర్తి, మఱియొకపురోహితు నేర్పఱుచుకొని యజ్ఞముఁ జేసెదనని వసిష్ఠునితోఁ జెప్పెను. అప్పుడు వసిష్ఠుఁడు కోపగించి నీవు విదేహుఁడవగుమని శపించెను.

శ్లో॥ వైవస్వతమనోః పుత్రః ఇక్ష్వాకుర్బ్రహ్మణో వరాత్ ।
దివ్యం యానం సమాసాద్య నారాయణపరాయణః
3 షట్త్రింశచ్ఛసహస్రాణి వర్షాన్ రాజ్యంతదాకరోత్ ॥ 3౨

1 శశాదోఽప్యథ ధర్మేణ స్వప్రజాః పరిపాలయన్ ।
శతహీనాంస్తదబ్దాంశ్చ రాజ్యం కృత్వా దివం గతః॥ 33౪

* శశాదస్య తు దాయాదః కకుత్స్థో నామ వీర్యవాన్ ।
1 ఇంద్రస్య వృషభూతస్య కకుత్స్థ స్తేన । సస్మృతః
2 కకుత్స్థేన కృతం రాజ్యం శతహీనం తదబ్దకం॥ 3౮-3౯

---

* వికుక్షేః శశాద ఇతి నామాంతర మితి పూర్వం ప్రతిపాదితం తస్య పుత్రః పురంజయః తస్యైవ కకుత్స్థ ఇతి నామాంతరం కర్మణానుభూదిత్యత్ర ప్రమాణ మానంద రామాయణాదికం తథాహి-వికుక్షేస్తు కకుత్స్థశ్చ సప నాత్ర పురంజయ ఇతి" పరంతు కకుత్స్థ ఇతి నామపురంజయస్య కథమాగత మిత్యత్ర బ్రహ్మాండవాయు లింగ పాద్మాదిషు

---

3. భవిష్యపురాణే ప్రతిసర్గపర్వణి । అధ్యాయం.

1 శశాదస్య రాజ్యపాలన కాలః (3౫౯౦౦) ఇతి భవిష్యే
శశాదస్యేక్ష్వాకుపుత్రత్వే ఆనంద రామాయణంచ ప్రమాణం
కకుత్స్థ రాజ్యపాలన కాలః 3౫౯౦౦) ఇతి భవిష్యే.

32. వైవస్వతమను పుత్త్రుఁడగు నిక్ష్వాకువు వైవిధమున నూర్వురు పుత్త్రులం గలవాఁడై యెల్లప్పుడు భగవద్భజన సేయుచు బ్రహ్మదేవుని వరప్రభావముచే నొకదివ్యవాహనముఁ బొందిదానితో సంచరించుచు ముప్పదియాఱువేల సంవత్సరములు రాజ్యపరిపాలనముం జేసి తనపుత్త్రులలో జ్యేష్ఠుఁడగు శశాదునకే రాజ్యమునిచ్చి వైకుంఠమునొందెను

(33-34) తా॥ అనంతరము, ఇక్ష్వాకు మహారాజు పుత్త్రుఁడు వికుక్షియను నామాంతరముచే నొప్పు శశాదుఁడను రాజు ధర్మముతోఁ దనప్రజలను పాలించుచుఁ దన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (అనఁగా 35900 సం॥) రాజ్యముఁజేసి పిమ్మట స్వర్గమునకేగెను.

(38-39) శశాదుని యనంతరము తత్పుత్త్రుఁడగు పురంజయుఁడు రాజ్యమునఁ బాలించెను. అతఁడు రాజ్యమును బాలించుకాలమున దేవదానవులకు యుద్ధము జరిగి యాయుద్ధమున నింద్రాదులు పరాజయము నొంది విష్ణునకడకేగి తమ యపజయవృత్తాంతమునుఁ జెప్పికొనఁగా సమర్థుఁడు’’ పురంజయుఁడను రాజునందు నాశక్తినిఁ బ్రవేశపెట్టెదను మీరు వానిని సహాయునిఁగాఁ గొనితీసికొనివచ్చితిరేని యుద్ధము చేసినచో రాక్షసులు నశించెదరని చెప్పఁగా, నింద్రుఁడు పురంజయుని సహాయునిగాఁ గోరెను. అతఁడు మహేంద్రునితో నిట్లు చెప్పెను. నీవు వృషభరూపమును ధరించినయెడల నీమూపురముమీఁద నెక్కి యుద్ధముఁజేసి రాక్షససంహారముఁ జేసెదనని. అందున కమ్మహేంద్రుం డంగీకరించి వృషభరూపమొందఁగా నతని మూపురమునఁ గూర్చుండి యుద్ధముఁజేసి విష్ణ్వంశము తనయందుఁ బ్రవేశించియుండుటచే దానవులను సంహరించెను అతఁడు వైవిధముగ వృషభరూపముగల యింద్రుని మూపురమునందుండి యుద్ధముఁజేసి

3 అనేనాస్తు కకుత్స్థస్యదాయాదః పంక్తిరథః।
శతహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాపి భూతలే॥ ౩౬

తత్ప్రతిపాదితం కథాహి॥ పురా। దేవదానవానాం సమరే దేవాః పరాభూతాః హరిం శరణమాగతాః స్వస్వం తత్తస్మైన్యవేదయన్, తదా శ్రీహరి స్తానాహ భో దేవాః! భూలోకే, పురంజయోనామ, రాజాఽస్తి, మత్తేజస్తస్మిన్నావేశయామి, తం, సహాయంకృత్వా, పునస్సమరం దానవైః కురుత, జయస్సంభవేద్యస్మిన్నితి తచ్ఛ్రుత్వా మహేంద్రస్సాయమేత్య, పురంజయం సహాయం, వవ్రే సపురంజయం స్త్వేవమవోచత్ మహేంద్ర యదిత్వం వృషరూపం ధృత్వా, వాహన భూత, స్స్యాశ్చేత్తదా, సమాగచ్ఛేయమహమితి. మహేంద్రోపి తథైవాభవత్, తదా పురంజయః, వృషభూతస్య, మహేంద్రస్య, కకుది, స్థిత, స్సమరే దానవాన్నిహత్యాగతః, తస్మాత్కకుత్స్థ, ఇతి గౌరవనామ సమభూత్ ఏవం పురంజయస్య, కకుత్స్థ, ఇతినామాంతరం॥ సతుకకుత్స్థస్సపితుశ్శతహీనాన్ పూర్వోక్తాబ్దాన్ రాజ్యం, కృతవానితి.

---

3 అనేనసః పాలనకాలః (౩౫౪౦౦) ఇతి భవిష్యే

౩౬. కకుత్స్థునియనంతరము వానిదాయాదుడు అనేనుడు" అనురాజభూమినిఁబరిపాలించెను. అతఁడునుదనతండ్రికంటె నూరుసంవత్సరము లెక్కువగా (అనఁగా (౩౫౪౦౦) సంవత్సరముల) భూమి యందు రాజ్యపాలనము చేసెను.

న కారణముచేతఁ గకుత్స్థుఁడనిబిరుదునామముకలిగెను. అప్పటినుండిక కుత్స్థుఁడని పురంజయునకు నామాంతరము గలిగెను ఆకకుత్స్థుఁడును దనతండ్రిపరిపాలనకాలముకంటె నూరుసంవత్సరములు లెక్కువగాఁ అనఁగాముప్పదియైదువేలయునిమిదివందలసంవత్సరములు రాజ్యమును బాలించి పిమ్మట స్వర్గస్థుఁడయ్యెను.

శ్లో॥ పృథు రాజేన స శ్చాపి శతహీనం తదబ్దకం[1] ।
రాజ్యం చకార ధర్మేణ స్వప్రజా స్త్వనురంజయన్ ॥౩౮

శ్లో॥ తస్మాజ్జాతో విశ్వకశ్చ శతహీనం తదబ్ధకం[2] ।
రాజ్యంచకార ధర్మేణ హ్యాసముద్రాంమహీమిమాం ॥౩౯

శ్లో॥ తదాత్మజ స్త్వార్ద్రికోపి శతహీనం తదబ్దకం ।
ఆసముద్రక్షితీ శానో పాలయామాస సర్వకః॥ ౪౦

వ్యా॥ అయం పృథు ర్వైన్యః వైవస్వత మన్వంతరాంతర్గతః, యేన గోరూపధరా, భూమి ర్దుగ్ధా, యేన భువః పృథ్వీతి వ్యవహృతి ర్లోకే సముజ్జః సచాపః పృథుః చాక్షుషమన్వంతరీయ ఇతి వాయుపురాణే 62 అధ్యాయే దృశ్యతే. తథాహి॥ శ్లో॥ చాక్షుషస్య నిసర్గేతు సంభూతిః కశ్యపాన్వయే తస్యాన్వవాయే సంభూతః పృథుర్వైన్యః ప్రతాపవానితి॥

2 పృథోఃపుత్రః విశ్వ ఇతి లింగపురాణే॥
విష్వగశ్వ ఇతి భవిష్యే—
పృషదశ్వ ఇతి వా రూపాభిన్నధాన ర్తతే ఏక స్యైవతాని నామాంతరాణీత్యను సంధేయం ఆర్ద్రికః విశ్వకపుత్ర ఇతి లింగపురాణే భవిష్యే చ వర్తతే.

---

1 వాయుపురాణే 85 అధ్యాయేభవిష్యపురాణే ప్రతిసర్గే రాజ్యకాలనిర్ణయశ్చ

* 1 పృథోః రాజ్యపాలనకాలః, సం॥ 35600—
2 విశ్వకపాలన కాలః ...సం॥ 35500
3 ఆర్ద్రికపాలన కాలః ...సం॥ 35400

* ౩౭ తా॥ ఆవేనసునిపుత్రుఁడగు పృథువు తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (అనఁగా ౩౫౬౦౦) సం॥ ప్రజలను సంతోషపెట్టుచు ధర్మముగ రాజ్యమును బాలించెను.

౩౮ తా॥ పృథుపుత్రుఁడగువిశ్వకుఁడును చతుస్సముద్రపర్యంతముగల భూమినంతినుధర్మముగాఁబరిపాలించెను. అతనిరాజ్యపాలనకాలముతండ్రికంటె నూఱుసంవత్సరములు తక్కువ(అనఁగా౩౫౫౦౦) సంవత్సరములని యెఱుంగవగును.)

౩౯ తా॥ విశ్వకుని పుత్రుఁడగు నార్ద్రకుఁడును దనతండ్రికంటె నూఱుసంవత్సరములు తక్కువగా (౩౫౪౦౦ సం॥) సముద్ర పర్యంతకమైన రాజ్యమును ధర్మముగఁ బాలించెను.

---

* వైవస్వతమన్వంతరాంతర్గతుఁడగు నీపృథువేనని యెఱుఁగునది, ఏపృథువువలన భూమికి పృథివి యనివ్యవహారము కల్గెనో, గోరూపమును ధరించిన భూమియందుసర్వౌషధులను నేపృథువు పిదికెనో, యాపృథువు చాక్షుషమన్వంతరాంతర్గతుఁడని వాయుపురాణమున 62 అధ్యాయమునఁ జెప్పబడినది. (ఏమన) చాక్షుషమన్వంతరమునందు కశ్యపవంశీయుఁడగు వేనుఁడు, అను రాజుయొక్క దక్షిణహస్తమునుమథించఁగఁబుట్టిన పృథువు చక్రవర్తియు మహాప్రతాపవంతుఁడొకఁడు. కలఁడని॥

శ్లో॥ యువనాశ్వ స్తత్సుతశ్చ శతహీనం తదబ్దకం।[1]
రాజ్యంకృత్వా దివం యాతః ధర్మతః పాలయన్ప్రజాః॥ ౪౧

శావస్తిః పాలయామాస శతహీనం తదబ్దకం[2]
అసమగ్రక్షితిం ధర్మా చ్ఛావస్తీ యేన నిర్మితా॥ ౪౨

ఉదయా దస్తపర్యంతం సైర్వ్యాప్తై ర్వ్యాప్తమండలం।
భుక్తం నీతిపరై ర్వ్యాప్తైః శ్రావస్తేన చ భూతలే॥ ౪౩

శ్లో॥ శ్రావస్తస్య తు దాయాదః బృహదశ్వో మహాయశాః
* శతహీనం[2] కృతం రాజ్యం తేనరాజ్ఞాపి భూతలే॥ ౪౪

1శ్లో॥ కువలాశ్వం స్వపుత్రంతు శూరముత్తమ ధార్మికం
బృహదశ్వో౽భ్యషించత్తం తస్మిన్రాష్ట్రే నరాధిపః
పుత్రసంక్రామితశ్రీకః వనం గంతు మియేష సః॥ ౪౫

---

1 వాయో 88 అధ్యాయే ఆనందరామాయణేచ వంశక్రమోఽస్తి లింగపురాణే 65 అధ్యాయేచ॥

2 శావస్తిరాజ్యకాలః	సం—351000
1 యువనాశ్వరాజ్యకాలః	సం—35300
3 బృహదశ్వరాజ్యకాలః	సం—35000

సర్వేషాం రాజ్ఞాం రాజ్యపాలన కాలనిర్ణయస్తు భవిష్య పురాణే ప్రతిసర్గేక్షితః తమనుసృత్యైవ మయాత్రలిఖ్యతే.

౪౦ తా॥ ఆర్ద్రికునిపుత్త్రుఁడగు యువనాశ్వుఁడు తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగ (అనగా ౩౫౯౦౦ సం॥) రాజ్యమునుఁ బాలించి స్వర్గస్థుడయ్యెను"

౪౧ యువనాశ్వ పుత్త్రుఁడగు శాబస్తియనురాజు తన పేరుతో శాబస్తియను పత్తనమును నిర్మింపఁజేసి సముద్రపర్యంతమైన భూమిని ధర్మముతోఁ బాలించెను. అతని రాజ్యపాలన కాలము ౩౫౧౦౦ సంవత్సరములని యెఱుఁగనగు"

౪౨ తా॥ ఇక్ష్వాకువంశీయులగు రాజులందఱును నీతితో నుదయాద్రి మొదలుకొని యస్తాద్రి పర్యంతము భూమినిఁ బాలించినవిధముననే శాబస్తియును భూమండలమును నుదయాద్రి మొదలుకొని యస్తాద్రి పర్యంతము పాలించెను శాబస్తిక్షేత్రావస్తుఁడని యు నామాంతర మని యెఱుఁగవలెను.

౪౩ శాబస్తిపుత్త్రుఁడగుబృహదశ్వుఁడు మహాకీర్తినిసంపాదించి తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగ (అనగా ౩౫౦౦౦ సంవత్సరములు) రాజ్యము బాలించెను.

౪౪॥ బృహదశ్వమహారాజు తనపుత్త్రుఁడును శూరుఁడును ధార్మికుఁడునగు కువలయాశ్వునిఁ బట్టాభిషిక్తుఁగాఁజేసి పుత్త్రునకు రాజ్యలక్ష్మిని సంక్రమింపఁజేసి తపస్సుఁ జేసికొనుటకు వనమునకుఁగూర్చి పోవ నిశ్చయించెను.

శ్లో॥ బృహదశ్వం మహారాజం పూర్వ ముత్తమధార్మికం ।
1 ఉత్తంకస్తు ప్రయాంతం తం బ్రహర్షిః ప్రత్యవారయత్॥ ౪౫

ఉత్తంకః॥ శ్లో॥ భవతా రక్షణం కార్యం తత్తావత్కర్తుమర్హతి
నిరుద్విగ్న స్తపః కర్తుం నహి శక్నోమి పార్థివ॥ ౪౬

శ్లో॥ మమాశ్రమ సమీపేషు సమేషు మరుధన్వసు।
సముద్రో వాలుకాపూర్ణః తత్ర తిష్ఠతి భూపతే॥ ౪౭

శ్లో॥ దేవతానా మవధ్యస్తు మహాకాయో మహాబలః।
అంతర్భూమిగత స్తత్ర వాలుకాంతర్హితో మహాన్॥ ౪౮

శ్లో॥ దంధు ర్లోకవినాశాయ తపఆస్థాయ దారుణం।
సంవత్సరస్య పర్యంతే సనిశ్వాసం విముంచతి
యదా తదా మహీ తత్ర చలతిస్మ సకాననా॥ ౪౯ ౫౦

శ్లో॥ తస్య నిశ్వాస వాతేన రజఉద్ధూయతే మహత్
ఆదిత్యపద మావృత్య సప్తాహం భూమికంపనం॥ ౫౧

శ్లో॥ సవిస్ఫులింగం సజ్వాలం సధూమమతిదారుణం ।
తేనరాజ న్నశక్నోమి తస్మిన్ స్థాతుం స్వఆశ్రమే॥ ౫౨

---

1 వాయు పురాణే 88 అధ్యాయే.

౪౫ తపోవనమునకుఁ బోవుచున్నట్టియు, ధార్మికుఁడును మహాశూరుఁడు నగు బృహదశ్వమహారాజు నొకఁడు" ఉత్తంకమహర్షి వచ్చి తపోవనము నకుఁ బోవనుద్యుక్తుఁడైన యాబృహదశ్వ మహారాజును వారించి యిట్లుఁ బల్కెను.

౪౬ ఓబృహదశ్వుఁడా! నేను నిర్భయముగాఁ దపముచేసికొనుటకువీలు లేకుండి యున్నందున నీవు నా యాశ్రమమునకువచ్చి రక్షణముచేయ వలయును. కానఁ దపోవనమునకుఁ బోవఁజనదు.

౪౭ ఓబృహదశ్వుఁడా? నాయాశ్రమ సమీపమునందు సముద్రసంబంధ మగు నిసుక తిన్నెయొకటి యున్నది.

౪౮ ఆభూమిలోపల నిసుకచేఁ గప్పఁబడి గొప్పశరీరముగలిగి మహాబల వంతుఁడై దేవతలను నవధ్యుఁడైన దుంధువను పేరుగలవాఁడొకఁడు కలఁడు"

౪౯-౫౦ తా॥ ఆదుంధువనువాఁడు లోకనాశమగునట్లు దారుణమగు తప మొనర్చుచు సంవత్సరమునకొకపర్యాయము నిట్టూర్పు నాయువును వదలుచుండును. అటుల వదలినప్పుడు భూమి పర్వతారణ్యములతోఁ గూడఁ గంపించును.

౫౧-౫౨ తా॥ ఆదుంధువువదలిన నిశ్వాసవాయువుచే భూమినుండి గొప్ప ధూళి బయలుదేరి సూర్యమండలమును వ్యాపించి యేడు దినముల పర్యంతము భూకంపమును జేయుచునే యుండును. మఱియు నాధూళి యగ్నిజ్వాలలతోను, ధూమముతోను నిండి భయంకరమై యున్న కారణముచేతను నేను నాయాశ్రమమునందుఁ దపముజేసి కొనఁజాలకుంటిని.

1 శ్లో॥ తం వారయ మహాబాహో లోకానాం హితకామ్యయా
త్వం పాపస్య వధార్థాయ సముద్యతః స్వయమేవ తే॥ ౨౩

శ్లో॥ ఏవ ముక్తస్తు రాజర్షి రుత్తంకేన మహాత్మనా
కువలాశ్వం సుతం ప్రాదా త్తస్మై ధుంధునివారణే॥ ౨౪

శ్లో॥ రాజా సర్వస్వసంప్రాహ మయాతు తనయో మమ
భవిష్యతి ద్విజశ్రేష్ఠ ధుంధుమారో న సంశయః॥ ౨౫

శ్లో॥ స తం త్యక్త్వా స్వతనయం ధుంధుమారణ కర్మణి ।
జగామ పర్వతాగ్ర్యేషు తపసే బృహదశ్వకః॥ ౨౬

శ్లో॥ కువలాశ్వస్తు ధర్మాత్మా పితు ర్వచన మాస్థితః
సహస్రై రేకవింశత్యా పుత్రాణాం సహ పార్థివః
ప్రాయా దుత్తంక సహితో ధుంధో స్తస్య నివారణే॥ ౨౭

శ్లో॥ త మావిశ త్తతో విష్ణుర్భగవా న్స్వేన తేజసా ।
ఉత్తంకస్య నియోగాత్తు లోకానాం హితకామ్యయా॥ ౨౮

శ్లో॥ తస్య పుత్రైః ఖనద్భిస్తు వాలుకాంతర్హిత స్తదా
ధుంధు రాసాదిత స్తత్ర దిశ మాశ్రిత్య పశ్చిమాం॥ ౨౯

శ్లో॥ సర్వే ధుంధుముఖశ్వాసానిలదగ్ధా స్త్రయ స్సుతాః।
అవశిష్టా దృఢాశ్వస్తు చంద్రాశ్వః కపిలాశ్వకా॥ ౩౦

1 వాయుపురాణే 83 అధ్యాయః.

౫౩,౫౪,౫౫ మహాశూరుడవగు నో బృహదశ్వమహారాజా! వానిని వధించుటకు నీవు సమర్థుడవు కాన లోకహితముకొఱకు వానిని వధింపుమని యుత్తంక మహర్షి బృహదశ్వమహారాజుతోఁ జెప్పగా నాబృహదశ్వుడును దుంధువను రాక్షసుని సంహరించుటకుఁ దన పుత్త్రుడగు కువలాశ్వుని నియోగించి యామహర్షితో నిటులఁబల్కెను. ఓయుత్తంకమహర్షీ! నేను శస్త్రసన్యాసమును జేసియుంటిని కానఁ దిరిగి శస్త్రమును ధరించుట న్యాయము కాదు కాన నా కుమారుడు నీ వెంటవచ్చి దుంధువును సంహరించును. సందియ మొందవలదనెను.

౫౬ బృహదశ్వమహారాజు దుంధుమారణమునకుఁ బైవిధముగఁ దనపుత్త్రుని నియోగించి యుత్తంకమహర్షి యానతిచేఁ దపోవనమున కేగెను.

౫౭ ధర్మాత్ముడగు కువలాశ్వుడును తన తండ్రి యానతిచే దుంధువును సంహరించుటకు నిరువదియొక్కవేల సంఖ్యగల తనపుత్త్రులతోడను, మహర్షితోడను గూడి దుంధువు తపము చేయుచున్న పశ్చిమసముద్రతీరమునకుఁ బోయెను.

౫౮ అపు డామహర్షియును కువలాశ్వునియందు విష్ణుతేజమును బ్రవేశపెట్టుటకు విష్ణుమూర్తిని బ్రార్థింపఁగా నామాధవుడును మహర్షి కోరిక ననుసరించి తన తేజమును లోకహితముకొఱకుఁ గువలాశ్వుని యందుఁ బ్రవేశపెట్టెను.

౫౯ తా॥ కువలాశ్వపుత్రులు పశ్చిమసముద్రతీరమునందలి వాలుకాప్రదేశమును (ఇసుకతిప్పను) త్రవ్వగా దుంధువను రాక్షసుడు కనపడెను

౬౦౪ అప్పుడు దుంధువు దీర్ఘముగా వేడినిట్టూర్పును విడువగా వానిశ్వాసాగ్నిచేఁ గువలాశ్వపుత్త్రులందఱు దగ్ధమైరి. పైవిధముగఁ గువలాశ్వపుత్త్రులు (21000) లో (20997) దగ్ధముకాఁగా దృఢాశ్వుడు, చంద్రాశ్వుడు, కపిలాశ్వుడు అను ముగ్గురు మాత్రము మిగిలిరి.

తతస్స రాజాఽతి బలో దుంధుం సంహృత్య వాంస్తదా
ఉత్తంకశ్చ వరం ప్రాదాత్ తస్మై రాజ్ఞే మహాత్మనే
అదాత్తస్యాక్షయం విత్తం శత్రుభిశ్చాప్యధృష్యతాం॥ ౬౨

1॥ శతహీనం కృతం రాజ్యం కువలాశ్వేన భూతలే
దుంధుమార సమాఖ్యాంచ లేభే స కువలాశ్వకః॥ ౬౩

2॥ శతహీనం కృతం రాజ్యం తత్పుత్రేణ మహాత్మనా
దృఢాశ్వేన యథాన్యాయం। స్వప్రజాస్త్వభిరక్షతా॥ ౬౪

3॥ దృఢాశ్వస్య తు దాయాదః నికుంభస్త్వభవన్నృపః
సహస్రహీనం రాజ్యంతు కృతం తేన మహాత్మనా॥ ౬౫

4॥ నికుంభస్య చ దాయాదః సంహతాశ్వోఽభవన్నృపః
సహస్రహీనం రాజ్యం తు కృతం తేన చ భూతలే॥ ౬౬

5॥ సంహతాశ్వసుతశ్చాభూత్ రణాశ్వ ఇతి విశ్రుతః
సహస్రహీనం రాజ్యం తత్కృతం తేనాపి భూతలే॥ ౬౭

ద్వితీయస్సర్గస్సమాప్తః.

---

1 వాయు పురాణే కాల నిర్ణయస్తు భవిష్యః—

1. కువలాశ్వ రాజ్య పాలన కాలః 34900.
2. దృఢాశ్వ పాలన కాలః స. 34800,
3. నికుంభ రాజ్య కాలః శం 33800.
4. సంహతాశ్వ పాలన కాలః స. 32800,
5. రణాశ్వ పాలన కాలః 31800.

౬౧ ౬౨ తా॥ పిమ్మట విష్ణుశక్తికలిగిన కువలాశ్వుడు దుంధువను రాక్షసుని సంహరించెను. ఉత్తంక మహర్షియును సంతసించి కువలాశ్వ మహారాజునకు వరములనిచ్చెను. (అవరము లెవ్వియన ధనమక్షయముగ నుండుటయు శత్రువులకజేయుడగుటయు ననియెఱుఁగనగును.)

౬౩ తా॥ ఆకువలాశ్వుడు దుంధువును సంహరించిన కారణమున దుంధుమారుడని ప్రసిద్ధినొందెను. తనతండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగ (అనగా 34900) సం॥ రాజ్యమును బరిపాలించెను.

౬౪ ఆ కువలాశ్వుని పుత్రుడగు దృఢాశ్వుడు యథాన్యాయముగఁదన ప్రజలను రక్షించుచుఁ దన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగ (34800 సం॥) రాజ్యమును బాలించెను.

౬౫ తా॥ దృఢాశ్వుని దాయాదుడగు నికుంభుడను రాజును పైవానికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ (33800 సం॥) రాజ్యమును పాలించెను.

౬౬ నికుంభుని దాయాదుడగు సంహతాశ్వుడను రాజు పైవానికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ (32800 సం॥) భూమిని పాలించెను.

౬౭ తా॥ సంహతాశ్వుని పుత్రుడగు రణాశ్వుడును పైవానికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ (31800 సం॥) భూమియందు రాజ్యమును బాలించెను.

ద్వితీయ సర్గము సమాప్తము.

తృతీయసర్గ ప్రారంభః

1॥ అథతస్యసుతో లోకే । యువనాశ్వఇతిశ్రుతః.
సహస్రిహీవంరాజ్యంతు కృతవాన్ధార్మికేనృపః॥ ౧
అత్యంతధార్మికా గౌరీ తస్య పత్నీ పతివ్రతా॥

అనపత్యశ్చనిర్వేదా దృష్ట్వాశ్రమగతో నృపః
తేనవై కారయామాసు రిష్టిం పుత్రప్రదాం చ తే॥ ౨

తస్యామిష్టౌ మధ్యరాత్రే మంత్రపూతజలాన్వితం
కలశం వేదిమధ్యేచ నివేశ్య సుషుపుశ్చ తే॥ ౩

పిపాసయా నృపో రాత్రౌ తజ్జలం కలశే స్థితం
స్వభార్యాగర్భసంధాయి పపౌ వజ్ఞానితావశాత్॥ ౪

యువనాశ్వోదరే గర్భో వవృద్ధే క్షణమాత్రతః
దక్షిణాంకుక్షితో భిత్వా నిశ్చక్రామోదరం శిశుః॥ ౫

---

1. యువనాశ్వపరిపాలన కాలః (30800) సం॥
యువనాశ్వః రణాశ్వపుత్రఇతి లింగపురాణే
ప్రసేనజిత్పుత్రఇతి వాయౌ భిన్నధావర్తతే
ఏకస్యైవరణాశ్వఇతిప్రసేనజిదితి
నామాంతర మిత్యూహ్యం.

మూడవసర్గము.

* ౧ అనంతరము రణాశ్వుని పుత్త్రుడగు యువనాశ్వుడనురాజు తన తండ్రికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ (30810 సం||) రాజ్యమును బరిపాలించెను.

౨ తా|| ఆయువనాశ్వుని భార్యయగు గౌరీదేవియుఁ బతివ్రతయును ధార్మికురాలునైయున్నది. కాని వారిద్దరకు సంతానము లేనందున గడువిచారముతోనుండిరి. ఒకప్పుడు యువనాశ్వుడు తనభార్యతోఁ గూడ ఋష్యాశ్రమమునకు వెళ్ళి యచ్చటి మహర్షులతోఁ దమయనపత్యత్వమును గూర్చి చెప్పుకొనగా వారలు యువనాశ్వునిచే బుత్త్రకామేష్టినిఁ జేయించిరి.

౩ మహర్షులు యువనాశ్వుని భార్యకు గర్భధారణమగునటుల మంత్రోదకము నభిమంత్రించి యా జలమును గలశము నందుంచి ప్రాతఃకాలమున యువనాశ్వుని భార్యకా జలము నివ్వదలచి మంత్రోదకముతో నిండినకలశమును వేదిమధ్యమందుంచి యా రాత్రిభాగమున నమ్మహర్షులు నిద్రించిరి.

౪ తా|| తనభార్యకు గర్భోత్పత్తినిఁ గలుగఁజేయు కలశమందలి జలమును యువనాశ్వుడు తెలియక దాహముచేఁ బానముచేసెను.

౫ తా|| గర్భోత్పత్తినిఁ గలుగఁజేయు మంత్రోదకమును యువనాశ్వుడు త్రాగుటవలన వెంటనే యా యువనాశ్వునకు గర్భముకలిగి క్షణమాత్రములో వృద్ధినొందెను. ఆగర్భమునందలి శిశువు బయటబడుటకు మార్గాంతరము లేనందున తనబొటనవ్రేలుతోనా యువనాశ్వుని యుదరమును జీల్చుకొని బయటఁబడెను.

---

* యువనాశ్వుడు రణాశ్వపుత్త్రుడని లింగపురాణమునందును, ప్రసేనజిత్తుకుమారుడనివాయుపురాణమునందునుగలదు. ఒకనికే నామాంతరమని యూహింపనగును.

జాతో నామైష కం ధాస్యతీ తి తే మునయ స్తదా
ప్రోచుః పరస్పరం తత్ర దేవరాజ స్సమాగతః॥ ౬౪

మాం ధాతా౽యమితి ప్రోక్త్వా ధాపయిత్వా౽ఙ్గుళిం గతః
తేన మాంధాతృనామా౽సౌ బభూవ ధరణీతలే॥౭౪

1 యువనాశ్వసుత శ్శ్రీమాన్మాంధాతా పృథివీపతిః
మాంధాతా భూమిపాలో౽భూచ్ఛత్రుహీనం తదద్భుతం॥౮౪

మాంధాతా యౌవనాశ్వో వై త్రైలోక్య విజయీ నృపః
అత్రాప్యుదాహరంతీమం శ్లోకం వంశవిదో జనాః॥

2 యౌవనాశ్వం మహాత్మానం యజ్వాన మమితౌజసం
మాంధాతా తు తను ర్విష్ణోః పురాణజ్ఞాః ప్రచక్షతే॥౧౦౪

---

1. వాల్మీకిరామాయణే బాలకాండే సప్తతిసర్గే యువనాశ్వసుతః మాంధాతేత్యత్రప్రమాణం.

2. వాయుపురాణే 68 అధ్యాయః.

౬౪ అప్పుడు మహర్షులును భయసంభ్రమములు కలవారై యీపుట్టిన శిశువు స్తన్యములేక యెట్లు జీవింపఁగలఁడు, దేనినిఁ బానము చేయును, అని పరస్పరము సంభాషించుకొనుచుండగ నచ్చటకు దేవేంద్రుడు వచ్చి మహర్షులతో నిట్లుఁ జెప్పెను.

౭౪ తా॥ ఈశిశువు నాయంగుళినిఁ బానముచేసి జీవించునని మహర్షులతో చెప్పి తన యమృతాంగుళిని (తర్జనీవ్రేలును) శిశువునకుఁ గుడిపి స్వర్గమునకు దేవేంద్రుడు వెళ్ళెను. దేవేంద్రుడు స్వయముగా వచ్చి యీ శిశువు నా యమృతాంగుళినిఁ బానము చేయునని చెప్పిన కారణముచే నా శిశువునకు మాంధాతయని నామము భూమియందుఁ బ్రసిద్ధమయ్యెను. (మాం) నన్ను అనగా నా వ్రేలును "ధాతా పానముచేయును అని యింద్రుడు చెప్పినకారణమున మాంధాత యని పేరు కలిగెనని భావము.

*౮౪ తా॥ యువనాశ్వుని పుత్త్రుఁడగు మాంధాత మహారాజు తన తండ్రికంటె నూఱు సంవత్సరములు ఎక్కువగ (30700 స॥) రాజ్యమును పాలించెను."

౯౪ యువనాశ్వపుత్త్రుఁడగు మాంధాత మహారాజు త్రిలోకములను జయించి ప్రసిద్ధిఁ బొందెను. ఈ మాంధాత మహారాజువిషయమై పురాణజ్ఞులును చరిత్రము తెలిసినవారును పెద్దలు ప్రసిద్ధముగాఁ జెప్పుదురు.

౧౦౪ యువనాశ్వపుత్త్రుఁడగు మాంధాత మహారాజు మహాత్ముఁడనియు బహుయాగములఁ జేసినవాఁడనియు, అమిత తేజస్సు గలవాఁడనియు, విష్ణ్వంశసంభూతుండనియు పురాణవేత్తలు చెప్పుదురు.

---

* యువనాశ్వుని పుత్త్రుడు మాంధాతయని వాల్మీకి రామాయణము బాలకాండమున 70 సర్గమునఁ జూడదగును మఱియు కథాంశము విష్ణుపురాణము చతుర్థాంశము 2 అధ్యాయమునఁ జూడఁదగు.

వాయుపు॥ 35 అధ్యాయమున బ్రహ్మాండపు॥ 63 అధ్యాయమున.

3॥ యావత్సూర్య ఉదేతి స్మ యావచ్చ ప్రతితిష్ఠతి
సర్వం తద్యౌవనాశ్వస్య మాంధాతుః క్షేత్రముచ్యతే॥౧౧౪
4॥ తస్య బిందుమతీ నామ రూపేణా ప్రతిమా భువి
తస్యాముత్పాదయామాస మాంధాతా త్రీన్సుతాన్ప్రభుః ౧౨
పురుకుత్స మంబరీషం ముచుకుందంచ విశ్రుతం॥
కన్యాశ్చ యౌవనాశ్వస్య పంచాశత్ స్వయంవరే కన్యామాత్ ౧౩
కన్యా వవృధిరే గేహే తస్య రాజ్ఞ సులక్షణాః॥
* సౌభరిస్త్వేకదా౽గత్య మాంధాతార మువాచహ। ౧౪

---

* సౌభరిర్నామ మహర్షి రంతర్జలే ద్వాదశాబ్దకాల మువాస తత్రచాంతర్జలే సంమదో నామ బహుప్రజో౽తిప్రమాణ మీనరాజో౽వసత్ తస్య పుత్త్రపౌత్త్రదౌహిత్రాః పృష్ఠతో౽గ్రతః పార్శ్వతశ్చ పరిభ్రమంతః సహాపత్యస్నేహోపచీయమానహర్షప్రకర్షో బహుప్రకారం పుత్త్రపౌత్త్రాదిభిః రేమే అథాంతర్జలస్థిత స్సౌభరిః ఏకాగ్రతాస మాధాన మపహాయా౽నుదినం తన్మత్స్యస్యాలలిత మవేక్ష్య చింతయామాస అహో౽ ధన్యో౽యం మతిరమణీయః మమాపి స్పృహాం జనయతి.

అహ మప్యేవం పుత్రాదిభి స్సహ రమిష్యామీతి నిశ్చిత్య జలా న్నిష్క్రమ్య సంతానకామః కన్యార్థం మాంధాతార మగచ్ఛత్ తేనపూజిత స్సౌభరిరువాచేత్యనుసంధేయం.

---

3. విష్ణుపురాణే చతుర్థాంశే 2 అధ్యాయే
4. బ్రహ్మాండే పురాణే ఉత్తరే 63 అధ్యాయేః

౧౧½ ఉదయాద్రి మొదలుకొని యస్తాద్రిపర్యంతముగల భూమండల మంతయు మాంధాతమహారాజు క్షేత్రమేయనికూడఁ జెప్పుదురు.

౧౨½ అట్టి మాంధాత మహారాజునకు బిందుమతియనెడి భార్య కలదు. ఆమె త్రిలోకసుందరియని చెప్పనొప్పును. ఆమెయందు మాంధాతకు మువ్వురు పుత్రులు కలిగిరి. వారలు క్రమముగఁ బురుకుత్సుఁడు, అంబరీషుడు, ముచుకుందుడను నామములతో నొప్పుచుండిరి.

౧౩ మాంధాతకుఁ బైమువ్వురు పుత్రులేకాక యేబది పుత్రికలు కూడఁగలరు. వారలందఱును రూపలక్షణములుకలవారై పితృగృహమునందుఁ బెరుగుచుండిరి.

*౧౩½ ఒకానొకప్పుడు సౌభరియను మహర్షి మాంధాత సమీపమునకువచ్చి యిట్లుఁ బల్కెను.

---

* సౌభరియను మహర్షి జలములోపలఁదపముఁజేయుచు 12 సంవత్సరములుండెను. ఆజలములోపల సంమదమను పేరుగల మత్స్యరాజముండెను. ఆమత్స్యరాజుజలములో సంచరించుచుండగ దానికి నిఱుపార్శ్వముల యందును వెనుకను ముందఱను దాని పుత్రులుపౌత్రులుం ముఃమనుమలు సంచరించుచుందురు. ఆమత్స్యరాజు సైన్యముతోఁ గలసి సంచరించుటవలనఁగల్గిన యానందముతో బహువిధములుగఁ దన పుత్రపౌత్రాదులతోఁ గ్రీడించుచుండెను, జలములోఁదపము చేయుచున్న సౌభరిమహర్షి యామత్స్యరాజునుఁజూచియేకాగ్రతను వదలి ప్రతిదినమున మత్స్యరాజు చేష్టలను వాని గార్హస్థ్య సౌఖ్యమునుజూచి మనస్సునందు విశేషముగఁ జింతించెను. ఈమత్స్యరాజు కృతార్థుడు, కడుధన్యాత్ముడు, ఈ మత్స్యరాజుయొక్క గార్హస్థ్యచేష్టితములు రమణీయములై నాకును గృహస్థాశ్రమ ప్రవేశ సంకల్పమును గలుగఁజేయుచున్నవి. నేనును నవ్విధముగ గృహస్థాశ్రమ సౌఖ్యములనుఁ బొందెదనని నిశ్చయించి జలమునుండి వెడలి సంతానకాముఁడై కన్యకలకు మాంధాతయొద్దకు వెళ్ళెనని తెలియనగును.

నిర్వేష్టు కామోఽస్మి నరేంద్ర! కన్యాం ప్రయచ్ఛ మే।
మా ప్రణయం విభాంక్షీః। నహ్యర్థినః కార్యవశా దు
పేతాః। కకుత్థ్సవంశే విముఖాః ప్రయాంతి॥ ౧౫

అన్యేఽపి సంత్యేవ నృపాః పృథివ్యాం। మాంధా
త రేషాం తనయాః ప్రసూతాః। కింత్వర్థినా

మర్థితదానదీక్షాకృతవ్రతం శ్లాఘ్య మిదం కులం తే॥ ౧౬
శతార్థసంఖ్యా స్తవ సంతి కన్యా స్తాసాం మమైకాం

1 నృపతే ప్రయచ్ఛ। యత్ప్రార్థనాభంగభయాద్బిభేమి
తస్మా దహం రాజవరాఽతిదుఃఖాత్॥ ౧౭

ఇతి ఋషివచనం నిశమ్య రాజా శిథిలతనుం జరయా స
మీక్ష్య మౌనం। మునివరగురుశాపత స్స బిభ్య న్నమిత
ముఖ స్స నృప శ్చిరం విదధ్యౌ॥ ౧౮

2 సౌభరిః॥శ్లో॥నరేంద్ర కస్మా త్సముపైషి చింతా మసహ్య
ముక్తం న మయాఽత్ర కించిత్। యాఽవశ్యదేయా
తనయా తయైవ కృతార్థతా నో యదికిం న లబ్ధం॥ ౧౯

తదా ప్రాహ మునిం రాజా కన్యా త్వాం వృణుతేయది
నదాతుం ప్రతిబంధో మే కులాచార స్స్వయంవరః

---

1 విష్ణుపురాణే చతుర్థాంశే 2 అధ్యాయే.

2 వి॥ పురాణే చతుర్థాంశే 2 అధ్యాయే మహారామాయణే చ.

౧౫ ఓమాంధాత మహారాజా? నేను వివాహము చేసికొనఁదలచి నీసమీప
మునకు వచ్చితిని. నాకు కన్యక నిచ్చి వివాహము చేయుము నాకోరికను
విఫలముగాఁ జేయకుము కకుత్స్థ వంశజులగు రాజులయొద్దకు యాచ
కులు కార్యార్థము వచ్చి విముఖులై యింతవరకు వెళ్ళియుండలేదు

౧౬ ఓ మాంధాత మహారాజా! భూమియందనేక రాజులు కలరు. వార
లయొద్దఁ గన్యకలను కలరు కాని యాచకుల యభీష్టముల నెఱ
వేర్చుటయందు దీక్షవహించిన వంశము నీది యొక్కటేయే, యని
వచ్చితినని సౌభరి పల్కెను.

౧౭ ఓరాజా! నీయొద్దను, ఏబది పుత్రికలుండిరి. వారిలో నా కొక
కొమరితె నిచ్చివివాహము చేయుము. అతి దుఃఖకరమగు యాచ్ఞా
భంగమునకు నేను భయపడుచుంటిని.

౧౮ ఇవ్విధముగ సౌభరి చెప్పిన వాక్యములను విని మాంధాత మహా
రాజు ముదిమిచే శిథిలాంగుడగు నమ్మునినిఁ జూచి, కన్యక నివ్వనని
చెప్పినచో ముని శపించునని భయముచే నేమి చేయుటకుఁ దోచక
విచారించుచుండగా సౌభరి ఋషి మాంధాతతోఁ గ్రిందివిధముగఁ
బల్కెను.

౧౯ ఓ రాజా? నీవేల చింతించుచుంటివి? ఇవ్విషయమున నీవు చింతించు
టకు, నేను, సహింప శక్యము కాని సంగతిని నీకుఁ జెప్పియుండలేదు.
ప్రయత్నపూర్వముగా నీవు కన్యకను నెవరికైన నవశ్యముగా నీయ
వలసినదేకదా? (అట్టి విషయమున నీప్రయత్న మక్కఱలేకయే యా
కార్యము సమకూరినపుడు సంతోషింపవలసినది కాని విచారింప
నవసరములేదని తాత్పర్యము)

౨౦ అప్పుడు సౌభరి మహర్షితో మాంధాత యిట్లుఁ బలికెను. ఓ సౌ
భరి మహర్షీ! స్వయంవరము మా కులాచారము కావున నాపుత్రిక
నిన్ను స్వయముగా వరించినచో నా ప్రతిబంధ మేమియులేదు.

ఇత్యుక్త్వా తం సమానీయ కన్యాంతః పుర మావిశత్
సౌభరి ర్యోగసిద్ధ్యాతు దివ్యరూపధరో ऽభవత్॥ ౨౧

శతమన్మథరూపం తం సౌభరిం తత్సుతాః పునః
దృష్ట్వా వృత్తం పితుస్సర్వాః పంచాశ ద్వవ్రిరే ऽసకృత్॥

పరిణీయ శుభాకారా స్సౌభరిర్నృప కన్యకాః
మాంధాత్రనుజ్ఞాం సంప్రాప్య నినాయ నిజ మాశ్రమం॥ ౨౩

తత్ర తాసాం స్వపత్నీనాం సౌభరిస్స్వతపోబలాత్
స్వర్ణసౌధాది సంయుక్తం పుర మేకం వినిర్మమే ౨౪

సువర్ణ రత్నభూషాశ్చ స్వర్ణమంచాసనానిచ
సువర్ణ దోలికా శ్చాపి నందనోపమ వాటికాః॥ ౨౫

దాసదాసీజనాంశ్చాపి స్వపత్నీనాం పృథ క్పృథక్
కల్పయిత్వా స్వయం తాసాం గృహేష్వానవృధఙ్మ్రః ౨౬

ఏవం ప్రత్యేకశస్తాభిస్సహ క్రీడావినోదవాన్
గార్హస్థ్య సౌఖ్యమగ్నో ऽభూత్సర్వదా సౌభరిర్మహాన్॥

పుత్రాన్పౌత్రాంశ్చ దౌహిత్రాన్ పుత్రికాస్సౌభరిర్ముదా
పశ్యన్బహూన్వత్సరాంస్తు నినాయ క్షణమాత్రతాం॥ ౨౮

౨౧। ఇవ్విధముగ చెప్పి మాంధాత సౌభరిని దీసికొని తన పుత్త్రికలుం డెడి యంతఃపురమును ప్రవేశించెను. అప్పుడు సౌభరి తన యోగ శక్తిచే దివ్యరూపమును ధరించెను.

౨౨। మాంధాత పుత్త్రికలందఱు సౌభరి వచ్చిన సంగతిం దమ తండ్రి వలనం దెలిసికొని తత్కాలముననె దివ్యరూపధరుడై శతమన్మథులను ధిక్కరించుచున్న యా సౌభరిని భర్తనుగా నొక్క పర్యాయముగా వరించిరి.

౨౩। సౌభరి మహర్షి రాజకన్యకలను వివాహము చేసికొని మాంధాత మహారాజు ననుజ్ఞనొంది తన యాశ్రమమునకు వారిని దీసికొని వెళ్లెను.

౨౪। సౌభరి మహర్షి తన తపోబలముచే రాజకన్యకలగు తన భార్యలకు సువర్ణ ప్రాకారములతోం గూడిన సౌధములచే నొప్పునట్టి యొక పురమును తపోవనమునందు నిర్మించెను.

౨౫, ౨౬। మఱియు నా సౌభరి మహర్షి తన భార్యలకు ప్రత్యేక సౌధములను తపోమహిమచే నిర్మించి ప్రత్యేకముగ స్వర్ణరత్నాభరణములను సువర్ణపంచములను. సువర్ణాసనములను ప్రత్యేకముగ వారి వారి సౌధప్రాకారములలోపల నందనవనముతో సమానముగు నుద్యానవనములను, దాసదాసీజనములను వేలు వేలుగ కల్పించి తాను అనేకరూపములను ధరించి వారి వారి గృహములలో నొక్కొక్కడుగ నుండెను.

౨౭। ఈ ప్రకారముగ సౌభరి మహర్షి తపోమహిమచే భార్యలందఱితో క్రీడావినోదములను సల్పుచు గృహస్థాశ్రమ సౌఖ్యములలో నెల్లప్పుడు మునిగియుండెను

౨౮। సౌభరిమహర్షి పుత్త్రులను, పౌత్త్రులను పుత్త్రికలను, దౌహిత్రులను జూచుకొనుచు సంతోషము నొందుచు బహుకాలమును క్షణకాల మనుగాఁ గడపెను.

ఏవం బహుగతే కాలే సౌభరి స్తత్త్వ దృష్టిమాన్
విచారయామాస హృది బహుధా సంసృతిం ప్రతి॥ 29
అహో మోహస్య విస్తార స్సంసృతౌ సంస్థితస్య మే॥ 30

మనోరథానాం న సమాప్తి ర స్తి వర్షాయుతేనాప్యథ
వాపి లక్షైః పూర్ణేషు పూర్ణేషు పున ర్నవానాం
ముత్పత్తయ స్సంతి మనోరథానాం॥ 31

పద్భ్యాం గతా యావనిన శ్చ జాతా దారైశ్చ
సంయోగమితాః ప్రసూతాః దృష్టాస్సుతా
స్తత్తనయప్రసూతిం ద్రష్టుంపున ర్వాంఛతి మేఽంతరాత్మా 32

అమృత్యుతో నైవ మనోరథానామంతోఽస్తి
విజ్ఞాత మిదం మయాఽద్య। మనోరథాసక్తి
పరస్య చిత్తం నజాయతే వై పరమార్థసంగి॥ 33

స మే సమాధి ర్జలవాసమిత్రమత్స్యస్యసంగా త్సహసైవనష్టః।
పరిగ్రహస్సంగకృతో మయాఽయం
పరిగ్రహోత్థాచ మమాపి లిప్సా॥ 34

౨౯ ఇవ్విధముగ బహుకాలము గడచిన పిదప సౌభరి మహర్షి తత్త్వదృష్టిగలవాడై సంసారచక్రమునుగూర్చి యనేకవిధములుగ హృదయమున విచారింపఁ దొడగెను.

30 సౌభరి మహర్షి యేమని విచారించె ననగా సంసారమునందుండి సర్వమును వదలి యీ మోహములో పడుట యాశ్చర్యమని (విచారించెను.)

3౧ మఱియు విచారించి దేమనగా, కోరికలకు సమాప్తి యనునది పదివేల సంవత్సరములకైనను, లక్షల సంవత్సరములకైన నుండ నేరదు. ఒకకోరిక తీరగా, మఱియొక కోరిక నూతనముగ బుట్టుచుండును.

3౨ పిల్లలు పుట్టువఱకు సంసారములో నుండెదనని యనుకొంటిని. పిల్లలు పుట్టిన పిదప వారలు కొంచెము పెద్దవారలగునంతదనుక నుండ కోరిక యుదయించెను పిమ్మట వారలకు వివాహముకూడఁ జేసి సంసారమును వదలుకొందునని యనుకొంటిని. వివాహమైన పిదప వారల సంతానమును జూడఁదలఁతునని కోరికయు, వారలకు సంతానము కలిగిన పిదప వారల సంతానము చూడవలయుననియు, నామనస్సు కోరికలతో నిండియేయున్నది. కాని కాంతిం పదయ్యెనని సౌభరి విచారించెను.

33 శరీరపాతము నంతదనుక కోర్కెలకు సమాప్తి యనునది లేదనెడి విషయమును నేనిప్పటికిఁ దెలిసికొంటిని. మనోరథముల యందాసక్తి కలవాని మనస్సు పరమార్థ సంబంధముకలది కానేరదు

3౪ నేను కొలనులో జలవాసము చేయుచుఁ దపము చేయుచున్నప్పుడు కలిగిన మత్స్యరాజ సంబంధముచేతను నా సమాధియంతయు నష్టమయ్యెను మత్స్యరాజ సహవాసమువలననే నాకీ సంసారమంతయు నేర్పడెను. సంసార సంబంధమువలననే కోరిక లుదయించుచుండుటయు వానికి సమాప్తి లేకుండుటయు తటస్థించెను.

1 నిస్సంగతా ముక్తిపదం యతీనాం సంగాదశేషాః
ప్రభవంతి దోషాః ఆరూఢయోగోపి నిపాత్యతేఽధః
సంగేన యోగీ కిముతాల్పశక్తిః॥ ౩౫

ఇత్యేవం చింతయిత్వాఽసౌ త్యక్త్వా సర్వపరిచ్ఛదం
స్వభార్యాభిస్సాకంస్తు ప్రవివేశ తపోవనం॥ ౩౬

2 శతహీనసంకృతం రాజ్యం మాంధాత్రాపి మహీతలే॥ ౩౭

శృణు యాదృశ్వరో భక్త్యా సౌభరేస్తు కథామిమాం
అసన్మతిర్ధర్మశ్చాపి నశ్యేత్తస్య హి ద్విజః ౩౮

అనంతరం కథాం వక్ష్యే యూయం శృణుత భో ద్విజాః
నచాపరః ప్రష్టవ్యః భవద్భిర్గ్రంథవిస్తరాత్॥ ౩౯

ఇతి తృతీయస్సర్గః సమాప్తః.

---

1 వి॥ పురాణే

2 మాంధాతుః పాలనకాలః 29800 ఇతిభవిష్యే

౩౭ యతులకు సంగరాహిత్యము మోక్షహేతువని చెప్పఁబడినది. సంగమువలననే యనేక దోషములు పుట్టుచున్నవి. సంగమువలన ఆరూఢయోగియు సద్యఃపతితుఁ డగునని తెలియుచుండ, నల్పశక్తి గల యారురుక్షువగు యోగి సంగముచే భ్రష్టుఁ డగునని వేఱ చెప్పనదేమి ?

౩౮ ఈ ప్రకారముగ సౌభరి మహర్షి మనస్సునందు విచారించి తన తపోమహిమచేఁ గల్పింపఁబడిన సమస్తపరికరములను తిరోహితములనుగాఁజేసి తన భార్యలతోఁగూడఁ దపోవనమున కేగెను.

౩౮½ మాంధాత మహారాజు, ఇగపతి తొమ్మిదివేల యెనిమిది వందల సంవత్సరములు రాజ్యమును పరిపాలించెను.

౩౯½ ఓ మహాత్ములారా ! భూమియందలి యే మనుజులు సౌభరి కథను భక్తిభావముతో వినెదరో వారలకు సద్బుద్ధియు, ధర్మాసక్తియు కలుగును. (అపబుద్ధియు, నసత్ప్రవృత్తియు నశించును.)

౪౦½ ఓ మహాత్మురాలా! అనంతర కథను జెప్పెదను వినుము. గ్రంథవిస్తరము ల్యాగున సంశయింపకు డవియెను.

తృతీయ సర్గము ముగిసెను.

చతుర్థస్సర్గః.

* పురుకుత్సశ్చక్రవర్తీ మాంధాతుశ్చాత్మజో మహాన్
భువం వై పాలయామాస శతహీనం తదబ్దకం॥ ౧

షట్కోటి గంధర్వగణం నాగలోకగతశ్చ యః
విష్ణ్వంశసహితో యస్తునీతో నర్మదయాఽజయత్॥ ౨

---

* పురుకుత్స విషయే విష్ణుపురాణే చతుర్థాంశే విస్తరతః ప్రతిపాదితం - రసాతలేచ మానేయానామ గంధర్వా భభూవు ష్షట్కోటిసంఖ్యా-స్తైరశేషాణి నాగకులాన్యపహృత ప్రధానరత్నాధిపత్యా న్యక్రియంత-తైశ్చగంధర్వవీర్యావధూతై రురగేశ్వరై ర్భగవా నశేషదేవేశః స్తవ శ్రవణోన్మీలితోన్నిద్ర పుండరీక నయనో జలశయనో నిద్రావసానవిబుద్ధః ప్రణిపత్యాభిహితః భగవ న్నస్మాక మేతేభ్యో గంధర్వేభ్యో భయముత్పన్నం కథ ముపశమ మేష్యతీతి-ఆహ భగవా ననాది నిధనః పురుషోత్తమో యోసౌ మాంధాతుః పురుకుత్స నామా పుత్ర స్తమనుప్రవిశ్య తానశేషదుష్టగంధర్వా నుపశమం నయిష్యామీతి. తదాకర్ణ్య భగవతే జలశాయినే కృతప్రణామాః పునర్నాగలోక మాగతాః పన్నగాధిపతయో

పురుకుత్స పరిపాలన కాలః 29700

నాల్గవ సర్గము.

౧ మాంధాత మహారాజ పుత్త్రుఁడగు పురుకుత్సుఁడు గొప్పచక్రవర్తియై తన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా భూమినిఁ బాలించెను. (అనగా 29700 సంవత్సరములు పాలించెను.)

* ౨ ఆ పురుకుత్సుఁడు తన పరిపాలనా కాలమున నర్మదయను నాగకన్యచే నాగలోకమునకుఁ దీసికొనిపోఁబడి విష్ణ్వంశముతోఁ గూడినవాఁడై యాఱుకోట్ల గంధర్వులను సంహరించి నర్మదను వివాహమాడెను.

---

* పురుకుత్సుఁడు నాగలోకమునకేగి గంధర్వులను జయించిన విషయము గల కథాభాగము విష్ణుపురాణమున చతుర్థాంశమున విస్తారముగఁ జెప్పఁబడినది. (ఎట్లన) పాతాళమునందు మౌనేయులను గంధర్వులారుకోట్లుకలరు. వారిచే నాగలోకవాసుల యాధిపత్యము లపహరింపబడగా నా నాగలోకవాసులు భగవంతుడగు క్షీరసముద్రశాయియైన విష్ణుమూర్తిని బహువిధములగు స్తోత్రములుచేయగ, నా దేవాదిదేవుడు వారల స్తోత్రములను విని పద్మపత్రముల వంటి తన నేత్రములను దెఱచి మేల్కొనగా, నప్పుడు నాగలోకవాసు లివ్విధముగ శ్రీహరితోఁ దమ కష్టములను జెప్పుకొనిరి. (ఎట్లన) ఓ భగవానుడా! మాకు గంధర్వులవలన భయముగలిగినది. ఆ భయమును నివారింపుమన నాద్యంత రహితుడగు పురుషోత్తముడు వారలతో నిటులఁ బల్కెను. మాంధాత మహారాజ పుత్త్రుడగు పురుకుత్సునియందు నాశక్తినిఁ బ్రవేశపెట్టి సకల గంధర్వులను సంహరింపజేసెదననెను. ఆ వాక్యమును సర్పరాజులు విని భగవానునకు నమస్కారములనుజేసి తదనుజ్ఞను బడసి పురుకుత్సమహారాజును భూలోకమునుండి నాగలోకమునకుఁ దీసికొనివచ్చుటకు

1॥ పురుకుత్సస్యదాయాద స్త్రసదస్యుర్మహాయశాః
నర్మదాయాం సముత్పన్న స్త్రింశదబ్దం స ఏవహి॥ 3

2॥ శతహీనం కృతం రాజ్యం । త్రింశదశ్వేనధీమతా
రథే యస్య స్స్మృతా వాహాః। వాజిన స్త్రింశతోవరాః॥ ౪

అనరణ్యస్తతో జాతో । హ్యష్టావింశ సహస్రకం
రాజ్యం ద్వితీయచరణే కృతం సత్యయుగస్యవై॥ ౫

నర్మదాంచ పురుకుత్సానయనాయ చోదయామాసుః. సాచైనం రసాతలం గతశ్చాఽసౌ భగవత్తేజసా ప్యాయితవీర్య స్సకలగంధర్వాన్నిజఘాన పునశ్చ స్వపురమాజగామ సకలపన్నగపతయశ్చనర్మదాయై వరం దదుః యస్తే నుస్మరణం కరిష్యతి, నతస్య సర్పవిషభయం భవిష్యతీతి అత్రచశ్లోకః॥ నర్మదాయై నమః ప్రాతః నర్మదాయై నమోనిశి నమోస్తునర్మదే తుభ్యం త్రాహి మాం విషసర్పతః॥ ఇతి "(పూర్వోక్తమానేయానామ కాశ్యపపత్న్యా మునేః పుత్రాశ్చిత్రసేనాద్యా ఇతిజ్ఞేయం)"

---

1. బ్రహ్మాండే } 1. త్రసదస్యు రాజ్యపాలనకాలః 29600
2. భవిష్యే } 2. అనరణ్యపాలనకాలః 28000

౩ పురుకుత్సునకు నర్మదయందు త్రసదస్యుడను కుమారుడు కలిగెను. అతడు గొప్పకీర్తిని సంపాదించెను త్రసదస్యునకే త్రింశదశ్వుడని నామాంతరముని యెఱుగనగును.

౪ త్రింశదశ్వుడను పేరు కలుగుటకు కారణమేమనగా, ఆత్రసదస్యుని రథమునకు ముప్పది గుఱ్ఱములు పూన్పబడును కాన త్రింశదశ్వుడని ప్రసిద్ధిచెందినవాడై తన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా రాజ్యమును పాలించెను. (అనగా 29600 సంవత్సరములు పాలించెను.)

౫ ఆత్రసదస్యునకు అనరణ్యుడు పుట్టెను అతడు కృతయుగమున ద్వితీయ పాదమునందు ఇరువదియొనిమిదివేల సంవత్సరములు రాజ్యమును పాలించెను.

నర్మదయను నాగకన్యను ప్రేరేపింపఁగా, నామె భూలోకమున కేగి పురుకుత్సుని నాగలోకమునకుఁ దీసికొనివచ్చెను. అప్పుడు విష్ణుతేజము పురుకుత్సునియందుఁ బ్రవేశింప నతడు సకల దుష్టగంధర్వులను సంహరించి, తన పురమున కేగెను. నాగరాజులు నర్మదకు వర మొసంగిరి. (ఏమన) ప్రాతఃకాలమునందున, రాత్రి కాలమునందును విషసర్పములవలన నన్ను రక్షింపుమని యో నర్మదాదేవి! నిన్నెవఱు ధ్యానించెదరో వారలకు సర్పవిషభయము లేకపోవుగాక యని. పైనఁ జెప్పఁబడిన మౌనేయులను గంధర్వ లెవరనగా కాశ్యపుని భార్యయగు మునియను నామెకు పుత్రులైన చిత్రసేనాదులని యెఱుంగనగును.)

* మరుత్తరాట్క్రతౌయస్తు । రావణేన హతోఽభవత్
మద్వంశ్యాస్తే మృతిశ్చైవ । యేనశప్తోదశాననః॥ ౬

3 పృషదశ్వస్తతో జాతో । రాజ్యం షష్ఠసహస్రికం
తదబ్దం భూతలే కృత్వా । స్వర్గలోకమవాప సః ౭

4 హార్యశ్వస్తుతతో జాతో । విష్ణుభక్తియుతో నృపః
సహస్రహీనం రాజ్యంచ కృతం తేన తదబ్దకం॥ ౮

5 తదాత్మజో వసుమనా । ధర్మేణ పృథివీ మిమాం
సహస్రహీనం శరదః । పాలయామాస రంజకః । ౯

---

* రావణేన మరుత్తయజ్ఞేఽనరణ్యస్యాహృతిఇత్యత్ర విష్ణుధర్మోత్తరే ప్రపంచితం - (తథాహి) మరుత్తస్యాధ్వరే విప్రాః । భక్షయామాస రావణః। ఇంద్రో మయూరరూపేణ తస్మాద్యజ్ఞాదపాక్రమత్ । మయూరస్యవరం ప్రాదాత్ । మేఘేవర్షతి సర్వదా । గమిష్యత్యతులాం ప్రీతిం । మమనేత్రగుణాకృతిం । ధారయిష్యసి లోకేస్మిన్కలాపం సుమనోహరం । కృకలాసస్య రూపేణ ధనాధ్యక్షో హ్యపాక్రమత్ ।

---

3. భవిష్యే	3. పృషదశ్వపాలనకాలః	6000
4. భవిష్యే	4. హార్యశ్వపాలనకాలః	5000
5. భవిష్యే	5. వసుమనరాజ్యకాలః	4000

* ఉపిమ్మట మరుత్తనను రాజు యజ్ఞమును జేయుచు, అనరణ్యుని బిల్వగా, అనరణ్యుడు మరుత్తుని యజ్ఞమునకు వెళ్ళెను ఆ యజ్ఞమునకు రావణాసురుడు వచ్చి హవిర్భాగములను దేవతలకివ్వకుండగ తమ రాక్షసుల కివ్వమనగా, నందునకుమరుత్తుడు సమ్మతింపక పోగా యుద్ధమునకు సన్నద్ధుడయ్యె. దేవతలు భయపడి పారిపోయిరి. అనరణ్యుడు రావణాసురునితో యుద్ధముచేసి వానిచే హతుడై ప్రాణములను వదలుచు నిట్లు రావణుని శపించెను. ఓ రావణుడా ! నా వంశీకునివలన నీకు మరణము కలుగుగాక యని.

౫||తా|| అనరణ్యుని పుత్రుడగు పృషదశ్వుడు ఆఱువేలసంవత్సరములుభూమి యందు రాజ్యమును పాలించి స్వర్గస్థుడయ్యెను,

౬||తా||పృషదశ్వుని పుత్రుడగు హర్యశ్వుడు విష్ణుభక్తికలవాడై మునజన్మించి తండ్రికంటె వెయ్యిసంవత్సరములు తక్కువగా రాజ్యమును పాలించెను=(అనగా ౫౦౦౦ సంవత్సరములు పాలించెనని భావము)

౭|| హర్యశ్వుని పుత్రుడగు వసుమనుడు ప్రజారంజకుడై తన తండ్రికంటె వెయ్యిసంవత్సరములు తక్కువగ (అనగా నాలుగువేల సంవత్సరములు) రాజ్యమును ధర్మముగఁ పాలించెను.

---

* రావణుడు మరుత్తుని యజ్ఞమునకు వెళ్ళినను విషయము విష్ణుధర్మోత్తర మహాపురాణమునఁ జెప్పఁబడినది . (ఏమనగా) మరుత్తుని యజ్ఞమునకు రావణుడు వెళ్ళి యచ్చటి బ్రాహ్మణులను హింసించుచుండగా, భయపడి యింద్రుడు నెమలిరూపముతోఁ పాటిపోయి నెమలిజాతి మాత్రమున కంతకు నిట్టుల వరమిచ్చెను. నా వాహనమగు మేఘము గర్జించి వర్షించినపుడు నెమిళ్ళకు ప్రీతికలుగుగాక మఱియు మనోహరమగు పింఛమును ధరించుగాకయని, కోడిరూపముతో కుబేరుడు మరుత్తునియజ్ఞమునుండి పాఱిపోయి కోడిజాతి కంతకును వరమిట్టులనిచ్చెను-కోడినెత్తిమీద సువర్ణచ్ఛాయయుండు నట్టులను ధనముకూడ పందెములయందు తచ్ఛిరమునం దుండునట్లును వరమొసంగెను, జలదేవతయగు వరుణుడు హంసరూపముతో

[1] సతుస్సూర్యంస మభ్యర్చ్య । రాజా వసుమనాశ్శుభం
లేభే త్వప్రతిమంపుత్రం । త్రిధన్వాన మరిందమం । ౧౦
ఆయజ చ్చాశ్వ మేధేన । శత్రూ ౯ జిత్వాద్విజో త్తమాః
స్వాధ్యాయవా న్ధర్మ శీలః । తితీక్షుర్ధర్మ తత్పరః
ఋషయస్తు సమాజగ్ము ర్యజ్ఞవాటం మహాత్మనః॥ ౧౧½
తాన్ప్రణమ్య మహారాజః । ప్రపచ్ఛ వినయాన్వితః
సమాప్య విధివద్యజ్ఞం వసిష్ఠాదీ న్ద్విజో త్తమాః॥ ౧౨½
కింహి శ్రేయస్కరతరం । లోకే స్మి న్ప్రాణినాం ద్విజాః
యజ్ఞ స్తపో వా సన్న్యాసః । బ్రూత మే సర్వవేదినః॥ ౧౩½

వర్ణంతిస్య సువర్ణాభం సద్రవ్యంచత తిథానైః । వరుణశ్చత దాప్రాగత్ । హంసరూపేణ నిర్గతః । హంసస్యచవరంప్రాదాత్తోయేతి మవాప్స్యసి । యమోవాయస రూపేణ తస్మాద్యజ్ఞా దపాక్రమత్ । వాయసస్యవరం ప్రాదాత్ । చిరజీవిత్వలక్షణం । యుష్మద్దత్తేన చాన్నేన పరాం తృప్తింప్రజాస్యథం వత్స్యథ్యాం బలిదాతౄణాం దిక్షుశిరతచేష్టితైః । మరుత్తస్యాధ్వరే తాసం కృత్వైవం సదనౌకసాం హవిర్భాగాన్నాకుసానాం దేహిత్యాహ దశాననః ॥ తదానరణ్యస్సంక్రుద్ధో రావణేనసమంతదా యుద్ధం కృత్వాతేన హతశ్శాపచదశాననం॥ మద్వంశీయా న్నృపతిస్తే స్యాత్ । సహాభృత్యైహితాత్మజైః॥ ఇతి.

1 కూర్మే శివరామాయణేచ.

౧౦ తా॥ వసుమనుడనురాజు తనపరిపాలనకాలమున సూర్యభగవాను
డారాధించితదనుగ్రహముచే నిరుపమానుడగు త్రిధన్వుడను పుత్త్రుని
బొందెను.

౧౧½ మఱియు ధర్మశీలుడును శాంతుడును వేదవేత్తయునగు వసుమ
నుడు శత్రువులను జయించి యశ్వమేధయాగము నొకప్పుడుచేసె
ను. ఆమహాత్ముని యజ్ఞవాటమునకు మహర్షు లనేకులు వచ్చిరి.

౧౨½ తా॥వసుమనుడు యథావిధిగా యజ్ఞమునుజేసి యాయజ్ఞమునకు వచ్చిన
మహర్షులకు నమస్కారముచేసి వినయపూర్వకముగ వారలను ప్ర
శ్నించెను.

౧౩½ సర్వవేత్తలగు నో మహర్షులారా! లోకమునందుఁ గొందఱు యజ్ఞముల
ను జేయుదురు మఱికొందఱు తపమునుఁ జేయుదురు కొందఱు
సన్యాసమును స్వీకరించెదరు. ఆయజ్ఞతపస్సన్యాసములలో నిపుడు
నాకేది శ్రేయస్కరమో విచారించి చెప్పుడని యడిగెను.

వెడలి తనప్రాణరక్షణమును జేసినహేతువుచే హంసజాతికంతకును
వరమునిచ్చెను, (ఏమనగ) నాజలమునందు హంసలకు ప్రీతియుండు
గాకయని॥ యముడు కాకిరూపముతోఁ బాఱిపోయి కాకులకు వర
మొసంగెను. (ఏమనగా) చిరకాలము బ్రతుకునట్లును కాకులకుఁ బి
తృకర్మలయందు బలిగా వేయబడిన యన్నము చేఁపనకుఁ దృప్తికలు
గునట్లును బలినిచ్చువారలకు దిగ్దేశచేష్టితములచేతను శకునములను
జెప్పునట్లును, వరములనిచ్చెను, ఇవ్విధముగ రావణుడు దేవతలకునుయిత
ము భీతిఁ గలుగఁజేసి హవిర్భాగములను రాక్షసులకు నీయుమని
మరుత్తునిగూర్చిపలికెను, అనరణ్యుడుకోపగించి మరుత్తుని యజ్ఞము
ను నశింపఁజేయ సమకట్టిన రావణునితో యుద్ధముచేసి వానిచే హ
తుడై రావణుని శపించెను (ఏమన) నావంశికునివలన నీకు మరణము
కలుగుగాకయని.

ఋషయః శ్లో॥ అధీత్య విధివద్వేదాన్పుత్రానుత్పాద్య యత్నతః
ఇష్ట్వా యజ్ఞేశ్వరం యజ్ఞైః గచ్ఛేద్వనమథాత్మవిత్॥ ౧౪½

తచ్ఛ్రుత్వా వై వసుమనాః । రాజ్యం పుత్రే సమర్ప్య చ
జగామారణ్యమనఘ స్తప స్తప్తు మనుత్తమం॥ ౧౫½

సంవత్సర శతం తప్త్వా ప్రసాదాత్పరమేష్ఠినః
దివ్యం వై రాజకం స్థానం । జగామ తదనంతరం ౧౬½

1॥ తస్య పుత్రోఽభవద్రాజా । త్రిధన్వా ధర్మ తత్పరః
సహస్రహీనం రాజ్యం తత్తేన రాజ్ఞాపి పాలితం॥ ౧౭½

ప్రసాదాద్బ్రహ్మనూనోస్త్వై । తండినః ప్రాప్య శిష్యతాం
అశ్వమేధ సహస్రస్య ఫలం । ప్రాప్యాజ్ఞదాజ్ఞయా
గత్వైశ్వర్య మనః ప్రాప్తః। భవభక్తః ప్రతాపవాన్॥ ౧౮-౧౯

2॥ త్రైయ్యారుణ స్తస్య సుతః భూమిపాలోఽభవత్తతః
సహస్రహీనం రాజ్యం తత్తేన రాజ్ఞాఽవసౌకృతం॥ ౨౦

తస్య సత్యవ్రతో నామ । కుమారోఽభూన్మహాబలః
తేన భార్యా విదర్భస్య । హృతా సత్యవ్రతేన తు
పిత్రా త్యక్తో వనం యాత స్తత్రైవన్యవసద్వనే॥ ౨౧½

న చైనం వారయామాస వసిష్ఠో భగవానృషిః॥ ౨౨

---

1 బ్రహ్మాండపురాణే ఉ 63 అధ్యాయే. త్రిధన్వనః పాలనకాలః (3000 సం)
2 త్రైయ్యారుణపాలనకాలః (2000 సం) ఇతిభవిష్యే.

౧౪½ తా॥ మహర్షులిట్టిధముగ వసుమునితో జెప్పిరి ఓ వసుమనుడా! బ్రహ్మచర్యమున యథావిధిగ వేదాధ్యయనమునుఁజేసి వంశాభివృద్ధికొఱకుఁ గృహస్థాశ్రమములోనికి వచ్చి పుత్త్రులను గని యాగములనుఁ జేసి యజ్ఞేశ్వరప్రీతినొనరించితివి. వానప్రస్థాశ్రమమునకేగి తపమునుజేసి కొనుట శ్రేయస్కరమైనది (అని చెప్పిరి)

౧౫½ తా॥ వసుమనుడు బ్రహ్మర్షుల వాక్యమును విని రాజ్యమును పుత్త్రుడగు (త్రిధన్వునకిచ్చి గొప్పతపమునుఁ జేయుటకు వనమునకేగెను)

౧౬½ నూఱు సంవత్సరములు తపస్సుచేసి బ్రహ్మదేవుని సంతుష్టునిగాఁజేసి యాబ్రహ్మానుగ్రహముచేఁ బిమ్మట విరాట్పురుషుడు నివసించిన దేవలోకమునుఁబొందెను.

౧౭½ వసుమనుని యనంతరము తత్పుత్త్రుడగు త్రిధన్వుడను రాజు ధర్మముగా తన తండ్రికంటె 1000 సంవత్సరములు తక్కువగా (అనగా 3000) సంవత్సరములు రాజ్యమును పరిపాలించెను.

౧౮-౧౯ అత్రిధన్వుడు, బ్రహ్మపుత్రుడగు తండిమహర్షికి శిష్యుడై యతని యనుగ్రహముచే సహస్రాశ్వమేధ ఫలమును బొంది శివభక్తుడై, ప్రమథగణాధిపత్యము నొందెను.

౨౦ అతని కుమారుడగు త్రయ్యారుణుడు రాజై తన తండ్రికంటె వెయ్యి సంవత్సరములు తక్కువగ భూమిని పరిపాలించెను. (2000 సం).

౨౧½ అతనికుమారుడు సత్యవ్రతుడనువాడు మహాబలవంతు డుండెను. అతడు విప్రుని భార్య నపహరించగ నా సత్యవ్రతుని తండ్రియగు త్రయ్యారుణుడు పరిత్యజింప నతడు వనమునకేగి యచ్చటనే, నివసించెను.

౨౨ తండ్రి సత్యవ్రతుని రాజ్యమునుండి వెడలగొట్టు సమయమున, పూజ్యుడగు వసిష్ఠ మహర్షి సమీపమున నున్నను నతనిని వారింప డయ్యెను.

॥ దారాంస్తు విషయే తస్య । విశ్వామిత్రో మహాతపాః
సన్యస్య సాగరానూపే చచార విపులం తపః॥ ౨౩

తస్మింస్తు విషయే తస్య నావర్షత్పాకశాసనః ౨౩౪

తస్య పత్నీ గళేబధ్వా । మధ్యమం పుత్త్రి మహారసం
శిష్టానాం భరణార్థాయ । వ్యక్రీతుం నిర్గతా తదా॥ ౨౬౪

సత్యవ్రతో మహాబుద్ధిర్గ్రహణం తస్య చాకరోత్
విశ్వామిత్రస్య తుష్ట్యర్థ మనుకంపార్థమేవచ॥ ౨౭౪

సోఽభవద్గాలవో నామ । గళే బద్ధో మహాతపాః
మృగమాంసేన తాన్సర్వాన్పోషయామాస నైనృపః ౨౮౪

అవిద్యమానే మాంసేతు । వసిష్ఠస్య మహాత్మనః
సర్వకామదుఘాం ధేనుం । జఘాన బలినాంవరః॥ ౨౯౪

ప్రోవాచ చైవ భగవా న్వసిష్ఠ స్తం నృపాత్మజం
పితుశ్చాపరితోషేణ । గురుదోగ్ధ్రి వధేనచ॥ ౧౦౪

అప్రోక్షితోపయోగాచ్చ । త్రివిధస్తే వ్యతిక్రమః
త్రిశంకురితి హోవాచ । త్రిశంకుస్తేన సస్మృతః ౨౯౪

---

1 బ్రహ్మాండే ౬ 63 అధ్యాయః.

౨౩ ఆసత్యవ్రతుడు పరణ్యమున నుండి యాటవికులతో చెలిమిచేసి యచ్చటనే నివసించుచుండ నతడుండిన ప్రదేశముననే విశ్వామిత్రుడు తన భార్యాపుత్త్రులను విడిచి గొప్పతపమును జేసికొనుటకు మఱియొక ప్రదేశమున కేగెను.

౨౩½ ఆసత్యవ్రతుడుండిన దేశమునందు వర్షములేక క్షామము సంభవించెను.

౨౪½ ఆక్షామకాలమున విశ్వామిత్రుని భార్య తనపుత్త్రులను బోషించుటకు తెలవుగానక తన మధ్యమ పుత్త్రుని విక్రయించి యాధనముచే శేషించిన పుత్త్రులను పోషింపదలచి, యామధ్యమపుత్త్రుని మెడకు త్రాడును గట్టి, చేతబుచ్చుకొని విక్రయింప బయలువెడలెను.

౨౫½ సత్యవ్రతుడు, విశ్వామిత్రుని యనుగ్రహమును సంపాదింపదలచి విక్రయించుటకు తీసికొని పోబడుచున్న తత్పుత్రుని నివారించి విశ్వామిత్రుని భార్యను శాంతపరచి విశ్వామిత్రుడు వచ్చువఱకు తాను వారినందఱను పోషించుటకు నొడంబడెను.

౨౬½ గళమునందు (కంఠమునందు) త్రాటికట్టబడినవాడగుటవలనే విశ్వామిత్రుని మధ్యమపుత్త్రునకు గాలవుడను నామమేర్పడెను. సత్యవ్రతుడు మృగమాంసముతో విశ్వామిత్రుని భార్యాపుత్త్రులను క్షామకాలమున పోషించుచుండెను.

౨౭½ ఒకప్పుడు మృగమాంసము దొరకనందున వసిష్ఠుని కామధేనువును సత్యవ్రతుడు మాంసార్థమై సంహరించెను.

౨౮, ౨౯½ పూజ్యుడగు వసిష్ఠుడు తన కామధేనువును సత్యవ్రతుడు సంహరించిన వృత్తాంతము దెలిసికొని యతడు త్రిశంకుడను నామముతో ము వ్యవహరింపబడు గాక యని శపించెను. త్రిశంకుడనగా మూడు శంకువులు గలవాడని భావము; అవియెవ్వన (1) తండ్రికి సంతోషకరముగ నుండకపోవుట (2) గురుధేనువును సంహరించుట (3) మంత్రములచే ప్రోక్షింపబడని మాంసమును వినియోగించుట)

విశ్వామిత్రే స్వమాగత్య । శ్రుత్వా జాయాముఖా త్తతః
సత్యవ్రతస్యోపకృతిం । రాజ్యే తం చాభ్యషేచయత్
సహస్రవర్షకం రాజ్యం కృతం తేన మహీతలే॥ ౩౦-౩౧

సశరీరస్వర్గకామో । ప్రార్థయామాస వై గురుం
నిరాకృతో వసిష్ఠేన తత్పుత్రానాప భూపతిః॥ ౩౨

గురుధిక్కారకరణాత్త్వం చండాలో భవేతి వై
వసిష్ఠపుత్రైశ్శప్తస్స న్కౌశికం శరణం గతః॥ ౩౩

1 మిషతాం సర్వదేవానాం । వసిష్ఠస్య చ కౌశికః
తేన యాగం కారయిత్వా । దత్వా చ స్వతపః ఫలం
సశరీరం తదా తం వై దివమారోపయత్ప్రభుః॥ ౩౪

విశ్వామిత్ర ప్రసాదేన త్రిశంకుర్దివి రాజతే॥ ౩౪½
తత్సుతస్తు హరిశ్చంద్రః । త్రిషు లోకేషు విశ్రుతః ౩౫

2 సతు రాజా హరిశ్చంద్రః । త్రైశంకవ ఇతి శ్రుతః ।
ఆహర్తా రాజసూయస్య । సమ్రాడితి పరిశ్రుతః
రాజ్యం వింశతిసాహస్రవర్షం రాజ్ఞా కృతం భువి॥ ౩౬½

---

2 త్రిశంకుపుత్రః హరిశ్చంద్ర ఇత్యేవ వాల్మీకి రామాయణం ప్రమాణం.

1 బ్రహ్మాండ పురాణే లింగపురాణే చ 63 అధ్యాయే

30-3౧ పిమ్మట విశ్వామిత్రుడు తపమును చాలించి దారాపుత్రాదులయొద్దకువచ్చి భార్యవలన సత్యవ్రతుడు క్షామకాలమునఁజేసిన యుపకారమునువిని సంతసించి దానికి ప్రత్యుపకారముగ సత్యవ్రతునిఁగోసలరాజ్యాభిషిక్తునిగాఁజేసెను. ఆసత్యవ్రతుడు పిత్ర్యమయిన కోసలరాజ్యమును వెయ్యిసంవత్సరములు పరిపాలించెను.

3౨తా|| ఒకప్పుడు త్రిశంకుడు శరీరముతో స్వర్గమునుబొందఁదలచి గురువగు వసిష్ఠునిఁ గలసికొని శరీరముతో స్వర్గమును బొందుటకుసాధనమును జెప్పుమని ప్రార్థింపగా, నతడునిరాకరించెను అనంతరముసత్యవ్రతుడు వసిష్ఠపుత్రులయొద్దకు వచ్చి యవ్విధముననే ప్రార్థించెను.

33౪ వసిష్ఠపుత్రులు కోపగించి, గురుధిక్కారమును జేసినవాడవుగాన నీవు చండాలుడవు కమ్మని త్రిశంకుని శపించిరి. ఇట్లువసిష్ఠపుత్రులచే శపింపఁబడి సత్యవ్రతుడు చండాలరూపుడై విశ్వామిత్రుని శరణము నొందెను.

3౮ సమర్థుడగు విశ్వామిత్రుడు త్రిశంకున కభయమిచ్చి దేవతలు వసిష్ఠుడు మొదలగువారు చూచుచుండగ వానిచే నొకయాగమును జేయించి తనతపఃఫలమునిచ్చి త్రిశంకుని శరీరముతో స్వర్గమునకంపెను.

3౮౪ విశ్వామిత్రుని యనుగ్రహముచే త్రిశంకుడు స్వర్గమునఁబ్రకాశించుచుండెను.

3౫ ఆత్రిశంకునికుమారుడు హరిశ్చంద్రుడు ముల్లోకములయందుఁ బ్రసిద్ధినొందెను.

3౬౪తా|| త్రిశంకుపుత్రుడగు హరిశ్చంద్రుడు రాజసూయయాగమునుజేసి సార్వభౌముడని ప్రసిద్ధిఁజెంది యిరువదివేల సంవత్సరములు రాజ్యమును బాలించెను.

1 హరిశ్చంద్రస్య తు సుతో రోహితో నామవీర్యవాన్
పితు స్తుల్యం కృతం రాజ్యం । తేన రాజ్ఞాపి భూతలే॥ 32౹

2 హారితో రోహితస్యాథ । స్వప్రజా స్త్వనురంజయన్
పితు స్తుల్యంచ కృత్వా రాజ్యం నిష్కంటకం పునః॥33౹

3 చుంచు భూప స్తత్సుతో భూద్రాజా పరమధార్మికః
పితు స్తుల్యం కృతం రాజ్యం। తేన రాజ్ఞాపి భూతలే॥ 34౹

4 పితుస్తుల్యం కృతం రాజ్యం। విజయేనాపి భూతలే
జేతా సర్వస్యక్షత్రస్య। విజయ స్తేన సస్మృతః 40౹

---

1 సర్వేషా మేతాది షడంక సూచితానాం రాజ్యపాలనకాలః ౨౦౦౦౦ ఇతిభవిష్యే.

1 హరిశ్చంద్రసుతః రోహిత ఇత్యత్ర వాల్మీకి రామాయణే బా॥70 సర్గే

2 రోహితసుతః హారిత ఇత్యత్ర వాయౌ లింగే కూర్మేచ

3 హారితసుత శ్చుంచు రిత్యత్ర వా 88 అ. భవిష్యేచ.

4 చుంచుసుతః విజయ ఇత్యత్ర వాయౌ భవిష్యేచ.

*

3౬ తా॥ హరిశ్చంద్రుని కుమారుడు లోహితుడు మహాబలవంతుడై భూమి
1 యందు దన తండ్రితో సమానముగ (అనగా 20000 సంవత్సరములు) రాజ్యమును బరిపాలించెను.

3౭ తా॥ లోహితుని కుమారుడగు హారితుడు తన ప్రజలను సంతోష
2 పెట్టుచు రాజ్యమును శత్రురహితముగ జేసి యిరువదివేల సంవత్సరములు భూమిని పాలించెను.

3౮ తా॥ హారితునికుమారుడగు చుంచుభూపుడు పరమధార్మికుడై భూమి
3 యందు దన తండ్రి పరిపాలించినంతకాలము (అనగా [illegible] సం॥) రాజ్యమును బరిపాలించెను.

౪౦ తా॥ చుంచుభూపుని కుమారుడు విజయుడను రాజు తన తండ్రి
4 పాలించినంతకాలము (అనగా [illegible] సం॥) రాజ్యమును బరిపాలించెను. సమస్తరాజులను జయించినవాడు గాన విజయుడని చెప్పబడెను.

పైన సూచింపబడిన 1 మొదలు 6 అంకపర్యంతము గల రాజులందఱు [illegible] సంవత్సరములు రాజ్యమును బాలించిరి యను విషయమున భవిష్యమహాపురాణము ప్రమాణము.

1 హరిశ్చంద్రుని కుమారుడు లోహితుడు అని చెప్పటలో వాల్మీకి రామాయణ బాలకాండమున 70 సర్గము ప్రమాణము.

2 లోహితుని కుమారుడు హారితుడని వాయు లింగ భవిష్యమహాపురాణములు ప్రమాణము.

3 హారితుని కుమారుడు చంచుభూపుడని వాయు 88 అధ్యాయమునను భవిష్యమహాపురాణమునను గలదు.

4 చుంచుభూపుని కుమారుడు విజయుడని వాయుపురాణమునను భవిష్యపురాణమునను గలదు.

5 పితుస్తుల్యం కృతం రాజ్యం రుచకేనాపి భూతలే
నిష్కంటకం ధర్మయుక్తం । మాసముద్రక్షితీతలం॥ ౪౧

6 తత్పుత్రేణ వృకేనాపి । స్వప్రజా స్వాభిరక్షితా
పితుస్తుల్యం కృతం రాజ్యం ధర్మేణ పృథివీతలే॥ ౪౨

1 వృకపుత్రో బాహుకోపి పితృతుల్యసమా భువం
పాలయామాస పశ్చాద్వై రాజ్యభ్రష్టోభవద్ద్విజాః ౪౩

2 నిరస్తో హైహయైర్బాహుః । హృతరాజ్యో వనం తతః
ప్రవివేశ సపత్నీకః । చచార చ తపో మహత్॥ ౪౪

వృద్ధత్వాద్దుఃఖితత్వాచ్చ । మృతో నా సముమాంశవా॥౪౫

భూపాశ్చ బాహుపీనాంతాః వైష్ణవాః పరికీర్తితాః
మణిస్వర్ణ సమృద్ధిశ్చ బహ్వాన్నం బహుసాగ్ధకం॥ ౪౬

---

5 విజయనుతః రుచక ఇత్యత్ర లింగే 65 అ॥ భవిష్యే ప్రతిసర్గే చ॥ రుచకస్యవాయా రురుక ఇతివర్తతే ఇతాపిరుచకస్యైవ రురుక ఇతి నామాంతర మిత్యూహ్యం

6 రుచకపుత్రః వృక ఇత్యత్రలింగే 65 అ॥ మత్స్యే 11 అధ్యాయేచ

1 బాహుకరాజ్య పాలనకాలః (౨౦౦౦౦ సం॥) ఇతి భవిష్యే.

2 బ్రహ్మాండే.

౭౧ తా॥ విజయుని కుమారుడగు రుచకుడు చతుస్సముద్ర పర్యంతమైన 5 భూమిని శత్రుశూన్యముగాను, ధర్మయుక్తముగాను ఇరువదివేల సంవత్సరములు పరిపాలించెను.

౭౨ తా॥ రుచకుని పుత్త్రుడగు వృకుడను రాజు తన ప్రజలను బాగుగ రక్షించుచు 6 తండ్రితో సమానముగా (అనగా ౨౦౦౦౦ సం) భూమియందు రాజ్యమును పాలించెను

౭౩ తా॥ ఓ మహాత్మా ! వృకుని కుమారుడు బాహుకుడను రాజు తన తండ్రి పరిపాలించినంత కాలము (అనగా ౨౦౦౦౦ సం) రాజ్యమును పాలించి పిమ్మట రాజ్యభ్రష్టుడయ్యెను.

౭౪-౭౫ హైహయరాజులు బాహుకునిమీదికి యుద్ధమునకువచ్చి, వానితో యుద్ధము చేసి జయించి బాహుకునిరాజ్యము నాక్రమించుకొని యతనిని రాజ్యభ్రష్టునిఁ జేయుగా నా బాహుకుడు భార్యలతోఁగూడ దపోవనమునకేగి గొప్ప తపమును జేయుచుండగా వృద్ధుడగుటవలనను, దుఃఖముపొందుటవలనను, మధ్యకాలమున మృతిజెందెను. (బాహుకునకే బాహుసేనుడని నామాంతరము గలదు యెఱుంగనగును.)

౭౬ తా॥ బాహుసేనుడు పర్యంతముగల రాజులందఱు వైష్ణవులని (అనగా విష్ణుభక్తులనియే యెఱుంగనగును. బాహుసేనుని పర్యంతము భూమియందుఁ బ్రజలకు సువర్ణమణి సమృద్ధియు, అన్న సమృద్ధియు క్షీరసమృద్ధియు బాగుగనుండెను. ధర్మముకూడ పరిపూర్ణముగ నుండెను.)

---

5 విజయుని కుమారుడు రుచకుడని ... పురాణము ... అధ్యాయమునఁ గలదు విజయుని కుమారుడు రుకుడని వాయుపురాణమునఁ నుండినను ... రుచకుని నామాంతరముని యెఱుంగనగును.

6 రుచకుని కుమారుడు వృకుడనుటలో లింగపురాణమున 6౫ అధ్యాయము మత్స్యపురాణము॥ అధ్యాయము ప్రమాణము

పత్నీతు యాదవీతస్య । సగర్భా పృష్ఠతోఽన్వగాత్
సపత్న్యాశ్చ గరస్తస్యై । దత్తో గర్భజిఘాంసయా॥ ౪౮

సాతు భర్తుశ్చితిం కృత్వా । వహ్నింతు సమారోహయత్
ఔర్వస్తాం భార్గవో దృష్ట్వా । కారుణ్యాద్ధి న్యవారయత్ ।౪౯

సగరస్తు సుతో బాహోః । జజ్ఞే సహగరేణ వై
భృగోరాశ్రమమాసాద్య । హ్యౌర్వేణ పరిరక్షితః ౫౦

ఆగ్నేయమస్త్రం లబ్ధ్వాతు । భార్గవాత్సగరో నృపః
జఘాన పృథివీం గత్వా । తాలజంఘాన్సహైహయాన్ ॥౫౧

అర్ధం శకానాం శిరసో ముండయిత్వా వ్యసర్జయత్
యవనానాం శిరస్సర్వం । కాంభోజానాం తథైవచ॥ ౫౨

ద్వే భార్యే సగరస్యాస్య భవతస్సుగుణోత్తరే
తాభ్యామారాధితో వహ్నిర్దదౌ వరమనుత్తమం॥ ౫౩

తద్వారా ప్రథమా జయా । పుత్రం ప్రాసూత కేవలం
ద్వితీయా షష్ఠి సహస్రం । పుత్రాణాం సమజీజనత్ ॥౫౪

౨౮-౩౦ బాహుకుడు మృతినొందు సమయమున నతని పెద్దభార్య గర్భవతిగానుండెను ఆమెయొక్క సవతి యసూయచే గర్భములోని శిశువు మృతినొందునట్లు బాహుకుని జ్యేష్ఠభార్యకు విషముపెట్టినను గర్భము చెడిపోక యుండియు స్వభర్తృ మరణమునకు విలపించి సహగమనముఁ జేయ నుద్యమించి చితినిఁ బ్రవేశింపబోగా దత్సమీప ప్రదేశమున తపమునుజేయుచున్న యౌర్వుడను మహర్షి దయారసము గలవాడై బాహుకుని జ్యేష్ఠభార్య సమీపమునకువచ్చి యీమె గర్భవతిగాన సహగమనము తగదని వారించి తనయాశ్రమమునకు నామెను దీసుకొనివెళ్లి కాపాడుచుండెను.

౩౮తా॥ ఔర్వ్యాశ్రమమునందు బాహుకునిభార్య ప్రసవించెను - శిశువు సవతిచే పెట్టబడిన గరముతోగూడ (విషముతో) పుట్టినవాడు గాన సగరుడని నామముచేఁ బ్రసిద్ధుడై యౌర్వమహర్షి యాశ్రమమునందే యా మహర్షిచే రక్షింపబడుచుండెను.

౪౦తా॥ ఆగ్నేయాస్త్రమును సగరుడు భార్గవునివలన (ఔర్వునివలన) గ్రహించి తదస్త్రముచే తాళజంఘులను హైహయులను సంహరించి తన పిత్ర్యమైన రాజ్యమును తిరిగి సంపాదించెను.

౪౧తా॥ శకయవనకాంభోజరాజుల శిరస్సులను ముండనముఁ జేయించి వారిని నిజదేశములనుండి సగరుడు వెడలఁగొట్టెను.

౧_౨-౪౩తా॥ సగరునకు నిద్దరు గుణవతులగు భార్యలుండిరి. వారు సంతానముకొఱ కగ్నిదేవు నారాధింపగా, నాయగ్నిదేవుడు వారలకు సంతానము కలుగునట్లు వరమొసంగెను. ఆవర ప్రభావముచేత సగరుని జ్యేష్ఠభార్యకు నొకపుత్రు డుదయించెను. రెండవభార్యకు నఱువది వేల పుత్రు లుదయించిరి.

ప్రజా సంక్షోభకరణా జ్జ్యేష్ఠం తత్యాజ వై పితా
అసమంజస నామానం పుత్త్రం సగరో నృపః ౨౩

స నర్మవిజయీ రాజా । వాజిమేధాయ దీక్షితః
అశ్వం వై చారయామాస । గురుణాఽభిప్రబోధితః॥ ౨౪

1 యజ్ఞీయాశ్వే హృతే౾భూద్వై । వాసవేనతు మాయినా
తస్మి న్నపహృతే ఋత్విగ్యజమానంత ముక్తవాన్॥ ౨౫

* ఆనీయతాం తురంగాశ్వే । వినిహాత్యాపహారకం ।
యజ్ఞచ్ఛిద్రం భవత్యేవ । సర్వేషా మశివాయ నః॥ ౨౬

నిహతస్యచ యజ్ఞస్య సద్యః కర్తా వినశ్యతి॥ ౨౭

ఇత్యుక్తష్షష్టి సాహస్రపుత్రా । న్ప్రేషయ న్నృపః
విచిత్య సర్వలోకభూమి మానేయో౾శ్వ ఇతీరయన్॥ ౨౮

తే సర్వే హృష్టమనసో । రాజపుత్త్రా మహాబలాః
జగ్ము ర్మహీంతలం సద్యః । పితుర్వచనయంత్రితాః॥ ౨౯

---

1 వాల్మీకి రామాయణే బాలకాండే కథాసంగృహీతా.

* ఆనీయతామితి. అనేనయజ్ఞీయాశ్వహరణ మృత్విగ్యజమానాశుభకర మిత్యుక్తం భవతి, తథాచ తైత్తిరీయశ్రుతిః "యోవా అశ్వమేధేనయజతే యఉత్త్వా అశ్వంపిండంతే హన్యేతా స్యయజ్ఞ ఇతి."

౫౪ తా॥ సగరచక్రవర్తి, తన జ్యేష్ఠపుత్రుడగు అసమంజసుని, జనులను బాధించుచున్నందువలన దేశమునుండి వెడలగొట్టెను.

౫౫ తా॥ ఆ సగరచక్రవర్తి గురువగు వసిష్ఠునిచే ప్రేరేపింపఁబడి యశ్వమేధ యాగముఁ జేయుటకు దీక్షను వహించి యశ్వమును విడిచెను.

౫౬ తా॥ సగరచక్రవర్తి విడిచిపెట్టిన యాగాశ్వమును దేవేంద్రు డపహరించెను. ఆ యశ్వ మెంత కాలమునకు రానందున యాగమును జేయించుచున్న ఋత్విక్కు యజమానియగు సగరచక్రవర్తినిగూర్చి యిటుల జెప్పెను.

౫౭* తా॥ ఓ సగరచక్రవర్తీ! నీ యజ్ఞాశ్వము నపహరించినవానిని సంహరించి శీఘ్రముగ నీవశ్వమును తీసికొని రావలయును. అవిఘ్నముగఁ దీసికొనిరాకపోయినచో యజ్ఞచ్ఛిద్రము. దానివలన మనకందఱకు నమంగళము కాగలదనెను.

౫౭౹ తా॥ ఈతీరున యజ్ఞము నష్టమయినచో యాగకర్తయును వెంటనే నశించుననెను

౫౮౹ తా॥ ఇవ్విధముగ ఋత్విజులు చెప్పగనే సగరుడు తన యఱువదివేల పుత్రులతో భూమినంతయు వెదకి యాగాశ్వమును వెదకి తీసికొని రండని చెప్పి వారిఁ బంపెను.

౫౯౹ తా॥ సగరచక్రవర్తిపుత్రులందఱు సంతసించి పితృవాక్యబద్ధులై వెంటనే భూమియందు వెదుకుటకు వెళ్ళిరి.

---

* వ్యా॥ యాగాశ్వమును హరించుటవలన ఋత్విగ్యజమానుల కమంగళ మను విషయమున తైత్తిరీయశ్రుతియు ప్రమాణముని యెఱుగనగును. ఎవడు వాజమేధమును జేయునో వాని యాగాశ్వమును విరోధు లపహరించినచో యజ్ఞము వినష్టమై యమంగళమౌ నని గూర్చ్బినని చెప్పఁబడినది.

యోజనాయామ విస్తారమేకైకో ధరణీతలం
బిభిదుః పురుష వ్యాఘ్రాః వజ్రస్పర్శసమై ర్నఖైః॥ ౬౦౪

1 సాగరా భూమిఖననం కృత్వా । కపిలసన్నిధౌ
అశ్వందృష్ట్వాశ్వయుంహర్తృత్వేనం తేఽత్వ్రదవత్తుమిం॥ ౬౧౪

తతస్తే సాగరా స్సర్వే । దగ్ధాస్తేనైవ వహ్నినా
సగరే నాంశుమన్నామ్నా లాద్యజ్ఞం పూర్ణంకృతంపునః॥ ౬౨౪

తృతీయ చరణే మధ్యే సగరోనామ భూపతిః
త్రింశత్సహస్రవర్షం వై కృతవా న్రాజ్య ముత్తమం॥ ౬౩౪

2 నష్టేషు సాగరే ష్వేవ మసమంజస ఆత్మజః
శతహీనంకృతంరాజ్యమంశుమాం స్తత్సుతో భవత్॥ ౬౪౪

1 శతహీనం కృతం రాజ్య మసమంజసుతేన చ
స్వపుత్రే రాజ్యభారంతుసమర్ప్యవిధినాంశుమాన్॥ ౬౫౪

---

1 వాల్మీకి రామాయణే బాలకాండే

2 భవిష్యపురాణే ప్రతిసర్గే పర్వణి అసమంజస రాజ్యపాలన కాలః స॥ ౨౯౯౦౦ ఇతి ప్రతిపాదితం.

1 అంశుమతః రాజ్యకాలః స॥ ౨౯౯౦౦ ఇతి భవిష్యే.

౬౪ తా॥ సగరపుత్త్రులలో నొక్కొకరుడు యోజనము వెడల్పు పొడవు గల భూభాగమును వజ్రముతో సమానమగు గోళ్ళచేఁద్రవ్విరి.

౬౭ తా॥ సగరపుత్త్రు లివ్విధముగ భూమినిఁద్రవ్వి పాతాళమునకేగి కపిలమహర్షి సాన్నిధ్యమునఁ దమయాగాశ్వమును జూచి యీకపిలుడే తమ యశ్వమును హరించినవాడని యామునిని సంహరింపుటకుఁ బరుగిడిరి.

౭౦॥ తా॥ పిదపఁ గపిలమహాముని యాకోలాహలము విని సమాధిని విరమించి వారిని చూడగ నాముని కోపాగ్నిచే నా సగర పుత్రులు దగ్ధమైరి. పిదప సగరుడు తనపుత్త్రులు రాని కారణమున వారిని వెదకుటకుఁ దన మనుమడైన యంశుమంతునిఁ బంపగా నతడు తిరిగి తిరిగి కపిలమహర్షి యాశ్రమమునఁ దన పితృవ్యులు నశించిన విషయము దెలిసికొని యాముని శాంతింపఁజేసి యశ్వమును దీసికొని వచ్చి సగరుని యజ్ఞమును బూర్తిఁజేయించెను.

౭౪ తా॥ కృతయుగమునఁ దృతీయపాదమధ్యమున సగరచక్రవర్తి ముప్పది వేల సంవత్సరములు రాజ్యమును బాగుగఁ బాలించెను.

౭౫ తా॥ సగరపుత్త్రులందఱు నష్టమొందగా సగరుని యనంతరము తత్పుత్త్రుడగు నసమంజసుడు పిత్ర్యమగు రాజ్యమును తనతండ్రి కంటె నూఱు సంవత్సరములు తక్కువగా (౨౯౯౦౦ స.) పాలించెను. అతని కంశుమంతుడను పుత్త్రుడుండెను.

౭౬-౭౭ తా॥ అసమంజసుని కుమారుడగు నంశుమంతుడును తన తండ్రి కంటె నూఱు సంవత్సరములు తక్కువగా (అనగా ౨౯౮౦౦ సం) రాజ్యమును బాలించి రాజ్యభారమును దనపుత్త్రుని యందుంచి భస్మీభూతులగు సగరపుత్రులను తరింపఁజేయు నుద్దేశముతో గంగను భూమి మీదికిఁ దీసికొని రాదలచి చిరకాలము తపముచేసి విఫలుడయ్యెను.

2 గంగా మానేతుకామ స్స త్వా చవిఫలో౽భవత్ ॥ ౬౬
పిత ర్యుపరతే పశ్చా ద్దిలీపో౽ పాలయ న్మహీం
తపహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాపి భూతలే॥ ౬౭

రాజ్యం భగీరథే స్థాప్య । గంగానయన యత్నవాన్
విఫలో భూ త్తతః పశ్చా న్నృపాలో౽ భూ ద్భగీరథః॥౬౮

3 తపహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాపి భూతలే
మంత్రిష్వాధాయ తద్రాజ్యం । తప స్తేపే సుదారుణం॥౬౯

తతస్సురగణైః స్సార్థం తప్యమాన మథాబ్రవీత్
భగీరథ మహాభాగ । ప్రీత స్తే౽హం వరం వృణు॥ ౭౦

భగీరథః॥ యది మే భగవన్ప్రీతః । యద్యస్తి తపసః ఫలం
సగర స్యాత్మజా స్సర్వే మత్త స్సలిల మాప్నుయుః॥ ౭౧

తథేతి గంగాం వ్యసృజత్ । ప్రవాహే ణాగతాం నదీం
దామోదర స్స్వపాదేతుగంగాం ప్రావేశయ త్తదా ॥౭౨

---

2 వాల్మీకి రామాయణే దిలీపపాలనకాలః ౩౯౪౦౦ ఇతిభవిష్యే

3 భగీరథ పాలనకాలః సం ౩౯౬౦౦ ఇతి భవిష్యే

౩౭ అంశుమంతుని కొమరుడగు దిలీపుడు తండ్రి యనంతరము భూమిపాలుడై తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (౨౯౭౦౦ రాజ్యమును జేసెను.

౩౮ దిలీపుడును శైథిల్యముగఁ గొంతకాలము రాజ్యముచేసి తనపుత్త్రుఁడైన భగీరథునియందు రాజ్యమునప్పగించి గంగను దీసికొని వచ్చుటకుఁ బ్రయత్నించెను - కాని యతడును విఫలుడయ్యెను - పిదప భగీరథుడు భూమిపాలుడయ్యె.

౩౯ అనంతరము భగీరథమహారాజును భూమికిఁ దనతండ్రికంటె నూఱు-సంవత్సరములు తక్కువగా (౨౯౭౦౦సం) పాలించి రాజ్యమును మంత్రుల కప్పగించి గంగను భూలోకమునకుఁ దెచ్చుటకు దారుణ-ముగు తపము జేసెను.

౪౦ అనంతరము తీవ్రతపమును జేయుచున్న భగీరథుని సమీపమునకు దేవగణములతోఁగూడి బ్రహ్మదేవుడు వచ్చి యిట్లుఁ బల్కెను. భగీరథుడా! నీతపమునకు నేను సంతసించితి, వరమును గోరుమనెను.

౪౧ తా॥ భగీరథుడు బ్రహ్మదేవునితో నిట్లుఁ బల్కెను. ఓభగవానుడా! నాతపమునకు ఫలముండినచో, మఱియు నాయందు నీప్రీతియుండిన యెడల, నా ముత్తాతలగు సగరపుత్రుల భస్మరాసులు పావనమైన గంగచే నభిషేకింపఁబడుగాక. (అనగా గంగను భూలోకమునకు విడువుమని భావము)

౪౨ తా॥ బ్రహ్మదేవుడు సమ్మతించి గంగను వదలిపెట్టెను ప్రవాహరూపముగా వచ్చుచుండెడి యాగంగను విష్ణుమూర్తి తనపాదమునఁ బ్రవేశపెట్టెను (ఏలయనగా) పతితపావనియగు గంగ భూలోకమునకుఁ బోగూడదని)

దశ వర్ష సహస్రాణి తపస్తేపే హరిం నృపః
అనుగృహ్య హరిః కించి ద్వ్యసృజద్గాంగాంనదీం॥ 23

ఆయాంతీంతాంశివో గంగాంజటాజూటేదధారహ॥ 23½

భగీరథోపి జిన్నస్సన్ దశ సాహస్రవత్సరాన్।
శివంప్రతి తపస్తేపే। శివస్తాంకృపయా೭త్యజత్॥ 24½

భగీరథరథాం త్వాశ్వా దాయాంతీంజహ్నునామకః।
యజ్ఞదేశో೭న్యాల్గిలీం తాం పపౌ భాగీరథీం మునిః॥ 25½

భగీరథప్రార్థితస్సశ్శ్రోత్రాభ్యా మసృజచ్చ తాం।
తస్మాద్భాగీరథీ గంగా ప్రోచ్యతే జాహ్నవీతిచ॥ 26½

భగీరథోపి రాజర్షి ర్గంగా మాదాయ యత్నతః।
సాగరాణాం భస్మరాశిం ప్లావయామాస నైతతః॥ 27½

ప్రపితామహవర్గం చ స్వర్గం నాయ భగీరథః॥
సోపి కృత్వా చిరం స్వర్గం గతవాం స్తదనంతరం॥ 28½

2 శ్రుతసేన స్తతో రాజా శతహీనం శతద్వయం।
రాజ్యం చకార ధర్మేణ స్వప్రజా స్సమురంజకః॥ 29½

---

1 వాల్మీకిరామాయణే బాలకాండే కథాభాగః. 2. శ్రుతసేన పాలనకాలః 29500 సం॥ ఇతిశేషః

౨౨తా॥ అనంతరము భగీరథుడు పదివేలసంవత్సరములు శ్రీహరినిగూర్చి తపముచేయగా బురుషోత్తము డనుగ్రహించి కొంచెముగా గంగను భూమియందువిడిచెను.

౨౩॥ మహాప్రవాహరూపముగా వచ్చుచున్న యాగంగను శంకరుడు తన జటాజూటమునందు ధరించెను.

౨౪॥ భగీరథుడు ఖేదము నొంది పదివేల సంవత్సరములు శంకరునిగూర్చి తపము చేయగా నమ్మహాదేవుడు సంతసించి కృపతో గంగను భూమియందు విడిచెను.

౨౫॥ భగీరథునిరథము వెనుక వచ్చుచున్నట్టిదియు తనయాగభూమినిబాడు చేయుచున్నట్టిదియునగు గంగను జహ్నుమహర్షి పానముచేసెను.

౨౬॥ పిదప జహ్నుమహర్షిని భగీరథుడు పలువిధములబ్రార్థింప నమ్మహర్షి శ్రోత్రముల ద్వారా గంగను విడిచెను, ఆకారణముననే భాగీరథియైనగంగ, జాహ్నవియని చెప్పబడుచున్నది.

౨౭॥ భగీరథుడు గంగనుదీసికొని పోయి సగరపుత్రులభస్మ రాశినిదడిపెను.

౨౮॥ ప్రపితామహులగు సగరపుత్రులను భగీరథుడు స్వర్గస్థులనుజేసి తానునచిరకాలము తపముజేసి యనంతరము స్వర్గస్థుడయ్యెను

౨౯॥ అనంతరము భగీరథపుత్రుడగు శ్రుతసేనుడు రాజై తండ్రికంటె నూఱుసంవత్సరములు తక్కువగా, ధర్మముగా, రాజ్యమును బాలించెను. (శ్రుతసేనుని పాలన కాలము ౨౯౫౦౦ సం॥ అని యెఱుగవలయును.)

1 శైవా ష్టప్భృతసేనాంతాః । నాభాగో వైష్ణవో నృపః।
శతహీనం కృతం రాజ్యం । తేన రాజ్ఞాపి భూతలే॥ ౨౦

తస్య పత్నీ శుభాచారా । హరిపూజారతా సదా
ప్రసుష్వాప కదాచిత్సా । స్వప్నే సాక్షాత్కృతో హరిః॥ ౨౧

కిమిచ్ఛసి వరం భద్రే పుత్రస్త్వద్భక్తిమాన్భవేత్॥ ౨౨

తథేత్యుక్త్వా ఫలం తస్యై దదావేకం జనార్దనః ।
భక్షయామాస సందర్శ్య । ఫలం సంహృష్టమానసా॥ ౨౩

తతః కాలేన సా దేవీ । పుత్రం కులవివర్ధనం
అసూయత శుభాచారం వాసుదేవపరాయణం॥ ౨౪

అంబరీషఇతిఖ్యాతో । నాభాగస్యాత్మజఃపురః
పితర్యుపరతే శ్రీమాన్ । అభిషిక్తో మహాత్మభిః।
మంత్రిష్వాధాయ స్తై రాజ్యం।తప ఉగ్రం చకార సః॥ ౨౫

ఆజగామ సవిశ్వాత్మా । సర్వలోకనమస్కృతః।
ఐరావతమిహాత్యర్థం । కృత్వా వైగరుడం హరిః।
స్వయం శక్రఇవాసీనః । తమాహ నృపసత్తమం॥ ౨౬ ౨౭

ఇంద్రోహమస్మి భద్రం తే । కిం దదామి త వాద్య వై॥ ౨౮

1 భవిష్యోత్తరే 2 (నాభాగపాలనకాలః సం॥ (౨౬౦౦.)

౨౦౪ సగరుడు మొదలు శ్రుతసేనుని పర్యంతముగల యీయిరువురు రాజులు శివభక్తులై యుండిరి. శ్రుతసేనుని పుత్త్రుడగు నాభాగుడు విష్ణుభక్తుడై యుండెను. నాభాగుడు తండ్రియగు శ్రుతసేనుని యనంతరము ౨౯౪౦౦ సంవత్సరములు రాజ్యపాలనము చేసెను.

౨౧,౨౨ నాభాగునిభార్య సదాచారము కలదియు శ్రీహరినెల్లప్పుడు పూజించునదియై యుండెను. ఒకప్పుడామె నిద్రించుచుండగా శ్రీహరి స్వప్నములో దర్శనమిచ్చి యోశుభాంగి! నీవు దేనిఁగోరి నన్ను నిరంతరము సేవించుచుంటివో చెప్పుమనగా, నాభాగునిభార్య భగవంతుని నిటులఁ బ్రార్థించెను. ఓభగవానుడా! నీయందు భక్తిగల పుత్త్రుడు నాకుఁగలుగునట్లు చేయుమని కోరను

౨౩ భగవంతుడాలాగేనని చెప్పి యామెకొకఫలము నిచ్చి యంతర్ధానమొందగాఁ బిదప శ్రీహరియిచ్చిన ఫలమును నామె సంతసముతో భక్షించెను.

౨౮ అనంతరము నాభాగుని భార్య గర్భవతియై కొలదికాలములో వంశాభివృద్ధికరుడు హరిభక్తుడు సదాచారుడు నగు పుత్త్రునిఁ గనెను. వానికంబరీషుడని నామ మిడిరి.

౨౫ నాభాగపుత్త్రుడైన యంబరీషుడు తండ్రియనంతరము పెద్దంచేఁ బట్టాభిషిక్తుడై రాజ్యమునుఁ బాలించుచు నొకప్పుడు మంత్రులకు రాజ్యము నప్పగించి యుగ్రమైన తపమును జేసెను.

౨౬-౨౭ ప్రపంచస్వరూపుడును, సర్వలోకవందితుడునగు శ్రీహరి, తన వాహనముగు గరుత్మంతుని నైరావతముగాఁజేసి తాను దేవేంద్రవేషమును ధరించి ఐరావతముపై యంబరీషునొద్దకు వచ్చి వానితో నిటుల బలికెను.

౨౪ ఓ యంబరీషుడా! నేను దేవేంద్రుడను నీ తపమునకు సంతసించితిని, నీ యభీష్టమెద్దియో చెప్పుము; ఇచ్చెదననియె.

అంబరీషః॥ శ్లో॥ నాహం త్వా మభిసంధాయ ।
తప ఆస్థితవానహం। త్వయాదత్తంచ నేచ్ఛామి గచ్ఛ శక్ర
యథాసుఖం॥

తతః ప్రహస్య భగవా న్స్వరూప మకరోద్ధరిః ।
త మాహ భగవా న్కృష్ణః । కింతే హృది చికీర్షితం॥

1 అంబరీషః శ్లో॥ త్వయి కృష్ణ పరానందే। నిత్యం మేస్తు రతాంమతిః
తథే త్యుక్త్వా స గోవిందః । చక్రం దత్వా రిపుక్షయే॥
అంతర్ధానంగతో కృష్ణః । వాజపేయాం శ్చకార సః॥
గృహే గృహే హరి స్తస్థౌ । వేదఘోషో గృహే గృహే ।
నామఘోషోహరే శ్చైవ । యజ్ఞఘోష స్తథైవ చ॥
అభవన్నృప శార్దూలే । తస్మిన్రాజ్యం ప్రశాసతి॥

2 అంబరీషేణ భూపేన శతశోనం కృతం పరం
ఏకోనత్రింశ త్సాహస్రవర్షాణి త్రిశతాని చ॥
నాభాగే రంబరీషస్య భుజాభ్యాం పరిపాలితా ।
బభూవ వసుధా త్యర్థం । తాపత్రయ వివర్జితా॥
అంబరీషకథాం యస్తు శృణుయాత్స హరిం వ్రజేత్॥

ఇత్యాశ్చర్యరామాయణే చతుర్థస్సర్గ స్సమాప్తః.

1. బ్రహ్మాండే 2. భవిష్యే త్రిసర్గే 1 అ అంబరీషపాలన కలః 29310 సం॥

౭౭ అంబరీషుఁడిట్లు బలికెను. ఓ దేవేంద్రా! నిన్ను నుద్దేశించి నేను తపమును జేయుచున్న వాఁడను కాను. నీవిచ్చినదానిని నేనుస్వీకరింపను. నేను శ్రీహరినుద్దేశించి తపము చేయుచుంటిని నీవు యథేష్టము గాఁ బోవచ్చుననియె.

౭౮ అనంతరము దేవేంద్రవేషముతోఁ బరీక్షింపవచ్చిన శ్రీహరి, నిజరూపమును జూపి, ఓయంబరీషుఁడా! నీమనస్సులోని యభీష్టమును జెప్పుమనెను.

౮౦ అంబరీషుఁడు శ్రీహరితో నిట్లనెను. సచ్చిదానందరూపుఁడు సర్వవ్యాపకుఁడునగు నీయందు నామనస్సు నిత్యము లగ్నమై యుండుగాక యని కోరెను.

౮౧ అంబరీషుఁడు ద్వివిధముఁగఁగోరఁగ శ్రీహరియు నవ్విధముననే యగుఁగాకయని చెప్పి శత్రుసంహారమునకై తనచక్రాయుధము నంబరీషునకిచ్చి యంతర్ధానము నొందెను. అనంతరమంబరీషుఁడు వాజపేయ యాగములనేకములు గాఁ జేసెను.

౮౨ అయంబరీషుఁడు రాజ్యమును పాలించుచుండఁగ ప్రతిగృహమునందును వేదఘోషము శ్రీహరిపూజయును హరినామ స్మరణమును యజ్ఞఘోషమును జరుగుచుండెను.

౮౩ అంబరీషమహారాజు తనతండ్రికంటె నూఱుసంవత్సరములు తక్కువగ (అనగా ౨౮౩౦౦ సంవత్సరములు రాజ్యమును పాలించెను.)

౮౪-౮౫ నాభాగపుత్రుఁడైన యంబరీషుని భుజములచే భూమి విశేషరూప ప్రకారహితముఁగఁబరిపాలింపఁబడినది.

ఆశ్చర్యరామాయణమున చతుర్థసర్గము ముగిసెను.

పంచమసర్గ ప్రారంభః

సింధుద్వీపస్సుత స్తస్య । నిత్యం ధర్మపరాయణః।
1 శతహీనం కృతం రాజ్యం । తేన రాజ్ఞాపి భూతలే॥ ౧

అయుతాయు స్సుత స్తస్య । పాలయామాస మేదినీం।
2 శతహీనం కృతం రాజ్యం । తేనాపి పృథివీతలే॥ ౨

ఋతుపర్ణ స్సుత స్తస్య । పుణ్యనామా మహాయశాః।
దివ్యాక్ష హృదయజ్ఞోఽసౌ । రాజా నలసఖో బలీ॥

3 శతహీనం కృతం రాజ్యం । తేన రాజ్ఞాపి భూతలే॥ ३५

తదాత్మజ స్సర్వకామః । భువం పాలితవాం స్తతః
4 శతహీనం కృతం రాజ్యం । తేన రాజ్ఞా మహీతలే॥ ४५

సుదాస స్తస్యతనయో । రాజాత్రింద్రసమోఽభవత్ ।
5 శతహీనం కృతం రాజ్యం । తేన రాజ్ఞాపిభూతలే॥ ५५

---

1. సింధుద్వీప పాలనకాలః 29200 సం॥ ఇతిభావితే.
2. అయుతాయుపాలన కాలః 29100 సం॥
3. ఋతుపర్ణపాలన కాలః 29000
4. సర్వకామపాలనకాలః 28900 సం॥ 5 సుదాసపాలన కాలః28800

పంచమసర్గ ప్రారంభము.

౧ అంబరీషుని పుత్త్రుడగు సింధుద్వీపుడు నిత్యము ధర్మతత్పరుడై యుండెను. ఆసింధుద్వీపుడును తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (అనగా ౨౯౨౦౦ సంవత్సరములు) భూమియందు రాజ్యపాలనము జేసెను.

౨ సింధుద్వీపుని పుత్త్రుడగు నయుతాయువు భూమిని దండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (౨౯౧౦౦ సం) పరిపాలించెను.

౩౺ అయుతాయువు కుమారుడగు ఋతుపర్ణుడు పవిత్రమైన నామము గలవాడును మహాకీర్తి సంపన్నుడును పాచకలాడుటయందు నిపుణుడును నలమహారాజునకు స్నేహితుడైయుండి భూమియందు (౨౯౦౦౦ సం.) రాజ్యపాలనమును జేసెను.

౪౺ పిదప ఋతుపర్ణుని పుత్త్రుడగు సర్వకాముడు భూమిపాలుడయ్యెను. ఆ సర్వకాముడును భూమియందు (౨౮౯౦౦ సం॥) రాజ్యపాలనము చేసెను.

౫౺ సర్వకాముని పుత్త్రుడగు సుదాసుడను రాజు దేవేంద్రునితో సమానుడై యుండెను. అతడును భూమియందు దన తండ్రికంటె నూఱు సంవత్సరములు తక్కువగా (౨౮౮౦౦ సం॥) రాజ్యమును పాలించెను.

* సుదాసస్య సుతః ప్రోక్తః । సౌదాసో నామ పార్థివః ।
6 ఖ్యాతః కల్మాషపాదో వై । నామ్నా మిత్రసహశ్చ సః ।
శక్తిహీనం కృతం రాజ్యం తేన రాజ్ఞాఽభిభూతలే॥ ౬-౮

---

*వ్యా॥ సుదాసపుత్రస్య మిత్రసహ ఇతి కల్మాషపాద ఇతి నామాంతరాగమనకారణం విష్ణుపురాణే చతుర్థాంశే విస్తరేణ ప్రతిపాదితం॥ తథాహి, సౌదాసో మిత్రసహో నామాటవ్యామటన్ వ్యాఘ్రద్వయమపశ్యత్, తాభ్యాంచ తద్వనమపగతమృగం కృతం మత్వా తయోరేకం బాణేన జఘాన ప్రియమాణశ్చాఽసౌ అతిభీషణాకృతిరతికరాళవదనో రాక్షసోఽభూత్ ద్వితీయోఽపి ప్రతిక్రియాం తే కరిష్యామీత్యుక్త్వాఽంతర్ధానం జగామ, కాలేన గచ్ఛతా స సౌదాసో యజ్ఞం చకార పరినిష్ఠితయజ్ఞే చాచార్యే వసిష్ఠే నిష్క్రాంతే తద్రక్షో వసిష్ఠరూపమాస్థాయ యజ్ఞావసానే మమ మనుష్యమాంస

---

6 సౌదాసపాలనకాలః (-౨౨౦౦ సం.)

*౬-౭ సుదాసునికుమారుడగు సౌదాసుడు తండ్రియనంతరము (౨౫౭౦౦) సం॥ రాజ్యపాలనము చేసెను ఆసౌదాసునకు మిత్రసహుడనియు కల్మాషపాదుడనియు నామాంతరములు కారణాంతరముచేఁ గలిగినవి.

---

*✓ సౌదాసునకు మిత్రసహుడనియుఁ గల్మాషపాదుడనియు నామాంతరములు కలుగుటకుఁ గారణము విష్ణుపురాణమునందు చతుర్థాంశమున విస్తారముగఁ జెప్పఁబడినది (ఏమన) సౌదాసుఁడొకానొకప్పుడు వనమునందు సంచరించుచుండఁగ రెండు పెద్దపులులు కన్పడెను. ఆరెండు పులులచే వనమంతయు కల్లకల్లోలము చేయబడుచుండఁగ సౌదాసుడు చూచి యాపులులలో నొక పులిని బాణముచేఁగొట్టెను — ఆపులి యిట్లు కొట్టబడి భయంకరాకారముగల రాక్షసుడయ్యెను రెండవపులియును, ఓరాజా! నీకుఁదగిన ప్రతిక్రియను నేను చేసెదనని చెప్పి యంతర్ధానమొందెను. సౌదాసుడు గృహమునకు వచ్చి కొంతకాలము గడచిన పిదప నొకయాగమును జేసెను. యజ్ఞపూర్తియైన పిమ్మట కలుగుటకు వసిష్ఠుడు, స్వగృహమునకు వెళ్ళగా నాయవకాశమును జూచి పూర్వమునందు వ్యాఘ్రరూపముగానుండి ప్రతిక్రియఁ జేయుదునని చెప్పిన రాక్షసుడు వసిష్ఠవేషముతో వచ్చి సౌదాసునితో నిట్లుఁ జెప్పెను, ఓరాజా! యాగాంతమున నరమాంసభోజనము పురోహితునకుఁ బెట్టవలయును కావున శీఘ్రముగ నరమాంసమును బచనము చేయింపుము. క్షణకాలములో వచ్చెదనని యావసిష్ఠవేషముతో వచ్చిన రాక్షసుడు చెప్పి వెళ్ళిపోయెను. తిరిగి యారక్కసుడు వంటవాని వేషమును ధరించి, రాజానతిచే నరమాంసమును బచనముచేసి రాజునకు విన్నవింపగా, నా సౌదాసుడు పక్వమైన నరమాంసమును హిరణ్యపాత్రమునందుంచి వసిష్ఠుని రాక కెదురు చూచుచుండగా నిజమైన వసిష్ఠుడు వచ్చెను సౌదాసుడు నరమాంసమును బంగరు పళ్ళెమునందుంచి భుజింపుమని వసిష్ఠుని కందించగా, నవ్వసిష్ఠుడు, సౌదాసుని దుశ్శీలమునకు విచారించి క్రోధముచే కలుషమైన మనస్సుగలవాడై సౌదాసునకు శాపమిచ్చెను (ఏమన) సౌదాసుడా! నరమాంసము నావంటి మహాత్ములకు భుజింపఁదగనిదియని యెఱిగియుండి

* వసిష్ఠస్తు మహాతేజా । క్షేత్రే తేకల్మాషపాదకే ।
అశ్మకం జనయామాస ఇక్ష్వాకుకులవృద్ధయే॥ ౮
పితుస్తుల్యం కృతంరాజ్యం తేన రాజ్ఞాపి భూతలే॥ ౮౪

---

* భోజనం దేయమితి, తత్సంస్కృత్య యాతాంకునా దాగ మిష్యామీత్యుక్త్వా నిష్క్రాంతః, భూయస్సూద వేషంకృత్వా రాజాజ్ఞయా మానుషమాంసం సంస్కృత్య రాజ్ఞేంన్య వేద యత్, అసావపి హిరణ్యపాత్రే స్థితమాదాయ వసిష్ఠాగమన ప్రతీక్షో భవత్ ఆగతాయ వసిష్ఠాయ నివేదితవాన్, సచాప్య చింతయత్ - అహో స్వరాజ్ఞో దౌశ్శీల్యం యేనైతన్మాంసం సమస్మాకం ప్రయచ్ఛతీతి క్రోధకలుషీకృతచేతా రాజనిశాప ముత్ససర్జ॥ యస్మాదభోజ్యమేత దస్మద్విధానాం తపస్వినా ముపగచ్ఛన్నపి భవానస్మహ్యందదాతి, తస్మాత్తవై వాత్రలోలు పతా భవిష్యతీతి, అనంతరంచ తేనాపి భగవన్నేవాభి హితోస్మి త్యుక్తే । కింకింమయా వాభిహితమితి పునరపి సమాధౌ తస్థౌ - సమాధౌ విజ్ఞాతార్థశ్చానుగ్రహం తస్యైచకార - నాత్యంతిక మేతద్ద్వాదశాబ్దం తవభోజనం భవిష్యతీతి, అసావపి ప్రత్య హర్యోదకాంజలిం మునిశాప ప్రదానాయోద్యతో, భగవన్న యమస్మద్గురుర్నార్హస్యేనం కులదేవతాభూత మాచార్యం శప్తుమితి, మదయంత్యా స్వపత్న్యా ప్రసాదితః సస్యాంబుద రక్షణార్థం తచ్ఛాపాంబు నోర్వ్యాం నచాకాశే చిక్షేప - కింతు తేనైవ స్వపాదౌ నిషేచ తేనచ క్రోధాగ్నా

*౭౪ తా॥ వసిష్ఠమహర్షి యిక్ష్వాకు వంశాభివృద్ధికై కల్మాషపాదుని భార్యయందొక పుత్త్రునిఁ బుట్టించెను. వానికే యశ్మకుఁడని నామమై యున్నది. ఆయశ్మకుడు (౨౫౦౦ సం॥) భూమిని పాలించెను.

యు, నాకునీవు నరమాంసమును పెట్టితివి గాన, మనుష్యమాంసమును భుజించెడి రాక్షసరూపము నీకు గలుగుగాకయని, (శపించెను) అనంతరము సౌదాసుడు వసిష్ఠునితో నిట్లనియె - గురువర్యా! నీవు నరమాంసమునుఁ బ్రవనము చేయింపుమని చెప్పి యిట్లు శపించితివేమి యన వసిష్ఠుడు తెల్లఁబోయి నేనేచెప్పితినా! యేమియాశ్చర్యమని ధ్యాననిష్ఠుడై చూడగా సర్వము సమాధియందు గోచరమయ్యె - అప్పుడు సౌదాసునకిచ్చిన శాపము పండ్రెండుసంవత్సరములకాలము మాత్ర ముండుగాక యని చెప్పెను.

అప్పుడు సౌదాసుడును, దోసిలియందు జలము నించుకొని వసిష్ఠమహర్షిని శపించుటకు నుద్యమింపగా నాథా! కులగురువగు వసిష్ఠుని శపించుట తగదని సౌదాసుని భార్యయగు మదయంతీదేవి పాదవందనములఁ దనభర్తను శాంతింపఁజేయు, నా సౌదాసుడు దోసిలియందలి శాపోదకమును త్రిభాగములుగ విడిచిన మేఘములకు నాశము కలిగి వర్షము లేక క్షామములు గుగనగియు,భూమియందు విడిచినసస్యము ల

అశ్మక స్యౌరసో యస్తు మూలక స్తత్సుతో భవత్
సహి రామభయా ద్రాజా స్త్రీభిః పరివృతో వసత్ ॥ ౮౯

ఏవ స్త్రి స్త్రీ మస్వేచ్ఛా న్నారీకవచ ఈశ్వరః
1 పితుస్తుల్యం కృతం రాజ్యం । తేన రాజ్ఞాపి భూతలే॥

తత్కాలే రావణో రాజ్యం లంకాయాం పాల యన్నభూత్
సతత్కాలే మహో భగవా నాగతో రావణాంతికే॥ ౧౦

(శి తేన శాపంబునాదగ్ధచ్ఛాయా తత్పాపా కల్మాష తాము
పగతో, తతస్సకల్మాష పాదసంజ్ఞా మవాప - సౌదాసపుత్రోస్య
వసిష్ఠజన్యత్వే అశ్మకనామాగమనేచ హేతు స్తత్రైవోక్తః
తథాహి సౌదాసః వసిష్ఠ శాపాచ్ఛ రాక్షస స్వభావ
ముపేత్యాటవ్యాం పర్యటన్ అనేకశో మానుషా నభ
క్షయత్ - ఏకదాతు కంచిన్మునిం మృతుకాలే భార్యా
సంగతం దదర్శ, తయోశ్చ తమతిభీషణం రాక్షసరూప
మవేక్ష్యత్రాసా ద్దంపత్యోః ప్రధావితయో ర్బ్రాహ్మణంస
జగ్రాహ- తతస్సా బ్రాహ్మణీ బహుశ స్తమభియాచితవతీ,
ప్రసీదేక్ష్వాకు కులతిలకభూత స్త్వం మహారాజో మిత్రసహో
నామ రాక్షసః నాహ్యసి స్త్రీధర్మసుఖాభిజ్ఞో మ య్యకృతార్థా
యా మిమం మద్భర్తారం హంతు మిత్యేవం బహుప్రకారం

1 మూలక రాజ్య కాలః 28700. ఇతిభవిష్యే అశ్మకజః హరివర్మేతి
భవిష్యే వర్తతే మూలకస్యైవ నామాంతరం తదపీత్యనుసంధేయం.

* ౫-౯ అశ్మకుని యనంతరము తత్పుత్రుండగు మూలకుడను వాడు రాజ్యమును పాలించుచుండగాఁ బరశురాముడు క్షత్రియులను వధించుచు మూలకునిఁ గూడ వధింపబోవ రాగాఁ బరశురాముని భయముచే వస్త్రవిహీనుడై స్త్రీలు ధరించు రవికను చీరను ధరించి స్త్రీలచేఁ జుట్టుకొనబడి ప్రాణరక్షణము చేసికొనిన కారణముచే మూలకునకు నారీకవచుఁడని నామాంతరము కలిగెను. అతనికి శతాలన కాలము. (౭౫౦౦౦ సం॥)

౧౦ అనరణ్యుని వనంతరము రావణుడు లంకా రాజ్యము చేయుచుండెను. సనత్కుమారుడు లోకస్య రావణుని యొద్దకు వచ్చెను.

కు (శైగలకు) నష్టము కలుగునని యెంచి దలచి యామంత్రించిన శాపోదకమును దన పాదములయందే విడిచికొనెను. కోపాగ్నిచేఁ దగ్ధమైన యాజలము పాదములయందు పడుటచేఁ బాదములు కల్మషవర్ణము (నల్లబడి పోయిన) ఆకారణముచే సౌదాసునకుఁ గల్మషపాదుడని నామము కలిగెను (అనఁగా కమలిన పాదములు కలవాడని భావము) మిత్రభావముతో వసిష్ఠుని శపింపవద్దని భార్య బోధించగా తన భార్యవాక్యమును విని సహించి యూరకున్నవాడు గాన మిత్రసహుడనియుఁ బ్రసిద్ధిఁ జెందెను.

వసిష్ఠమహర్షి వలన అశ్మకుడు పుట్టుటకుఁ గారణము విష్ణుపురాణమునఁ జతుర్థాంశమునఁ జెప్పబడినది. వసిష్ఠశాపము వలన సౌదాసుడు రాక్షసుడై యరణ్యమున సంచరించుచు మనుష్యులనేకముగా భక్షించుచుండెను. ఒకప్పుడు భార్యతోఁ గలసి యున్న యొక మునినిఁ జూచెను. ఆ మునిదంపతులు రాక్షసునిఁ జూచి భయపడి పాఱిపోవుచుండగా నామునిని పట్టుకొనెను. అనంతరము మునిభార్య యనేకవిధములుగ రాక్షసుని ప్రార్థించెను ఓ రాక్షసుడా! నీవు పూర్వము సౌదాసుడను మహారాజువు రాక్షసుడవు కావు వసిష్ఠశాపముచేఁ

పూజయిత్వాఽర్ఘ్యపాద్యాద్యై స్తంమునిం రాక్షసేశ్వరః
పప్రచ్ఛ ముక్తికామ స్సన్నేకాంతే తాపసేశ్వరం॥ ౧౧

మహర్షే మమ కస్మాద్వై మృతి స్స్యాద్వద మేఽనఘ॥౧౧౪

ఇక్ష్వాకువంశే భవితా రాజా దశరథాహ్వయః।
తత్పుత్రాన్ప్రతి దృష్ట్వేత్యుక్త్వాఽగాత్తాపసేశ్వరః॥ ౧౧౫

తస్యాం విలపంత్యాం వ్యాఘ్రః పశుమివారణ్యేభిముఖం తం బ్రాహ్మణ మభక్షయత్ తతశ్చాతికోపసమన్వితా బ్రాహ్మణీ రాజానం శశాప యస్మాదేవం మయ్యుత్కృష్టాయాంత్వయాఽయంమత్పతిర్భక్షితః, తస్మాత్త్వమపి కామోపభోగప్రవృత్తో మృతింప్రాప్స్యసీతి, శప్త్వాచైవంసాఽగ్నింవివేశ తత స్తస్యద్వాదశాబ్దానంతరం విముక్తశాపస్య స్త్రీవిషయాభిలాషిణో మదయంతీ తం స్మారయామాస తతః పర మసౌ స్త్రీభోగం త్యాజ వసిష్ఠశ్చపుత్రేణ రాజ్ఞా పుత్రార్థ మభ్యర్థితః మద

౧౧ అప్పుడు రావణుడర్ఘ్యపాద్యాదులచే సనత్కుమారునిఁ బూజించి తనకు మరణమెవరి వలననో తెలిసికొనఁగోరి మహర్షిని క్రిందవిధముగ నడిగెను.

౧౧౪ ఓ సనత్కుమార మహామునీ! నాకు నెవనివలన మరణము కలుగనో ఓ పాపరహితుఁడా? విచారించి చెప్పుమని రావణుఁడడిగెను.

౧౨౪ సనత్కుమార మహాముని యిటులఁజెప్పెను (ఏమన) ఓ రావణుఁడా ఇక్ష్వాకు వంశమున దశరథునను పేరుగల రాజు పుట్టును అతనికుమారునివలన నీకుమరణము నిశ్చితమై యున్నదని చెప్పి సనత్కుమారుడు వెళ్ళెను.

రాక్షస రూపమును ధరించినవాడవు నేను క్షుధాతురాలను కావున నీవు నాభర్తను జంపుట న్యాయము కాదని బహువిధములుగ నాముని పత్ని విలపించుచున్నను పెద్దపులి పశువులను భక్షించిన విధముగ మునిని భక్షించెను. అనంతరము మునిపత్ని మిక్కిలి కోపము కలదియై రాక్షసరూపముతో నున్న సౌదాసుని శపించెను (ఏమన) నేను సంసారతృప్తి నొందనిదాననైయుండ, నాభర్తను నీవు భక్షించిన కారణమున నీవును నీశాపాంతమునఁ గామోపభోగముకొఱకు భార్యను కలిసినచో మృతినొందఁగలవని శపించి యా మునిపత్ని యగ్నిలోఁ బ్రవేశించెను. అనంతరము వసిష్ఠుని వాక్యము చొప్పునఁ బన్నెండు సంవత్సరములు సౌదాసుడు రాక్షస రూపములో నుండి పిదప శాపవిముక్తుడై రాజై తిరిగి తనపట్టణమునఁ బ్రవేశించెను. కాని మునిపత్ని శాపమునఁ దనభార్యయైన మదయంతినిఁ గలిసికొనుటకు వలను

ఇక్ష్వాకువంశే తన్నామా జాతో వేతి విచారయన్
భియా యుతో రాక్షసేశ స్తిష్ఠతాం స్తదనంతరం॥ ౧౩౫

1 మూలకస్యాత్మజో జాతః। నామ్నా దశరథ స్తతః
పితు స్తుల్యం కృతం రాజ్యం తేన రాజ్ఞాపి భూతలే॥ ౧౪౫

తస్మా ద్దశరథా జ్జజ్ఞే నామ్నా త్విలబిల స్త్వితి॥ ౧౫

నామ్నా త్విలబిలం పుత్రంజాతం దశరథస్యతు
జ్ఞాత్వాగత్య పరీక్ష్యాథ రావణోఽపికథీ రభూత్॥ ౧౬

2 పితు స్తుల్యం కృతం రాజ్యం తేన రాజ్ఞామహీతలే॥ ౧౬.౫

3. పితు స్తుల్యం కృతం రాజ్యం రాజ్ఞా విశ్వసహేన చ॥ ౧౭

యుద్ధాత్సంగతః. యదాచసప్తవత్సర పర్యంతం నాసూత
శిశుం తత స్తం గర్భమశ్మనా సాదేవీ జఘాన - పుత్రశ్చ
జాయత తస్య చాశ్మక ఇత్యేవనామాభవత్॥

(అశ్మక పాలన కాలః ౨౮౭౦౦॥) ఇతిభవిష్యే.

---

1 మూలక పుత్రస్య దశరథ ఇతి నామ వాయ్వాదిపురాణేషు దృశ్యతే తథాపి
నామాంతర మిత్యూహ్యం॥

దశరథ పాలనకాలః (28700 సం॥) ఇతి భవిష్యే

2 ఇలబిలస్యాపి పాలనకాలః (28700) ఇతిభవిష్యే.

3 విశ్వసహ పాలన కాలః (28700 సం॥)

౧౩౫-౧౪౫ అనంతరము రావణుఁడు, ఇక్ష్వాకువంశమున దశరథుఁడను పేరుగల రాజుపుట్టినా, దాని విచారించుచు భయముతోనే యుండెను. ఇట్లుండఁగా నా ఇక్ష్వాకువంశీయుఁడగు మూలకుఁడను రాజునకు కుమారుఁడు పుట్టెను. వానికి దశరథుఁడని పేరుపెట్టిరి. ఆ దశరథుఁడు తండ్రి యనంతరము తండ్రియగు మూలకుఁడు పరిపాలించినంతకాలము (అనగా ౨౦౦ స॥) రాజ్యమును పరిపాలించెను.

౧౫ ఆ దశరథునకు, ఇలబిలుఁడను నొక కొమరుఁడు గలిగెను.

౧౬ దశరథునకు, ఇలబిలుఁడను పుత్త్రుఁడొకఁడు పుట్టినట్లు రావణుఁడు విని సనత్కుమారుఁడు చెప్పిన దశరథుఁడితఁడేయగు, నతనిపుత్త్రుఁడే తనకు మారకుఁడనియు గ్రహించి, భయముచే దశరథపుత్త్రునిఁ బరీక్షించుటకు వచ్చి యాబాలుఁడు సామాన్యుఁడుగా నున్నందునఁ దన్నుఁజంప సమర్థుఁడు కాఁడని తలఁచి, నిశ్చయముగా నుండసాగెను.

౧౬౫ ఆయిలబిలుఁడును తనతండ్రి పరిపాలించినంతకాలము (౨౦౦ సం॥) రాజ్యమును బాలించెను.

౧౭ ఆయిలబిలుని కుమారుఁడు విశ్వసహుఁడను తండ్రి పాలించినంతకాలమే (౨౦౦ స॥) రాజ్యమును బరిపాలించెను.

పడక స్త్రీభోగమును విడిచెను. తనకు వంశాంకురమగునటుల దన భార్యయందు సంతానము కలిగించవలసినదిగా వసిష్ఠుని బ్రార్థింపగ వసిష్ఠుడు మదయంతిని గలసెను. మదయంతి గర్భవతియై యుండి యేడు సంవత్సరములు పర్యంతము శిశువు బయటఁ బడనందున మదయంతి రాతితో దనగర్భమును గొట్టుకొనగా బుత్రుడు పుట్టెను. (అనగా బయటపడెను) అశ్మముచే (రాతిచే) గొట్టబడగా బుట్టినవాడుగాన అశ్మకుడని వానికి నామమయ్యె. అతడును తండ్రి పాలించినంతకాలము పాలించెను. (౨౦౦ సం॥)

రాజ్యం దశసహస్రం తస్మిన్యజ్ఞో-పాలయన్నృపః॥ ౧౭౹

తదధర్మప్రతాపేన హ్యనావృష్టి స్తదా భవత్
శతవర్ష మనావృష్టి స్స్వరాజ్యమనాశయత్॥ ౧౮౹

4 యజ్ఞం నై కారయామాస రాజ్ఞా సంచోదితో గురుః
యజ్ఞా త్తట్వాంగ ఉత్పన్నః ఖట్వాంగశ్చ త్రయముద్వహాన్॥౧౯౹

ఇంద్రసాహాయ్య మగమత్ రాజ్యం త్రింశత్సహస్రకం
కృత్వా తత్ర వరం లబ్ధ్వా దేవేభ్యో ముక్తతాంగకః ౨౦౹

ఖట్వాంగా ద్దీర్ఘబాహు శ్చ రాజ్యా వింశత్సహస్రకం
కృత్వా మహీం కలౌ పశ్చా త్స్వర్గలోక మవాప సః ౨౦౹

ఖట్వాంగో దీర్ఘబాహు శ్చ నైష్ణవా పరికీర్తితౌ॥ ౨౨

తస్మా త్సుదర్శనో జాతః దేవపూజనతత్పరః
మహోదారో మహాప్రాజ్ఞః కాశీరాజసుతాం నృపః ౨౩

పాణీము నృపా జ్జిత్వా దేవసేవాప్రసాదకః
రాజ్యం భరతఖండాంతే మదధ ద్ధర్మతో నృప" ౨౪

వర్షపంచసహస్రాణి రాజ్యం [illegible] పతిః
స్వప్నమధ్యే వచః ప్రోక్తం [illegible] నృపాయ నై॥ ౨౫

---

4 భవిష్యే

౧౭½ విశ్వసహుని కుమారుడగు నియజ్ఞుడు పదివేల సంవత్సరములు రాజ్యమును పాలించెను. ఆనియజ్ఞుడు ప్రకృతి బహుతేజస్సహితుడైరాజై యుండెను.

౧౮½ ఆనియజ్ఞునియొక్క ప్రభావముచే నాదేశమునం దనావృష్టిదోషము సంభవించెను నూఱుసంవత్సరముల పర్యంతము వర్షము సరిగా కురియక పోవుటవలన రాజ్యమంతయు నష్టప్రాయమయ్యెను.

౧౯½-౨౦½ నియజ్ఞుని భార్యవసిష్ఠుని ప్రార్థింపగ వసిష్ఠుడు రాణిప్రార్థన ననుసరించి నియజ్ఞునిచే యాగమును జేయించెను. ఆ యజ్ఞము వలన ఖట్వాంగుడు పుట్టెను ఆఖట్వాంగుడు నియజ్ఞుని యనంతరము పట్టాభిషిక్తుడై ముప్పదివేల సంవత్సరములు రాజ్యమును పాలించెను ఇంద్రునకు సహాయుడుగా నొకప్పుడు ఖట్వాంగుడు శస్త్రధారియై స్వర్గమునకేగి దేవతలవలన వరములనొంది తనకు మరణమెప్పుడు కలుగునని యింద్రుని నడుగగా ముహూర్తమాత్రమే యాయువని మహేంద్రుడు చెప్పగా భూలోకమునకువచ్చి సన్యసించి బ్రహ్మ సత్యము జగత్తు మిథ్యయని గ్రహించి ముక్తుడయ్యెను.

౨౧½ ఖట్వాంగుని వలన దీర్ఘబాహుడు జన్మించి యతడు తండ్రియనంతరము, ఇరువదివేలసంవత్సరములు భూమియందు రాజ్యముఁజేసి పిదప స్వర్గస్థుడయ్యెను!

౨౨ ఖట్వాంగుడును దీర్ఘబాహుడును విష్ణుభక్తిగలవారని చెప్పఁబడు దురు.

౨౩-౨౪ దీర్ఘబాహుని పుత్రుడు సుదర్శనుడు దేవీపూజాపరుడును గొప్ప యాచార్యభక్తుడును మహాప్రాజ్ఞుడై యుండెను. అతడు కాశీరాజ పుత్రికను వివాహమాడి యిష్టదేవతానుగ్రహముచే రాజుల నజయించి భరతఖండాంతమగు భూమి నంతను ధర్మముగాఁ బాలించెను.

౨౫ అతడు (౫౦౦౦౦ సం) రాజ్యమును పాలించిన పిదప నొకదినమున రాత్రిభాగమున నిద్రించుచుండ కాళికాదేవి యిట్లు చెప్పెను.

వత్స త్వం ప్రియయా సార్ధం వసిష్ఠాదిభి రన్వితః
హిమాలయగిరిం ప్రాప్య వాసం కురు మహామతే। ౨౬

మహావాయుప్రభావేణ క్షయో భరతఖండకే
భవేద్బ్రాహ్మణ స్తత్ర జీవితో భవతా న్నృప॥ ౨౭

తథేతి మత్వా సన్నృపః। పత్న్యాతు సహ హిమాలయం।
ప్రాప్తవా న్ముఖ్యభూపైస్తు ముఖ్యైస్తైశ్చైర్ద్విజై స్సహ॥ ౨౮

తతః క్రమాజ్జలం జాతా వర్షాధిక్యా ద్వసుంధరా।
బహుజీవా వినష్టాశ్చ దశవర్షాంతరే పునః॥ ౨౯

తతః పశ్చాత్ స్థలీభూతా మహీ సర్వత్ర దృశ్యతే॥ ౨౯½

1 వైశాఖశుక్లపక్షే తు। తృతీయాగురువాసరే।
సుదర్శనో జనై స్సార్ధ మయోధ్యా మగమత్పునః॥ ౩౦½

మాయాదేవీప్రభావేన పురం సర్వం మనోహరం।
మహావృద్ధియుతం ప్రాప్తం బహ్వన్నం సర్వాత్మకం॥ ౩౧½

దశవర్ష సహస్రాణి రాజ్యం కృత్వా సుదర్శనః।
ప్రాప్తవా న్స్వర్గతం లోకం దిలీప స్తత్సుతో భవత్॥ ౩౨½

2 దిలీపే సతిభూపాలే రావణప్రేషితాసురాః
సమాగత్య చ యుద్ధ్వా చ తేన రాజ్ఞా పరాజితాః।
ప్రాప్యలంకాం దశాస్యాయ సర్వం తే ప్రాబ్రువం స్తతః॥ ౩౩-౩౪

---

1 భవిష్యే ప్రతిసర్గపర్వణి। అధ్యాయః.

2 భరద్వాజ రామాయణే.

౨౬ ఓ వత్సా! నీవు నీ భార్యాపుత్రాదులతోడను వసిష్ఠాదులతోడను పురమునుండి వెడలి హిమవత్పర్వతమునఁ గొంతకాలము నివసింపుమని చెప్పెను,

౨౭-౨౮ మహావాయువువీచి భరతఖండమున జనము నశించును. కాన నీవు వెళ్లి హిమవత్పర్వతమునందుండుమని కాళికాదేవి చెప్పిన ప్రకారము సుదర్శనుడు తన ముఖ్యులగు దారాపుత్రాది పరివారముతోడను, ముఖ్యులగు బ్రహ్మ, క్షత్రియ, వైశ్యులతోడను హిమవత్పర్వతమున కేగెను.

౨౯ పిమ్మట క్రమముగా వాయువుతో కూడినవర్ష మధికముగా కురియుటచే భూమియంతయు జలప్రాయమయ్యెను. జీవకోటికి విశేషముగ నష్టము వాటిల్లెను. ఇట్లు పదివేలసంవత్సరములవర కుండెను.

౨౯½ పిమ్మట జలప్రాయమైన భూమియంతయు మెట్టప్రదేశముగా నయ్యెను.

30½ వైశాఖశుద్ధ తదియా గురువారమున సుదర్శనుడు తన పరివారముతో బయలువెడలి యయోధ్యకేగెను.

31½ కాళికాదేవి ప్రభావముచే, తన రాజధానియగు నయోధ్యాపట్టణము ప్రళయమునకూడ నశింపక మనోహరమై యుండెను. మఱియు ధనకనక వస్తువాహన సమృద్ధితో నుండెను.

32½ ఇట్టి పట్టణమున సుదర్శనుడు తిరిగి పదివేలసంవత్సరములు రాజ్యము పాలించి స్వర్గతినొందెను. అతని కుమారుడు దిలీపుడై యుండెను.

33-34 దిలీపుడు తండ్రి యనంతరము రాజ్యమును పరిపాలించుచుండగ రావణుడు తన రాక్షసులను దిలీపునిమీదికి యుద్ధముఁ జేసిరండని పంపగా వారు వచ్చి దిలీపునితో యుద్ధముచేసి పరాజితులై లంకాపురికేగి, జరిగిన వృత్తాంతమును రావణున కెఱిగించిరి.

1 రావణ స్తద్బలం జ్ఞాతుం । ద్విజవేషధర స్తతః
దిలీపాంతఃపురం సర్వై ర్ద్విజై స్సాకం సమావిశత్॥ ౩౫

సమభ్యర్చ్య తదా విప్రా న్దిలీపే సరయూగతే
సుదక్షిణాఽఽస్య హస్తాఽగ్రాద్ద్విజరూపం దశాననం॥ ౩౬

తస్మై సందర్శయామాస రావణస్తు నిజంవపుః
అంతః పలాయితా సాఽభూ ద్దృష్ట్వా తంభీతమానసా॥౩౭

పున ర్బ్రాడబరూప స్స న్రావణ స్సరయూం గతః
ద్విజపూజాకరం తత్ర । దిలీపం తు దదర్శ సః॥ ౩౮

దిలీపస్తు తదా తత్ర మధ్యేత్యక్త్వా ద్విజార్చనం
ఊర్ధ్వ ముత్క్షేపయామాస తండులా నభిమంత్ర్య సః॥ ౩౯

ఏవం కృతం త్వయా భూప కిమర్థమితి బాడబైః
పరిపృష్టో దిలీపస్తు కథయామాస తా న్ప్రతి॥ ౪౦

వనేఽద్య గోహంతుకామం సింహం తం హంతు కాముకః
తండులానభిమంత్ర్యాఽహమూర్ధ్వముత్క్షిప్తవాన్ద్విజాః॥౪౧

సింహో మృతోఽద్య పశ్యంతుభవంత స్త్విత్యువాచ సః
ద్విజవేషదశాస్యస్తు నృపశక్తిం పరీక్షితుం
వనం గత్వా తత్రమృతం । మృగేంద్రంసందదర్శసః॥ ౪౨

1 భరద్వాజ రామాయణే తులసీదాసరామాయణేచ కథాభాగః.

౩౫ పిమ్మట రావణాసురుడు దిలీపునిబలమును పరీక్షించుటకు బ్రాహ్మణవేషమును ధరించి యయోధ్యకేతెంచి బ్రాహ్మణులతోఁ గూడ దిలీపుని యంతఃపురమునుఁ బ్రవేశించెను.

౩౬ దిలీపమహారాజు సరయూనదికి స్నానార్థమై వెళ్ళియున్నందున సుదక్షిణాదేవి వచ్చిన బ్రాహ్మణులనుఁ బూజించి పూజాద్రవ్యములను హస్తమునందుంచుకొని, బ్రాహ్మణవేషమును ధరించియున్న రావణునిఁ బూజించుటకు వానిసమీపమునకు వచ్చెను.

౩౭ రావణుడప్పుడామెకు నిజరూపమునుఁ జూపింపగ నాసుదక్షిణాదేవి యారాక్షసునిఁ జూచి భయపడి యంతఃపురమునకుఁ జొచ్చెను.

౩౮ ఆరావణుడు తిరిగి బ్రాహ్మణరూపమును ధరించి సరయూనదికివచ్చి యచ్చట బ్రాహ్మణపూజఁ జేయుచున్న దిలీపునిఁ జూచెను.

౩౯ అప్పుడతడు మధ్యాహ్నబ్రాహ్మణపూజను జాలించి యతడు తండులములను (బియ్యమును) మంత్రించి పైభాగమునఁ జల్లెను.

౪౦ అక్కడనున్న బ్రాహ్మణులు, తండులములను దిలీపుడు పైకిజల్లుటకుఁ గారణమునడుగగా, నాదిలీపుడు వారలతోఁ నిదివిధముగఁ జెప్పెను.

౪౧ ఓబ్రాహ్మణులారా! ఇప్పుడు సమీపారణ్యములో నొకసింహము గోవునుఁ జంపుటకు యత్నించుచున్నది. గోహంతకమగు నా సింహమునుఁ జంపదలచి నేను తండులములనభిమంత్రించి పైకిచల్లితిననెను.

౪౨-౪౪ బ్రాహ్మణులారా! సింహము చచ్చియుండును మీరిపుడు వెళ్ళిచూడుడని దిలీపుడు పలుకగా నచ్చట బ్రాహ్మణవేషముతో నున్న రావణుడు దిలీపునిశక్తిఁ బరీక్షించుటకు వనమునకేగి యచ్చట మృతినొందియున్న సింహమునుఁ జూచెను.

దిలీపమంత్రశక్తేస్తద్భుజశక్తేశ్చ భీతిమాన్
తురం జగామ స్వపురీం। రావణో లోకరావణః॥ ౨౪

దిలీపోపి గృహం గత్వా। శ్రుత్వా జామాయాముఖాత్పునః
రావణస్యతు దౌరాత్మ్యం కుపితో భూల్లయాగ్నివత్ ॥ ౨౫

స్వాంజలా వుదకం న్యస్య। జపిత్వాఽహారం మనుం।
ఉదబిందూ న్ప్రత్యువాచ దిలీప స్సాంజలిస్థితాన్॥ ౨౬

మాయాయుంశరా స్స్వయంభూత్వా లంకామేత్య చ తత్పురీం
రావణేన సమం వర్తిమగ్నాం కురుత మాచిరం॥ ౨౭

ఇత్యుక్త్వా స్వాంజలిగతం జలం దక్షిణతో ఉత్యజత్॥ ౨౮

తదుత్థిస్తా శ్శరా భూత్వా తుషారోదబిందవః
గత్వాలంకాపురీం సర్వాంకంపయామాసురద్భుతం॥ ౨౯

అకస్మాత్కం భూమికంపం దృష్ట్వా సర్వేఽసురా స్తదా।
నిరాశా జీవితే స్వస్మిన్ స్థితా స్తేఽత్ర సోత్సుకాః॥ ౩౦

తదా మండోదరీ జ్ఞాత్వా పాతివ్రత్యప్రభావతః।
ఉత్పాతహేతుం స్వపతే ర్దోషం ప్రాంజలి రబ్రవీత్॥ ౩౧

దిలీపభూపతే! భృత్యా స్తవ సర్వే వయం ప్రభో।
అజ్ఞానాద్యత్కృతం భర్త్రా మమ సర్వం క్షమస్వతత్॥ ౩౨

౪౩౫ దిలీపుని మంత్రశక్తికిని తద్భుజశక్తికిని రావణుడు భీతిజెందిశీఘ్రముగా దనపురమునుగూర్చివెళ్ళెను.

౪౪౫ దిలీపుడును సరయూనదినుండి తనగృహమునకువచ్చి భార్యవలన రావణుని దుర్మార్గమును విని ప్రళయాగ్నివలె క్రోధాతిశయముకలవాడయ్యెను.

౪౫౫ దిలీపుడు జలమునుమంత్రించి శత్రుమారకమగు మంత్రమును జపించుచున్నచేతిలోని జలబిందువులతో నివ్విధముగఁజెప్పెను.

౪౬-౪౭ ఓయుదకబిందువులారా! మీరుబాణరూపముకలవారై లంకకేగి రావణసహితముగ లంకాపురిని సముద్రములో ముంచిరండని యభిమంత్రించినజలమును దక్షిణముగా విడిచిపెట్టెను.

౪౮ దిలీపునిచే నిట్లువిడువఁబడిన యుదకబిందువులు బాణరూపకములై (వాయువ్యాస్త్రరూపకములై) లంకాపట్టణమును గంపించివేసెను.

౪౯ అకస్మికముగాఁ గలిగిన భూకంపముఁజూచి రాక్షసులందరును కారణము తెలియనివారై తమ జీవితములందు నిరాశఁ జెందిరి.

౫౦ అప్పుడు మండోదరి తనపాతివ్రత్యప్రభావముచే తనభర్తృదోషముచేఁనిట్టిమహోత్పాతము సంభవించినదియని తెలిసికొని చేతులుజోడించి దిలీపుని(ప్రార్థించెను)

౫౧ దిలీప మహారాజా! మేమందరము నీభృత్యులము "తెలియక నాభర్త చేసినయపరాధమును క్షమించుము"

త్వదన్యో రక్షకో నాస్తి రక్ష మాం శరణార్థినీం
యథాపురీయం నశ్యేన్న తథా కురు దయాం విభో॥ ౫౨

ఇతి మండోదరీదేవ్యా దీనయా ప్రార్థితో విభుః
దిలీపోసి కృపావిష్ట శ్శాపసంహృతవాన్స్వరాట్॥ ౫౩

దిలీపాద్యసురాధీశో రామావధి విరోధకృత్ ।
క్రమాత్పూర్వైః పరాభూతో బభూవ ధరణీతలే॥ ౫౪

మగధాధిపతేః పుత్ర్యా లోకోత్తరనురూపయా ।
సుదక్షిణాఖ్యయారాజ్ఞ్యాసహ సౌఖ్యాన్వితో౽భవత్॥ ౫౫

తథాప్యసంతతి రాజా సభార్య స్త్వేకదా గురోః
సమీపం ప్రాప్య తం నత్వా వసిష్ఠ మిద మబ్రవీత్॥ ౫౬

మృత్యుంగతేమయిబ్రహ్మన్ రాజ్యం కస్యభ వేద్వద ।
కేన దోషేణ మే పుత్రో౽ జాయతేన తపోనిధే॥ ౫౭

వసిష్ఠః॥ త్వంపురా రాజశార్దూల సంసేవ్యసురనాయకం।
స్నాతా మిమాంవధూంస్మృత్వాచలితో నిజమందిరం॥ ౫౮

ఆసీత్సురతరో ర్మూలే కామధేనుః స్థితా పథి
ప్రదక్షిణనమస్కార మకుర్వాం స్త్వాం సమాగతః॥ ౫౯

సా శప త్వా మతిక్రోధాత్పుత్రో నోత్పత్స్యతేతవ।
మమసంతానశుశ్రూషాం యావత్త్వం న కరిష్యసి॥ ౬౦

౫౨ నీకంటె వేరురక్షకుడు మాకు లేడు. శరణని ప్రార్థించుచున్న నన్ను రక్షింపుము. ఈపట్టణము నశింపకుండులాగున దయారసమునుంచుము.

౫౩ ఇవ్విధముగాఁ బ్రార్థించుచున్న మండోదరి దీనవాక్యములచే దిలీపుడు కృపగలిగినవాడై బాణముల నుపసంహరించెను.

౫౪ దిలీపునిమొదలుకొని రామునిపర్యంతము ప్రాచ్య రాజులతో నివ్విధముగ రావణుడు కలహించి పరాభూతుడగునని పరమేశ్వరుడు పార్వతితోఁ జెప్పెను.

౫౫ దిలీపమహారాజు, లోకోత్తర సౌందర్యవతియును, మగధరాజపుత్రికయగు సుదక్షిణాదేవితో సకలసౌఖ్యములు కలవాడైయుండెను.

౫౬ కాని సంతానములేని హేతువుచే నొకప్పుడు సుదక్షిణాదేవితోఁ గూడ, దిలీపుడు గురువగు, వసిష్ఠునొద్దకు వచ్చి యివ్విధముగఁ బలికెను.

౫౭ ఓగురువర్యా! నేను మృతినొందిన పిమ్మట నా రాజ్యమెవరికి సంక్రమించునో, నేనేదోషము చేయుటచే సంతానము నాకు కలుగకపోయెనో యనుగ్రహించి చెప్పుమని ప్రార్థించెను.

౫౮ వసిష్ఠుడిట్లు చెప్పఁదొడగెను, ఓదిలీపమహారాజా! నీవు స్వర్గమునకు వెళ్ళి దేవేంద్రుని సేవించి స్వగృహమున నీభార్య ఋతుస్నాతయైన సంగతిని స్మరించి నిజపురమునకు బయలువెడలితివి

౫౯ స్వర్గమునుండి బయలుదేరి వచ్చుచుండ తత్సమీపమున మార్గములో కల్పవృక్షముయొక్క మొదటియందు, కామధేనువు కన్పడినను దానికి నమస్కారమునుఁ జేయకుండగ వచ్చితివి.

౬౦ కామధేనువు, నీవుతనను నమస్కరింపకుండగ వచ్చుటకుఁగోపమొంది నాసంతతిలో చేరిన ధేనువునకుఁదిరిగి శుశ్రూషచేయుపర్యంతము నీకు సంతానము కలుగకుండు గాక యని శపించెను.

తస్యాస్సుతాసుతాం ధేనుం నందినీం నసుతాన్నృప।
ఆరాధయానయా వత్స్యా సాచ తేదాస్య తేనుతం॥ ౬౧

ఏవ ముక్తో నృప స్తేన పత్న్యా సహ వినిర్గతః
సవత్సాం నందినీం భక్త్యా పూజయంస్తాముదాశ్రితః॥ ౬౨

సా త్వరణ్యం గతా సోపి సభార్యోనుజగామ చ।
పకాధశా వ్యతీయాయ దినానాం చైకవింశతిః॥ ౬౩

అలక్షితాగమస్సింహో బలాజ్జగ్రాహ నందినీం।
బాణము ధృత్యతూణీరాత్సింహంహంతుంనృపో౽వసత్॥ ౬౪

స్తంభీకృతభుజో రాజా త్వభూత్సింహప్రభావతః॥ ౬౪4

సింహః॥ శ్లో॥ దిలీపం త్వాం మహారాజం జానామి రవివంశజం
దైవేన కల్పితామే౽ద్య జగ్ధ్వర్థం నందినీత్వియం॥ ౬౫

రాజా॥ శ్లో॥ వసిష్ఠో బ్రహ్మణః పుత్రో గురుర్మే నందినీత్వియం
తేనదత్తా౽౽రాధయితుం తస్మాద్ధేనుం విముంచ హా॥ ౬౬

మయా కురు నిజాహారం గవార్థే సుగతి ర్మమ
ప్రాణాంస్తు త్యజతో మే స్యాదిత్యుక్త్వా సపపాత కా॥ ౬౭

పుత్రోత్తిష్ఠేతివచనం శ్రుత్వా రాజా సముత్థితః
జననీమివ తాం ధేనుం దదర్శ స మృగాధిపం॥ ౬౮

౭౧ ఆ కామధేనువు కూతురకూతురైన యా నందినీధేనువును నీవు భార్యాసమేతముగా సేవింపుము. నందినీధేనువువలన నీవు సంతానముం బొందఁగలవు. (అని వసిష్ఠుఁడు చెప్పెను.)

౭౨ ఈవిధముగ వసిష్ఠుఁడు చెప్పఁగ దిలీపుఁడు భార్యతోఁగూడ వత్ససహితము నందినీధేనువును భక్తితోఁబూజించుచు దాని ననుసరించుచు వెళ్ళెను.

౭౩ ఆ నందినీధేనువు వత్ససహితముగ నరణ్యమునఁ బోఁగా నా దిలీపుఁడును భార్యతోఁగూడ దానినే యనుసరించి సేవచేయుచు వెళ్ళుచుండెను. ఇట్లు వెళ్ళుచుండఁగ నిరువదియొక్క దినములు గడచెను.

౭౪ ఆ సమయమున నొక సింహ మాకస్మికముగావచ్చి బలాత్కారముగ నందినీధేనువునుఁ బట్టుకొనెను. దిలీపమహారాజు పొదిలోనుండి బాణముఁ దీసి సింహమునుఁ జంపుటకుఁ బ్రయత్నించెను.

౭౫ ఆ దిలీపుఁడు సింహప్రభావముచే స్తంభింపబడిన భుజములు గలవాఁడై యుండెను.

౭౬ అప్పుడు సింహము దిలీపునితో నిట్లుపల్కెను. నీవు సూర్యవంశజుఁడవగు దిలీపమహారాజువనియెఱుఁగుదును. దైవము నాకీనందినీధేనువును ఆహారమునుగా గల్పించెను. (అని సింహము దిలీపునితోఁ బల్కెను)

౭౭ దిలీపుఁడు సింహముతోఁ గ్రిందివిధముగఁ జెప్పెను. ఓ సింహమా! బ్రహ్మపుత్త్రుఁడగు వసిష్ఠుఁడు నాకు గురువైయుండెను. నేను నందినీధేనువునుఁ బరిచర్యచేయుటకు వసిష్ఠు నడుగఁగా, నతఁడు పరిచర్యార్థమై నాకిచ్చెను. కావున నందినీ ధేనువునువదలిపెట్టుము.

౭౮ మఱియు నో మృగరాజమా! ఆహారము కావలయుననినచో నన్ను భక్షింపుము. గోవునిమిత్తము ప్రాణములను విడచిన నాకు నుత్తమగతి కలుగునని చెప్పి దుఃఖముతో భూమియందుఁబడెను

౭౯ అప్పుడు పుత్త్రుఁడా! లెమ్మను మాట విన్పడఁగా రాజు లేచిచూచెను. తల్లివలె నందినీధేనువుమాత్రము కన్పడెను. సింహమచ్చటఁ గన్పడక పోయెను.

1నందినీ శ్లో॥మాయయాసింహరూపిణ్యా త్వం మయాసి పరీక్షితః
మనసాపి కృతో౽న్యేషాం గ్రహణే శక్తిరంగినాం॥ ౬౯

భవితా వంశకర్తా తే సుతశ్శస్త్రాస్త్రతత్త్వవిత్ ।
ఇత్యుక్తస్తు తయా రాజా ధేన్వా సహ గురుంగతః॥ ౭౦

సకలం వృత్తముక్త్వా చ గురవే సహ భార్యయా
తదనుజ్ఞా మవాప్తస్స జ్జగామ స్వపురీం నృపః॥ ౭౧

నందిన్యాస్తు ప్రసాదేన దిలీపమహిషీ పునః
సుదక్షిణా గర్భవతీ ప్రాసూత సుత ముత్తమం॥ ౭౨

*1 దశవర్ష సహస్రాణి దిలీపో౽పాలయద్ధ్రువం

*2 రఘునామా నృప స్సోయం పితర్యుపరతే సతి॥
రాజ్యే౽భిషిక్తః పృథివీం పాలయామాసవై చిరం॥ ౭౩

ఏకదా విశ్వజిద్యాగం కృత్వా రఘురయం మహాన్
కోశజాతం దదౌ తస్మిన్బ్రాహ్మణేభ్యో౽ర్థ్యతో౽ఖిలం॥ ౭౪

---

1 పాద్మే
*దశవర్ష సహస్రాణి దిలీపో రాజ్యమకరోదితి భవిష్యపురాణ
వచనేన దిలీప పాలనకాలః (10,000 సం॥.)
*2 రాజ్యం కృతం చ రఘుణా దిలీపాంతే పితుస్సమమితి భవిష్య
వచనేన రఘుపాలన కాలో౽పి (10,000 సం॥.)

౨౯ అప్పుడు నందిని ధేనువు దిలీపునితోఁ నిట్లు బల్కెను, ఓ దిలీపుడా! నేనే మాయచే సింహమునుఁ గల్పించి నిన్ను బరీక్షించితిని. ఇతరులకు మనస్సుచేఁగూడ నన్నుఁ బట్టుటకు శక్తి చాలదని యెఱుగుము.

౩౦ నీకు వంశాభివృద్ధికరుడును శస్త్రాస్త్రవేత్తయునగు పుత్రుడు కలుగగలడు అని నందిని ధేనువు చెప్పగా దిలీపుడు నందినీ ధేనువుతోడను తన భార్యతోడను వసిష్ఠుని సమీపమునకు వచ్చెను.

౩౧ జరిగిన వృత్తాంతమునంతను గురువగు వసిష్ఠునకుఁ జెప్పి తదనుజ్ఞను బడసి భార్యతోఁగూడ తనపురమును గూర్చి వెళ్ళెను.

౩౨ నందినీ ధేనువుయొక్క యనుగ్రహముచేత దిలీపుని భార్యయగు సుదక్షిణాదేవి, గర్భవతియై యుత్తముడగు పుత్రునిఁ గనెను. అతనికి రఘువని పేరిడిరి.

1* దిలీపుడు పదివేల సంవత్సరములు రాజ్యమునుఁ బాలించెను.

*2 ౩౩ తండ్రియనంతరము దిలీపపుత్రుడగు రఘువు భూమినిఁ జిరకాలము పరిపాలించెను (అనగా ౧౦౦౦౦ సం॥) పరిపాలించెను, (రఘువనగా సర్వవిద్యాపారంగతుడని యర్థము)

౩౪ రఘువు తనరాజ్యపాలన కాలముననొకప్పుడు విశ్వజిద్యాగమునుఁ జేసి ధనమునంతను యజ్ఞములో బ్రాహ్మణులకిచ్చెను.

---

*1 పదివేల సంవత్సరములు దిలీపుడు రాజ్యమునుఁ బాలించెనని భవిష్య పురాణమునఁ బ్రతిసర్గపర్వములో నుండెను.

*2 తండ్రితో సమముగా రఘువు రాజ్యమును బాలించెనని భవిష్యపురాణముననే యున్నది.

మృత్వాత్ర శేషం నృపతిం రఘుం కౌత్సస్తతోఽగమత్
వరతంతు గురోరర్థే దక్షిణా కాముకస్తదా ౭౫౪

కౌత్సాగమన వృత్తాంతం విదిత్వా రఘురప్యథ।
కుబేరేణ సమం యోద్ధుం సన్నద్ధోఽభూత్స్వసైన్యభాక్॥ ౭౬౪

రఘోర్థైర్యం బలం జ్ఞాత్వా కుబేరోపి భయాన్వితః
కోశాగారే రఘోస్తస్య స్వర్ణవృష్టిం వవర్ష సః॥ ౭౭౪

మహత్సువర్ణ రాశిం తం కౌత్సాయ ప్రదదౌ రఘుః
నాంగీచకార సర్వం తం గురోర్ద్రేయాంశ్చాధికం॥ ౭౮౪

రఘుః శ్లో॥ త్వన్నిమిత్తాగతం హ్యేతన్మయాగ్రాహ్యేతనోముని ౭౯

మునిః॥ శ్లో॥ కోటీశ్చతుర్దశ చాహరేతి గురుణా రఘో
కథితోఽహం తదేవాహం స్వీకరోమి నచాధికం॥ ౮౦

ఏవం తయోర్వివాదే తు ప్రశసంసుర్జనాస్తతో
అర్థితాధికదం భూపం ప్రదత్తాగ్రహణం మునిం ౮౧

సదస్యానాం ప్రార్థనయా స్వర్ణరాశిం ప్రగృహ్య సః
గురోర్నికట మాగత్య దదౌ సర్వం చ దక్షిణాం॥ ౮౨

౭౫ మృత్పాత్రలు మిగులుగా గలిగియున్న రఘుమహారాజునుఁగూర్చి వరతంతు మహర్షి శిష్యుడగు కౌత్సమహర్షి గురుదక్షిణకై అడుగవచ్చెను,

౭౬ కౌత్సమహర్షి వచ్చిన వృత్తాంతమును రఘువు తెలిసికొని తనయొద్ద ద్రవ్యములేని హేతువుచేఁ గుబేరుని మీఁదికి యుద్ధమునకు వెళ్ళుటకు సైన్యములతో సన్నద్ధుడైయుండెను.

౭౭ రఘుమహారాజుయొక్క ప్రయత్నమును వాని ధైర్యమును బలమునుఁ గుబేరుడు, తెలిసికొని భయపడి, రఘుమహారాజుయొక్క ధనపుకొట్లయందు సువర్ణవర్షము కురిపించెను.

౭౮ రఘుమహారాజు గొప్ప సువర్ణరాశినంతయు కౌత్సమహర్షికిచ్చెను ఆకౌత్సమహర్షియును తనగురునకీయదగిన గురుదక్షిణకంటె నధికధనము గ్రహించుటకంగీకరింపక పోయెను.

౭౯ రఘుమహారాజు కౌత్సునితోఁ నిట్లుపలికెను ఓ కౌత్సమహర్షి ! ఈ ధనమంతయు నీనిమిత్తముగా వచ్చినది కాన దీనినంతయు నీవు గ్రహింపవలసినదేగాని నేను గ్రహింపను (అని రఘువు చెప్పెను.)

౮౦ కౌత్సమహర్షి రఘువునకీ విధముగఁ జెప్పెను- ఓ రఘుమహారాజా! పదునాలుగు కోట్ల సువర్ణనాణెములను గురుదక్షిణగా నా గురువగు వరతంతుమహర్షి చెప్పెను- కావున నేనంతమాత్రమునే గ్రహించెదను గాని యధికధనమును గ్రహింపననియె

౮౧ ఇవ్విధముగా కౌత్సునిచే యాచింపబడిన ధనముకంటె నధికముగా నిచ్చెదనని రఘుమహారాజును, గురుదక్షిణకంటె నధికముగానీయబడిన ధనమును గ్రహింపనని కౌత్సమహర్షియును, వారలు వివాదపడుచుండఁగా నచ్చటిజనులు వారలనిద్దఱను కొనియాడిరి.

౮౨ సభ్యులందఱి ప్రార్థనచే కౌత్సమహర్షి యాసువర్ణరాశినంతయుఁదీసికొని గురువునొద్దకేగి యా ధనమునంతయుం గురుదక్షిణగానిచ్చెను.

1 ఏకదా రావణో యోద్ధుం ప్రేషయామాస రాక్షసాన్
రఘు స్తాన్నిశితై ర్బాణై స్తాడయామాస రాక్షసాన్॥ ౨౩

రఘుణా తాడితా స్సర్వే రాక్షసా స్స్వపురీం గతాః
రావణాయాఽవద న్సర్వ స్త్వజేయో రఘు రిత్యథ॥ ౨౪

రఘుణా రావణే కోపా ల్లంకాద్వారే శరాళిభిః
నిర్బంధితోఽయోధ్యాస్థేన తజ్జాయా ప్రార్థనావశాత్
ఉపసంహృతవా న్స్వీయ శ్శరాళిం రఘుభూపతిః॥ ౨౫

కదాచి ద్రావణోఽభ్యేత్య రఘుణా సంగరం తతః
కృత్వాచ వాయవ్యాస్త్రేణాలంకాయాం పాతితోఽభవత్॥ ౨౬

తత్పుత్రోఽభూ దజో నామ యస్మా దజముహూర్తజః
పితుర్య్వపరతేఽజోపి పట్టబద్ధోఽభవ త్తతః॥ ౨౭

దశవర్ష సహస్రాణి రాజ్యం కృత్వా రఘో స్సుతః
ఇష్ట్వాచ దేవతాః పశ్చాత్ స్వర్గలోక మవాప సః॥ ౨౮

ఆశ్చర్యరామాయణే పంచమసర్గ స్సమాప్తః.

---

1 భరద్వాజరామాయణే.

౭౩ ఒకప్పుడు రావణుఁడు రఘుమహారాజుతో యుద్ధముఁజేసి జయించి తన యోధులను బంపగా రఘుమహారాజు వారి నందఱను, తీక్ష్ణమైన బాణములచే హతముఁజేసెను.

౭౪ రఘుమహారాజుచే రాక్షసులందఱు పరాజితులై తమ లంకాపురి కేగి రావణునితో రఘుమహారాజు దుర్జయుడని చెప్పిరి.

౭౫ రఘుమహారాజు రావణునియందు దాగ్రహము గలవాడై, యయోధ్య నుండియే లంకాపురద్వారములను తనబాణపరంపరలచే బంధింపగా మండోదరి బాణముల నుపసంహరింపుమని లంకాపురినుండి ప్రార్థింపగా, రఘుమహారాజుపసంహరించెను.

౭౬ అనంతరము రఘుమహారాజ పుత్త్రుడగు, అజమహారాజు తండ్రియనంతరము పట్టాభిషిక్తుడై రాజ్యమునుఁబాలించెను (అజుడను నామమెట్లు కలిగెననగా బ్రహ్మదేవతాకమగు అజముహూర్తమునందుఁ బుట్టినవాడు గనుక అజుడని పిల్వఁబడుచుండెను.)

౭౭ ఒకానొకప్పుడు రావణుడు స్వయముగా నయోధ్యాపురికి వచ్చి యజమహారాజుతో యుద్ధముచేసెను. అజమహారాజు వాయవ్యాస్త్రముచే రావణుని సాకేతపురమునుండి లంకాపట్టణములోఁ బడవైచెను.

౭౮ అజమహారాజు పదివేలసంవత్సరములు రాజ్యమునుఁబాలించి యనేక యజ్ఞములనుఁజేసి పిమ్మట స్వర్గస్థుడయ్యెను.

ఆశ్చర్యరామాయణమున పంచమసర్గము ముగిసెను.

షష్ఠసర్గప్రారంభః

అథాఽపుత్రో ఽయోధ్యాయా మభూద్దశరథో నృపః
ఇక్ష్వాకూణా మతిరథో నిత్యం ధర్మరతో మహాన్॥ ౧

* తత్రాయోధ్యాభిధానే సాకేతే నగర్యాం దశ[illegible]సుప్రియః
నాసూయకో నచావిద్వాన్ సర్వే ధర్మరతా జనాః॥ ౨

1 అష్టౌ బభూవు ర్వీరస్య మహామాత్యా యశస్వినః
ఋత్విజౌ ద్వావభిమతౌ వసిష్ఠో వామదేవకః। ౩

* ఈదృశై స్తైరమాత్యైస్తు రాజా దశరథో ఽనఘః
ఉపపన్నో గుణోపేతై రన్వశాస ద్వసుంధరాం॥ ౪

2 అయోధ్యాయాస్తు సాకేత్యే దేశే కోసలనామని
కోసలాయాం మహాపుణ్యః కోసలాఖ్యో నృపోఽభవత్॥ ౫

---

* అనేన రాజ్ఞో ధర్మతః పరిపాలనేన జనానాం ధర్మనిరతత్వం భవతీతి సూచితం॥ తథాచ ప్రాచీనాః॥ రాజ్ఞి ధర్మిణి ధర్మిష్ఠాః యథా రాజా తథా ప్రజాః॥ ఇతి॥

* వ్యా॥ అనేన రాజ్ఞః సద్గుణవిశిష్టా మంత్రిణః సంగ్రాహ్యా ఇతి సూచితం తథాచ మనుః॥ సచివాన్ సప్త చాష్టౌ వా ప్రకుర్వీత పరీక్షితాన్॥ ఇతి॥

1. వాల్మీకి రామాయణే బాలకాండే.

౧ అజమహారాజు ననంతరము తత్పుత్రుడగు దశరథమహారాజు అయోధ్య యందు పట్టాభిషిక్తుడయ్యెను. ఆ దశరథుడు ఇక్ష్వాకువంశీయు లగు రాజులలో నతిరథుడును ధర్మాసక్తుడును మహాత్ముడునై యుండెను.

*1 ౨ ఆదశరథునిచేఁ బరిపాలింపబడుచున్న యయోధ్యాపట్టణమున నాస్తికుడు కానివాడును, అసమానముగలవాడును, విద్వాంసుడు కానివాడును నొకడైనగాన్పింపడు. జనులందరు ధర్మనిరతులైయుండిరి.

౩ ఆ దశరథునకు కీర్తిసంపన్నులగు నెనమండ్రుగురు మంత్రులుండిరి.

* 2 వసిష్ఠుడు వామదేవుడను నిద్దఱు ఋత్విజులుండిరి.

౪ ఇట్టి సద్గుణసంపన్నులగు మంత్రులతోఁగూడి దశరథమహారాజు భూమిని పరిపాలించుచుండెను.

౫ అయోధ్యాపట్టణ సమీపమున దక్షిణకోసలదేశమున కోసలయను రాజధానియందు పుణ్యాత్ముడగు కోసలుడను రాజుండెను.

---

*1 రాజు ధర్మముగా పరిపాలించుటచేత జనులందరు ధర్మరతులై యుందురను విషయము దీనివలన సూచింపబడినది. ప్రాచీనులు నర్థమునే చెప్పిరి. (ఏమ) రాజు ధర్మవంతుడైయుండిన ప్రజలు ధర్మిష్ఠులై యుందురనియు రాజెట్లుండిన ప్రజలట్లే మనుదురనియు చెప్పబడినది.

* 2 రాజు సద్గుణసంపన్నులగు నెనమండ్రు మంత్రులను సంగ్రహింపవలెనని దీనిచే సూచింపబడినది. ఇటులే మనువు చెప్పెను. (ఏమ) ఏడు గురుమంత్రులనుగాని యెనమండ్రుగురు మంత్రులనుగాని రాజు పరీక్షించి తనసన్నిధియందుంచుకొనవలెను.

తస్యాఽసీ ద్దుహితా రమ్యా కౌసల్యా పతికాముకా
తస్యా దశరథేనైవ వివాహోఽభిప్సితో ముదా॥ ౬
లగ్నార్థం తం సమానేతుం దూతా దశరథంనృపం.
యయు ర్వినిశ్చయం కృత్వా । వివాహదివసస్యచ॥ ౭
తదా దశరథశ్చాపి । సాకేతే సరయూజలే
విహారం నావి రాజా నై । కురుతే మంత్రిబంధుభిః॥ ౮
తస్మిన్ కాలేతు లంకాయాం । సిద్ధిం ప్రపచ్ఛ రావణః
కస్మా న్మే మరణం బ్రూహ్మి తత్త్వామేవక్తు మర్హసి
తద్రావణవచ శ్శ్రుత్వా కథయామాస తం విధిః॥ ౯
కౌసల్యాయాం దశరథా ద్రామ స్సాక్షా జ్జనార్దనః
చతుర్ధా పుత్రరూపేణ భూత్వా త్వాం సహనిష్యతి॥ ౧౦
పంచమేఽహని లగ్నస్య రాజ్ఞో దశరథస్య హి
దివసో నిశ్చితో విప్రైః కోసలాఖ్యేన రావణ॥ ౧౧
1 తద్విధే ర్వచనం శ్రుత్వా పుష్పకస్థో దశాననః
అయోధ్యాం సత్వరం గత్వా రాక్షసైః పరివేష్టితః॥ ౧౨
నౌకావిహారిణం భూపం జ్ఞాత్వా తత్రైత్య తత్తదా ౧౩
బభంజ నిజపాదేన తాం నౌకాం సరయూజలే
తదా సర్వే మృతా స్తత్ర । సరయ్వా నిర్మలే జలే॥ ౧౪
సుమంత్రాజసుతౌ ద్వౌతు నౌకాఖండోపరిస్థితౌ
శనై శ్శనైః ప్రవాహేణ గత్వా భాగీరథీం నదీం॥
తత స్సముద్ర మధ్యస్థ జీవితౌ ద్వీప మీయ తౌ॥ ౧౫

1. ఆనందరామాయణే.

౬ ఆకోసలునకు కౌసల్యయను నొకకొమార్తె యుండెను. ఆమె వివాహ యోగ్యురాలైయుండగా, దశరథునకిచ్చి వివాహము చేయుటకై కోసలుడు నిశ్చయించెను.

౩౭ వివాహదినమునకు దశరథుని దీసుకొనివచ్చుటకు, కోసలరాజదూతలు అయోధ్యాపట్టణమునకేగిరి. ఆ సమయమున దశరథుడు సాకేతపుర సమీపమునందలి సరయూనదిలో మంత్రిబంధుసమేతముగ నావికా విహారము సలుపుచుండెను.

౯౪ ఆ సమయమున లంకాపట్టణము రావణుడు బ్రహ్మను ప్రశ్నించెను. ఓ బ్రహ్మదేవుడా! నాకెవనివలన మరణము గలుగునో విచారించి చెప్పుము. అని యడిగిన రావణుని వాక్యము విని బ్రహ్మదేవుడిట్లు సమాధానమిచ్చెను.

౧౦౪ దశరథునకు విష్ణ్వంశములతో నల్వురు పుత్రులుద్భవించెదరు. వారిలో కౌసల్యాపుత్రుడగు రాముడు నిన్ను సంహరింపగలడు.

౧౧౪ ఓ రావణుడా నేటికి నైదవదినమున కౌసల్యాదశరథులకు వివాహ లగ్ననిశ్చయమును బ్రాహ్మణులు చేసిరని బ్రహ్మ రావణునితో చెప్పెను.

౧౨.౧౩ రావణుడు బ్రహ్మ వాక్యమును విని దశరథుని సంహరింపదలచి రాక్షసులతోఁ గూడి విమానారూఢుడై యయోధ్యకేగి దశరథుని గూర్చి విచారింపగా దశరథుడు సరయూనదిలో విలాసార్థమై నావావిహారమును జేయుచుండెనని తెలిసి తానును దశరథుని వెదకికొనుచు సరయూనదీతీరమున వెళ్ళుచుండెను.

౧౪ రావణుడు సరయూనది వెంట వెళ్ళుచుండగా, దశరథుడు మంత్రాదులతోఁ గూడిన నావ (పడవ) కన్పడెను. రావణుడా నావను కాలితోఁ దన్నగా నా పడవ మునిగిపోయి యందలి జనులందఱు మృతినొందిరి.

౧౫౪ కాని దైవవశమున సుమంత్రుడును దశరథుడును పడవచెక్కలనుఁ బట్టుకొని మెల్లమెల్లగా సరయూనదీ ప్రవాహమునుండి కొట్టుకొని వచ్చి గంగలోఁబడి యాగంగనుండి సముద్రములోనికి వారిద్దరు కొట్టుకొనివచ్చి యొక ద్వీపమును జేరిరి

1 రావణః కోసలాం గత్వా కృత్వాపరమసంగరం
కోసలాఖ్యం నృపం జిత్వా కౌసల్యాం తు జహారసః॥ ౧౬½

కౌసల్యాం మత్స్యరాజాయ న్యాసభూతాం కరోమ్యహం
ఇతి నిశ్చిత్య మనసి పేటికాయాం నిధాయ తాం। తస్మై
సమర్ప్య హృష్టాత్మా యయాలంకాం దశాననః॥ ౧౭-౧౮

తిమింగలోఽపి తాం మత్స్యే ధృత్వాబ్ధౌ విచర న్సుఖం
అహతోఽన్యేన రిపుణా మత్స్యరాజేన వై తదా॥ ౧౯

ద్వీపే తాం పేటికాం స్థాప్య యోద్ధుం చ రిపుణాగతః॥ ౧౯½

తత్ర తౌ మంత్రినృపతీ ద్వీపం తం చాగతౌ తదా॥ ౨౦

నృపస్తాం పేటికాం దృష్ట్వా సముద్ఘాట్యాఽతి విస్మితః
తస్యాం దృష్ట్వాఽథ కౌసల్యాం జ్ఞాత్వా వృత్తం పరస్పరం
తావన్యోన్యం వివాహం తు నిర్వర్తయితుకాముకౌ॥ ౨౦½

నృపేణ మనసా ధ్యాతో గురు ర్యోగబలాన్వితః
పవరిస్తు సమాగత్య మంగళం నిరవర్తయత్॥ ౨౧½

లంకాయాం రావణం శ్చాపి సమాహూయ విధిం పునః
ఉవాచ ప్రహస న్వాక్యం సభాయాం సంస్థితస్సుఖం॥ ౨౩½

---

1 ఆనందరామాయణే

౧౬ రావణుఁడు పిమ్మట కోసలపురికేఁగి కోసలరాజుతో గొప్పయుద్ధమును జేసి యా రాజును జయించి కౌసల్యనపహరించెను.

౧౭-౧౮ ఈ కౌసల్యను చంపకుండగ సముద్రములోని తిమింగలమునొద్ద దాఁచెదనని రావణుఁడు నిశ్చయించి యా కౌసల్యను నొకపెట్టె యందుంచి సముద్రమునందలి తిమింగలమునకు దాపరిచ్చి తాను లంకాపురికేగెను.

౧౯ తిమింగలమును రావణుఁడిచ్చిన పెట్టెను నోటగరచుకొని సముద్రమున సంచరించుచుండఁగా శత్రువగు మరియొక మత్స్యరాజు తనను యుద్ధమునకుఁ బిలిచెను. అప్పుడా తిమింగిలము తననోటియందలి పెట్టెను ద్వీపమునందుంచి శత్రువుతో యుద్ధము చేయఁబోయెను.

౨౦ అప్పుడు దశరథసుమంత్రులు పెట్టియున్న ద్వీపమునకే చేరిరి.

౨౧ దశరథుఁడు కౌసల్యయున్న పెట్టెనుఁ జూచి యా పేటికను దెరచి చూడగా కౌసల్య పెట్టెయందుండెను. ఆమెను జూచియాశ్చర్యపడెను. పరస్పరము తమతమవృత్తాంతములను దెలిసికొని వారిద్దఱు వివాహమును జేసికొనఁగోరిరి.

౨౨ అప్పుడు దశరథుడు తనగురువగు వసిష్ఠుని ధ్యానింపగా నవ్వసిష్ఠుడు యోగదృష్టిచేఁ దెలిసికొని భార్యతోఁగూడ దశరథుఁడుండిన ద్వీపమునకు యోగసిద్ధిచే క్షణములోవచ్చి వివాహమునుఁ జేయించుచుండెను.

౨౩ రావణుఁడు లంకాపురికేగి సభాస్థలమునఁగూర్చుండి బ్రహ్మదేవుని బిలిపించి యిటులబల్కెను.

ధే తవ వృషా వాక్యం రావణేన మయా కృతం
పతో దశరథ స్తోయే కౌసల్యా గోపితా మయా॥ ౨౪.

తద్రావణవచశ్శ్రుత్వా సభాయాం పద్మసంభవః
దీర్ఘస్వరేణ ప్రోవాచ ఓఽపుణ్యాహమితిస్ఫుటం॥ ౨౫

1 రావణస్య భ్రమాత్త్వా హాకిమిదం వ్యాహృతం త్వయా ౨౬

విధిః ప్రోవాచ లగ్నం హి జాతం దశరథస్య తు॥ ౨౬

తస్మిన్కాలే నారదోపి సభా మేత్య తు రక్షసా
పరిపృష్టో ... తస్మై వివాహవిషయం తయోః॥ ౨౭

తద్దైవ రావణో వహ్నిస్స్వయంభూసహితస్తదా
విమానేనాగతో ద్వీపం కౌసల్యాజనుతాన్వితం॥ ౨౮

వధూవరౌ వసిష్ఠం చ । సుమంత్రం చ దశాననః
దృష్ట్వా దశాననః క్రుద్ధః హంతుం దశరథం యతః॥ ౨౯

దశాననో దశరథః । పరస్పరజయేషిణౌ ।
యుద్ధం చ చక్రతుర్వీరౌ తదా బ్రహ్మాన్యవారయత్॥ ౩౦

1. ఆనందరామాయణే.

౨౪½ ఓ బ్రహ్మదేవుడా? నీవాక్యము నే నబద్ధముగా జేసితిని. నేను దశరథునిఁ జంపితిని కౌసల్యను దాచితిని (నీవు కౌసల్యాదశరథులకు బుట్టినవానివలన నాకు మరణము కలుగునని చెప్పితివి అది యబద్ధమయ్యెనని భావము.)

౨౫½ రావణుని వాక్యమును బ్రహ్మదేవుడు విని సభాస్థలమునందు దీర్ఘస్వరముతో (ఓం పుణ్యాహమని) యాశీర్వచనమును స్ఫుటముగాఁ బలికెను. (వసిష్ఠుడు కౌసల్యాదశరథులకు వివాహమునుఁ జేయుచు బ్రహ్మను ధ్యానింపగా బ్రహ్మదేవుడు ఓం పుణ్యాహమని యాశీస్సును బలికెనని భావము).

౨౬ ఓ బ్రహ్మదేవుడా? నీవు సభలో నాశీర్వాదముఁ జేయుచుంటివి ఇప్పుడేమి శుభము జరుగుచున్నదని రావణుడు బ్రహ్మదేవునిఁ బ్రశ్నించెను.

౨౬½ కౌసల్యాదశరథులకు సముద్రద్వీపములో వివాహమిప్పుడు జరుగుచున్నది యని బ్రహ్మ రావణునితోఁ జెప్పెను.

౨౭ తా॥ ఆసమయమున నారదుడు లంకాపట్టణమున రావణుని సభకు రాగా, రావణుడా, కౌసల్యాదశరథుల వివాహము జరుగుట నిజమా యబద్ధమా యని నారదుని నడుగగా, నా దేవర్షి వారల వివాహము జరుగుట నిజమే యని చెప్పెను.

౨౮ అప్పుడే రావణుడు బ్రహ్మనారదులను వెంట నిడుకొని విమానారూఢుడై కౌసల్యాదశరథులుండిన ద్వీపమునకు వచ్చెను.

౨౯ ఆ ద్వీపమునందు నూతన వధూవరులగు కౌసల్యాదశరథులను వసిష్ఠసుమంత్రాదులనుఁ జూచి యాశ్చర్యపడి రావణుడు కోపముతో దశరథుని సంహరింప నుద్యమించెను.

౩౦ దశరథుడు వెనుదీయక రావణునితో యుద్ధము జేయ సమకట్టెను. అప్పుడు బ్రహ్మదేవుడు వారల నిద్దఱను నివారించెను.

నారదోఽపి దశాస్యం తం న్యవారయ దనేకధా
యదాఙ్క్షి త ద్భవత్యేవ మృతే రద్య శ్వ రుత్తమం॥ ౩౧
నారసింహాఇవా ద్ర్యైవ భగవా న్ప్రియమూపస్కృత్
కిమర్థం త్వాం న హింస్యాద్వై విచారయ మదీరితం
సాహసం కురు మాఽద్వైవ సత్యాయుషి దశానన॥ ౩౨½
1 ఏకః॥ నభవిష్యతి మద్వాణీ మృషా జానీహి నిశ్చయం
యదాఙ్క్ష్యం తద్భవత్యేవ గహనా కర్మణో గతిః॥ ౩౩½
ఇతి తాభ్యాం వారిత స్సరావణ స్స్వపురీం గతః॥ ౩౪
గచ్ఛన్తం గగనే బ్రిహ్మా జటాయుం విహగోత్తమం
సమాహూయా జపుత్రేణ కారయిత్వాచ సౌహృదం
జగామ సత్యలోకం తు నారదేన సమన్వితః॥ ౩౫½
పక్షిరాజాధిరూఢ స్సం స్తదా దశరథో నృపః
సదార స్ససుమంత్ర శ్చ సాకేతం ప్రవివేశ సః॥ ౩౬½
ఏవం మృత్యుముఖా న్నిర్ణః నగరీం తు ప్రవిశ్య సః
బంధుమిత్రావితా స్సర్వా న్సమాహూయ యథావిధి
వివాహికోత్సవం కృత్వా పూజయామాస చాఖిలాన్
కోసలోఽపిస్వజామాత్రేస్వరాజ్యంచదదౌతదా॥ ౩౭½౩౮½
తయా కౌసల్యయా సాకం రాజ్యభోగా న్బుభోజ సః॥ ౩౯

1, ఆనంద రామాయణే,

౩౧ ఓ రావణుఁడా! ఏది జరుగనున్నదో యది జరుగక మానదు. ఇప్పుడు చచ్చుటకంటె రేపటిదినమునఁ జచ్చుట యుత్తమ మను లోకోక్తి యున్నది కానీవు నిష్కారణముగఁ గలహించి యిప్పుడే ముప్పుతెచ్చి కొనుట మంచిదికాదని నారదుఁడు రావణునితోఁ జెప్పి నివారించెను.

౩౨ తా॥ మఱియు నారదుడు రావణునితో నిటులఁ జెప్పెను. ఓ రావణుడా నీవు దశరథునితో నిష్కారణముగఁ గలహించినచోఁ బూర్వము నృసింహస్వామి స్తంభమునుండి పుట్టివచ్చిన విధముగ భగవంతుడు రామరూపమున నెవ్విధముననో యిప్పుడే యావిర్భవించి నిన్ను నేల హింసింపఁగూడదో నా మాటను బాగుగ నాలోచింపుము. ఆయువుండగ నిపుడే సాహసము జేయకుమనెను.

౩౩ అప్పుడు బ్రహ్మయు నిటులఁబలికెను. ఓ రావణుడా! నావాక్యము మిథ్య కానేరదు. నిశ్చయముగ నమ్ము. ఏదిజరుగనున్నదో యదిజరుగక మానదు, కర్మగతి, జ్ఞేయమని చెప్పెను.

౩౪ ఈ ప్రకారముగా బ్రహ్మనారదులచే రావణుఁడు నివారింపఁబడి తన పురమునకేగెను.

౩౫ అనంతర మాకాశమార్గమున బోవుచున్న జటాయువును బ్రహ్మపిలిచి దశరథునితో స్నేహము జేయించి తాను నారదునితోఁగూడ సత్య లోకమున కేగెను.

౩౬ అప్పుడు దశరథుఁడు కౌసల్యా సుమంత్రులతోఁగూడ జటాయువు నధిష్ఠించి సాకేతపురమున కేగెను.

౩౭-౩౮ ఇవ్విధముగా దశరథుడు మృత్యుముఖము నుండి బయటపడి తన పట్టణమును జేరి బంధుమిత్రాదులనందఱ నాహ్వానించి యథావిధిగా వివాహమహోత్సవమును జేసి యందఱను తగునటుల పూజించెను. కోసలరాజును దశరథునకుఁ దనరాజ్యము నిచ్చెను.

౩౯ ఆ కౌసల్యతోఁగూడ దశరథుఁడు రాజ్యభోగముల ననుభవించుచుండెను

ఏకదా౽జనక స్స్వర్గం దేవేంద్రం ద్రష్టు మిచ్ఛయా
గత్వా పున స్త్వాగమనే కామధేనుం దదర్శ సః॥ ౪౦

ఆశ్చర్యం తన్నమస్కారం గత్వా చ కతిచి త్పదః
విచార్య చ పునః పశ్చాద్గత్వా తాం ప్రణనామ సః॥ ౪౧

క్రుద్ధా సా౽శపదిత్యేవ మనపత్యో భవాన్భవేత్
ఇతి శప్తేన రాజ్ఞా సా ప్రార్థితా పున రబ్రవీత్॥ ౪౨

మత్ప్రసాదా త్తవ సుతా త్వేకా శీఘ్రం జనిష్యతి
విలంబేన సుతా శ్చాపి భవేయు ర్గచ్ఛతా ద్భవాన్॥ ౪౩

ఇత్యుక్తో నృపతి ర్గేహం గత్వా స్నాతాంప్రియాం పునః
మిళితో౽భూ త్తత స్సాపి సత్వరం గర్భవ త్యభూత్॥ ౪౪

దశమే మాసి వై తస్యాః కన్యారత్న మజాయత
శాంతేతి నామ భగవా న్వసిష్ఠ స్తు చకార స॥ ౪౫

క్రమా ద్వృద్ధి మవాప్తాయా శ్శాంతాయా స్తు స్వయంవరః
ఘోషితో౽భూన్నృపతినా చాయయు ర్నృపసూనవః॥ ౪౬

రామః పరశుధారీ స న్నాయయౌ తత్స్వయంవరే
సర్వే పలాయితా స్సద్యః తదా నృప మువాచ సః॥ ౪౭

౪౦ ఒకప్పుడు దశరథుఁడు దేవేంద్రునిఁ జూచుటకు స్వర్గమునకేగి తిరిగి వచ్చుటలో స్వర్గసమీపమునందే, కామధేనువును జూచెను.

౪౧ కాని, దశరథుడు కామధేనువునకు నమస్కరింపకుండఁగ కొంత దూరమేగి, శపించునను భయముతో వెనుకకుఁ దిరిగివచ్చి కామధేనువును నమస్కరించెను.

౪౨ నీవు, సంతానహీనుఁడవు కాఁగలవని కామధేనువు కోపముతో దశరథుని శపించెను. ఇట్లు దశరథుఁడు శపింపఁబడి కామధేనువును బహువిధముల ప్రార్థించెను.

౪౩ అప్పుడు కామధేను వనుగ్రహించి రాజుతో నిటులఁ జెప్పెను. నా యనుగ్రహముచే నీకొక స్త్రీసంతానము శీఘ్రములోఁ గలుగఁగలదు. శృంగముచేఁ బుత్త్రులు కలుగుదురు నీవు వెళ్ళుము) అని చెప్పెను.

౪౪ ఇటులఁ గామధేనువు చెప్పినపిమ్మట దశరథుఁడు తన గృహమునకేగెను. ఋతుస్నాతయైన కౌసల్యను దశరథుఁడు కలియఁగా వెంటనే యా కౌసల్య గర్భవతి యయ్యెను.

౪౫ ఆ కౌసల్యకు పదియవమాసమున నొకకన్యారత్నము కలిగెను. పూజ్యుఁడగు వసిష్ఠుఁడు కౌసల్యాపుత్త్రికకు శాంతయను నామకరణముఁ జేసెను.

౪౬ క్రమముగా శాంతయను కన్యక వృద్ధినొందెను. ఆ కన్యకకు వివాహసమయము వచ్చినందున దశరథుఁడు స్వయంవరమును చాటింపగా రాజపుత్త్రులందఱు స్వయంవరమునకు వచ్చిరి.

౪౭ పరశురాముఁడు గండ్రగొడ్డలిని ధరించి యా స్వయంవరమునకు రాఁగా నా జమదగ్నిపుత్త్రునిఁ జూచి రాజులందఱు భయముచేఁ బారిపోయిరి. అప్పుడు పరశురాముఁడు దశరథునిఁ జూచి యివ్విధముగఁ బలికెను.

మహార్ఘ్యమే ప్రపాతవ్యా కన్యేయం వరవర్ణినీ । నోచే
త్త్వాం నాశయిష్యామి తుష్ట్వా రామాయణాపునః॥ ౪౮
అనపత్యోఽఙ్గరాజోఽపి సఖా దశరథస్య తు
తదా నృపం ప్రార్థితవాన్ కాన్తాంకృత్రిమపుత్రికాం॥ ౪౯

కన్యాం దశరథో రాజ్ఞా రోమపాదేన యాచితః
అపత్యకృత్రికాం రాజ్ఞే రోమపాదాయ తాం దదౌ॥ ౫౦
తదాది తస్యా మేకోఽపి నాభవత్పుత్రికః స్థిరం॥ ౫౧
ఏతస్మిన్నంతరే రాజ్ఞా మాగధేన తు పత్రికా
సంప్రేషితాఽజపుత్రాయ స్వకన్యాశుభమాదికా॥ ౫౨

కౌసల్యా తాం నిశామ్యాఽశు తదా దశరథం పతిం
ప్రోత్సాహయిత్వా సుభగా ప్రేషయామాస తత్పురీం॥
తత్ర గత్వా దశరథ స్స్వయంవరసభాం గతః ౫౨-౫౩

స్వయంవరసభాం సర్వే రాజపుత్రా స్సమాగతాః॥
మాగధేశసుతా సాపి సుమిత్రా స్వసఖీయుతా
సభాస్థలం గతా పాణౌ పుష్పమాలాం ధరంత్యథ॥ ౫౪

వృద్ధదాసీ రాజవంశపరిజ్ఞానవతీ తదా ।
ఏకైకనృపసాన్నిధ్యం నీత్వా కన్యా మబోధయత్॥ ౫౫

కన్యే మహా నయం రాజా కాలింగో బహుకోశవాన్
నైకజాయాసమప్రీతిః యదీచ్ఛసి నృపం వృణు॥ ౫౬

౪౮ ఓ దశరథుఁడా! యీ కన్యను మహర్షికీయుము. అటులనీయనిచో నన్ను వశింపఁజేసెదనని పరశురాముఁడు చెప్పి తిరిగి వెళ్ళిపోయెను.

౪౯ దశరథునకు మిత్రుఁడైన యంగదేశరాజగు రోమపాదుడు సంతానహీనుఁడైనందున శాంతను దనకు దత్తగా నీయుమని దశరథమహారాజును ప్రార్థించెను.

౫౦ రోమపాదుఁ డివ్విధముగ దన్నుఁ బ్రార్థింపగా దశరథుఁడు తన కుమార్తెను రోమపాదునకు దత్తుగా నిచ్చెను.

౫౧ అది మొదలు కౌసల్యయందు సంతానము చిరకాలపర్యంతము కలుగకపోయెను

౫౨ ఈ సమయమున మగధరాజు తన పుత్త్రికకు స్వయంవర మహోత్సవమును జేయఁదలచి రాజులందఱకు నాహ్వానపత్రికలను బంపుచు దశరథునకుఁగూడ నాహ్వానపత్రికఁ బంపెను.

౫౨.౫౩ కౌసల్య మగధరాజు పంపిన శుభపత్రికను జూచి, యప్పుడు వెంటనే దశరథునిఁ బ్రోత్సహించి మగధరాజ పట్టణమును గూర్చి పంపెను. అక్కడకు వెళ్ళి దశరథుఁడు స్వయంవరసభ కేగెను.

౫౪ రాజపుత్త్రులందఱును స్వయంవరసభను గూర్చి వచ్చిరి. మగధరాజపుత్త్రికయగు సుమిత్రయు పుష్పమాలికను హస్తమునందుంచుకొని చెలికత్తెలతోఁగూడ సభాస్థలమునకు వచ్చెను.

౫౫ రాజవంశములను గుర్తెఱిగిన యొక వృద్ధదాసి, సుమిత్రాదేవిని ప్రత్యేకముగ రాజపుత్రుల సన్నిధానమునకుఁ దీసికొనివెళ్ళి యామెకు నిటులఁ జెప్పెను.

౫౬ ఓ రాజపుత్రి! ఈ కళింగదేశపు మహారాజు బహు ధనవంతుఁడును భార్యలందఱియందును సమమైన ప్రేమభావము గలవాఁడునై యుండెను. నీ కిష్టమైన వరింపుమనెను.

ఇత్యుక్త్వా మాగధీ క్షాత్రీ పురకస్తామచోదయత్॥ ౫౮

వంగరాజాంతికం నీత్వా రాజపుత్రీం తు చేటికా
బోధయామాస తస్యాథ బహుపుత్రీ ధనాఢ్యతాం॥ ౫౯

తదాశయజ్ఞా కన్యా సా పురకస్తామచోదయత్॥ ౫౯-౪

క్రమాచ్చేటీ దర్శయంతీ రాజపుత్ర్యై బహూన్ నృపాన్
బోధయంతీ చ తద్వృత్తం వినా యాజసుతాంతికం॥ ౫౯-౪

చేటీ ప్రాహ సుమిత్రాం చ రాజాఽయం రఘుపౌత్రకః
అజపుత్ర స్సార్వభౌమ స్సశైలవనభూపతిః ।
నామ్నా దశరథో లోకే ఖ్యాతకీర్తిర్గుణాధికః॥ ౬౦-౬౧

ఇతి సంబోధితా కన్యా । మాగధీ పుష్పమాలికాం
నిక్షిప్య కంఠే రాజ్ఞ స్తు వవ్రే దశరథం తదా॥ ౬౨

తయా సుమిత్రయా సాకం సమాగత్య నిజం పురం
బుభోజ సర్వసౌఖ్యాని చిరం దశరథ స్తతః॥ ౬౩౪

౫౬ ఇవ్విధముగ వృద్ధదాసి చెప్పగ నామెభావమును గ్రహించి ముందు బాగ నడువుమని ప్రోత్సహించెను. (అనగా కళింగరాజునకు బహు భార్యలుండినట్లు గ్రహించి ముందుకు నడువుమని ప్రోత్సహించెనని భావము.)

౫౭ పిమ్మట వృద్ధదాసి రాజపుత్త్రికను వంగరాజసమీపమునకుఁదీసికొని వెళ్ళి యతడు బహుధనాఢ్యుఁడును బహుపుత్త్రుడునై యుండెనని యామెకుబోధించెను.

౫౮½ ఆ దాసియొక్క యభిప్రాయమును సుమిత్రగుర్తెఱిఁగి ముందుకు నడువుమని దాసినిఁ బ్రేరేపించెను.

౫౯½ ఇట్లుక్రమముగ నారాజపుత్రికకు రాజులనందఱను జూపించుచు వారలవృత్తాంతములను దెల్పుచు దశరథుని సమీపమునకుఁదీసికొని వెళ్ళెను.

౬౦½ ఆదాసి సుమిత్రనుజూచి యివ్విధముగఁ బలికెను. ఓ రాజపుత్రి ఈ దశరథుఁడు సార్వభౌముడును పర్వతారణ్య సహితమగు భూమి కంతకు ప్రభువును లోకప్రసిద్ధమైన కీర్తిగలవాడును గుణాధికుఁడునై యుండెను. ఇతఁడు రఘుమహారాజపౌత్త్రుడు. అజమహారాజ పుత్త్రుడు నీ కిష్టమైన వరించుము నెను.

౬౧ ఇవ్విధముగనాదాసి చెప్పఁగా సుమిత్రాదేవి చేతిలోనిపుష్పమాలికను దశరథ మహారాజుయొక్క కంఠమునందుంచి యతనిని వరించెను.

౬౩ పిమ్మట దశరథుడు సుమిత్రాదేవితోఁగూడ నిజపురమగు సాకేత పురికి వచ్చి యామెతోఁగూడి సకల సౌఖ్యముల ననుభవించెను.

* పరంతు సంతతిం తస్యాం న లేభే జనుత శ్చిరం
తార్తీయీకర్ణ ముక్త్యర్థ మథ చింతాం గతో నృపః॥ ౬౦

తత్కాలే బ్రహ్మపుత్రస్తు నారదో మునిసత్తమః
వాదయన్మహతీం వీణా మయోధ్యాం ప్రవివేశ సః॥ ౬౧

రాజా దశరథ స్తం హి పూజయామాస భక్తితః
సింహాసనే మహాదివ్యే సన్నివేశ్య యథావిధి॥ ౬౨

రాజాశ్లో॥ పాతాళే బ్రహ్మలోకే వా కించిచ్చిత్రం ప్రవర్తతే౽నవా ౬౩

---

* పుత్రోత్పత్తేశ్చ ఋణ నివర్తకత్వం నరకోద్ధార కత్వం ఉత్తమలోక ప్రాపకత్వా వంశాభి వృద్ధికరత్వం చ శ్రుతావుక్తం । ఋణ నివర్తకత్వేతావత్, జాయమానో వై బ్రాహ్మణ స్త్రిభిః ఋణవాన్ జాయతే, బ్రహ్మచర్యేణ ఋషిభ్యో యజ్ఞేన దేవేభ్యః ప్రజయా పితృభ్యః ఏష వా అనృణో యః పుత్రీ ఇతి, నరకోద్ధారకత్వేచ పున్నామ్నో నరకాత్త్రాయత ఇతి పుత్రఇతి, ఉత్తమలోక ప్రాపకత్వే చ నా పుత్రస్యలోకో౽స్తీతి । వంశాభివృద్ధి కరత్వే చ ప్రజాతం తుం మావ్యవచ్ఛేత్సీః, ఇతి । ఏతాదృశః పుత్రోనాభూదితి దశరథః విచారయామాస॥

౬౪ కాని దశరథునకు సుమిత్రా దేవియందును సంతానము కలుగనందున మూడవ ఋణముయొక్క విముక్తిఁ గూర్చి (అనఁగా పితృఋణమును దీర్చు నుపాయము లేక పోయెనని) యొకదినమున విచారింపఁ జొచ్చెను.

౬౫ అట్టిసమయమున బ్రహ్మపుత్త్రుఁడగు నారదమహర్షి మహతియను పేరుగల వీణను వాయించుకొనుచు నయోధ్యాపురికి వచ్చెను.

౬౬ దశరథమహారాజు నారదమహర్షిని సింహాసనమునందుఁ గూర్చుండఁ బెట్టి యథావిధిగ భక్తితోఁ బూజించి యీ క్రిందివిధముగఁ బ్రశ్నించెను.

౬౭ ఓ నారదా, భూలోకమునందుఁగాని పాతాళలోకమునందుఁగాని బ్రహ్మలోకమునందుఁగాని క్రొత్తవిశేషములున్నచోఁ జెప్పుమని యా

---

* పుత్త్రోత్పత్తివలన ఋణనివృత్తియు నరకోత్తీర్ణతయు నుత్తమలోకప్రాప్తియు వంశాభివృద్ధియు కలుగునని శ్రుతియందుఁ జెప్పబడెను. ఋణనివృత్తి విషయమై యిటులఁ జెప్పఁబడెను. (ఏమన) బ్రాహ్మణుఁడు మూడుఋణములతోఁ బుట్టుననియు నామూడుఋణములలో ఋషిఋణము బ్రహ్మచర్యముచేతను దేవతాఋణము యజ్ఞములచేతను పితృఋణము పుత్త్రోత్పత్తిచేతను దీర్చవలయుననియు, ఎవఁడు పుత్త్రవంతుఁడో వాఁడే పితౄణవిముక్తుఁడగుననియు (చెప్పబడినది) నరకోత్తీర్ణత విషయమున (పున్నామ నరకమునుండి రక్షించువాఁడు గాన పుత్త్రుఁడను శ్రుత్యర్థము ప్రమాణము. పుత్త్రునివలన నుత్తమలోకప్రాప్తి కలుగు ననువిషయమున (పుత్త్రులు లేనివానికి నుత్తమగతులు లేవు) అను శ్రుత్యర్థము ప్రమాణము వంశాభివృద్ధి పుత్త్రునివలనఁ గలుగు ననువిషయమున (సంతాన తంతువును తెంపకుము) అను నుపనిషద్వాక్యము ప్రమాణము. ఇట్టిశ్రేయస్సాధనభూతుఁడగు పుత్త్రుఁడు కలుగకపోయెనని దశరథుఁడు విచారించుచుండెను.

1 నారదః॥ బ్రహ్మలోకాదహం ప్రాప్తః పృథివీం శృణు భూపతే।
సర్వే విలోకితా దేశాః నరనారీ ప్రపూరితాః ౬౭

యథా దృష్టా మయా రాజన్కన్యా కేకయభూపతేః
నైవ దేవీ న గంధర్వీ తథా సా కిల వర్తతే॥ ౬౮

అహో మత్స్యపతే రాజ స్త్వహం గత్వా వ్యలోకయం
తస్యా హస్తే మయా దృష్టా రేఖా హస్తగతా స్తథా॥ ౬౯

తాం దృష్ట్వా శీఘ్రముత్థాయ ప్రాప్తోస్మి చ తవాంతికం
తస్యాః పాణించ గృహ్ణీష్వ యత్నేన ఖలు భూమిప॥ ౭౦

తస్యాం పుత్రో యశస్వీ చ మహాజ్ఞానీ మహాతపాః।
భవిష్యతి మహారాజ తవ పుత్రో న సంశయః॥ ౭౧

శ్రావయిత్వా తు రాజానం దేవర్షిః పరమద్యుతిః
బ్రహ్మలోకంయయౌ ధీమాన్ నృపమామంత్ర్య వై తదా॥ ౭౨

రాజా దశరథ స్తాం హి మావేశా ప్రతిమాం భువి।
శ్రుత్వా శుశోచ లాభార్థం కథం ప్రాప్స్యామి తాం ప్రియాం॥ ౭౩

ఇత్యాశ్చర్యరామాయణే
షష్ఠస్సర్గస్సమాప్తః

---

1. మ గ్రంథేషు రామాయణే

౨౭ నారదుఁడిప్పుడివ్విధముగఁబలికెను. ఓ దశరథా! నేను బ్రహ్మలోకమునుండి భూలోకమును బొంది స్త్రీ పురుషులచేఁబూజితములైన యీ భూమండలములోని దేశములన్నియుఁ జూచితిని.

౨౮ ఓ రాజా! కేకయరాజపుత్త్రికయగు కైకేయివంటి సౌందర్యవతిని దేవతా స్త్రీలలోఁగాని గంధర్వస్త్రీలలోఁగాని నేను జూచియుండలేదు.

౨౯ ఓరాజా! నేను అశ్వపతి మహారాజ గృహమునకు వెళ్ళినప్పుడు వానిపుత్త్రికయగు కైకేయియొక్క హస్తమును హస్తగత రేఖలను జూచితిని.

౩౦ ఆ కైకేయినిఁజూచి నీసమీపమునకు శీఘ్రముగా వచ్చితిని. ఆమెను నీవు ప్రయత్నము చేసి వివాహమాడుము.

౩౧ ఆ కైకేయియందు మహాజ్ఞానియును మహాయశస్సంపన్నుఁడునగు కుమారుఁడు నీకు కలుగఁగలఁడు సందియములేదు.

౩౨ గొప్పతేజస్సు జ్ఞానము గలిగిన నారదమహర్షి దశరథమహారాజునకుఁ బైవిధముగ కైకేయీ వృత్తాంతమును వినిపించి తదనుజ్ఞచే బ్రహ్మలోకమును గూర్చి వెళ్ళిపోయెను.

౩౩ దశరథుఁడు నారదమహర్షి వలనఁ గైకేయి, సౌందర్యమున నసమానురాలని విని యాకైకేయిని నేనెట్టుల భార్యనుగాఁ బొందఁగలను. నాకెట్లు లభ్యమగునని విచారింపఁదొడగెను.

ఆశ్చర్యరామాయణమున నాఱవ సర్గము ముగిసెను.

సప్తమసర్గప్రారంభః

అథతత్రాగతా రాజ్ఞ స్సమీపం దేవయోగినీ।
తయా పృష్టో మహారాజః కిం త్వం ధ్యాయసి భూమిప॥ ౧

రాజోవాచ।శ్లో॥ఇదానీం నారదో దేవి హ్యాగతో మమసన్నిధేః
తేన రూపం హి కైకేయ్యాః మమ సర్వం నివేదితం॥ ౨

కథం ప్రాప్స్యామ్యహం తావ దితి శోచామి పండితే। ౩

యోగినీ॥శ్లో॥మోహినీ నరనారీణాం రూపిణీ జనహారిణీ।
ప్రాపయామి మహాభాగ కైకేయీం తవ సన్నిధిం॥ ౪

ధైర్యం కురుమహారాజ మాతిభావే మయుస్థితే।
పరంతు శృణు కాకుత్స్థ సతాం ధర్మో న చేదృశః॥ ౫

తస్మా త్తస్యాస్స్వయానార్థంవివాహార్థం యతామ్యహం।
రాజ్ఞా సభాజితా సాపి యయా శీఘ్రం చ యోగినీ॥ ౬

సాహి స్వల్పేన కాలేన ప్రాప్తా కేకయపత్తనం।
నాగరైః పూజ్యమానా సా నరస్త్రీ రేవసత్తదా॥ ౭

సప్తమసర్గప్రారంభము

౧ అనంతరము యోగినియొక్కతె దశరథునిసమీపమునకు వచ్చి శత్రు దేనినిగూర్చినీవు విచారించుచుంటివో చెప్పుమని దశరథునిఁ బ్రశ్నించెను.

౨ దశరథుఁడిట్లుఁ జెప్పనారంభించెను. ఓ యోగిని! ఇంతకుముందు నారదుఁడు నా యొద్దకువచ్చి కైకేయీ సౌందర్యమునుగూర్చి వర్ణించి చెప్పెను.

౨౪ ఓ పండితురాలా! ఆ కైకేయి నాకెట్లు లభ్యమగునని విచారించు చుంటినని దశరథుఁడు యోగినితోఁ జెప్పెను.

౩౪ యోగిని దశరథునితో నిట్లుఁ జెప్పనారంభించెను. ఓ దశరథుఁడా స్త్రీపురుషాదులను మోహింపఁజేయు సమర్థత నాకుఁగలదు. మఱియు నేను జనుల నాకర్షింపఁగల శక్తిగలదానను. కైకేయిని క్షణకాలములో నీ యొద్దకుఁ దీసికొని రాఁగలను.

౪౪ ఓ దశరథ మహారాజా! నేను దూతికగానుండఁగా, నీకువిచారమేల? ధైర్యముగా నుండుము, కాని యీపని సత్పురుషులకు సమ్మతము కానేరదని తెలిసెదను నేను చెప్పునది వినుము.

౫౪ రహస్యముగా నామెను దెచ్చి వివాహముచేసికొనుట సజ్జనవిరుద్ధము కాన నామెకును నీకును వివాహమగునటుల నేను యత్నించెదను. ఇవ్విధముగఁ జెప్పి దశరథునిచేఁబూజింపఁబడి తదనుమతిచేఁ గేకయ పట్టణమునకుఁ బ్రయాణము య్యెను.

౬౪ ఆ యోగిని స్వల్పకాలములోనే కేకయపత్తనమునకు వెళ్ళి యొక సరోవరతీరమునఁ దపము చేయుమన్న దానివలె నటించుచు నగర వాసులచేఁ బూజింపఁబడుచుండెను.

కైకేయీ స్నాతు మాయాతా కదాచి చ్ఛేటికావృతా।
సుతా మశ్వపతే ర్దృష్ట్వా లేభే సా పరమాం ముదం॥ ౭

కన్యా సాఽశ్వపతేః పుత్రీ స్నాత్వా ప్రాప్తా చ యోగినీం।
సత్వా పురఃస్థితా భక్త్యా యోగినీ సాఽవదచ్చ తాం॥ ౮

రాజలక్షణసంయుక్తా రాజపత్నీ భవిష్యసీ॥ ౯

తస్యా వాక్యం నిశమ్యాథ మందహాస స్తయా కృతః।
తయా సీతా మానితా చ భవనే తు నృపస్య చ॥ ౧౦

ప్రాసాదోపరి దత్తశ్చ వాస స్తస్యా శ్శుభావహః
కదాచి త్కైకేయీం ప్రాహ యోగినీలోకమోహినీ। ౧౧

పృథివ్యా స్సాగరాంతాయాః రాజా భర్తా భవేద్యది।
తదిహ రూపస్య సాఫల్య మన్యథా వ్యర్థమేవ హి॥ ౧౨

అయోధ్యానామ విఖ్యాతా నిష్ఠో రాద్యా పురీ శుభా।
తస్యాం పుర్యాంతుభూపాలోనామ్నా దశరథో మహాన్ ౩౧

ఈదృశో యది తే భర్తా సఫలం తవ జీవితం।
ఇత్థం నివేదితా కన్యా తస్మిం శ్చేతో దధార సా॥ ౧౪

ఉదాసీనా నిరాహారా స్థితా సా నిరలంక్రియా।
సుతా కేకయరాజస్య యోగిన్యా ఉపదేశకః॥ ౧౫

౭ కైకేయి యొక్క పర్వదినమున సఖురాండ్రతోఁగూడి సరస్సులో స్నానము చేయుటకు రాఁగా యోగిని యా కైకేయినిఁ జూచి తన కార్యము సఫలమగునని సంతసించుచుండెను.

౮-౯ కైకేయియును స్నానముఁజేసి పురజనులచే సేవింపఁబడుచున్న యోగినిని దర్శించుటకువచ్చి భక్తితో నమస్కరించి వినయముతో నిల్వఁబడియుండఁగా, యోగిని కైకేయినిట్లాశీర్వదించెను. ఓ రాజపుత్రి! నీవు రాజలక్షణములు కలదానవుగాఁ గన్పడుచున్నందునఁ దప్పక సార్వభౌమునకు భార్యవు కాఁగలవని (యోగిని కైకేయితోఁ జెప్పెను.)

౧౦ ఆ యోగినివాక్యమును కైకేయి విని మందహాసము చేయుచు యోగినిని రాజగృహమునకు తీసికొనివెళ్ళి గౌరవించెను.

౧౧ ఆ యోగినికి తన మేడపైభాగమున కైకేయి నివాసము కల్పించెను. ఆమెయు నివాసమును పాత్రముగ నుండెను. ఇట్లుండ నొకప్పుడు లోకమోహినియగు యోగిని కైకేయినిగూర్చి యిట్లు పల్కెను.

౧౨ ఓ రాజపుత్రి! చతుస్సముద్రపర్యంతమగు భూమండలమును పాలించు సార్వభౌముఁడు నీకు భర్తయైనచో నీ సౌందర్యము సఫలమగును, లేనిచో వ్యర్థమగుననియెను.

౧౩ ఓ రాజపుత్రి! అట్టి సార్వభౌము డెవడుండెనని నీకు సందియ మనవసరము. అయోధ్య యను పట్టణము విఖ్యాతమైయుండెను. ఆ పట్టణమునందు దశరథుఁడను సార్వభౌముఁ డుండెను.

౧౪ ఇట్టి సార్వభౌముఁడైన దశరథుఁడు నీకు భర్తయైనచో నీ జీవితము సఫలమగునని యోగిని చెప్పఁగా, నా రాజపుత్రికయగు కైకేయి యొక్క మనస్సు దశరథునియందుఁ బ్రవేశించెను.

౧౫ యోగిని, కైకేయిమనమును గ్రహించి ఓ రాజపుత్రి! నీవు నిష్కారణముగ అన్నపానాదులను ముట్టకుండఁగ నుండుము. నీ కోరిక సఫలము కాఁగలదని యుపదేశింపఁగా నా యోగిన్యుపదేశముచేఁ గైకేయి మౌనముదాల్చి యాహారమును భుజింపక యలంకారములను ధరింపక యుండెను.

తస్యా ఆశ్య స్తు తాం దృష్ట్వా భయభీతా ఇవావసన్ ।
విలోక్య కైకయీం మాతా వచనం చేద మబ్రవీత్ ।౧౭

కిం వికృతిం గతాసి త్వం పుత్రి మే వద సత్వరం ।
శరీరే తవ కా వ్యాధి స్తాం యత్నాన్నాశయామ్యహం॥౧౮

యదా సా నోత్తరం ప్రాదా త్తదా సా యోగినీంగతా ।
సుతా మే తీవ్రదృశీం ప్రాప్తా దశాం వై కేన హేతునా॥౧౯

యోగినీ॥ అయోధ్యా వర్ణితా తస్యాః పతి ర్దశరథ స్తథా
వర్ణితో భూ న్మయా సర్వవర్ణనే రాజ్ఞిసత్తమే॥ ౧౭

తచ్ఛ్రుత్వా కైకయీమాతా గత్వా భర్తార మబ్రవీత్
రాజ్ఞా దశరథేనైవ కుమార్యాః పాణిసంగ్రహం॥
కర్తుం యతస్వ భో నాథ తచ్ఛ్రుత్వాఽభూత్సుతాయతః॥౨౦

తచ్ఛ్రుత్వా కేకయో రాజా తత్తథేత్యుక్త్వా సభాంగతః॥
మంత్రిభి స్సమువాచ ద్వే తద్వార్తాం సదసి త్వరం॥ ౨౧

మంత్రిణః॥ శ్లో॥ త స్మై కన్యాం ప్రదాతవ్యాఽనంగరూపాయ సత్వరం।ఇతి తేషాం ప్రబ్రువతాం మంత్రిష్వేకోఽవదత్తదా॥౨౨

౧౬ కైకేయి యొక్క సఖురాండ్రు కైకేయిస్థితిఁజూచి భయభీతులై యుండిరి. కేకయపత్నియును దనపుత్త్రిక స్థితిఁజూచి యువ్విధముగఁ బల్కెను.

౧౭ ఓ పుత్త్రి! నీశరీరములో వ్యాధి యేదియో చెప్పుము నీవుమౌనముతో నుండి యాహారాదులను విసర్జించుటకుఁ గారణము వ్యాధియా, లేక మఱియొక్కటియా దాపక వెంటనే చెప్పుము నీకు నేను చికిత్స చేయించెదననియెను.

౧౮ కైకేయి యెప్పుడు ప్రత్యుత్తరమును జెప్పకపోయెనో యప్పుడు కైకేయితల్లి యోగినియొద్దకు వెళ్ళి ఓ యోగిని! నా పుత్త్రికయగు కైకేయి యే కారణముచే నిట్టివికలతఁ బొందెనో జెప్పుమని యడిగెను.

౧౯ యోగిని, కైకేయి తల్లితో నిట్లుఁ జెప్పెను ఓ రాజపత్ని! నీకొమరిత నన్నే దేశములను జూచితివని యడుగగా, నేఁజూచిన దేశముల నన్నిటిని వర్ణించుచు నయోధ్యా పట్టణమును దాని ప్రభువగు దశరథుని వర్ణించితిని. అదిమొదలుకొని యెందుచేతనో నీకొమరిత వికారమును బొందియున్నది.

౨౦ కేకయపత్ని యావాక్యమును విని భర్తను సమీపించి యోనాథా! నీ కొమరితను దశరథునకిచ్చి వివాహముచేయఁ బ్రయత్నింపుము. (ఏలయన) నామెచిత్తము యోగినివలన దశరథుని గుణములనువిన్నది మొదలుకొని యతనియందే లగ్నమైయున్నది యని యూహించెదననియె.

౨౧ భార్యయొక్క వాక్యమును కేకయరాజు విని యవ్విధముగనే ప్రయత్నించెదనని చెప్పి సభాస్థలమునకేగి, సభలోని మంత్రులతోఁ దన కొమరితను దశరథునికిచ్చి వివాహముఁ జేసెదనను విషయమును జెప్పెను.

౨౨ అప్పుడు మంత్రులు కేకయరాజుతో నిట్లు చెప్పిరి. ఓ కేకయమహారాజా! మన్మథునితో సమానుఁడగు దశరథసార్వభౌమునకు కైకేయి నిచ్చి వివాహముఁజేయుట మాకుసమ్మతమని మంత్రులుకొందఱు చెప్పుచుండఁగా నప్పుడొక మంత్రి, రాజుతో నిట్లనియె.

శ్రూయతే ఖలు వృద్ధో హి రాజా దశరథః కృతీ ।
పురంధ్య స్సంతి బహ్వ్యశ్చ తస్య రాజ్ఞో మహీపతేః॥ ౨౩

కథం దేయా హ్యపుత్రాయ బహుపత్నీయుతాయ చ ।
తదా ప్రోవాచ గర్గస్తు విప్రో రాజపురోహితః॥ ౨౪

సత్రం కృతం కుబేరేణ శ్రీహరేః ప్రీతికామ్యయా ।
తస్మిన్ యజ్ఞే ఋషిగణా శ్శంకరం ప్రాబ్రువం స్తదా॥ ౨౫

గంగాధర నమ స్తుభ్యం సర్వం జానాసి తత్త్వతః ।
రావణో రాక్షసైస్సార్థం కదా నాశం వ్రజిష్యతి॥ ౨౬

శివః॥ శ్లో॥ అయోధ్యాయాం మహాపుర్యాం రాజా దశరథో వసేత్
తస్య పత్నీ సుమిత్రా చ కౌసల్యా భానుమంతజా॥
అపరా కైకయీనామ తాసు పుత్రా మహాబలాః
భవిష్యంతి హి చత్వారః తేషాం జ్యేష్ఠో హరిః స్మృతః॥ ౨౭-౨౮

ఇతి వృత్త మహం యజ్ఞే హ్యశ్రౌషం త్ర్యంబకాత్పురా
తస్మాద్దైక్ష్వాకవే దేయా కన్యేయం భో నరేశ్వర॥ ౨౯

రాజా॥ గత్వాయోధ్యాం ప్రకర్తవ్యో వివాహస్తు త్వయా ద్రుతం
కైకేయ్యా స్తస్య భూపస్య సమయేన త్వయానఘ॥ 30

కైకేయ్యాం మమ పుత్ర్యాం యః రాజ్ఞః పుత్రో భవిష్యతి
రాజ్యం తస్మై ప్రదేహీ త్వం సత్యేనానేన గృహ్యతాం॥ 30

౨౩౪ ఓ కేకయమహారాజా! దశరథమహారాజు, కడువృద్ధుడని వినుచుంటిమి ఆరాజునకు బహుభార్యలుండిరని కూడ వినుచుందుము.

౨౪౪ మఱియు సంతానములేకపోవుట, బహుభార్యలుండుట, యనుదోషద్వయముకల దశరథునకుఁ గైకేయినెటుల నిచ్చెదవు; అని యొక మంత్రి చెప్పఁగా, నప్పుడు కేకయరాజపురోహితుఁడగు గర్గమహర్షి రాజుతో నిట్లు పలికెను,

౨౫౪ ఓ రాజా! పూర్వమునందు కుబేరుఁడు శ్రీహరికి ప్రీతిని గొల్పుటకు సత్రయాగమును జేసెను. ఆయాగమునందు మహర్షులు శంకరుని గూర్చి యిటులఁ బల్కిరి,

౨౬౪ ఓ మహేశ్వరుడా! నీకు నమస్కారము నీవు సర్వమును నెఱుగుదువు. రాక్షససహితముగా రావణుఁడెప్పుడు నశింపఁగలఁడు (అని ఋషులు శంకరునడిగిరి)

౨౭-౨౮ పరమేశ్వరుఁడు మహర్షులతో నప్పుడిటులఁ జెప్పెను అయోధ్యాపట్టణమున దశరథుఁడను మహారాజుఁడును వానికిఁ గౌసల్య సుమిత్ర కైకేయి, యను మువ్వురు భార్యలుందురు. దశరథునకు మువ్వురియందును నలుగురు కొమరులు గలుగుదురు, వారిలో జ్యేష్ఠుఁడగు రాముఁడు రావణుని సంహరింపఁగలఁడు, (అని శంకరుఁడు చెప్పెను.)

౨౯౪ ఈ విధముగ నేను పూర్వమునందు శివునివలన వినియుంటిని ఆకారణమువలన, ఓ కేకయరాజా! నీ కొమరితను నిక్ష్వాకువంశీయుఁడగు దశరథునకిమ్ము, (అని గర్గమహర్షి, రాజుతోఁ జెప్పెను)

౩౦౪ కేకయరాజు, గర్గమహర్షితో నిటులఁ జెప్పెను ఓ గర్గమహర్షీ! నీవయోధ్యకేగి కైకేయీ దశరథులకుఁ బ్రతినపూర్వముగ పెండ్లి రాయబారమును జరుపుము.

౩౧౪ ఓ గర్గమహర్షి! ఆ దశరథుఁడు నాపుత్త్రికయగు కైకేయియందుఁ గలిగిన కొమరునకు రాజ్యమిచ్చునటుల వానిచే శపథముఁ జేయించి కైకేయిని వివాహము జేసుకొనునట్లు నేర్పరుపుము అని కేకయ రాజు పురోహితునితోఁ జెప్పెను.

1 గర్గః॥ గమిష్యామి మహారాజ నగరం ప్రతి భూపతే
వివాహం కారయిష్యామి పుత్త్రాన్ప్రస్తే సమయేన తు॥ ౩౨

రాజాజ్ఞయా తు గర్గోపి సాకేతం నగరం గతః
దదర్శానుకుం రాజా సంపూజ్య మునిమబ్రవీత్॥ ౩౩

సాంప్రతం జన్మసాఫల్యం జాతం మే భవదాగమాత్
భువ్యటంతి మహాత్మానో పునంతో౽ఖిలం జగత్॥ ౩౪

గర్గః॥ శ్లో॥ యశసా తవ హే రాజన్ కర్ణౌ పూర్ణౌ మమానఘ
నేత్రయోః స్వఫలార్థాయ సన్నిధిం గతవానహం॥ ౩౫

ఆశయా చాగతో రాజన్నహం దూరాత్త్వదంతికం
పూర్ణాం కురు మమాశాంచ వదాన్యానాం శిరోమణే॥ ౩౬

రాజా॥ శ్లో॥ తద్వైవాహం కరిష్యామి ప్రాణైరర్థైశ్చ
సాధయే॥ ౩౭

గర్గః॥ శ్లో॥ ప్రేషితో౽హం నరేంద్రేణ కాశ్మీరస్యాధిపేన తు
తుభ్యం దాస్యతి కన్యాం స్వాం సమయేన నరాధిపః॥ ౩౮

సమయం శ్రుణు భో రాజన్ రాజ్ఞస్తస్య మహాత్మనః
కైకేయ్యాం మమ కన్యాయాం యస్తు పుత్త్రో భవిష్యతి
తస్మై త్వం రాజ్యందదాత్వేవంగృణాతు మమకన్యకాం॥ ౩౯

అనేన సమయేనాపి వివాహం కురు భూమిప॥ ౪౦

1. మార్కండేయ రామాయణే.

౩౨½ గర్గమహర్షి రాజుతో నిట్లనెను. ఓ రాజా! నే నయోధ్యాపురికేగి నీవు చెప్పినవిధముగ నే కైకేయీ దశరథులకు వివాహము నేర్పరచెదను.

౩౩½ ఆవిధముగ గర్గమహర్షి, రాజుతోఁ జెప్పి రాజానుజ్ఞను బడసి సాకేతపురికేగి దశరథుని సందర్శింపఁగా, దశరథుఁడు గర్గమహర్షిని బూజించి యిటులఁ బల్కెను.

౩౪½ ఓ గర్గమహర్షి! నీరాకచే నా జన్మము సఫలమయ్యెను. మీవంటి మహాత్ములరు పనిలేకపోయినను లోకమును బవిత్రముఁ జేయుటకై భూమియందు సంచరించుచుందురు అని దశరథుడు పలికెను.

౩౫½ అప్పుడు గర్గమహర్షి యిట్లనియెను. ఓ దశరథమహారాజా! నీకీర్తిచే నా శ్రోత్రములు పూరితములైయున్నవి. నేత్రములకుఁగూడ సాఫల్యము కలుగఁజేయుటకొరకు నీసమీపమునకు వచ్చితిని.

౩౬½ మఱియు, ఓ రాజా! నేనొక కోరికతో దూరదేశమునుండి నీదగ్గఱకు వచ్చితిని. దాతలలో శ్రేష్ఠుఁడవగు దశరథా! నా కోరికను సఫలము జేయుము (అని గర్గమహర్షి చెప్పెను.)

౩౭ గర్గమహర్షితో దశరథుఁడిట్లు చెప్పెను. నాయొక్క యాగములచేతను ప్రాణములచేనైనను నీవు కోరినకార్యమును నెరవేర్చగలనని చెప్పెను.

౩౮ గర్గమహర్షి రాజుతో నిట్లనెను. ఓ రాజా! కాశ్మీరదేశప్రభువగు కేకయరాజు తన పుత్రికయగు కైకేయిని ప్రతిజ్ఞాపూర్వకముగ నీకు నీయఁగలఁడు.

౩౯½ ఓ రాజా! ఆప్రతిజ్ఞను జెప్పెదను. కైకేయియందు నీకు గలిగిన కొమరునకు రాజ్యము నిచ్చెదనని ప్రతిజ్ఞఁజేసి యీ కన్యను గ్రహింపుమని యతని ప్రతిజ్ఞయైయున్నది.

౪౦ ఓ రాజా! ఈప్రతిజ్ఞ నంగీకరించితివేని నామెను వివాహము జేసికొనుమని గర్గమహర్షి చెప్పెను.

రాజాస్వగతం॥శ్లో॥ వివాహస్తు మమాభీష్టః వపుత్రే రాజ్యమర్పణం। యదిచేన్మమ పుత్రాశ్చ భవిష్యంతి హ్యపుత్రిణః॥ ४०५

1 తేచాపి స్వస్య వంశస్య మర్యాదాం చ కుమారకాః ।
న త్యజంతి మహాత్మాన స్తాదావిత్యాకునాకృతాం॥ ४१५

ఇతి నిశ్చిత్య రాజా చ । వసిష్ఠాదభి రాత్మవాన్
పురంధ్రీభి స్సమాలోచ్య తాభిశ్చ ప్రేరితో౽వదత్ ॥४३५

యథా వదసి భో విప్ర తథైవ కరవాణ్యహం
ఇత్యుక్త్వాజమత స్సర్వః । కాశ్మీరం ప్రతిపర్యయా। ४४५

కాశ్మీరదేశపాలేన పూజితః పరమాహతైః
చకార గ్రహణం పాణేః। కైకేయ్యా రాజపుంగవః॥ ४५५

కాశ్మీరస్య పతిః ప్రీతః పాంబర్హం దదౌ ము…
…మంథ నామపి దాసీం చ । కైకేయ్యాః ప్రీతికారిణీం॥४६५

రేమే రాజా తయా సార్ధం సంవత్సరగణా న్బహూన్
పౌలోమ్యా చ యథా దేవ స్త్వయోధ్యాయాం
తథా నృపః॥ ४८५

తస్మి న్కాలే దేవతానాం దానవానాం చ సంగరః
అభవ త్సంగరే తస్మి న్శంబరేణ జితాస్సు…ః॥ ४७५

తదా భవ ద్దేవవాణీ యత్రా…యోధ్యాపతిర్మహాన్
జయస్తత్ర నసందేహః స …నయిత …ం॥ ४८५

---

1 సత్యోపాఖ్యానే రామాయణే.

౮౧½-౮౨½ దశరథుఁడు తనలోనిట్లూహించెను కైకేయిని వివాహమాడుట నాకు సమ్మతమే కాని యామెకుఁ గలిగిన పుత్త్రునకు రాజ్యమునిచ్చుటకు శపథము చేయుట యనునది సమ్మతముగా లేదు. కాని సంతానమే లేని నాకుఁ బుత్త్రులు కలిగినచో నా కుమారులును దమ వంశమర్యాదను నతిక్రమింపరు.

౮౩½ ఇవ్విధముగ దశరథుఁడు నిశ్చయించి వసిష్ఠాదులతోడను దనభార్యలతోడను నాలోచించి వారిచేఁ బ్రోత్సహింపఁబడి గర్గమహర్షిని గూర్చి యిట్లు పల్కెను.

౮౪½ ఓ మహర్షీ! నీవు చెప్పిన ప్రకారముగాఁ గైకేయిని వివాహమాడెద నని చెప్పి దశరథుఁడు వెంటనే తనపరివారముతోఁ గేకయరాజ పట్టణమున కేగెను.

౮౫½ కేకయరాజుచేఁ బూజింపఁబడి దశరథుఁడు కైకేయిని యథావిధిగా వివాహముఁ జేసికొనెను.

౮౬½ ఆసమయమున కేకయరాజు దశరథునకుఁ బారితోషికముల ననేకములుగ నిచ్చెను మఱియు కేకయరాజు తనపుత్త్రికకుఁ బ్రేమాస్పదమైన మంథర యను దాసినిగూడ నిచ్చెను.

౮౭½ దశరథుఁడు కైకేయితోఁ గూడ, శచీదేవితో దేవేంద్రుఁడువలె నయోధ్యాపట్టణమున బహుసంవత్సరములు సుఖించెను.

౮౮ ఆ కాలమున దేవదానవులకు యుద్ధము జరిగెను. ఆయుద్ధమున దు శంబరుడను రాక్షసునిచే దేవతలు జయింపఁబడిరి.

౮౯½ అప్పుడు దైవవాణి యిట్లు వినఁబడెను. ఓ దేవతలారా? అయోధ్యాపట్టణమునకుఁ బ్రభువగు దశరథుఁడే పక్షమున నుండునో, యా పక్షమున జయముగలుగుటకు సందియము లేదు కావున నతనిని దెచ్చి కొని రండు. అని యాకాశవాణి వినఁబడెను.

1 శ్రుత్వాగిరం సుమనస స్సాకేతాధిపతిం నృపం
ఆనేతుంచ జగత్త్రాణం ప్రేషయామాస రక్షితా ॥ ౫౦

సమీరణ ప్రార్థనయా తదా దశరథో నృపః
కైకేయీసహిత స్తూర్ణం రథారూఢో వినిర్యయా ॥ ౫౧

తత్ర గత్వా దశరథ శ్చకార కదనం మహత్
శంబరోపి మహామాయాస్సంగరేతు ప్రయుక్తవాన్ ॥ ౫౨

వ్యాఘ్రరూపీ సింహరూపీ వ్యాళరూపస్తథ శంబరః
నానాభీకరరూప స్స నృపోపరి సమాయయా । ౫౩

వారయామాస మాయా స్తాః ధవళాంగ మహాత్మనా
ఉపదిష్టా స్త్వస్త్రబలా త్కైకేయీ సంగరే తదా ॥ ౫౪

ఏతస్మిన్నంతరే రాజా భిన్నాక్షం స్వరథం పునః
సంగ్రామ సంభ్రమా త్తత్ర నావిద ద్రణకౌతుకీ ॥ ౫౫

---

1. ఆనంద రామాయణే.

౫౦౪ ఆకాశవాణిని దేవతలు విని, యయోధ్యాపురీశుడగు దశరథునిఁ దీసికొనివచ్చుటకు వాయుదేవునిఁ బంపిరి.

౫౧౪ వాయుదేవుడు సాకేతపురికేగి దశరథుని రాక్షసులతో యుద్ధము చేయుటకు రమ్మని కోరగా, నా వాయుదేవుని ప్రార్థనచే దశరథుడు కైకేయీ సహితముగ రథారూఢుడై బయలుదేరెను. కైకేయి తన భర్తయైన దశరథుడు రాక్షసులతో యుద్ధమునకు వెళ్ళుచుండుటచే రాక్షసులవలన నేమిప్రమాదము వచ్చునోయని రాక్షసమాయలను దెలిసిన తానుగూడ బయలుదేరెనని యూహింపఁదగు)

౫౨౪ దశరథుడు శంబరాసురుని పట్టణమునకేగి రాక్షసులతో గొప్ప యుద్ధమును చేసెను. ఆ యుద్ధమునందు శంబరాసురుడును తన రాక్షసమాయలను దశరథునిమీదఁ బ్రయోగించెను.

౫౩౪ మఱియు శంబరాసురుడు వ్యాఘ్రరూపముతోడను, సింహరూపముతోను, సర్పాకారముతోను, మఱియు నితరములగు భయంకర రూపములతోను దశరథునిమీదికి వచ్చుచుండెను.

౫౪౪ దశరథునిసమీపమునందున్న కైకేయి, బాల్యమునందు దండ్రిగృహమునందున్నప్పుడు ధవళాంగమహర్షి పరిచర్య చేసినందున నమ్మహర్షి సంతసించి కైకేయికి రాక్షసమాయలకుఁ బ్రతిక్రియల నుపదేశించెను. ఆ ధవళాంగమహర్షిచే నుపదేశింపఁబడిన మంత్రబలముచేతను యుద్ధములో శంబరాసురుఁడు దశరథునిమీదఁ బ్రయోగించిన మాయలనన్నిటిని నివారించెను.

౫౫౪ ఈ సమయమునందు దశరథుని రథచక్రముయొక్క శీల విఱిగి పోయెను. ఆసంగతి గుర్తెఱుంగక దశరథుడు యుద్ధమునందలి వేడుకతో తొందరలో నుండెను.

* రాజ్ఞోఽన్తికే స్థితాస్సుభ్రూః కైకేయీ స్వరథం పునః
భిన్నాక్షం తు దశరథస్థ వామహస్తం నిజం పునః
అక్షస్థానే చకారాఽసు స్వపతే ర్జయహేతవే॥ ౫౬-౫౭

---

* నన్వక్షస్థానే కైకేయ్యాః హస్తనిక్షేపణే కథం తన్నభగ్న మితిచే దత్రోచ్యతే, కదాచి త్కేకయగృహం ధవళాంగముని రాగతః కేకయశ్చ నియుక్తవాన్ కైకేయీం తత్సేవార్థం. కైకేయీ చాపి బహుధా తస్య పరిచర్యాం చకార॥ శ్లో॥ గంతుకామం మునిం దృష్ట్వా వరం వవ్రేథ కైకయీ । తా మువాచ మునిస్త్వాం తు చక్రవర్తీ పరిష్యతి। తవ వామకరం వజ్రా త్కఠినం భవతి ధ్రువం । యుక్తస్త్వం వామహస్తేనాఽకరో రక్షసు నమస్కృతిం॥ ఇత్యుక్త్వా రక్షసాం మాయానాశినీశ్చ ప్రతిక్రియాః । ఉపదిశ్య చ కైకేయ్యై గతవాన్ధవళాంగక ఇతి ఆనందరామాయణాది వచన ప్రామాణ్యాత్ కైకేయ్యాః శాంబరీమాయానివారణ శక్తిః వజ్రాధిక కాఠిన్యవామకరప్రక్షేపణశక్తిశ్చ సంజాతేతి సుస్థం.

---

1 అథ జిత్వా రణే దైత్యా న్దృష్ట్వా తత్కర్మ పార్థివః
దదౌ వరౌ ద్వౌ కైకేయ్యై ... గ్రహీకృతౌ నృపే
యదా హియాచయిష్యామి త... త్వం దేహి తావితీ॥ ౫౮

---

1 ఆ॥ రా॥

*౫౬-౫౭ దశరథుని సమీపమునందున్న కైకేయి, తన రథచక్రముయొక్క శీల విఱిగినట్లు తెలిసికొని దశరథునకు ప్రమాదము లేకుండునట్లు తన వామహస్తమును చక్రముయొక్క శీలమేకకు బదులుగా నుంచి రథము పడకుండునట్లుచేసి దశరథునిఁ గాపాడెను.

---

* ౫౭. రథచక్రముయొక్క సీలమేకుకు బదులుగ గైకేయి తన వామహస్తము నుంచెనుకదా యెట్లు కైకేయియొక్క వామహస్తము విఱుగలేదని సందేహముండవచ్చును. ఈ విషయమున ఆనందరామాయణాది గ్రంథములయం దిట్లు చెప్పబడినది-కైకేయి బాలికగా నున్నసమయమున నొకప్పుడు కేకయరాజగృహమునకు ధవళాంగుడను మహర్షి రాగా నమ్మహర్షికి బరిచర్యచేయుటకు కేకయరాజు, తన పుత్రికయగు కైకేయిని నియమింపగా, నామె పరిచర్య బాగుగఁ జేసెను. పిదప ధవళాంగమహర్షి వెళ్ళుచుండగా గైకేయి, మహర్షిని వరమును గోరెను. అప్పుడు ధవళాంగుడు సంతసించి నీకు చక్రవర్తియగు భర్త రాగలడని వరమిచ్చి మఱియు నిట్లు చెప్పెను. నీవు నాకు ఎడమచేతితో నమస్కారము చేసినందున నీ వామహస్తము వజ్రముకంటెను గట్టిదగుగాక యని చెప్పి రాక్షసమాయల ప్రతిక్రియలను దత్సంబంధమైన మంత్రముల నుపదేశించి ధవళాంగుడు వెళ్ళిపోయెను. ఇట్టి యానందరామాయణాది వచనములను బట్టి కైకేయికి శంబర మాయానివారణశక్తియు వజ్రముకంటె కఠినమైన వామహస్తమును సీలమేకకు బదులుగా నుపయోగించు శక్తియు, కలిగెనని యూహింపవలయును.

౫౮-౪ అనంతరము యుద్ధములో దశరథుడు రాక్షసులను జయించ, కైకేయి తనరథము పడకుండగ తన వామహస్తమును సీలమేకుకు బదులుగా బెట్టియు, శంబరమాయలను నివారించియు, రెండువిధములఁ దన కుపకారము చేసినందున రెండువరములను గైకేయిని గోరుకొనుమన, నామె నేను కోరినప్పుడు రెండువరముల నిమ్మని చెప్పి దశరథునియొద్దనే దాచియుంచెను.

తతః పరం దశరథ శ్శంబరం హంతు ముద్యతః
నివారయామాస నృపం నారద స్తత్ర చాగతః॥ ౫౯
ద్వాపరే శంబరం భూప ప్రద్యుమ్నో నిహనిష్యతి
ఇత్యుక్త్వా థ గత స్స్వర్గం నారదో రామనామకృత్॥ ౬౦
అథాऽజపుత్ర స్స్వపురీం ప్రతి సంప్రేష్య కైకయీం
దేవేంద్రేణ సమాహూతః స్స్వర్గలోక ముపాగతః॥ ౬౧
తత్రోపవేశ్య దేవేంద్ర స్స్వార్ధ సింహాసనే నృపం
సన్మానయామాస తదా సుధర్మాయాం విశేషతః॥ ౬౨
అథాగత్య పురీం స్వీయాం । రాజా దశరథోऽనఘః
వసిత్వా స్వగృహే సర్వసౌఖ్యా న్యనుభవన్ స్థితః॥ ౬౩

అథ దశరథో దశరథసమానరథీ మహీయసా బలేనసుమనసం నామ నగరం జిగమిషయా పంకేరుహాసుతసుతం వసిష్ఠ మాహూయ నమస్కృత్య మునిదత్తానుజ్ఞః శతాక్షౌహిణీ సేనయా సహాऽరుహ్య తురగముఖ్యం చంద్రసమానశరీర మతిరోషసమావిష్టో దిష్టాంత్రశవస మారాధ్య దండయాత్రాం చకార సాధ్యోనామ స్వీయయా సేనయా వృతో దశరథాభిముఖ మాయయౌ యోద్ధుం యుద్ధం చాన్యోన్య మభూత్

మాస మేకం యుద్ధం కృత్వా దశరథ స్సం సాధ్యం జగ్రాహ, అథ సాధ్యనామానం భువో భూషణ మవ

౫౯౪ దశరథుఁడు పిమ్మట శంబరుని సంహరించుటకుఁ బ్రయత్నించు చుండఁగా, నా సమయమున నారదుఁడచటికి వచ్చి దశరథుని నివారించి యిట్లనఁ బలికెను.

౬౦౪ ఓ దశరథా ! ద్వాపరయుగమునందు శంబరాసురునిఁ బ్రద్యుమ్నుఁడు సంహరించును. కాన నీవిపుడుపేక్షింపుమని చెప్పి నారదుఁడు రామనామమునుఁ జేసికొనుచు స్వర్గలోకమున కేగెను.

౬౧౪ అనంతరము, దశరథుడు కైకేయిని తన పట్టణమునకుఁబంపి తన్ను దేవేంద్రుఁడాహ్వానించినందున స్వర్గములోకమున కేగెను.

౬౨౪ దేవేంద్రుడు దేవసభలో దశరథుని తనయర్ధసింహాసనమునందుఁ గూర్చుండఁబెట్టి విశేషముగ గౌరవించెను.

౬౩౪ అనంతరము దశరథుఁడు తన పురమునకువచ్చి స్వగృహమునందుండి సర్వసౌఖ్యముల ననుభవించుచుండెను.

౬౪౪ అనంతరము దశరథికలలో సమానరథికుడైన దశరథమహారాజు గొప్ప సైన్యముతో సుమనసమను పట్టణముమీదికి యుద్ధమునకుఁ బోదలచి బ్రహ్మపుత్త్రుడగు వసిష్ఠునకు నమస్కరించితదనుమతిఁబడసి కులదైవమగు రంగనాయకుని నారాధించి చంద్రవర్ణముగల యుత్త యశ్వమునెక్కి శతాక్షౌహిణీసైన్యముతో సుమనసనగరముమీదికి దండయాత్ర వెడలెను. సుమనసనగరాధీశుడగు సాధ్యుఁడనురాజు తన సైన్యముతో దశరథున కభిముఖముగా యుద్ధముఁజేయుటకు వచ్చెను. వారలిద్దరకు బరస్పరము యుద్ధము జరిగెను. దశరథుడు సాధ్యునితో నొకమాసము యుద్ధము చేసి వానినిబట్టుకొనెను. అనంతరము సాధ్యరాజపుత్త్రుడగు భూషణుఁడనువాడు కొలదిపరివారముతో దశరథునితో యుద్ధముచేసెను. దశరథుడు భూమికంతకు నలంకారభూతుడుగానుండిన, సాధ్యపుత్త్రుడగు భూషణునిఁ జూచి

1 లోక్యయోద్ధు మేవన్వైచ్ఛత్ కథ మేతాదృశం హన్ని
చాస్మిన్స్వతే౽స్యకథం పితాభవిష్యతి, కథం తన్మాతా,
కథ మప్రౌఢయౌవనా ప్రియాం భార్యా, అముష్యహి
పదాని నవీనతరదళదరవిందకుసుమానీవ దృశ్యంతే ప్రీతి
వర్ధనో నామపుత్రోయమ హృదయ మన్యథాకరోతీతి
మనసా వితర్క్య బాలకం గ్రహీతు మారభత, సచాపి
పరాధీనో బభూవ, సచకుమారేణసహ పరాజయఖేద
మమత్వా సుఖమధ్యువాస స దశరథోపి మాసం తత్ర
స్థిత్వా తత్పుత్రసందర్శనసుఖ మవలోక్యా౽చింతయత్.
అహో సర్వదుఃఖాపనోదనక్షమ మేతన్ముఖావలోకనం
సర్వరాష్ట్రనోపిజయః పుత్రవియోగ మనుస్మరణతో
దుఃఖాయ కేవలంభవతి॥ ౬౮౪.

శ్లో॥ వ్యర్థా జనిరపుత్రస్య రాజ్యశ్రీ శ్చనిరర్థకా
పుత్రవా న్స్మృతి మాపన్న శ్శోభతే నాసుత స్తథా॥౬౫౫.

---

1. బ్రహ్మ రామాయణే.

యుద్ధముచేయుట కిచ్ఛగింపక యిట్లు విచారించెను అయ్యో, నేనెటుల నిట్టి సుకుమారుని యుద్ధమునఁ జంపుదును వీనిఁ జంపి నచో వీని తల్లిదండ్రు లెటుల జీవింపగలరు! మఱియు నవయౌవన వతిగానుండిన యితని భార్య యెట్లు భర్తృవియోగమును సహింపఁ గలదు! ఇతని పాదములు నూతనముగా వికసించిన తామరపుష్ప ములవలె నెంతయో మృదువుగా నున్నవి. ఈ సాధ్యపుత్త్రుడు నాకును బ్రీతినిఁ గలుగజేయుచు నా హృదయమును వేఱువిధముగా మార్చుచుండెనని వితర్కించుకొనుచు, తనపైకి యుద్ధమునకు సన్న ద్ధుడైవచ్చిన యా బాలకునిఁ జంపకుండఁగఁ బట్టుకొనెను. అతఁడును పరాధీనుఁడయ్యెను బంధితుఁడైన సాధ్యునియొద్దనే తత్పుత్త్రుడగు భూషణునిఁగూడ నిర్బంధములో నుంచెను. కాని, సాధ్యుడు తన పుత్త్రుడు తనదగ్గఱ నుండుటచే దనకుఁ గలిగిన పరాజయఖేదమును మఱచి సంతోషముతో నుండెను. అదళరంగుడను, మాగమువఱకు నచ్చుటనేయుండి, సాధ్యుడు తనపుత్త్రుని జూచుకొనుచుఁ బొందు చున్న యానందమును జూచి తన మనమున నిట్లు విచారించెను ఓహో! యీపిల్లవాని ముఖదర్శనము, సమస్త దుఃఖములనుఁ బోగొట్టుటకుఁ దగియున్నది. నేను రాజుల నందఱను జయించినను నా జయము పుత్త్రులు లేని కారణముచేతను నాకు దుఃఖకరమే కాని నాకు సుఖకరము గాదని యిట్లు విచారించెను.

౭౫౪ పుత్త్రులు లేనివాని జన్మము వ్యర్థము. సంపదయు నిరర్థకము. పుత్త్ర వంతుడు మృతినొందినను శోభించును. పుత్త్రహీనుడటులఁ శోభింపడు.

స్వపుత్రైస్తు పురో గచ్ఛేద్యస్య వైశ్వానరం వహన్
స్వజనైర్నీయమానస్య మృతి రప్యుత్సవో భవేత్ ॥ ౬౬

ఇతి సంచింత్య సాధ్యం తం పృష్ట్వా పుత్రజనిం నృపః
హాయమేధాత్పుత్రజన్మ శ్రుత్వా సాధ్యముఖా త్తతః
సాధ్యం చ తత్సుతం చాపి బంధముక్తౌ విధాయ సః
అయోధ్యామగమత్ప్రీత్యా పుత్రాభావవిచారవాన్ ॥ ౬౭

అథ మంత్రిణ మాహూయ రాజా దశరథోఽవదత్ ॥ ౬౮

* జరా కృతాంతదూతీవ కర్ణమూల ముపాగతా
వంశాంకురో నాభవన్మే కిం కరోమి సుమంత్ర భోః ॥ ౭౦

---

* జరాం ప్రత్యభియుక్తైరప్యుక్తం తథాహి॥ శ్లో॥ యమమివ కరధృతదండం హరిమివ సగదం శశాంకమివ వక్రం।
శివమివ చ విరూపాక్షం జరా కరోత్యకృతపుణ్యమపి॥
గాత్రం సంకుచితం గతిర్విగళితా భ్రష్టాచదంతావళిః
దృష్టిర్నశ్యతి వర్ధతేబధిరతా వక్త్రంచ లాలాయతే।
వాక్యంనాద్రియతేచ బాంధవజనైః। భార్యా నశుశ్రూషతే హాకష్టం పురుషస్య జీర్ణవయసః పుత్రోప్యమిత్రాయతే।

ఏతాదృశదోషభూయిష్ఠా జరామముపాగతా పుత్రో నాభూదితి దశరథః విచారయామాస॥

౬౬ పుత్రవంతుడు మృతినొందినపుడు వానిపుత్రుడు అగ్నిహోత్రమును బుచ్చుకొని తండ్రిశవముముందు నడుచుచుండగా బంధువులచే నాపరింపబడి శ్మశానమునకు దీసికొనిపోబడు పుత్రవంతుడగువాని మరణమును మహోత్సవముగానే యుండును.

౬౭-౬౮ ఇట్లు దశరథుడు తన మనమున విచారించి తన నిర్బంధములో నుండిన సాధ్యుడనువానిని పుత్రోత్పత్తిసాధనము నడిగి యాతని వలన అశ్వమేధమువలన పుత్రోత్పత్తి కలుగునని విని యప్పుడు సాధ్యుని, తత్పుత్రుడగు భూషణుని, బంధవిముక్తులనుగాఁ జేసి పుత్రులులేని విచారముతో సాకేతపురమున కేగెను.

౬౯-౭౦ అనంతరము దశరథుడు తన మంత్రియగు సుమంత్రునిఁ బిలిచి * యిట్లుఁ బలికెను. "ఓ సుమంత్రుడా! మృత్యుదేవతయొక్క దూతికవలె వార్ధక్యము కర్ణమూలము నాశ్రయించెను (అనగా వెండ్రుకలు నెఱసెను.) వంశాంకురము నాకింతవఱకు లేకపోయెను. ఏమిచేయుదును అని దశరథుడు సుమంత్రునితోఁ జెప్పి మఱియు నిట్లనియె.

---

* వ్యా॥ వార్ధక్యమునుగూర్చి ప్రాచీనులగు పండితులచే నిట్లు చెప్పఁబడెను. (ఏమన) పుణ్యము చేయకపోయినను వార్ధక్యముచే మనుజుడు యముడంతవాడగును. (అనగా దండధరుడగును. కఱ్ఱ చేతికి వచ్చునని భావము.) విష్ణుమూర్తివలె గదగలవాడగును. (అనగా రోగముగలవాఁడగు నని భావము. గదయనగా రోగమనికూడ అర్థముండెను) చంద్రుడువలె వంకరగలవాడగును (అనగా ముసలితనమున వంకరలు తిరిగిపోవునని భావము) శివునివలె విరూపాక్షుడగును. (అనగా కంటిచూపు ముసలితనములో బాగుగ నుండదని భావము) మఱియు వార్ధక్యదోషము లివ్విధముగ చెప్పబడినవి, వార్ధక్యము వచ్చుటతోడనే శరీరము ముడతలుపడిపోవును. నడక తొట్రుపడును దంతము లూడిపోవును. చూపు తగ్గును. చెవుడు వచ్చును. నోటివెంట చొంగకారును. బంధువు లాదరింపరు, భార్య చెప్పినమాట వినదు. అయ్యో? యెంతకష్టము! ముసలివానికి పుత్రుడుకూడ శత్రుడై వర్తిల్లును, కాన నిట్టి దోషములకాలవాలమగు వార్ధక్యము వచ్చినదనియు, సంతతి లేకపోయెననియు దశరథుడు విచారించెను.

శీఘ్ర మానయ మే సర్వా న్గురూం స్తాన్సపురోహితాన్
తత స్సుమంత్ర స్త్వరితం గత్వా త్వరితవిక్రమః
సమానయ త్స తా న్సర్వాన్సమస్తా న్వేదపారగాన్॥ ౨౧

తాన్పూజయిత్వా ధర్మాత్మా శ్లక్ష్ణం వచన మబ్రవీత్॥ ౨౨

మమ రాజ్యసుఖం వ్యర్థం । నాభూ త్పుత్రసుఖం యతః
తదర్థ మశ్వమేధేన యక్ష్యామీతిమతిర్మమ॥ ౨౩

నిశమ్య వచనం రాజ్ఞో వసిష్ఠాద్యా మహర్షయః
సాధు సాధ్వితి తే ప్రాహుః పున స్తా న్నబ్రవీ న్నృపః॥ ౨౪

కీదృశో౽శ్వ స్తత్ర భావ్యః కో విధి స్తత్ర పూజనే
కథంహి శక్యతే కర్తుం । కే జేయా స్తత్ర వైరిణః॥ ౨౫

వసిష్ఠః॥ గంగాజలసమానేన వర్ణేన వపుషా శుభః
కర్ణే శ్యామో ముఖే రక్తః । పీతః పుచ్ఛే సులక్షితః॥ ౨౬

మనోవేగ స్సర్వగతి రుచ్చైశ్శ్రవసమప్రభః
వాజిమేధే హయః ప్రోక్తో శుభలక్షణలక్షితః॥ ౨౭

పత్రం లిఖిత్వా ఫాలే తు । స్వనామబలచిహ్నితం
మోచనీయః ప్రయత్నేన । రక్షకైః పరిరక్షితః॥ ౨౮

౧౧ "ఓసుమంత్రుఁడా! శీఘ్రముగా వసిష్ఠ వామదేవాది పురోహితులఁ దీసికొనిరమ్ము" అని దశరథుఁడు సుమంత్రునితోఁ జెప్పగా సుమంత్రుఁడు మహావేగముతోఁజని వేదవిదులగు వసిష్ఠాది పురోహితులను దీసికొనివచ్చెను.

౧౨ దశరథుఁడు తన గృహమునకు వచ్చిన వసిష్ఠాదిమహర్షుల నందఱను బూజించి మృదుమధురములగు వచనములతో వారితో నిట్లనియెను.

౧౩ ఓమహర్షులారా! నాకు బుత్త్రసుఖములేని హేతువుచే రాజ్యసౌఖ్యమును వ్యర్థమనిభావించెదను పుత్త్రసంతానముకొఱకు అశ్వమేధము చేయవలెనని తలంపు నాకుగలిగినది. మీ యభిప్రాయమేమియని దశరథుఁడు వసిష్ఠాదుల నడిగెను.

౧౪ వసిష్ఠాదిమహర్షులు దశరథుని వాక్యమును విని (బాగుబాగు) అని మహర్షులందఱు సమ్మతినిఁజూపిరి (అనగా పుత్త్రులుకలుగుదురని చెప్పిరి) అపుడు వసిష్ఠాదులను దశరథుఁడు తిరిగి ప్రశ్నించెను.

౧౫ వసిష్ఠాదిమహర్షులారా! అశ్వమేధమునకట్టిలక్షణముగలయశ్వముండవలెను! విధానమేమి! ఎట్లుచేయశక్యమగును! ఏవైరులనుజయింపవలయును వీనిని సవిస్తరముగాఁ జెప్పుఁడని యడిగెను.

౧౬-౧౮ వసిష్ఠుఁడిట్లుచెప్పెను. ఓ దశరథా! గుఱ్ఱము గంగాజలమువలె తెల్లనిరంగుగలిగి యుండవలెను. చెవులయందు నలుపు, ముఖమునందెఱుపు, తోకయందు బచ్చదనము నుండవలయును. ఆడులేకుండగ సర్వత్ర తెల్లనదిగా నుండవలెను. మనోవేగముతో సమానగమనముగలిగి యుండవలెను. వెయ్యేల? దేవేంద్రుని యశ్వమగు నుచ్చైశ్శ్రవముతో సమానముగా నుండవలెను. పైన చెప్పబడిన శుభలక్షణములుగల యశ్వము, అశ్వమేధమునకు నుపయోగించును.

౧౯ ఆ యశ్వముయొక్క లలాటమునందున నామాక్షరములతో గూడిన పత్రమును గట్టి రక్షకభటుల సహాయముతో నాయశ్వమును విడిచిపెట్టవలయును.

యత్ర గచ్ఛతి యజ్ఞాశ్వ స్తత్ర గచ్ఛంతు రక్షకాః
యస్తం బలా న్నిబధ్నాతి స్వవీర్యబలదర్పితః
తస్మా త్త్వసభ మానేయః। పరిరక్షాకర్తై ర్హయః॥ ౯

కర్త్రా తావ త్సుధియా స్థాతవ్యం నియమా దిహ
మృగశృంగధరో భూత్వా బ్రహ్మచర్యసమన్వితః।
వ్రతం పాలయమానశ్చ। యావద్వర్షం వ్యతిక్రమేత్ ।
తావ ద్దీనాంధకృపణాః పరితోష్యా ధనాదిభిః॥ ౧౦-౧౧

అన్నం తు బహుశో దేయం ధనం వా భూరి దీయతాం
యద్య త్ప్రార్థయతే ధీమాం స్తత్త ద్దద్యా న్నృపా
లకః॥ ౧౨

ఏవం యః కురుతే కర్మ యజ్ఞ స్సంపూర్ణతాం గతః
కరోతి సర్వపాపానాం నాశనం రిపునాశన॥ ౧౩

తస్మా ద్భవా న్సమర్థోసి। కరణే పాలనేఽధ్వనే
కృత్వా కీర్తిం సువిపులాం పావయాన్యా స్సజనా న్నృప॥ ౧౪

దశరథః॥ విలోకయ ద్విజశ్రేష్ఠ వాజిశాలాం మమాఽధునా
తాదృశా స్సంతి నో వా శ్వాః శుభలక్షణలక్షితాః॥ ౧౫

ఇతి శ్రుత్వాఽపి తద్వాక్యం వసిష్ఠః కరుణాకరః
ఉత్తస్థౌ వీక్షితుం సర్వాః యాగార్హా న్వాజిన శ్శుభాన్॥ ౧౬

౮౯ ఆ యజ్ఞాశ్వము ఎక్కడికి వెళ్ళిన నక్కడకు రక్షకభటులు దాని ననుసరించి వెళ్ళవలయును. ఎవరైనా యశ్వమును బలాత్కారముగా బట్టుకొనునో వానిని జయించి యశ్వమును రక్షకభటులు తీసికొని రావలయును.

౯౦-౯౧½ యాగము చేయువాడు సంవత్సరకాలము లేడికొమ్ములను ధరించి బ్రహ్మచర్యమును జరుపుచు నియమముతో నుండవలయు. సంవత్సరకాలమంతయు దీక్షలోనుండి దీనులను గ్రుడ్డివాండ్రను మఱియు నితరులకందఱకు ధనము మొదలగువానిచే సంతోషమును జేయవలయును.

౯౨½ అన్నదానము విశేషముగా జేయవలయును. ధనముకూడ విశేషముగా దానము చేయవలెను. ఎవడు దేని నడిగిన దానినంతయు నిచ్చుచుండవలయును.

౯౩½ ఓ దశరథా! పైవిధముగా నెవడు యజ్ఞమును సంపూర్తిగ జేయునో వాని సర్వపాపములు నశించును.

౯౪½ "ఓ దశరథా! నీవు యజ్ఞమును జేయుటకును లశ్వమును బాలించుటకును బెద్దలను బూజించుటకును సమర్థుడవు. యాగమునుజేసి కీర్తిని సంపాదించి యితరులనుగూడ పవిత్రము చేయుము" అని వసిష్ఠుడు దశరథునితో జెప్పెను.

౯౫½ దశరథుడు తిరిగి వసిష్ఠునితో నిట్లు ప్రశ్నించెను. "ఓ వసిష్ఠ మహర్షీ! నీవు అశ్వశాలను బరీక్షింపుము; అశ్వమేధమునకు దగిన శుభలక్షణములుగల యశ్వములు అశ్వశాలలో నుండినవో లేవో చూడు" మని దశరథుడు వసిష్ఠునితో జెప్పెను.

౯౬½ దయాసముద్రుడగు వసిష్ఠుడు దశరథుని వాక్యమును విని వెంటనే యాగాశ్వములను జూచుటకు లేచి యశ్వశాలకేగెను.

1 దృష్ట్వా వసిష్ఠ స్తు హయా న్రాజాన మిద మబ్రవీత్
హయమేధక్రతో ర్యోగ్యా న్వాహాంస్తే బహుశ శ్శుభా౯

పశ్యతో ర్నేత్రయో ర్మేద్య తృప్తి ర్నాస్తి రఘూత్తమ
సరయ్వా శ్చోత్తరే తీరే యజ్ఞభూమి ర్విధీయతాం ౮౮

సంభారా స్సంభ్రియంతాం చ తురగ శ్చ విముచ్యతాం
ఫాలే బధ్వా పట్ట మేకం స్వనామాంకోపశోభితం
ఇత్యుక్త్వా థవసిష్ఠ స్తు స్వాశ్రమం గతవా నభూత్
సర్వేమహర్షయ స్తస్య సంకల్పం చాశ్వమేధికం
శ్లాఘయిత్వా స్వస్వ పదం గతా దశరథాజ్ఞయా
రాజాపిసర్వసంభారా౯ సంసిద్ధాంస్తుచకారసః॥౮౯-౯౦-౯౧

ఇత్యాశ్చర్యరామాయణే సప్తమ స్సర్గ స్సమాప్తః

1. పా॥ రా॥

౨౪-౨౮ వసిష్ఠుడశ్వశాలలోని గుఱ్ఱములను జూచి దశరథునితో నిట్లు బలికెను. ఓదశరథా ! నీ యశ్వశాలలో యాగార్హములగు గుఱ్ఱము లనేకములుండెను. ఆగుఱ్ఱములను జూచిన నానేత్రములకు తనివి తీర లేదు (ఇంకను జూడవలెననియే కోరిక యుదయించుచున్నదని భావము.)

౨౯ ఓదశరథా! ఆలస్యమేల, వెంటనే సరయూనది కుత్తరభాగమున యాగభూమి నేర్పరుచుము. సమస్తసంభారములను సిదముచేయుము. అశ్వలలాటమునందు స్వనామాక్షరములతో గూడిన పట్టమును గట్టి యాయశ్వమును విడుపుము అని వసిష్ఠుడు దశరథునితో జెప్పి తన యాశ్రమమునకు వెళ్ళెను.

౩౦-౩౧ మహార్షులందఱు దశరథుని యశ్వమేధసంకల్పమును గొనియాడి దశరథుని యనుమతి నొంది తమతమ తావులకేగిరి - పిమ్మట దశరథుడును కావలసిన సంభారములను సిదముచేసెను.

ఆశ్చర్య రామాయణమున సప్తమసర్గము ముగిసెను.

అష్టమసర్గప్రారంభః.

ఏత చ్ఛ్రుత్వా రహస్సూతో రాజాన మిద మబ్రవీత్
ఋత్విగ్భి రుపదిష్టోఽయం పురావృత్తో మయాశ్రుతః॥
అహ మిక్ష్వాకుసారథ్యం కుర్వ న్బ్రహ్మసభాం గతః
తత్ర భావిమహీపాలప్రసంగే తవ భూపతే
అపుత్రత్వం యదా ప్రోక్త మృషిభి ర్విధిసంసది
సనత్కుమారో భగవా న్మహర్షి నవద త్తదా॥ ౨-౩

ఋష్యశృంగం పురస్కృత్య స తు యజ్ఞం కరిష్యతి
పుత్రా స్తస్య భవిష్యంతి చత్వారోఽమితవిక్రమాః॥ ౪

ఏవం స దేవప్రవరః పూర్వం కథితవా న్కథాం
తదుక్తం బ్రహ్మసదసి వాక్య మశ్రౌష మప్యహం
త దృష్యశృంగ మానీయ సమాచర నృప క్రతుం॥ ౫

ఋష్యశృంగస్య చరితం శ్రుతం తత్ర వదామి తే
శృణుష్వ రాజశార్దూల జన్మకర్మాదికం మునేః॥ ౬

ఏకదా కాశ్యప స్స్నాతుం విభాండకమహామునిః
మహాహ్రదం గత స్తత్ర మజ్జితస్మ మహీపతే॥
తస్య రేతః ప్రచస్కంద దృష్ట్వాఽప్సరసమూర్వశీం॥ ౭-౮

అష్టమ సర్గప్రారంభము.

౧ సుమంత్రుడు వసిష్ఠాదులు చెప్పిన వాక్యములను విని దశరథమహారాజుతో నిట్లు పలికెను. ఓరాజా! వసిష్ఠాదులు చెప్పినట్లే పూర్వమునందొకరు చెప్పగా నొకకథను వినియుంటిని (చెప్పెదను వినుము)

౨-౩ నేను పూర్వకాలమునం దిక్ష్వాకుమహారాజునకు రథసారథినైయుండి ఇక్ష్వాకువు బ్రహ్మసభకు వెళ్ళుచుండగా నేనుగూడ నతనితో బ్రహ్మసభకు వెళ్ళియుంటిని. అచ్చట భావికాలపురాజులవిషయమైన ప్రసంగము రాగా నీప్రసంగముకూడ వచ్చెను. అప్పు డచ్చటి మహర్షులు కొందఱు నీకు పుత్రసంతానముండదని చెప్పగా సనత్కుమార మహర్షి విని యామహర్షులతో నిట్లు చెప్పె.

౪ ఓమహర్షులారా! దశరథునకు పుత్రసంతాన ముండదని మీరు చెప్పుట యథార్థముకాదు. ఆదశరథుడు ఋష్యశృంగ మహర్షిం దీసికొనివచ్చి యజ్ఞము నుజేయును పిమ్మట దశరథునకు మహాపరాక్రమవంతులగు నల్వురుపుత్రులు కలుగుదురు.

౫ ఇవ్విధముగ దేవర్షియగు సనత్కుమారుడు చెప్పుచుండగ నేను గూడ బ్రహ్మసభలో నమ్మహర్షి చెప్పినవాక్యములను వినియుంటిని ఆకారణమువలన ఋష్యశృంగమహర్షిని దీసికొనివచ్చి యాగమును జేయుమని సుమంత్రుడు దశరథునితోఁ జెప్పెను.

౬-౭ ఓరాజా! ఋష్యశృంగ చరితమునుగూడ నచ్చట వినియుంటిని. ఆమహర్షియొక్క జననము ప్రభావము మొదలగు వానిని జెప్పెదను వినుమని చెప్పనారంభించెను.

౮-౯ ఓరాజా! ఒకానొకప్పుడు, కశ్యపవంశీకుడగు విభాండకమహర్షి స్నానార్థమై యొకకొలనుకు వెళ్ళి స్నానముచేయుచుండెను. ఆసమయమున, ఊర్వశియను నప్సరస కనపడగా నమ్మునికి రేతస్స్ఖలనమై జలములోఁబడెను.

అప్స్వాపస్స్పృశతే రాజన్మృగీ తచ్చాఽపిబత్తదా॥
సహాత్తోయేన తృషితా గర్భిణీ సమభూత్తతః
పుత్రిం ప్రసూయ సా శాపవిముక్తా స్వర్గతాఽభవత్॥ ౯౪

* సాపురోక్తా భగవతా బ్రహ్మణా లోకకర్తృణా
దేవకన్యే మృగీ భూత్వా మునిం సూయ విమోక్ష్యసే॥౧౦౪

అమోఘత్వా ద్దృష్టేశ్చైవ భావిత్వా ద్దైవనిర్మితేః
తస్యాం మృగ్యాం సమభవ త్తస్య పుత్త్రో మహీపతే
పిత్రా నీతో ఋష్యశృంగః। వన ఏవాఽభ్యవర్ధత॥ ౧౧-౧౨

---

* దేవకన్యేతి - చిత్రరేఖానామ కాచన దేవకన్యా బ్రహ్మణస్సదసి ప్రత్యహం నృత్యతిస్మ ఏకదా నర్తనసమయే ఽథ మపశ్యంతీ పరాఙ్ముఖీ సా యదా ననర్త తదా పితామహః కుపితస్తాం శశాప త్వం మృగీ భవేతి. తయా శాపవిముక్తింప్రతి ప్రార్థితశ్చాత్మభూ రనుగృహ్య నైవముఖాదీత్, యదా త్వం మునిబాలకం ప్రసూతవతీ భవే స్తదా విమోక్ష్యసే, ఇతికథానుసంధేయా.

౯౪ ఓ దశరథా! ఎక్కడినుండియో యొక యాఁడులేడి దాహార్తయై యా కొలకునకు వచ్చి నీరు త్రాగుచుండగా విభాండకమహర్షి యొక్క రేతస్సు జలముతోఁ గూడ లేడిగర్భములోనికిఁ బోయెను. ఆ లేడియు గర్భవతియై వెంటనే యొక పుత్రునిఁ గని శాపవిముక్తురాలై దివ్య రూపముతో స్వర్గమునకేగెను.

*౧౦౪ ఆ లేడి, పూర్వకాలమునం దొక దేవకన్యకయై యుండెను. సృష్టికర్త యగు బ్రహ్మదేవుఁ డొకప్పుడా దేవకన్యకను లేడిరూపము నొందుమని శపింపఁగా, నా దేవకన్యక శాపవిమోచనమును గోరగా మునిపుత్రునిఁ గనినవెంటనే శాపవిముక్తి యగునని బ్రహ్మ చెప్పిన కారణమున బుత్రునిగని శాపవిముక్తురాలై స్వర్గమున కేగెను.

౧౧-౧౨ విభాండకమహర్షి, యమోఘవీర్యము గలవాఁడగుటవలన దైవ లిఖితము జరుగవలసియున్న హేతువు చేతను ఆ యాఁడులేడియందు విభాండకమహర్షివీర్యమువలన ఋష్యశృంగుడు ఉద్భవించినపిదప విభాండకమహర్షియు సర్వము నెఱిఁగి, తన పుత్రుని స్వాశ్రమమునకుఁ దీసికొనివెళ్ళగా నచ్చట ఋష్యశృంగుడు పెరుగుచుండెను.

---

* చిత్రరేఖయను నొక దేవకన్యక బ్రహ్మసభలో ప్రతిదినము నృత్యము చేయుచుండినదై యుండెను. ఒకప్పుడు నృత్యము చేయుచున్న సమయమున బ్రహ్మవంకఁ జూడకుండ నితరుల కభిముఖురాలై నృత్యము చేయుచుండెను. బ్రహ్మయుఁ గోపమంది యామెను ఆఁడులేడియగునటుల శపించెను. అప్పుడామె, శాపవిముక్తినిఁ బ్రార్థింపగా బ్రహ్మ యనుగ్రహించి, యిటులఁ జెప్పెను. నీవు ఋషిపుత్రునిఁ గనినవెంటనే శాపవిముక్తురాలవుదువనెడి కథ యనుసంధేయము.

శృంగం శిరసి తస్యర్షేః రాజ న్నాసీ న్మహాత్మనః
తేనర్ష్యశృంగ ఇత్యేవ సదా ప్రథితో ఽ భవత్॥ ౧౩

న తేన దృష్టః పూర్వో ఽ న్యః పితు రన్యత్ర మానుషః
తస్మాత్తస్య మనో నిత్యం బ్రహ్మచర్యే ఽ భవ న్నృప॥ ౧౪

* ఏకస్మి న్నేవకాలేతు సఖ్యా తవ మహీపతే
తేన కామా త్కృతం మిథ్యా బ్రాహ్మణస్యేతి విశ్రుతం
స బ్రాహ్మణైః పరిత్యక్త స్తదా వై జగతీపతిః॥ ౧౫

1 పురోహితాపచారాచ్చ తస్య రాజ్ఞో యదృచ్ఛయా
న వవర్ష సహస్రాక్ష స్తతో ఽ పీడ్యత తత్ప్రజాః॥ ౧౬

---

* వ్యా॥ మిథ్యా బ్రాహ్మణస్యేతి రోమపాద ప్రత్యహం బాడబానాం దానధర్మాదికం కరోతిస్మ ఏకస్మి న్దినే కశ్చన బాడబః రోమపాదాదేకవారం దానం గృహీత్వా పునరాదాతుం సమాగతో ఽ భూత్॥ తదా రోమపాదః మిథ్యావాదిత్వం బ్రాహ్మణజాతా వారోపితవాన్ తదా సర్వేపి బాడబాః రోమపాదం పరిత్యజుః, కించ తద్దేశే త్వనావృష్టి స్సంభవేదితి శశపుశ్చ తే. ఇతికథాత్రాను సంధేయా.

---

1. అధ్యాత్మరామాయణే. స॥

౧౩ ఓ దశరథమహారాజా! మహాత్ముడగు ఋష్యశృంగుని శిరస్సునందు, మాతృచిహ్నమును సూచించెడి లేడికొమ్ముకూడ నొకటి యుండెను. ఆ కారణముచేతనే ఋష్యశృంగుడని ప్రసిద్ధికలవాడయ్యెను. (నెత్తిమీదను లేడికొమ్ముగల ఋషియని ఋష్యశృంగుడను పదమునకర్థమని యెఱుగనగు)

౧౪ ఆ ఋష్యశృంగుడు విభాండక మహర్షి యాశ్రమమునందుఁదపోనిష్ఠుడై యుండి, తనతండ్రికంటె, నన్యుని నెప్పుడు చూడకపోయినకారణముచే నమ్మహర్షి యొక్క మనస్సు, నిత్యము పరబ్రహ్మమునందే, లగ్నమైయుండెను.

* ౧౫ ఓ రాజా! ఈసమయముననే నీస్నేహితుడగు రోమపాదుడు, బ్రాహ్మణు లనృతవాదులని బ్రాహ్మణులయందు మిథ్యావాదిత్వదూషణము నారోపించుటచే బ్రాహ్మణులచే నతడు పరిత్యజింపఁబడెను.

౧౬ పురోహిత బ్రాహ్మణాపచారములను రోమపాదుఁడు చేయుటవలన దేవేంద్రుడు, అంగదేశమున వర్షింపకపోయెను. అనావృష్టిదోషముచే బ్రజలు పీడింపఁబడుచుండిరి.

---

* వ్యా॥ రోమపాదుడు ప్రతిదినమున బ్రాహ్మణులకు దానముచేయుచుండెను. ఒకదినమున నొకబ్రాహ్మణుడు రోమపాదునివలన నొకపర్యాయము దానము నుగ్రహించి తిరిగి గ్రహించుటను రాజా నొద్దకురాగా రోమపాదుడప్పుడు, బ్రాహ్మణులందఱు, అబద్ధమాడువారనియు, అశాతకులనియు దూషింపగా బ్రాహ్మణులందఱు రోమపాదుని త్యజించిరి, మఱియు నతనిదేశమున వర్షము లేకుండ నుండునట్లుశపించిరి. యను కథ గ్రాహ్యము.

స బ్రాహ్మణా న్పర్యపృచ్ఛ త్తపోయుక్తా న్మనీషిణః
ప్రవర్తతే సురేంద్రస్య సమర్థా న్పృథివీపతే
కథం ప్రవర్త్స్యత్పర్జన్య ఉపాయః పరిదృశ్యతాం॥ ౧౭-౧౮

త మూచు శ్చోదితా స్తేన సుకృతాని మనీషిణః
తత్ర త్వేకో మునివర స్తం రాజాన మువాచ హ॥ ౧౯

1* కుపితా స్తవ రాజేంద్ర బ్రాహ్మణా నిష్కృతిం చర
ఋష్యశృంగం మునిసుత మానయస్వ చ పార్థివ॥ ౨౦

2* స చే దవతరే ద్రాజ న్విషయం తే మహాతపాః
సద్యః ప్రవర్త్స్యే త్పర్జన్య ఇతి తే నాత్ర సంశయః॥ ౨౧

ఏత చ్ఛ్రుత్వా వచో రాజ న్కృత్వానిష్కృతి మాత్మనః
స గత్వా పున రాగచ్ఛ త్ప్రసన్నేషు ద్విజాతిషు
రాజాన మాగతం దృష్ట్వా ప్రతిసంజహృషుః ప్రజాః॥ ౨౨

తతో౽ంగపతి రాహూయ సచివా న్మంత్రకోవిదాన్
ఋష్యశృంగాగమే యత్న మకరో న్మంత్రనిశ్చయాత్॥ ౨౩

సో౽ధ్యగచ్ఛ దుపాయం తు । తై రమాత్యై ర్మహీపతే
శాస్త్రజ్ఞై రఖిలార్థజ్ఞై ర్నిత్యం చ పరినిష్ఠితైః॥ ౨౪

తత్ర త్వాజ్ఞాపయామాస వారముఖ్యా మహీపతిః
వేశ్యాః సర్వత్ర నిష్ణాతా స్తా ఉవాచ మహీపతిః॥ ౨౫

---

1. * బ్రాహ్మణాపచారో నకర్తవ్య ఇతిసూచ్యతే.

2. * అస్ఖలితబ్రహ్మచారిణ్యో తాదృశ మహిమా స్తీతి సూచితం.

౧౭-౧౮ ఓదశరథమహారాజా! వర్షింపజేయుటకు సమర్థులు తపస్సంపన్నులు నగు బ్రాహ్మణులయొద్దకు రోమపాదుడేగి వారినిట్లు ప్రశ్నించెను. ఓ బ్రాహ్మణులారా! దేవేంద్రుడేవిధముచే వర్షించును! ఉపాయమును విచారింపుడని రోమపాదుడు బ్రాహ్మణులనడిగెను.

౧౯ అప్పుడు బ్రాహ్మణులు రోమపాదునితో నిట్లు చెప్పిరి ఓరాజా! పుణ్యవశముచే దేవేంద్రుడు వర్షము కురిపించవలసినదికాని వేఱు మార్గము లేదనిరి. వారిలో నొక మునీశ్వరుడు రాజుతో నివ్విధముగ జెప్పెను.

1* ౨౦ ఓరాజా! నీవిషయమై బ్రాహ్మణులందఱు, కోపగించిరి. వారిని ప్రసన్నులనుగా జేసికొనుము. విభాండకమహర్షి పుత్త్రుడగు ఋష్యశృంగుని నీపట్టణమునకు దీసికొనిరమ్ము.

2* ౨౧½ ఓరోమపాదుడా! ఋష్యశృంగుడు నీదేశమున ప్రవేశించినచో మేఘుడు వెంటనె వర్షించును. సందియములేదని యొక బ్రాహ్మణుడు చెప్పెను.

౨౨ ఈవాక్యమును రోమపాదుడు విని బ్రాహ్మణుల సన్నిధికేగి వారి ననేకవిధములుగ సంతుష్టులనుగాజేసి తిరిగి తనచంపాపట్టణమునకు రాగా ఋషులందఱు సంతోషించిరి.

౨౩½ అనంతరము రోమపాదుడాలోచనపరులగు మంత్రులనుబిలిచి ఋష్యశృంగునిం దీసుకొనివచ్చెడి విషయమైవారితో నాలోచించెను.

౨౪½ శాస్త్రజ్ఞులును, కార్యసాధకులునగు మంత్రులతో రోమపాదుడాలోచించి వేశ్యలద్వారా ఋష్యశృంగుని తనరాజ్యమునకు రప్పించుటకు నిశ్చయించెను.

౨౫½ రోమపాదుడు వేశ్యలనందఱిని బిలిపింపగా వారలందఱు రాజునొద్దకువచ్చిరి అప్పుడు రోమపాదుడా వేశ్యలతో నిట్లుపలికెను.

---

1 * ఈ కథవలన బ్రాహ్మణాపచారము చేయగూడదని సూచితము.

2 * దీనివలన అస్ఖలితబ్రహ్మచారియందలి మహిమ సూచింపబడినది.

ఋష్యశృంగ మృషేః పుత్రి మానయధ్వ ముపాయతః
లోభయిత్వా సమాశ్వాస్య విషయంముమశోభనాః॥ ౨౬

తా రాజభయభీతా శ్చ । శాపభీతా శ్చ యోషితః
అశక్య మూచు స్తత్కర్మ వివర్ణా గతచేతసః॥ ౨౭

తత్ర త్వేకా వారయోషా రాజాన మిద మబ్రవీత్
ప్రయతిష్యే మహారాజ త మానేతుం తపోధనం॥ ౨౮

అభిప్రేతాం స్తు మే కామాం స్త్వ మనుజ్ఞాతుమర్హసి
తత శ్శక్నో మ్యానయితుమృష్యశృంగమృషేస్సుతం। ౨౯

తస్యా స్సర్వ మభిప్రేత మదదాదీశ పార్థివః
నావి వృక్షా నథాన్యోన్య ఫలాకారాం శ్చ మోదకాన్
సురసాం శ్చ సుగంధీని మధూని రసవంతి చ
తతో రూపేణ సంపన్నా వయసా చ మహీపతే
స్త్రియ ఆదాయ కాశ్చి త్సా జగామ వన ముంజసా॥
30-3౧-3౨

సా తు స్థిత్వా కియద్దూరం సంస్థాప్య శ్రమ ముత్తమం
దృష్ట్వాంతరం కాశ్యపస్య ప్రాహిణోత్ తత్ర పుత్రికాం॥ 33

సా తత్ర గత్వా కుశలీ తపోనిష్ఠస్య సన్నిధౌ
ఆశ్రమంతు సమాసాద్య దదర్శ త మృషే స్సుతం॥ 3౪

౨౬ ఓ వేశ్యలారా! విభాండకమహర్షి పుత్రుడగు ఋష్యశృంగుని నెవ్విధముచేతనైనను నిచ్చటకు దీసికొనిరండని రోమపాదుడు వేశ్యలతో జెప్పెను.

౨౭ అప్పుడు వేశ్యలందఱు రాజభయముచేతను, శాపభయముచేతను కాంతివిహీనులై మనస్వాస్థ్యములేనివారలై ఋష్యశృంగునిఁదీసికొని వచ్చుట యశక్యమని చెప్పిరి. (అనగా వెళ్ళకునిన రాజు దండించు ననియు వెళ్ళినచో ముని శపించుననియు భయపడిరని భావము.)

౨౮-౨౯ వారిలో నొకవేశ్య రాజుతో నివ్విధముగఁబలికెను ఓ మహారాజా! ఋష్యశృంగుని దీసికొనివచ్చుటకు బయత్నించెదను నాకు కావలసిన వస్తుసంభారములను సిద్ధముఁజేయించినచో ఋష్యశృంగుని దీసికొనివచ్చుటకు నాకు సమర్థతకలదనియెను.

౩౦-౩౧-౩౨ అనంతరము రోమపాదుడు వేశ్యకుగావలసిన వస్తుసంభారముల నడిగి తెలిసికొని యొక నావయందు కృత్రిమవృక్షముల నేర్పఱిచి ఫలములయొక్కయు పుష్పములయొక్కయు నాకారముగల భక్ష్యములను సిద్ధముజేయించి వానిని నావయందుంచియు సువాసనగల రసవంతములైన రసాయనములనాయత్తపరచియు నామెకోరినవిధముగ సమస్తము రాజునొనగూర్ప పిమ్మట నావేశ్య, సౌందర్యవతులు యౌవనవతులునగు మఱికొంద ఱవేశ్యాస్త్రీలనువెంటదీసుకొని ఋష్యశృంగునియాశ్రమ సమీపమునకు వెళ్ళెను.

౩౩ ఆవేశ్య ఋష్యశృంగుని యాశ్రమమునకు గొంతదూరమున దనపడవను నిలిపి యొక్క యాశ్రమమును గల్పించుకొని విభాండక మహర్షి లేని సమయమును జూచి తపపుత్రికను ఋష్యశృంగుని సమీపమునకుఁ బంపెను.

౩౪ ఆవేశ్యాపుత్రిక, తపోనిష్ఠుడగు ఋష్యశృంగుని యాశ్రమమునకేగి యమ్మహర్షిని జూచి యివ్విధముగ కుశలప్రశ్నములను జేసెను.

1 కచ్చిత్తపో వర్ధతే తాపసానాం కచ్చిత్తరో స్సూల ఫలం ప్రభూతం
కచ్చిత్త్వయా ప్రీయతే చైవ విప్ర కచ్చిత్స్వాధ్యాయః క్రియతే చర్యశ్చ॥ 37½

ఇతి శ్రుత్వావచ స్తస్య మునివేషధరస్య హి
ఉవాచ వాక్యంవాక్యజ్ఞో మునివేషవిధారిణీం 38

బుద్ధ్యాభవాన్జ్యోతి రివ ప్రకాశతే మన్యేహం త్వా మభివాదనీయం, పాద్యంచాహం సంప్రదాస్యామి తేద్య యథాసిద్ధ్యే తత్ఫలాన్యచైవ॥ 39

కాశ్యాం ప్రబుస్య మాస్వ యథోపవేశం కృష్ణాజినే వా స్తృతాయాం సుఖాయాం
క్వ చాశ్రమ స్తవ కిం నామచేదం బ్రాహ్మ్యం భాతి తదేవ వ్యక్తం॥ 40

తతో వేశ్యా ప్రత్యువాచ ద్విజేంద్రం శంకాయుక్తా కశ్యపస్యాగమే తు
మమాఽశ్రమః కాశ్యపపుత్ర రమ్య స్త్రియోజనం శైల మిమం పరేణ॥ 41

తత్ర స్వధర్మోఽనభివాదనం మే నచోదకం పాద్య మిమం స్పృశామి॥ 41½

1. అధ్యాత్మరామాయణే.

౩౫ ఓ ఋష్యశృంగమహర్షీ! ఆశ్రమవాసులగు మహర్షులందఱకును తపస్సు బాగుగ జరుగుచున్నదా! కందమూలఫలాదులు విస్తారముగ లభించుచున్నవా! స్వాధ్యాయము హోమము మొదలగునవి బాగుగ జరుగుచున్నవా (అని ప్రశ్నించెను.)

౩౬ ఋష్యశృంగుడు మునివేషధారిణియగు వేశ్యయొక్క మనోహర వాక్యములను విని యా వేశ్యనుగూర్చి యిట్లుఁబలికెను.

౩౭ నీవు సాక్షాత్పరబ్రహ్మవలె ప్రకాశించుచున్నావు. నీవు నమస్కరింపఁదగినవాడవు. నేనుచేసిన తపస్సంతయు నేను సిద్ధించునటుల నర్ఘ్యపాద్యాదుల నిచ్చెదను. స్వీకరింపుము.

౩౮ నీవు కుశాసనమునందుఁగాని కృష్ణాజినమునందుఁగాని సంతోషముతో గూర్చుండుము. నీయాశ్రమ మెక్కడనున్నది! నీ పేరేమి! నీవు సాక్షాద్బ్రహ్మ దేవుడవై యిచ్చట ప్రకాశించుచున్నావు (అని ఋష్యశృంగుడు వేశ్యతో బలికెను.

౩౯ అనంతరము వేశ్య, విభాండకమహర్షి వచ్చునేమో యను సందేహము కలిగి ఋష్యశృంగునిగూర్చి యివ్విధముగ బలికెను. ఓ ఋష్యశృంగమహర్షీ! మా యాశ్రమము మిక్కిలి రమణీయముగా నుండును ఇచ్చటికి పండ్రెండుఁ క్రోసుల దూరములోనున్నది.

భవతా నాభివాద్యోహ మభివాద్యో భవా న్మయా
వ్రత మేతాదృశం బ్రహ్మ న్పరిష్వజ్యో భవా న్మయా
ఇతి శ్రుత్వా వచ స్తస్య పున రాహ తపోధనః॥ ౪౦ ౪౧

ఫలానిపక్వాని దదాని తేఽహంభల్లాతకాన్యామలకానిచైవ
కరూషకానీంగుదకాని తావదశ్వత్థోపజోషం ఫలమత్ర
భుంక్ష్వ॥ ౪౨

సా తాని సర్వాణి చ వర్జయిత్వాభక్ష్యంమహార్హం
ప్రదదౌతతోఽస్య
తాన్యృష్యశృంగస్య మహారసాని భృశం సురూపాణి
రుచిం దదుర్హి॥ ౪౩

తదా చుచుంబా మలగండమూలే సమాశ్లిష చ్చాసకృ
దృష్యశృంగం
అవేక్ష్యమాణా శనకై ర్జగామ కృత్వాగ్నిహోత్రస్య
తదాప దేశం॥ ౪౪

తస్యాం గతాయాం మదనేన చిత్తవిచేతనః ప్రీతివ దృష్య
శృంగః
తా మేవ చిత్తేన గతేన శూన్యో వినిశ్వస న్నార్తవపు
ర్బభూవ॥ ౪౫

౪౦-౪౧ ఋష్యశృంగమహర్షీ! మా నిజధర్మములను జెప్పెదను వినుము. మేము ఇతరుల నమస్కారములను స్వీకరింపము. మఱియు నితరుల యర్ఘ్యపాద్యాదులనుగూడ గ్రహింపము కాన నీవు నాకు నమస్కరింపకుము. నేను నీకు నమస్కరించెదను. ఈ సమయమున నిది మా వ్రతము. నిన్ను నేను కౌఁగిలించుకొనెదనని యవ్విధముగఁ జేసెను. ఇవ్విధముగా వేశ్యావచనములను విని ఋష్యశృంగుడు తిరిగి వేశ్యతో నిట్లు పలికెను.

౪౨ నీకు జీడిమామిడిపండ్లను నారికేళఫలములను ఇంగుదీఫలములను మఱియు నితరములగు ననేక కందమూలఫలాదుల నిచ్చెదను. భుజింపుమని యా ఫలములను, మునివేషధారిణియగు వేశ్యకు ఋష్యశృంగు డిచ్చెను.

౪౩ అప్పుడు మునివేషధారిణియగు వేశ్య, ఋష్యశృంగునిచే, నీయబడిన ఫలముల నన్నిటిని విడిచి, తనచే దీసికొనిరాబడిన మధురములగు భక్ష్యములను ఋష్యశృంగునకు నీయగా ఋష్యశృంగుని వాని నన్నిటిని భక్షించెను. ఆ భక్ష్యములన్నియు మహర్షికి రుచికరములుగా నుండెను.

౪౪. అప్పుడు మునివేషధారిణియగు వేశ్య, ఋష్యశృంగుని గండస్థలమునందు ముద్దుపెట్టుకొనెను. మఱియు ఋష్యశృంగుని నాలింగనము జేసికొనెను. ఇట్లు చేసి వేశ్య, తా నగ్నిహోత్రమును జేసికొనవలయుననెడి మిషతో మెల్లగా దన నివాసమునకు వెళ్ళెను. ఋష్యశృంగుడామెనుఁ జూచుచునే యుండెను.

౪౫ ఆ వేశ్య వెళ్ళినపిమ్మట, ఋష్యశృంగుడు మన్మథవికారములతో గూడి మునివేషధారిణియగు నా వేశ్యనే మనమునందుఁ దలచుచు నిట్టూర్పు విడుచుచు, శరీరములో బాధగలవాఁడై యుండెను.

తతో ముహూర్తం హరిపింగళాక్షః ప్రవేష్టితో రోమభి
రానఖాగ్రాత్
స్వాధ్యాయవాన్ ధ్యుష్టసమాధియుక్తో విభాండకః కాశ్యప
ఆవిరాసీత్ ॥ ౪౬

సోఽపశ్య దాసీన ముపేత్య పుత్త్రం జ్యాయం స్త మేవం
విపరీతచిత్తం
వినిశ్వసన్తం ముహు రూర్ధ్వదృష్టిం విభాండకః పుత్త్ర
మువాచ దీనం॥ ౪౭

నత్వం యథా పూర్వమివాసి పుత్త్ర చింతాపర శ్చాపి
విచేతనశ్చ
దీనోఽతిమాత్రం త్వ మిహాద్య కింను పృచ్ఛామి త్వాం
క ఇహాభ్యాగతోఽభూత్ ॥ ౪౮

నకల్ప్యంతే సమిధః కింను తాత కచ్చి ద్ధుతం చాగ్ని
హోత్రం త్వయాఽద్య
సునిర్ణిక్తం స్రుక్స్రువం హోమధేనుః కచ్చి త్సవత్సా
చ కృతా త్వయాఽద్య॥ ౪౯

ఋష్యశృంగః ॥శ్లో॥ ఇహాగతో జటిలో బ్రహ్మచారీ
నవై హ్రస్వో నాతిదీర్ఘో మనస్వీ
సువర్ణవర్ణః కమలాయతాక్షః సుతః సురాణామివ శోభ
మానః॥ ౫౦

౪౬ అనంతరము కశ్యపపుత్త్రుడును, స్వాధ్యాయవేత్తయు, సమాధి వంతుడును నఖశిఖాపర్యంతము రోమములతో నిండినవాడునగు విభాండకమహర్షి క్షణకాలములో స్వాశ్రమమునకు వచ్చెను.

౪౭ విభాండకమహర్షి తన యాశ్రమమునకు వచ్చి పుత్త్రుని జూడగా నతడు దేనో ధ్యానించుచున్నవాడుగాను, విపరీతచిత్తుడుగాను, మాటిమాటికి నిట్టూర్పువిడుచువాడుగాను, కన్పడెనందున దీనభావముతోనున్న పుత్త్రుడగు ఋష్యశృంగుని గూర్చి విభాండకమహర్షి యివ్విధముగ బలికెను.

౪౮ పుత్త్రుడా! నీవు పూర్వమువలె కన్పడవు, ఎందువలన విచారముతో నున్నవాడవుగాను స్వస్థిమితములేనివాడవుగాను దుఃఖితుడవుగాను కన్పడుచుంటివి కారణమేమి, ఇచ్చటికెవ్వరైనను వచ్చిరా!

౪౯ సమిధలను దెచ్చితివా! అగ్నిహోత్రమును జేసితివా! యజ్ఞపాత్రలను (స్రుక్స్రువములను) శుభ్రము చేసితివా! హోమధేనువును బాలు పితికితివా! (అని విభాండకమహర్షి, పుత్త్రుడగు ఋష్యశృంగుని బ్రశ్నించెను.

౫౦ ఋష్యశృంగుడు తండ్రితో నివ్విధముగ జెప్పనారంభించెను. ఓ తండ్రీ! ఇచ్చటకు జటాధారియగు బ్రహ్మచారి యొకడు వచ్చెను. అతడు విశేషముగా పొట్టివాడుగాగాని పొడగరిగాగాని లేడు సమాంగుడై యుండెను. మేలిమిబంగారముతో సమానమగు వర్ణము గలవాడై యుండెను. పద్మపత్త్రములవలె విశాలనేత్రములు గలవాడై యుండెను. మఱియు దేవతలను గూడ మోహింపజేయువాడుగా నుండెను.

ఆలంబమానా పునరస్య కంఠే విరాజతే విద్యుదివాంత
రిక్షే
ద్వౌ మాంసపిండా వధరేణ కంఠా దలోమశౌ చాపి
మనోహరౌ చ॥ ౫౧.

నచాపి పాద్యం బహుమన్యతే౽సౌ ఫలాని చైలాని
మయాహృతాని
మయోపభుక్తాని ఫలాని తస్య నేమాని తుల్యాని రసేన
తేషాం॥ ౫౨

ఇచ్ఛామి తస్యాంతికమేవ తాత గానామ నా వ్రత
చర్యాను తస్య। ఇచ్ఛామ్యహం చరితుం తేన సార్థం
యథా తపస్సచరత్యుగ్రకర్మా॥ ౫౩

ఇత్యేవ వాక్యం మునిరాత్మజస్య శ్రుత్వా మహావాక్య
విశారదోసౌ। ఉవాచ వాక్యం పరిశాంతయంశ్చ
విభాండక స్తపసా జ్ఞాతతత్త్వః॥ ౫౪

రక్షాంసి చైతాని చరంతి పుత్ర। రూపేణ తేనా ద్భుత
దర్శనేన। అతుల్యవీర్యాణ్య తిరూపవంతి విఘ్నం సదా
తపస శ్చింతయంతి॥ ౫౫

రక్షాంసి తానీతి నివార్య పుత్రం। విభాండక స్తపసే
నిర్జగామ। యదా పునః కాశ్యపో నిర్జగామ ఫలాని
హర్తుం విధినా వనాద్ధి॥ ౫౬

౫౧ ఓ తండ్రీ! ఆకాశమునందు మెఱపుతీగవలె నతని కంఠమునందు జడ ప్రేలాడుచు ప్రకాశించుచుండెను. అతని కంఠమునకు క్రింది భాగమున, రోమరహితములగు రెండు మాంసపుముద్దలు మనోహరముగా నున్నవి.

౫౨ ఓ తండ్రీ! నేనిచ్చిన కందమూలఫలాదులనుగాని యర్ఘ్యపాద్యాదులనుగాని భుజింపలేదు. నాకు ఫలాదుల నిచ్చెను. మనయొద్దనున్న ఫలములు, మాధుర్యములో ఆ తపస్వి యిచ్చిన ఫలములతో సమానము కానేరవు. ఆ తపస్వి యిచ్చిన ఫలములను నేను భక్షించితిని. మధురములగు జలములను ద్రాగితిని. ఫలములుగాని రసములుగాని బహువర్ణములుగా నుండెను.

౫౩ ఓ తండ్రీ! నేను ఆ తపస్వియొక్క సమీపమునందుండ గోరికగా నున్నది. ఆ తపస్వియొక్క వ్రతచర్య హృద్యమైయుండెను. (అనగా వ్రతచర్య తెలియదు) ఆ బ్రహ్మచారితోఁగూడ, నేనుగూడ నట్టి వ్రతచర్య చేయవలయునని కోరుచుంటిని. ఎందువల్లననగా నాతఁడట్టి బ్రహ్మచర్య చేయుటచేతనే గొప్ప తపస్వియయ్యెను. కాన నేనుగూడ చేసెదననియు.

౫౪ ఈ ప్రకారముగఁ జెప్పబడిన తన కుమారుని వాక్యమును విభాండకమహర్షి విని, తపోబలముచేత యథార్థమును దెలిసికొని తన పుత్రునిగూర్చి యివ్విధముగఁ బలికెను.

౫౫ ఓ పుత్రకా! నీవు చూచిన యాశ్చర్యరూపమును గురించి నేనాలోచింపగా రాక్షసుఁడట్టి యద్భుతరూపముతో సంచరించుచున్నట్లు తోచుచున్నది. మిక్కిలి వీర్యము సౌందర్యములుగల రాక్షసులు మహాత్ముల తపస్సులకు విఘ్నములను జేయుట కాలోచించుచుందురు అని విభాండకుడు ఋష్యశృంగునితో జెప్పెను.

౫౬ ఓ పుత్రకా! నీవా రాక్షసుల తెరవునకుఁ బోవద్దని పుత్రుని నివారించి తన యాశ్రమమునుండి కందమూలఫలాదులను దీసికొని వచ్చుటకై మఱియొక వనమునకు విభాండకమహర్షి వెళ్ళెను.

తదా పున ర్లోభయితుం జగామ సా వారయోషా
ముని మృష్యశృంగం । దృష్ట్వైవ తాం మృష్యశృంగః
ప్రహృష్టః సంభ్రాంతరూపో న్యపత త్తదాసీం॥ ౨౭

1 ప్రోవాచ చైనాం భవదాశ్రమాయ గచ్ఛామి యావ
న్నపితా మమైతి । తతో వేశ్యా కాశ్యపస్యైకపుత్త్రం
ప్రవేశ్య యోగేన విముచ్య నావం॥ ౨౮

* ప్రమోదయంతో వివిధై రూపాయై రాజగృహం రంగాధిప
రాజధానీం । సద్య స్సువృష్టిశ్చ బభూవ దేశే తత్రాప్రవ
విప్రాసవశా త్సుభిక్షం॥ ౨౯

స లోమపాదః పరిపూర్ణకామ స్సుతాం దదౌ
ఋష్యశృంగాయ శాంతాం॥ ౨౯ ౪

---

* వ్యా॥ నను వేశ్యాలింగనాదినా తద్దత్త భక్ష్యభో
జ్యాదిభోజనాదిభిశ్చ ఋష్యశృంగస్య మహా న్తపోహానా
సత్యాం తస్యపాదప్రక్షేపణేనైవ రోమపాదరాష్ట్రే సువృష్టి
రభూదితి కథన మనుపపన్నం స్యాదితి చేదత్రోచ్యతే తస్య
స్త్రీవిషయకజ్ఞానస్యై ... భా ... త్ వారస్త్రీవిషయకజ్ఞానం
కథంవా భవేత్ అపిచ ...నశ్చాంచల్యస్య హేతురేవ నాస్తి

---

1. అ॥ రా॥

౫౪ విభాండకమహర్షి, వనమునకు వెళ్ళిన యవకాశముననుసరించి వేశ్యలు తిరిగి ఋష్యశృంగుని లోభపెట్టుటకు ఋష్యశృంగాశ్రమమునకు వెళ్ళగా దన సమీపమునకువచ్చిన వేశ్యను ఋష్యశృంగుడు చూచి సంతుష్టుడును భ్రాంతచిత్తుడునయ్యెను

౫౫-౫౯ ఋష్యశృంగుడు మునివేషధారిణి యగు తపస్వినిఁగాఁజూచి యివ్విధముగఁబలికెను. నా తండ్రియగు విభాండకమహర్షి రాకముందే నీయాశ్రమమునకు వెళ్ళెదమని బయలుదేరి వేశ్యలందఱు నివసించిన కల్పితాశ్రమమువద్దకు ఋష్యశృంగుడు వచ్చి వారున్న నావ మీదనెక్కెను. ఆవేశ్య లిట్లు ఋష్యశృంగుని తనపడవయొద్దకుఁదీసికొనివచ్చి యతని సమాధితోఁగూడ నావను విడిపించెను (అనగా జీవబ్రహ్మైక్యానుసంధానరూపమగు ఋష్యశృంగుని సమాధిని భంగపరచెననియు, ఆశ్రమమువలె కల్పింపబడిన పడవను రోమపాదుని నగరమునకు విడిపెట్టించిరనియు భావము.) ఇట్లు నావనువదలి వేశ్యలందఱు వివిధోపాయములచే ఋష్యశృంగుని సంతోషపెట్టుచు రోమపాదుని రాజధానియగు చంపాపట్టణమునకు దీసికొనివచ్చిరి ఋష్యశృంగుని పాదవిన్యాసము రోమపాదనగరమున కలుగుటతోడనే సువృష్టి, సుభిక్షము కలిగెను అప్పుడు రోమపాదుడు తన యభీష్టము నెరవేరినందున ఋష్యశృంగునకు దన కొమరికయగు శాంతనిచ్చి వివాహముచేసి తనపట్టణమునందే యుంచుకొనెను.

---

*వ్యా॥ వేశ్యాలింగనాదులవలనను వేశ్యలిచ్చిన భక్ష్యాదులను భుజించుటచేతను, ఋష్యశృంగమహర్షికి దపోహానికల్గి మహిమయే పోగా నతని పాదవిన్యాసమాత్రముననే రోమపాదుని రాష్ట్రమున సుభిక్షము సువృష్టియు కలిగెనని చెప్పుట యుపపన్నము కాదని పూర్వపక్షము రాగా సమాధానము చెప్పబడుచున్నది. ఋష్యశృంగునకు స్త్రీవిషయజ్ఞానమే లేనపుడు వేశ్యాస్త్రీవిషయజ్ఞాన మెట్లుండును?

మఱియు, మనశ్చాంచల్యమునకుఁ గారణమే లేదు (ఏమనగా) రాగయుక్తమగు మనస్సుతోఁగూడిన బహిరింద్రియవ్యాపారమే ఫలకారియగును. ఇవ్విషయమున, వస్త్రములం దొలగిపోయిన రాక్షస

క్రోధప్రతీకారకరంచ చక్రే గాత్రైశ్చవ మార్గేషు చ
కర్షకాంశ్చ । విభాండకస్యా వ్రజతః స రాజా పశూ
[illegible]భూతా న్వృషభాంశ్చ వీరః॥ ౬౦౪

సమాదశ త్పుత్త్రిమాగీన్ మహర్షి ర్విభాండకః పరిపృచ్ఛ్యే
ద్యదావః । సవక్తవ్యః ప్రాంజలిభి ర్భవద్భిః పుత్రస్య
తే పశవః కర్షకాశ్చ॥ ౬౧౪

రాగయుక్త మనస్సంయుక్తేంద్రియ వ్యాపారస్య ఫలకారీ భవేత్ అత్రాపసారితచేల రాక్షసీసదృశీలకః హనుమానేవ సాక్షీ, తస్మాత్తపోహానిర్నాస్తి. కించ వేశ్యాదత్త భక్ష్యభోజ్యాదినా కించిద్దోషసంభవే త్వపి తపోమాహాత్మ్యాత్ తద్దోషోపి దగ్ధో భవేతి జ్ఞేయం.

నను ఋష్యశృంగేణ శాస్త్రాణి పఠితానివా నవా? యదిపఠితాని తదా శాస్త్రేషు స్త్రియ ఈదృశ్యఇతి, తత్సాహచర్యం బ్రహ్మచారిణః దోషావహ మితి కథం నజ్ఞాతం. అపిచా రణ్యాశ్రితస్త్రీ దర్శన మపి, నకదాపితస్యాభవద్యా, యదిన పఠితాని తేనశాస్త్రాణి, అజ్ఞస్తదాభవేత్, అజ్ఞస్యైతత్కథమ స్యానుగ్రహ సామర్థ్యం భవేత్॥ తస్మాత్సర్వజ్ఞ ఏవాయ మితివక్తవ్యం, తథాసత్య కృత్యకరణేన తస్యతపోహాని రభూదితి చేదుచ్యతే॥

బ్రహ్మవేత్తాతు యద్యత్పశ్యతి తత్తత్సర్వం బ్రహ్మైవేతిమనుతే అదనగుణతయా ప్రవర్తతేసర్వాణ్యపి కార్యాణి ఋజుబుద్ధ్యా కరోతి నతువిషయాభిలాషతః॥

౩౦-౩౧ రోమపాదుడు విభాండకమహర్షికి కోపోపశాంతి జేయుటకై దనపట్టణమునకు విభాండకాశ్రమమునకును మధ్యములో గోవులను ఇతరపశువులను వ్యవసాయకులను గోపాలకులను నుండనేర్పఱచి పశుపాలకులు మొదలగువారితో నిట్లు జెప్పెను. ఓ వ్యవసాయకులారా! ఓ పశుపాలకులారా! విభాండకమహర్షి తన పుత్రుని వెదకికొనుచు వచ్చుసమయమున నతడు మీరెవరని కాని యీ పశువులు భూములు ఎవరివని కాని మిమ్ములనడిగినచో వినయముతో మీరలు విభాండకునితో మీకుమారునివే యీ పశువులు భూములు మేము అని చెప్పవలయునని వారలకు జెప్పి పంపెను.

స్త్రీలను బరీక్షించియుండిన హనుమంతుడే సాక్షి. ఆ కారణమున తపోహాని, ఋష్యశృంగునకు వచ్చెనని చెప్పుట సమంజసము కానేరదు ఇదియునుం గాక, వేశ్యలచేనీయబడిన భక్ష్యములను భుజించుటచేఁ గొంచెము దోషము సంప్రాప్తమైనను దపోమహిమచే తద్దోషము దగ్ధమైనదని తెలియనగు ఇట్లు చెప్పినను కొందఱు క్రింది విధముగా శంకించెదరు (ఏమన) ఋష్యశృంగుడు శాస్త్రములను బఠించెనా లేదా, పఠించెనని యంగీకరించిన స్త్రీలు, ఇట్టివారని కాని, స్త్రీసాహచర్యము బ్రహ్మచారికి దోషావహమని కాని యెట్లు తెలియదు? ఇదియునుం గాక, యారణ్యక స్త్రీలనైనను ఋష్యశృంగుడెప్పుడైనను, జూచియుండలేదా? మఱియు, శాస్త్రములను బఠింపలేదని యంగీకరించినచో ఋష్యశృంగుడు మూఢుడై యుండవలసి వచ్చును. అట్లైనచో జ్ఞానవిహీనునకు, అనుగ్రహసామర్థ్యమెట్లు కలుగును కాన ఋష్యశృంగుడు సర్వజ్ఞుడనియే చెప్పవలయును.

అభక్ష్యభక్షణాదులవలనఁ దపోహానియే కలిగెనని పూర్వపక్షవాదము నిల్చియున్నది. (ఇందుకు సమాధానమేమనగా) ఋష్యశృంగుడు బ్రహ్మవేత్తయనియందురు, అంగీకరించినవిషయమే కదా. బ్రహ్మవేత్త, యేయేవస్తువులను జూచునో యా యా వస్తువునంతయు బ్రహ్మ

అథోపజాతం స ముని శ్చకోప స్వమాశ్రమం ఫలమూలం గృహీత్వా । అన్వేషమాణశ్చ న తత్ర పుత్త్రీం దదర్శ చుక్రోధ తతో భృశం సః॥ ౬౨

తతస్సకోపేన విదీర్యమాణ మాశంకమానో నృపతే ర్విధానం। జగామ చంపాం ప్రతి పీడ్యమాణ స్తమంగరాజం సపురంస రాష్ట్రం॥ ౬౩

సవై శ్రాంతః క్షుధితః కాశ్యప స్తాన్ ఘోషా న్దేశాన్ పాదచరా స్సమృద్ధాన్ । గోపైశ్చ తై ర్విధివ త్పూజ్యమానో రాజేవ తాం రాత్రి మువాస తత్ర॥ ౬౪

అవాపసత్కార మతీవ తస్య ప్రోవాచ స్సప్రహృష్టో గోపాః । ఊచు స్తత స్తేఽభ్యుపగమ్య సర్వే ధనం తవేదం విహితం సుతస్య॥ ౬౫

ఋజుబుద్ధేః పాపప్రసక్తిరేవ న తథాపతి తపోహానిః కథంభవేత్, అపిచ బ్రహ్మవిదోపి ప్రారబ్ధమపరిత్యాజ్యంఖలు॥

తస్మాదేవ తత్పితా యోగదృష్ట్యా సర్వంజ్ఞాత్వా కౌమారపవాయం దోషః రాజావా, వేశ్యావా నిమిత్తమాత్రమితి మత్వైవరాజ్ఞః వేశ్యాయాంచ శాపంనదత్తవాన్ అపిచ వారస్త్రీస్పర్శః బలీయాన్వా తత్తపో బలవద్వేతి విచార్యతాం, శక్తిమానశ్శక్తం స్పృశతిచేత్ శక్తస్య శక్తిరశక్తస్యైవ కించిద్గచ్ఛేత్, తస్మాదేవ సదాచారవతాం చండా

౨౨-౨౩॥ అనంతరము విభాండకమహర్షియు కందమూలఫలాదులను దీసికొని తన యాశ్రమమునకు రాగా దన పుత్త్రుఁడు కనఁబడనందున మిక్కిలి కోపగించి రోమపాదునివలననే యీపని జరిగినదని తెలుసుకొని రోమపాదునిదేశమును జూచుకొనుచు చంపాపట్టణమును గూర్చి వెళ్ళుచుండెను.

౨౪-౨౫॥ విభాండకమహర్షి క్షుద్బాధతో గూడినవాఁడై దేశములను, గొల్లపల్లెలను సర్వసమృద్ధితో నొప్పుచుండెడిగ్రామాదులను జూచుచు నాయా గ్రామాదులయందలి ప్రజలచే మిక్కిలి పూజింపఁబడుచు రాత్రియందు నొక్క గొల్లపల్లెలోనుండి యా గోపాలకులచేతను బూజింపఁబడి విభాండకమహర్షి వారల నిట్లడిగెను. ఓ గోపాలకులారా! మీరెవ్వరు? ఎవ్వరిచే బంపబడిరి యని యమ్మునీశ్వరుఁ డడుగగా వారలిట్లు చెప్పిరి. ఓ మునీంద్రా! మేము నీకుమారుని సేవకులము. ఈ భూములు గ్రామములు ఈ గోవులు నీపుత్త్రునివే యని బదులు చెప్పుచుండిరి.

రూపముగానే, తలచును, తదనుగుణముగానే ప్రవర్తించును. సమస్తకార్యములను ఋజుబుద్ధితోనే చేయును గాని విషయాభిలాషతోఁ జేయఁడు. ఋజుబుద్ధితోఁ జేసినవానికి పాపప్రసక్తియే లేదు. అట్లయిన దపోహాని, యెట్లు సంభవించును?

ఇదియునుంగాక, యెట్టి బ్రహ్మవేత్తకైనను ప్రారబ్ధము అనుభవింపఁ దగినదైయున్నదికదా! అందువలననే ఋష్యశృంగునితండ్రి యోగదృష్టిచే సర్వమును దెలిసికొని యీ దోషము తన పుత్త్రునిదేయని నిశ్చయించెను. రోమపాదుఁడుకాని, వేశ్యకాని నిమిత్తమాత్రవని తలఁచియే రాజునకుగాని, వేశ్యలకుగాని శాపమిచ్చియుండలేదు.

ఇదియునుంగాక, వేశ్యాస్త్రీస్పర్శదోషము బలవత్తరమైనదా! ఋష్యశృంగునితపస్సు బలవత్తరమైనదా! అని విచారించెదము.

ఏవం స దేశే ష్వభిపూజ్యమానస్తాం శ్చైవ శృణ్వన్మధుర ప్రలాపాన్। ప్రశాంతభూయిష్ఠరజాః ప్రహృష్టః సమాససా దాంగపతిం పురస్తాత్॥ ౬౬

సపూజితస్తేన నరర్షభేణ దదర్శ పుత్త్రీం దివి దేవయంద్రం। శాంతాం స్నుషాం త్తైవ దదర్శ తత్ర సౌదామినీ ముచ్చరంతీం యథైవ॥ ౬౭

గ్రామాంశ్చ ఘోషాంశ్చ సుతస్య దృష్ట్వా శాంతాం చ శాంతశ్చ పరం సకోపః। చకార తస్మై చ పరం ప్రసాదం విభాండకో భూపతయే నరేంద్ర॥ ౬౮

లాస్పర్శనేత్యేదమేవ కారణమితిజ్ఞేయం కించ వారస్త్రీస్పర్శనా మునిపుత్త్రస్య యదితపోహానిస్స్యాత్తర్హి నాతాపిభర్తృకాగ్నస్త్రస్య అగ్నేరణహ స్తగతపక్వచణకభక్షిణ శ్చైవ స్త్రీబ్రాహ్మణస్యచ శ్వమాంసభక్షిణో కౌశికస్యచ కావాగతిరితి నమాధేయం॥ వస్తుతస్తు. ఋష్యశృంగస్య తప స్సిత్తస్యాసకట పురః। పితానుమానస్సమాగత్య దదౌ తస్మై వరాన్బహూన్॥ యత్రత్వం సంస్థితస్తత్ర సుభిక్షం క్షామనాశనం పశుప్రజాభివృద్ధి స్స్యాత్త్వత్సంకల్పః ఫలిభవేదితి బ్రహ్మవరానుసారేణ తత్పాదవిన్యాసవశాత్సుభిక్షమితి సర్వం రమణీయం॥

౬౮ విభాండకమహర్షి యీప్రకారము రోమపాదుని దేశములో గ్రామాదులయందలి ప్రజలచేఁ బూజింపఁబడుచు నచ్చటివారల నడుగుచు మీపుత్త్రునిసేవకులమని సుఖకరమైన సమాధానములను విని కోపము కొంతశాంతించినవాఁడై సంతోషముతో రోమపాదుని పట్టణమును జేరెను.

౬౯ రాజు రోమపాదుఁడర్ఘ్యపాద్యాదులచే విభాండకమహర్షినిఁ దనయంతఃపురమునకు దీసికొనిపోగా నమ్ముని స్వర్గములో దేవేంద్రుడువలె మహావైభవముతోనున్న తనపుత్త్రుని, మేఘప్రతీకాశముగ ప్రకాశించుచున్న తనకోడలినిఁ జూచెను. తన కుమారుని వైభవమునుజూచి కోపము పూర్తిగా శాంతించినవాఁడై రోమపాదునియందు దనుగ్రహము కలవాఁడయ్యెను.

శక్తిమంతుఁడు, శక్తిహీనుని స్పృశించినయెడల శక్తిమంతుని శక్తియే యశక్తునకుఁ గొంచెముకూడను గాని యశక్తునిదోషము శక్తిమంతునకు సంక్రమింపదు. కావునఁ బే సదాచారవంతులు చండాలాదులను స్పృశింపకపోవుటకుఁ గారణముకూడ నిదియే యని యూహింపనగును. ఇదియునుంగాక వేశ్యాస్త్రీస్పర్శము మొదలగువానిచే ఋష్యశృంగునకుఁ దపోహాని కలిగెననిన చో, వాతాపిని భక్షించిన యగస్త్యునకును, నాఁపటివాని చేతిలోని తనగుగ్గిళ్ళు లాగుకొనితినిన యుషస్తి బ్రాహ్మణునకును శ్వమాంసభక్షకుఁడగు విశ్వామిత్రునకును గతి యేమి చెప్పనగునని సమాధానముకావ దగినది వాస్తవికము విచారించినచో దపోనిష్ఠుఁడగు ఋష్యశృంగుని యొద్దకు నొకప్పుడు బ్రహ్మవచ్చి యమ్మహర్షికి వరములనేకము గనిచ్చెను. (ఏమన) ఓ ఋష్యశృంగుఁడా! నీవెచ్చటనుండెదవో యచ్చట సుభిక్షము, క్షామము లేక పోవుట, పశువృద్ధి, ప్రజావృద్ధి కలుగును. మఱియు నీసంకల్పమున ఫలమగునని యిట్లు బ్రహ్మ వరమిచ్చిన హేతువుచే మునిపాదన్యాసముచే సుభిక్షము కలిగెనని తెలియఁగనగు.

1 సతత్రనిక్షిప్య సుతం మహర్షి రువాచ సూర్యాగ్ని సమ
ప్రభావః । జాతేతు పుత్రేత్వవన మావ్రజేథా రాజ్ఞః
ప్రియాణ్యస్య సర్వాణి కృత్వా॥ ౬౯

ఇత్యుక్త్వా ఋష్యశృంగం తం దంపత్యోశ్చాశిషంచన్
అనుగృహ్యాంగరాజంచ జగామస్వాశ్రమంమునిః॥ ౭౦

ఇత్యే తదృష్యశృంగస్య చరిత్రం పాపనాశనం
కథితం తే మహారాజ త మానీయా చర క్రతుం॥ ౭౧

తచ్ఛ్రుత్వా రాజశార్దూలః ప్రహృష్ట హృదయ స్తదా
సమానేతుం ఋష్యశృంగం గంతు కామోఽభవ
త్స్వయం॥ ౭౨

ఆ శ్చ ర్య రా మా య ణే

అష్టమ స్సర్గ స్సమాప్తః

---

1. అ॥ రా॥

౧౯౪ అనంతరము మహాప్రభావముగల విభాండకమహర్షి, కుమారు-
నక్కడనే యుండునట్లు నియోగించి తాను తన యాశ్రమమునకు
వచ్చుచుఁ దన పుత్త్రునితో నిటులఁ జెప్పెను. కుమారా! నీవు
రోమపాదుని యభీష్టమును నెఱవేర్చి పుత్త్రసంతానము కలిగిన
పిమ్మట వనమునకుఁ గూర్చి రావలెనని చెప్పెను

౨౦౪ ఈప్రకారము విభాండకమహర్షి ఋష్యశృంగునిగూర్చి చెప్పి నూతన
దంపతుల నాశీర్వదించి రోమపాదునియందనుగ్రహము గలవాఁడై
తన యాశ్రమమునకు వెళ్ళెను.

౨౧౪ ఓ దశరథమహారాజా! పాపహరమైన ఋష్యశృంగుని చరిత్రమును
నీకుఁ జెప్పితి ఋష్యశృంగుని దీసికొనివచ్చి క్రతువును జేయుము
అని సుమంత్రుడు దశరథునితోఁ జెప్పెను.

౨౨౪ దశరథుడు మహాప్రభావముగల ఋష్యశృంగుని చరిత్రమును విని-
సంతోషించి యమ్మునినిఁ దీసికొనివచ్చుటకు రోమపాదుని పట్టణ-
మునకు బోవ నుద్యుక్తుడయ్యెను.

ఆశ్చర్యరామాయణమున

ఎనిమిదవ సర్గము సమాప్తము.

నవమసర్గప్రారంభః.

* అథ రాజా దశరథ స్సభార్య స్ససుహృజ్జనః
వసిష్ఠేనాఽభ్యనుజ్ఞాతః రోమపాదపురీం గతః॥ ౧

తతో రాజా యథాన్యాయం పూజాం చక్రే విశేషతః
సఖిత్వా త్తస్య వై రాజ్ఞః ప్రహృష్టేనాంతరాత్మనా॥ ౨

---

* వసిష్ఠేనాభ్యనుజ్ఞాతఇతి. అనేన ప్రాచీనబుద్ధ్యాగభ్యనుజ్ఞానేనైవ అస్య ఆనేయ్యః నతు తదతిక్రమణేనేతి. సూచితం॥ తథాచబోధాయనః॥ యో హ్యసంస్తుతమనః స్యాత్తం ప్రథమం వృణీత తేన సవివేగాన్యం లిప్సేతేతి అపిచాయమర్థోఽన్వయవ్యతిరేకాభ్యాం ఫలముఖేన స్పష్టీక్రియతే. అన్వయస్తావత్ అంగదేశాసిత ఋష్యశృంగ కారిత క్రతునా చత్వారః పుత్రాః భవిష్యంతీతి సనత్కుమారవాక్యం సుమంత్రేణ కథితం శ్రుత్వా వసిష్ఠాభ్యనుజ్ఞాంవినా ఋష్యశృంగానయన మయుక్తమితి నిశ్చిత్య అవాప్య తదనుజ్ఞాం దశరథ స్సమానీయ ఋష్యశృంగం వసిష్ఠఋష్యశృంగాభ్యాం కారితయాగేన సకల దురిత నిరసనపూర్వక మభిలషితసిద్ధిమవాపేతి వ్యతిరేక స్తావత్ ఏతద్వంశ్య స్త్రిశంకుః సశరీర స్వర్గప్రాప్తయే యజ్ఞః కారయితవ్య ఇతి ప్రార్థితేన వసిష్ఠేన గురుణా ప్రత్యాఖ్యాతో గురుపుత్రా నాసాద్య తై శ్శప్తః ప్రాప్తనీచజాతిః విశ్వామిత్రం శరణం ప్రాప్తః తేన ప్రతిజ్ఞాపూర్వకం సశరీరం స్వర్గం ప్రాపితోపి దేవైః పాతితః అ

నవమసర్గప్రారంభము.

* ౧ అనంతరము దశరథమహారాజు వసిష్ఠునియనుజ్ఞనుబొంది తన భార్యలతోడను, బంధువులతోడను రోమపాదునిపట్టణమునకేగెను.

౨ ఆరోమపాదుడును, తనకు దశరథుడు పరమమిత్రుడును, బంధువుడును గాన సంతుష్టాంతరంగముతో నారాజునకుఁదగిన గౌరవమును జేసెను.

---

* దశరథుఁడు ఋష్యశృంగునిఁ దీసికొనివచ్చుటకు వసిష్ఠునియనుజ్ఞను బొందె నని చెప్పుటచేఁ బూర్వమునందుండిన పురోహితుల యనుజ్ఞఁ బడసియే మఱియొక పురోహితుని దీసికొనిరావలయు ననియు బ్రాచీన పురోహితుని నతిక్రమించి తీసికొనరాఁగూడదని రూఢి ధర్మము దీనిచే సూచింపఁబడినది. "బోధాయనుఁడును నవ్విధముననే చెప్పెను." (ఏకస.) ఏపురోహితుఁడు పూర్వము నుండి యాజమానునిచేఁబూజితుఁడైయుండెనో, వానినే కర్మలందుఁ గొనవలయును. వారి యనుమతిచే నితరుని కోరవలయునని—ఇది యటుండఁగాక యీవిషయ మన్వయవ్యతిరేకములచే ఫలముఖముగా స్పష్టపఱుపఁబడుచున్నది. అన్వయమనగా, ఏదియుండిన నేదియుండునో, యది యన్వయమనియు, ఏది లేనిచో నేదియుండదో యదివ్యతిరేకమనియును శాస్త్రమర్యాదయై యున్నది.

అంగదేశమునుండి తీసికొని రాబడిన ఋష్యశృంగునిచేఁజేయింపఁబడిన యాగముచే నల్వురు పుత్రులు గలుగుదురని సనత్కుమారుఁడు చెప్పిన వాక్యమును సుమంత్రుఁడు చెప్పఁగా దశరథుఁడు విని వసిష్ఠానుమతిలేనిదే ఋష్యశృంగునిఁ దీసికొనివచ్చుట న్యాయము కాదని తదనుమతినొంది దశరథుఁడు ఋష్యశృంగుని దీసికొనివచ్చి వసిష్ఠఋష్యశృంగులచేఁ జేయింపఁబడిన యాగముచే సకలపాపక్షయపూర్వకమైన యభీష్టసిద్ధి నొందెనను నది యన్వయము. స్వర్గప్రాప్తికొఱకు యజ్ఞమును జేయింపుమని త్రిశంకుఁడు తన

రోమపాదేన చాఖ్యాత మృషిపుత్త్రాయ ధీమతే
సఖ్యం సంబంధకంచైవ తదా తం ప్రత్యపూజయత్ 3॥

ఏవం సుసత్కృత స్తేన సహోషిత్వా నరర్షభః
సప్తాష్టదివసా న్రాజా రాజాన మిద మబ్రవీత్ ౪॥

ద్యాప్యవాక్మిరాః అంతరిక్షే లంబమాన స్తిష్ఠతి. ఏవంచ గురుశాపో ఽప్రతీకార్య ఇతిసూచితం. తస్మాత్పూర్వపరిగృహీతఋత్విక్సాదివ్యేనైవ అన్యఆనేయః ఇతిసిద్ధం. ఋత్విజాపి యజమానః నత్యాజ్య ఇత్యుక్తే, మహాభారతే ఆశ్వమేధికే పర్వణి సంవర్తమరుత్తీయేఽభిహితః గ్రంధవిస్తరభయాన్నలిఖ్యతే-సభార్య ఇతి-భార్యాయుతః రోమపాదనగరీం దశరథోఽగాదితికథనేన జామాతృపలాలనయారీత్యా శాంతయా సహానయనార్థమితి మంతవ్యం. అన్యథా భార్యాభిస్సహ గమనే ప్రయోజనం నభవేత్

౩ రోమపాదుఁడును బుద్ధిమంతుఁడగు ఋష్యశృంగునితో దనకు దశరథునకునుండెడి మిత్రత్వమును, సంబంధమును దెలియఁజేసెను. అప్పుడు ఋష్యశృంగుఁడు దశరథుని నెక్కుడుగఁ బూజించెను. (ఇచ్చట రోమపాదునకు దశరథునకుఁగల బంధుత్వ మేమనగా దశరథుని కుమార్తెయగు శాంతను దాను బెంచుకొని ఋష్యశృంగున కిచ్చుట యని తెలియనగు)

౪ ఇవ్విధముగ దశరథుఁడు రోమపాదునిచే సన్మానింపబడుచు వాని గృహమున నేడెనిమిది దినములుండి, పిదప రోమపాదునిగూర్చి యివ్విధముగఁ బలికెను.

గురువగు వసిష్ఠునిఁ బ్రార్థింపగా, నమ్మునిచే తిరస్కరింపఁబడి గురుపుత్రులఁజేరి వారలచే శపింపబడి నీచజాతినొంది విశ్వామిత్రుని శరణుఁబొంది యమ్మునిచే ప్రతిజ్ఞాపూర్వకముగ సశరీర స్వర్గమును బొందింపఁబడినవాడైనను దేవతలచేఁ దలక్రిందుగఁ ద్రోయఁబడి యిప్పటికిని తలక్రిందుగా నాకాశమునందు వ్రేలాడుచు నుండెనను నది వ్యతిరేకము—పైవిషయము విచారింపగా గురుశాపమునకుఁ బ్రతిక్రియ లేదని సూచింపఁబడినది. ఆ కారణమువలన పూర్వము నుంచియున్న ఋత్విజుని యనుమతిచేతనే వేఱొక ఋత్విజునిఁ దీసుకొని రావలయునను ధర్మము సిద్ధము—యజమానుఁడు ఋత్విజుని విడువగూడదనునట్లు ఋత్విజుడును యజమానుని విడువగూడదను విషయము మహాభారతమున అశ్వమేధపర్వమున, సంవర్త మరుత్తరాట్చరిత్రమున చెప్పబడినది. గ్రంథవిస్తరభీతిచే విరమింపబడుచున్నది ఇచ్చట దశరథుడు భార్యలతోఁగూడ రోమపాదుని పట్టణమునకు వెళ్ళినటుచే జామాతయగు (అల్లుడైన) ఋష్యశృంగునకు సంతసమును గలిగించి శాంతను గూడఁదీసికొని వచ్చుటకని తెలియనగు, లేనిచో భార్యలతో వెళ్ళిన ప్రయోజనము లేదని తెలియనగు.

* శాంతా తవ సుతా రాజన్ సహభర్త్రా విశాంపతే
మదీయం నగరం యాతు కార్యం హి మహదుద్యతం॥ ౫

---

* శాంతాతవసుతేతి: నను శాంతా రోమపాదపుత్రి కేత్యుపరితనవచనేన స్పష్టీక్రియతే. దశరథపుత్రీశాంతేతి ప్రాక్యం కథన మసమీచీన మితిచే దత్రోచ్యతే - శాంతా దశరథపుత్రికేత్యత్ర నకశ్చిదపి వివాదః ఇతిచే దుచ్యతే, వాల్మీకిరామాయణే బాలకాండే తిలకవ్యాఖ్యానే (అనేద మేనపత్యాయేతి) ఋష్యశృంగం ప్రతి రోమపాదవచనేన" భాగవతే శ్లో॥ రోమపాద ఇతి ఖ్యాత స్తస్మై దశరథ స్సఖా శాంతాం స్వకన్యాం ప్రాయచ్ఛ దృష్యశృంగ ఉవాహ తాం॥

ఇతి వ్యాసవచేనచ, వాల్మీకిరామాయణే ఋష్య శృంగస్తు జామాతేతి దశరథంప్రతి సుమంత్రోక్త్యాచ॥ కన్యాం దశరథో రాజా శాంతాంనామ వ్యజీజనత్। అప త్యకృతికాం రాజ్ఞే రోమపాదాయ తాం దదావితి ప్రాచీన భవభూతిమహాకవివచనేనచ" వాల్మీకిరామాయణే, సఖ్యం సంబంధకం చైవేతి దశరథజామాతృత్వరూపసంబంధ నివేదక రోమపాదవచనేనచ" అపిచ" రోమపాదోఽపత్యస్య సుతాం దశరథస్యతు। స్వీకృత్య వైభాండకాయ దత్తవాం స్సుప్తమా నస ఇతి ప్రాచీనమహర్షివచనేనచ దశరథస్యారసీ శాంతా

* ౨౧ ఓ రోమపాదుడా ! నీ కొమరితయగు శాంత, భర్తయగు ఋష్యశృంగునితో నాపట్టణమునకు వచ్చుగాక. నేనొక మహాకార్యము నారంభించితిని.

---

* వ్యా॥ శాంత, రోమపాదుని పుత్త్రికయని పైవచనముచే స్పష్టీకరింపబడినందున శాంత దశరథపుత్త్రికయని పూర్వము చెప్పుట సమంజసము కాకేరదని పూర్వపక్షము రాగా సమాధానము చెప్పబడుచున్నది. శాంత, దశరథపుత్త్రికయని చెప్పుటలో వివాదమేమియు లేదు. (ఎట్లన) వాల్మీకిరామాయణమున బాలకాండమున 11 సర్గమున (తీర్థీయవ్యాఖ్యానమున) ఋష్యశృంగునిగూర్చి రోమపాదుడు చెప్పినప్పుడు (సంతానములేని నాకు దశరథుడు తనపుత్త్రికయగు శాంతను దత్తత నిచ్చెనని యర్థమిచ్చు (అనేన మేనపత్యాయ) అను శ్లోకమును బట్టియు భాగవతమున నవమస్కంధమునందు రోమపాదుడను రాజునకు దశరథుడు తనపుత్త్రిక నిచ్చినట్లును ఋష్యశృంగుడామెను వివాహమాడినట్లు నర్థమిచ్చు (రోమపాద ఇతిఖ్యాతః) అను శ్లోకమును బట్టియు వాల్మీకిరామాయణమున బాలకాండమున, సుమంత్రుడు దశరథునితోఁ బూర్వవృత్తాంతమును జెప్పినపుడు నీయల్లుడగు ఋష్యశృంగుడు నీచే యాగమును జేయుంచుటవలన పుత్త్రులు కలుగుదురని యర్థమిచ్చు (ఋష్యశృంగస్తు జామాతా) అను శ్లోకమును బట్టియు, దశరథమహారాజునకు శాంతయను కొమరిత కలదనియు నామెను రోమపాదునకు దత్తతగా నిచ్చెనని యర్థమిచ్చు (కన్యాం దశరథో రాజా) అను ప్రాచీనమహాకవియగు భవభూతిచే రచింపబడిన యుత్తరరామచరితమునందలి శ్లోకమును బట్టియు రోమపాదుడు ఋష్యశృంగునితో దశరథునకుఁగల సంబంధబాంధవ్యములను జెప్పినపుడు ఋష్యశృంగుడు దశరథుని యల్లుడను నర్థమిచ్చు (సఖ్యం సంబంధకంచైవ) అను వాల్మీకివచనమును బట్టియు, రోమపాదుడు సంతానహీనుడై దశరథపుత్త్రికను దత్తగా గైకొని ఋష్యశృంగునకు సంతోషముతో నిచ్చెనని యర్థమిచ్చు (రోమపాదేన దత్తాస్సా) అను ప్రాచీనమహర్షి వాక్యమును బట్టియు, శాంత,

తథేత్యుక్త్వా రోమపాదః వచనం ప్రాహ వై ద్విజ॥ ౫౪

రోమపాదస్యదత్తసుతేతిసఙ్గతా కించపురాతనేనతంజావూరు ప్రభుణా విద్వత్కవినా శహాజీసమాఖ్యేన విరచితే శాంతా కల్యాణేపి దశరథపుత్రీ శాంతేతి నిశ్చితేతిజ్ఞేయం నన్వేతావతా శాంతాయాః దశరథపుత్రీత్వేసిద్ధేఽపి దశరథాత్ కౌసల్యాయాముత్పన్నేతి వక్తుమవకాశః కథమితిచేత్ పురాతనకవినా గోపీనాథేన, స్వవిరచిత వచనరూప విచిత్ర రామాయణే శాంతా కౌసల్యాయాం దశరథాజ్జాతే త్యాది కథావిశేషస్య వర్ణితత్వాత్ తత్కథా మనుసృత్య" ఇతర రామాయణేపి తథాదృష్టత్వాచ్చ తత్కథా మనుసృత్యచ, ప్రమోదూతసంవత్సరాశ్వయుజ భారతీపత్రికావిమర్శిత శాంతావృత్తాంతమనుసృత్యచ, భవభూతినోత్తరరామచరితే కౌసల్యాయాంజాతా శాంతేతిసూచితత్వేన, తత్కథామనుసృత్యచ, పూర్వోక్తశాంతాస్వయంవరపర్యంతక కథాభాగోమయా గ్రథితః అపిచ వాల్మీకి రామాయణే" పుత్రార్థం నాస్తి వై సుఖ మితి దశరథవచనేనైవ పుత్రీకాసుఖమస్త్యస్తీతిద్యోత్యతే; కేచిత్తు కౌసల్యా శాంతాయాః జననీ నతుకౌసల్యా కౌసల్యానామ కుశలత్వవతీ యాకాచన భోగపత్నీ, దశరథస్య వర్తమాన సార్థసప్తశతభోగపత్న్యంతర్గతా" ఇతి వదంతి ఏతస్మిన్ విషయే యథారుచి విపశ్చితోఽనుమోదంత్వితి మయావిరమ్యతే॥

౫౪ అవ్విధముననే యగుగాక యని రోమపాదుడు దశరథునితోఁ జెప్పి యనంతరము ఋష్యశృంగునిఁ గూర్చి యివ్విధముగా బలికెను.

వ్యా॥ దశరథునకౌరసపుత్త్రిక యనియు రోమపాదునకు దత్తపుత్త్రిక యనియు నిశ్చయింపబడుచున్నది. మఱియు శాంతాకళ్యాణమను ప్రాచీనగ్రంథమునం దివ్విధముననే యున్నది.

ఇందుపై నొకపూర్వపక్షము వచ్చుచున్నది (ఏమన) పైవాక్యములచే శాంత, దశరథపుత్త్రిక యని నిశ్చయింపబడినను దశరథునివలన కౌసల్యయందుఁ బుట్టినదని చెప్పుటకుఁ బ్రమాణము లేమి యనగా" పురాతనకవియగు గోపీనాథుడు తనచే రచింపఁబడిన విచిత్రరామాయణమునం దిట్లు గ్రహించెను. శాంత కౌసల్యయందుఁ బుట్టినట్లును శాంతాస్వయంవరకాలములో పరశురాముడు వచ్చి ఋషిపుత్త్రునకు నీయుమని చెప్పినట్లును, అప్పుడే రోమపాదుడు దత్తతగా నీయుమని తీసుకొని వెళ్ళినట్లును మొదలగు నాశ్చర్యభూతములగు కథానకము వర్ణింపబడినదియగుటచేతను, ఇతరరామాయణమునందట్లు కన్పడుటచేతను, ప్రమోదూతసంవత్సరాశ్వయుజమాసభారతిపత్త్రికలో శాంతావృత్తాంతము వివరింపఁబడి యుండుటచే దాని నాధారముగ జేసికొనియు, భవభూతిమహాకవి, యుత్తరరామచరితమున కౌసల్యాపుత్త్రిక శాంతయని సూచించుటఁబట్టియు, పైకారణములవలన శాంతాస్వయంవరపర్యంతికమగు కథావృత్తాంతము నాచేఁ గూర్చఁబడినది. మఱియు వాల్మీకిరామాయణమున దశరథుడు వసిష్ఠాదులతోఁ జెప్పినపుడు తనకు పుత్త్రసుఖము లేనట్లు చెప్పుటవలనఁ బుత్త్రికాసుఖము ధ్వనితమగుచుండెను. కొందఱు కౌసల్య శాంతయొక్క తల్లి కావచ్చును. కౌసల్యయనగా కోసలరాజపుత్త్రికయగు కౌసల్య కాదు. కౌసల్య యనగా కోశలకగల యొకానొక భోగపత్నియై యుండును. దశరథునకు ఏడువందల యేబది భార్యలుండిరి కనుక వారిలోఁ జేరిన కోశలకగల యొక భోగపత్నియందు శాంత జన్మించియుండవచ్చునని వాదించెదరు. కాని యావిషయమున దగు ప్రమాణములు గానరావు. కాన పండితులు తమ యభిప్రాయానుసారముగా నామోదింతురు గాక యని విరమింపఁబడుచున్నది.

1 అనేన మేఽనపత్యాయ దత్తేయం వరవర్ణినీ
యాచతే పుత్రిత్వస్త్యేషా శాంతా ప్రియతరాత్మజా
సోయం తేశ్వశురో బ్రహ్మన్ యద్వైవాహం తథా నృపః॥ ౭

తస్మాత్త్వం భార్యయా సార్ధం గచ్ఛాయోధ్యాం పురీం ప్రతి
ఋషిపుత్రః ప్రతిశ్రుత్య తథేత్యాహ నృపం తదా॥ ౮

స నృపేణాభ్యనుజ్ఞాతః ప్రయయౌ సహభార్యయా
అంతఃపురం ప్రవిశ్యైనం పూజాం కృత్వాథ శాస్త్రతః
కృతకృత్యం తదాత్మానం మేనే తస్యోవవాహనాత్॥ ౯

2* అంతఃపురస్త్రియస్సర్వాశ్శాంతాం దృష్ట్వా తథాగతాం
సహభర్త్రా విశాలాక్షీం ప్రీత్యానంద ముపాగమన్॥ ౧౦

తతః కాలే బహుతిథే కస్మింశ్చిత్సుమనోహరే
వసంతే సమనుప్రాప్తే రాజ్ఞో యష్టుం మనోఽభవత్॥ ౧౧

అథ రాజా వసిష్ఠం తు నత్వా ప్రాంజలి రబ్రవీత్॥ ౧౨

---

* తథాగతాం శాంతాం దృష్ట్వా అంతఃపురస్త్రియస్సుష్ఠ్వితి కథనేన కన్యాత్వకాలేపి శాంతా తదాతదా సమాగతేతి ధ్వన్యతే. అపిచ శాంతాయాః దశరథపుత్రికాత్వాభావే కథం దశరథపత్నీనాం సర్వాసామపి తాదృక్సంతోష స్సంభవేత్ తస్మాదపి దశరథపుత్రీ శాంతేతి స్పష్టీభవతి॥

---

1 * వ॥ రా॥ 12 సర్గ॥ తీర్థీయవ్యాఖ్యానే. 2* వ॥ రా॥

౬-౭ ఓ ఋష్యశృంగుడా! యీ దశరథుడు సనాతనహితుడగు వాడు శాంతను దత్తతగా నిచ్చెను. కావున నీకు నేనెట్టుల మామనో యట్లే దశరథుడును మామయగునని యెఱుగుము.

౮ ఓ ఋష్యశృంగుడా! ఆ కారణమువలన నీవు భార్యతోఁగూడ నయోధ్యాపురికి వెళ్ళుము. అని రోమపాదుడు ఋష్యశృంగునితోఁ జెప్పగా ఋష్యశృంగుడు నట్లనే చేయుదుననెను.

౯౪ పిమ్మట ఋష్యశృంగుడు రోమపాదుని యనుజ్ఞనొంది భార్యాసమేతుడై దశరథునితో నయోధ్యకేగెను. దశరథుడును ఋష్యశృంగుని తనయంతఃపురమునఁ బ్రవేశపెట్టి యథావిధిగాఁ బూజించి యామహర్షి తన గృహమునకువచ్చుటచే కృతార్థుడనయితినని సంతసించెను.

*౧౦౪ అంతఃపురస్త్రీలందఱు నవ్విధముగావచ్చిన (అనగాభర్తతోఁ వచ్చిన) శాంతనుజూచి బ్రహ్మానందమునొందిరి.

౧౧౪ ఇట్లు కొంతకాలము గడచినపిదప మనోహరమైన వసంతఋతువు రాగా దశరథుడు యాగముజేయనుద్యుక్తుడయ్యెను.

౧౨ అనంతరము దశరథుడు వసిష్ఠునిఁబిలిచి చేతులుజోడించి యివ్విధముగఁబలికెను.

---

* అవ్విధముగావచ్చిన శాంతినుజూచి యంతఃపురస్త్రీలు సంతసించిరని చెప్పుటచేత గర్భకగానుండిన కాలమునందప్పుడప్పుడు శాంత వచ్చుచుండెడిదయని తోచుచున్నది. మఱియు శాంత దశరథపుత్త్రిక కానియెడల దశరథుని యంతఃపురస్త్రీలందఱకు నట్టిసంతోషముగలుగుటకే కారణముండదు. కానశాంతి దశరథపుత్త్రికయని పైవాక్యమువలనను స్పష్టమగుచున్నది.

1 యజ్ఞో మే క్రియతాం బ్రహ్మన్ యథోక్తం మునిపుంగవ
యథా న విఘ్నః క్రియతే యజ్ఞాంగేషు విధీయతాం॥ ౧౩

*1 భవాన్ స్నిగ్ధ స్సుహృన్మహ్యం గురుశ్చ పరమో భవాన్
వోఢవ్యో భవతా చేహ భారో యజ్ఞస్య చోద్యతః॥ ౧౪
తథేతి చ స రాజాన మబ్రవీ ద్ద్విజసత్తమః
కరిష్యే సర్వమేవైత ద్భవతా యత్సమర్థితం॥ ౧౫

*2 తతో ఽబ్రవీ ద్ద్విజా న్వృద్ధా న్యజ్ఞకర్మసు నిష్ఠితాన్
అవజ్ఞయా న దాతవ్యం కస్యచి ల్లీలయాపి వా
అవజ్ఞయా కృతం హన్యా ద్దాతారం నాత్ర సంశయః॥ ౧౬

---

1 * అనేన యజ్ఞాదిమహాకర్మారంభే నానేషు ఋత్విక్షు సత్స్వపి ప్రాచీనఏవ సర్వజ్ఞే ఆప్తికే మహాబ్రాహ్మణే భారం వినిక్షిప్య తద్వచనానుసారేణ కర్మ కర్తవ్యమితిసూచితం.

2 * అత్రశ్రద్ధాపురస్సరమేవదానం కర్తవ్యం అశ్రద్ధయా దానం నిష్ఫలమిత్యుక్తం తథాచ శ్రుతిః" శ్రద్ధయా దేయం ఇతి-భగవద్గీతాయామపి" అశ్రద్ధయా హుతందత్తం తప స్తప్తం కృతం చయత్ । అసదిత్యుచ్యతే పార్థ నచ తత్ప్రేత్య నో ఇహ॥ ఇతి

---

1 వా. రా.

౧౩ ఓ వసిష్ఠమహర్షీ! నేను జేయబోవుయజ్ఞమునందు తదంగములాదును విఘ్నము లేకుండునట్లు యాగసంపూర్తిని జేయుదువుగాక !

1* ౧౪ ఓ మునివర్యా! నీవు నాకు మిత్రుడవు మఱియు గురువవు. కావున యజ్ఞభారమునంతయు నీవహింపవలయును అని దశరథుడు వసిష్ఠుని ప్రార్థించెను.

౧౫ ఓ రాజా! నీవు కోరినటుల సర్వమును నేను జేయగలనని వసిష్ఠుడు దశరథునితోఁ బలికెను.

2* ౧౬ అనంతరము వసిష్ఠుడు యజ్ఞకర్మయందు నియమితులగు వృద్ధ బ్రాహ్మణులతో నిట్లు బల్కెను. "ఓ ద్విజోత్తములారా! యజ్ఞమునం దెవ్వనికైన నేదైన నీయవలసివచ్చినపుడు విలాసముగా గాని యవమానపూర్వకముగా గాని నీయరాదు. అవమానపూర్వకముగ దానముఁజేసినచో దాతకు నష్టము కల్గుననుటకు సందియము నొంతమాత్రము లేదు.

1* పైవాక్యముచే యజ్ఞము మొదలగు మహాకర్మల నారంభించునపుడు శ్రోత్రగావచ్చిన ఋత్విక్కులుండినను ప్రాచీనులగు సర్వజ్ఞులైన యాస్తికులైన బ్రాహ్మణునియందు గౌరవభావముంచి యాతడు చెప్పువిధముగ కర్మ నాచరింపవలయునని సూచింపబడుచున్నది.

*2 ఈ శ్లోకమునందు శ్రద్ధాపూర్వకముగ దానము జేయవలయుననియు నశ్రద్ధచే దానము జేయుట నిష్ఫలమనియును జెప్పబడినది. శ్రద్ధచే నీయవలయునని శ్రుతియును జెప్పెను. భగవద్గీతయందును అశ్రద్ధచే హోమము చేసినను, దానము చేసినను, తపస్సు చేసినను, అది యంతయు వ్యర్థమగుననియు, ఇహమునకుగాని పరమునకుగాని యుపయోగింపదనియు శ్రీకృష్ణుడర్జునునితోఁ జెప్పెను.

1* శుభే దివసనక్షత్రే నిర్యాతో జగతీపతిః
తతో వసిష్ఠప్రముఖా స్సర్వ ఏవ ద్విజోత్తమాః
ఋష్యశృంగం పురస్కృత్య యజ్ఞకర్మారభం స్తదా॥ ౧౮

అథ సంవత్సరే పూర్ణే తస్మిన్ప్రాప్తే తురంగమే
సరయ్వాశ్చోత్తరే తీరే రాజ్ఞో యజ్ఞోఽభ్యవర్తత॥ ౧౯

ఋష్యశృంగం పురస్కృత్య కర్మ చక్రుర్ద్విజర్షభాః॥

2* నచాహుతి మభూత్తత్ర స్ఖలితం వాపి కించన
దృశ్యతే బ్రహ్మవత్సర్వం క్షేమయుక్తం చ చక్రిరే॥ ౨౦

1* అత్ర యజ్ఞాదికం కర్మ బ్రాహ్మణ పురస్సరం కర్తవ్యం. అయం ధర్మః సర్వేషాం సాధారణః రాజ్ఞాం తు విశిష్య బ్రహ్మముఖత్వం సర్వత్రాతిశయధాయకం. తథాచ శ్రుతిః "తస్మాద్రాజన్యో బ్రాహ్మణవానిత్యాది=గౌతమశ్చ, బ్రాహ్మణం పురోదధీత. ఇతి=మహాభారతే ఆదిపర్వణి పురోహితమతే తిష్ఠే ద్యఇచ్ఛేద్భూతి మాత్మనః॥ ఇతి. ఆరణ్యకే యుధిష్ఠిరదాల్భ్యసంవాదేపి" కుంజరస్యేవ సంగ్రామే పరిగృహ్యాంకుశగ్రహం। బ్రాహ్మణై ర్విప్రహీనస్య క్షత్రస్య క్షీయతే బలం॥ ఇతి.

2* అనేన యజ్ఞకర్మణి విహితే కాలే యథావిధ్యను ష్ఠానకుశలై రభిజ్ఞై రాస్తికైః ఋత్విగ్భి రన్యూనాతిరేకేణ అనుష్ఠాతవ్యమితి సూచితం.

1 * ౧౭-౧౮ అనంతరము శుభనక్షత్రయుక్తదివసమునందు దశరథుడు, యజ్ఞవాటికకు బయలుదేరెను. అతనివెంట వసిష్ఠుడు మొదలగు బ్రాహ్మణులందఱు యజ్ఞవాటికకు జేరిరి. అప్పుడు ఋష్యశృంగుని ముందిడుకొని యజ్ఞము నారంభించిరి.

౧౯ సంవత్సరము పూర్తియగుచుండ యాగాశ్వము తిరిగి వచ్చెను. సరయూనదియొక్క యుత్తరతీరమునందు దశరథుని యజ్ఞము ప్రారంభమయ్యెను.

2 * ౨౦౪ బ్రాహ్మణోత్తములు ఋష్యశృంగుని బురస్కరించుకొని యాగమును జేయించుచుండిరి. ఆయజ్ఞమునందు విధినతిక్రమించి హోమముకాని తొట్రుపాటుగాని కొంచెమైనను లేకుండెను, బ్రాహ్మణులు హోమాదికమును విధ్యుక్తముగాను యజమానికి క్షేమము కలుగునట్లుగానుఁ జేసిరి.

---

1 * యజ్ఞాదికర్మలు బ్రాహ్మణపురస్సరముగఁ జేయవలెనను విషయము పైవాక్యములచే స్పష్టమగుచున్నది. ఈ ధర్మ మందఱకు సాధారణమైనను రాజులకని శేషించి బ్రహ్మముఖత్వము, అతిశయవిధాయకమని చెప్పనొప్పు. అటులనే శ్రుతియు జెప్పుచున్నది. "రాజు బ్రాహ్మణపురస్సరముగ జేయవలయునని" - గౌతముడును, "బ్రాహ్మణుని ముందిడుకొని కర్మ నారంభింపవలయును" అని చెప్పియుండెను. మహాభారతమున ఆదిపర్వమున" ఐశ్వర్యమును గోరు రాజు, పురోహితుని మతము ననుసరించి యుండవలయునని చెప్పెను భారతమున అరణ్యపర్వమునను యుధిష్ఠిరదాల్భ్యసంవాదమున నిటులనే చెప్పబడినది. (ఏమన) యుద్ధభూమియందు మదపుటేనుగున కంకుశ మనవసరమయినట్లు రాజునకు బ్రాహ్మణు డత్యవసరమనియును, బ్రాహ్మణరహితుడగు క్షత్రియునకు బలము క్షీణించుననియు జెప్పబడినది.

2 * పైవాక్యముచేతను యజ్ఞకర్మయందు విహితకాలమున యథావిధిగా ననుష్ఠించుటయందు నిపుణులును, ఆస్తికులును, విధానమును బాగుగ దెలిసినవారునగు ఋత్విజులు తక్కువ యెక్కువ లేకుండగ కర్మను జేయింపవలయునని ధర్మము సూచితము.

1* న తేష్వహస్సు శ్రాంతో వా క్షుధితో వాపి దృశ్యతే
అన్నపానై స్సువిహితా స్తస్మి న్యజ్ఞే మహాత్మనః॥ ౨౧౪.

అన్నం హి విధివ త్స్వాదు ప్రశంసంతి మహాత్మనః
అహోతృప్తా స్మ భద్రం తే ఇతిశుశ్రావ రాఘవః॥ ౨౨౪.

2* కర్మాంతరే తదా విప్రా హేతువాదా న్బహూనపి
ప్రాహు స్సువాగ్మినో ధీరాః పరస్పరజిగీషయా॥ ౨౩౪.

1* అనేన అవిశేషేణాగతాః సర్వే బ్రాహ్మణాః మృష్టాన్నదానేన తోషణీయా ఇతి సూచితం

2* అనేన దిదృక్షుభిః సదసో బహిరాసీనైః ప్రయోగావిరోధేన అంతరాలకాలేష్వస్వవిద్యాతిశయప్రఖ్యాపనాయ వాదకథాభిర్భవితవ్యం న తు కర్మకాలే ఇతి సూచితం. తథాచ భారతే సభాపర్వణి కర్మాంతర సమాయత్తా జజల్పు రమితౌజసః। ఇదమేవ నచాప్యేవమేవమేవ నచాన్యథా॥ ఇతి

1* ౨౧౪ ఆయాగదినములయందు చూచుటకు వచ్చినవారలలో శ్రమను జెందినవాఁడుకాని క్షుద్బాధ నొందినవాఁడుకాని యొకఁడైన లేఁడు. దశరథుని యజ్ఞమున జనులందఱు అన్నపానాదులచే సంతుష్టిని బొందిరి.

౨౨౪ ఆయజ్ఞమునందు మహాత్ములగువారలందఱును భక్ష్యభోజ్యములతోఁ గూడిన యన్నదానముఁ గొనియాడుచుండిరి. తృప్తినొందితిమి, దశరథునకు శుభముకలుగుఁగాత యనెడి కేకలను దశరథుఁడు వినుచుండెను.

2* ౨౩౪ మంచివక్తలును, ధీరులునగు బ్రాహ్మణులొకరి నొకరు జయింపఁదలఁచినవారై కోరికచే, నవకాశము కలిగినపుడు సహేతుకముగ శాస్త్రార్థములను జేసిరి.

1* పైవాక్యముచే కర్మకాలమునందు సామాన్యముగా వచ్చిన బ్రాహ్మణులందఱకు వస్త్రాన్నాదులచే సంతోషమును చేయవలయుననెడి ధర్మము సూచింపఁబడినది.

2* పైఁజెప్పిన వాక్యముచే, యాగమును జూచుటకై వచ్చి సభను వెలుపలఁగూర్చుండిన పండితులు, యాగప్రయోగమునకు విరోధము కలుగకుండునట్లు, అవకాశముకలిగినప్పుడు తమవిద్యాకౌశలమును జూపవలయునే కాని కర్మకాలమునందు వాదములను జేయఁగూడదను ధర్మము సూచింపఁబడినది. ఇవ్విధముననే భారతమున సభాపర్వమునఁ జెప్పబడినది. (ఏమన) గొప్పతేజస్సుగల బ్రాహ్మణులు ధర్మరాజుయాగము చేయుకాలమున మధ్యమధ్య నవకాశము కలిగినప్పుడు, ఇది యివ్విధముగానే యుండవలయుననియు. నిది యివ్విధముగ నుండఁగూడదనియు. నిది యింతేయనియు, నిది మఱియొకవిధము కాదనియు నివ్విధముగ శాస్త్రార్థములను జేసిరి. (ఆసి.)

2* అథఋత్విక్తస్య వపాం శ్రపయామాస శాస్త్రితః
ధూమగంధం వపాయాస్తు జిఘ్రతిస్మ నరాధిపః
యథాకాలం యథాన్యాయం నిర్ణుదన్పాపమాత్మనః॥ ౧౪-౧౫

క్రతుం సమాప్యతు తదా న్యాయతః పురుషర్షభః
ఋత్విగ్భ్యోపి దదౌ రాజా ధరాంతాం క్రతువర్ధనః॥ ౧౬

ఋత్విజః॥ నభూమ్యా కార్య మస్మాకం నహిశక్తాస్స్మ పాలనే
నిష్క్రియం కించిదేవేహ ప్రయచ్ఛతు భవాన్నృప॥ ౧౭

* గవాం శతసహస్రాణి దశ తేభ్యో దదౌ నృపః
దశకోటీస్సువర్ణస్య రజతస్య చతుర్గుణం॥ ౧౮

---

2 * అనేన అశ్వవపాఘ్రామ గంధాపాఘ్రాణస్య సమస్త పాపనివర్తకత్వ ప్రతిపాదనేనాంగినోఽశ్వమేధస్య ఫలాతిశయస్సూచితః తథాచ మహాభారతేపి" ధూమగంధాఘ్రాణం పావనముక్తం-తం వపాధూమగంధం తు ధర్మరాజస్సహానుజైః । ఉపజిఘ్రస్యథా శాస్త్రం సర్వపాపాపహం తదా, ఇతి॥

---

* అనేన యజమానేన దక్షిణాకాలే విహితం పృథ్వ్యాదికం దేయమేవ । ఋత్విగ్భిరపి భోగ్యమపి తద్రక్షణాశక్త్యా వినిమాయ నిష్క్రయోగ్రాహ్య ఇతిసూచితః తథా అవిక్రేయ మపి గవాశ్వాదికం దక్షిణాద్రవ్యం వినిమయేన గ్రాహ్యమితిసూచితం॥

3* ౨౪-౨౫ అనంతరము దశరథుడు యాగపశువు యొక్క వపనుదీసి శాస్త్రోక్తముగ నగ్నిసంస్కారమును జేసి దాని ధూమగంధమును పాపక్షయమునకై యథావిధిగ నాఘ్రాణించెను.

౨౬ దశరథమహారాజు యథావిధిగ క్రతువును సమాప్తిజేసి యాగ సమృద్ధికై ఋత్విజులకు దన భూమియంతయు నిచ్చెను.

౨౭ ఋత్విక్కులిట్లు చెప్పిరి. ఓ దశరథమహారాజా! భూమితో మాకు ప్రయోజనము లేదు. భూమిని పరిపాలించుటకు మేమశక్తులము. కాన నీవు భూమికి బదులుగా కొంచెము ద్రవ్యము నిచ్చెదవుగాక.

*౨౮ దశరథుడప్పుడు భూమికి బదులుగా లక్షగోవులను, పదికోట్ల సువర్ణనాణెములను, నలుబదికోట్ల రూప్యములను ఋత్విజుల కిచ్చెను.

---

3 * పైవాక్యములవలన యాగీయాశ్వము యొక్క వపాధూమగంధము నాఘ్రాణించుట, సమస్తపాపములను బోగొట్టునని చెప్పుటచే సంగియగు నశ్వమేధమునకు ఫలాధిక్యము చూపబడినది. అవ్విధముననే భారతమునందును, వపాధూమగంధము నాఘ్రాణించుట, పాపహరమని చెప్పబడినది. (వివరణ) ధర్మరాజు తమ్ములతో గూడ సర్వపాపహరమగు వపాధూమగంధము నాఘ్రాణించెనని"

---

* పైవాక్యముచే యజమానుడు దక్షిణలిచ్చుకాలమున శాస్త్రవిహితముగ భూమిని ఋత్విజులకు దానము చేయవలయుననియు, ఋత్విజులద్దాని ననుభవింపవలయుననియు, భూమిని రక్షించుట కసమర్థులైనచో దానిని మార్చి కొంత ధనమును గ్రహింపవలయు ననెడి ధర్మము సూచింపబడినది. అవ్విధముననే గోవులు మొదలగువానిని దక్షిణగా నిచ్చినప్పుడును వాని నమ్మగూడనప్పటికి వినిమయముచే కొంత ద్రవ్యమును గ్రహింపవలయు ననెడి ధర్మమును సూచింపబడినది.

* తస్యా శిషోఽథ వివిధా బ్రాహ్మణైస్సముదీరితాః
(1)దారస్య నృపేన్ద్రస్య ధరణ్యాం ప్రణతస్య చ॥ ౨౯

తతోఽబ్రవీ దృష్యశృంగం రాజా దశరథస్తదా
కులస్యవర్ధనం తంతుం కర్తుమర్హసి సువ్రత॥ 30

తథేతి చ సరాజాన మువాచ ద్విజసత్తమః
భవిష్యంతి సుతా రాజం శ్చత్వారస్తే కులోద్వహాః॥ 3౧

ఇష్టిం తేఽహం కరిష్యామి పుత్రీయాం పుత్రకారణాత్
అథర్వశిరసి ప్రోక్తై ర్మంత్రైస్సిద్ధాం విధానతః॥ 3౨

తతః ప్రాక్రమ దిష్టిం తాం । రాజా దశరథోఽనఘః॥ 3౨½

తదా మహీ రావణముఖ్యరక్షో భారం తువోఢుం
బహుధా హ్యశక్తా । ధృత్వాచ గోరూప
మలం రుదంతీ సమాససా దాబ్జభువం సురేశం॥ 33½

బ్రహ్మాపి తాం సమాశ్వాస్య జగాద వచనం తదా
ఉదంత స్తవ విజ్ఞాతః । మయా ధ్యానేన చాఽచలే॥ 34½

కింతుర్యాం రావణో దేవి । మయాహంతుం నశక్యతే
వక్ష్యామి వృత్తం ప్రాచీనం రావణస్యాచలే శృణు॥ 35½

---

* అనేన యజ్ఞాన్తే బ్రాహ్మణా న్నమస్కృత్య తేభ్యో యజ్ఞసమృద్ధ్యై ఆశిషో గ్రాహ్యా ఇతి సూచితం.

---

1. వా॥ రా॥

* ౨౯ ఉదారుడగు దశరథమహారాజు యాగాంతమునందు బ్రాహ్మణులకు నమస్కారమును జేసి వారియాశీర్వాదములను బొందెను.

౩౦ అనంతరము దశరథుడు ఋష్యశృంగునితో నీవిధముగ బలికెను. ఓ ఋష్యశృంగమహర్షి ! వంశాభివృద్ధికరమగు సంతానతంతువును నాకుగలుగజేయుదువుగాక యని, (పలికెను.)

౩౧ ఋష్యశృంగుడు నట్లేయని దశరథునితో క్రిందివిధముగాజెప్పెను ఓ రాజా ! నీకు వంశోద్ధారకులగు నలుగురు కుమారులు కలుగగలరు

౩౨ ఓ రాజా నీకు బుత్రులుకలుగుటకు యథావిధిగ బుత్రకామేష్టిని నథర్వణ వేదోక్తములగు మంత్రములచే జేయించెదనని.

౩౨౫ అనంతరము పుత్రార్థమై దశరథుడు పుత్రేష్టినిజేయు నారంభించెను.

౩౩౫ ఆ సమయమున భూదేవియు రావణుడు మొదలగుదుష్టరాక్షసుల భారమును వహించుట కశక్తురాలై గోరూపమును, ధరించి రోదనముచేయుచు బ్రహ్మయొద్దకేగెను.

౩౪౫ బ్రహ్మయు నా భూదేవి నోదార్చి యివ్విధముగ బలికెను. ఓ భూదేవి ! నేను యోగశక్తిచే నీ వృత్తాంతమును దెలిసికొంటిని.

౩౫౫ ఓ దేవి ! నేనేమిచేయుదును? రావణుని జయించుటకు నాకుశక్తి చాలదు, వానిపూర్వవృత్తాంతమును జెప్పెదనువినుము.

---

* పైవాక్యముచే యజమానుడు యాగాంతమునందు బ్రాహ్మణులకు నమస్కరించి యజ్ఞసమృద్ధికొఱకు బ్రాహ్మణాశీర్వాదములను బొందవలయుననెడి ధర్మము నూపింపబడినది.

మహతా తపసా రాధ్య రావణశ్శంకరం పురా
తస్మాద్వరాన్సుదుర్లభాంస్తు లబ్ధ్వాతిమతిదుర్జయః॥ ౩౬-౫

మత్తోపిమానుషాదేకా దన్యేభ్యోఽవధ్యతావరం
ప్రాప్తవాన్రావణస్తేన జితాశ్శక్రాదయస్తతః॥ ౩౭౫

కాలాకాలో మహేంద్రశ్చ వరుణః పురసేచరః
సంమార్జకో జగత్ప్రాణః రావణేన కృతో భువి॥ ౩౮౫

తస్మాన్మేరావణం జేతుం శక్తిర్నాస్తివసుంధరే
తద్వ్రజేమ శివస్యాద్యసమీపం సత్వరం వయం॥ ౩౯౫

ఇత్యుక్త్వా తాం సమానీయ త్రిదశైస్సహ మాత్మభూః
కైలాసముచిరేణా గా త్స్త్రిమధాద గత్యైర్వ్రతం॥ ౪౦౫

వేదవాగ్భిశ్శివం దధ్యుర్బ్రహ్మాద్యాస్త్రిదివౌకసః
నమోభవాయ శర్వాయ నీలగ్రీవాయ తే నమః
నమఃస్థూలాయసూక్ష్మాయబహురూపాయ తేనమః॥ ౪౧-౪౨

ఇతి సర్వమ ఘనోక్తాం । వాణీమాకర్ణ్య శంకరః
ప్రోవాచ నందినందేవా నానయేతి మమాంతికం॥ ౪౩

ఏతస్మిన్నంతరే దేవాః ఆహుతానందినా ధ్రువం
ప్రవిశ్యాంతఃపురే దేవం దదృశు స్త్వస్మి తేక్షణాః॥ ౪౪

బ్రహ్మాఽఽగత్య దదర్శాఽథ శంకరం లోకశంకరం
ప్రణిపత్యాఽగ్రతః స్థిత్వా సహదేవైః పితామహః ।
ఉవాచ దేవదేవేశం పశ్యావస్థాం దివౌకసాం
దుష్టదైత్యవధోద్యోగం త్వంకి ధేహిమహాప్రభో॥ ౪౫-౪౬

౩౬ప పూర్వమునందు రావణుడు శంకరుని గొప్ప తపస్సుచే సంతోషప
ఱచి, వానివలన నితరులకుఁ బొందశక్యము కాని వరములనుబొంది
యితరులకు జయింపనలవి గాకుండెను.

౩౭ప వానరులఁగూడ మనుష్యేతరమునగు సమస్తభూతములవలన మృతి
లేకుండగ వరములను బొందియుండెను. ఆకారణముచే నతడు
దేవేంద్రాదుల నందఱను జయింపగల్గెను.

౩౮ప రావణుడు, దేవేంద్రుని, పుష్పమాలికలను గుచ్చియిచ్చువానిగను
వరుణదేవుని తనపురమును జలమునుచేతడుపువానినిగాను, వాయు
దేవునిఁ, తనపట్టణమూడ్చు వానినిగాను, జేసెను.

౩౯ప ఆకారణమువలన రావణుని జయించుటకు శక్తిచాలదు, ఇదియును
గాక, సృష్టిచేయు పనియే నాదియైయున్నది. లయముచేయు పని
శివునిదైయున్నది. కావున వానిసమీపమునకేమనము వెళ్ళుదమనియె.

౪౦ప ఇవ్విధముగ బ్రహ్మదేవుడు చెప్పి భూదేవినిఁ దీసికొని దేవతలతో
గూడ, ప్రమథగణసేవితమగు కైలాసమునకు శీఘ్రముగ వెళ్ళెను.

౪౧-౪౨ బ్రహ్మాదిదేవతలు వేదవాక్యములచే శివునిస్తుతించిరి. నీలగ్రీవా!
భవా! స్థూలరూపుడవు సూక్ష్మరూపుడవు బహురూపుడవగు నీకు
నమస్కారమని (స్తుతించిరి)

౪౩ ఇవ్విధముగ దేవతలందఱిచేఁ జేయబడిన స్తోత్రమును శంకరుడువిని
యా దేవతలను తనయొద్దకు దీసికొనిరమ్మని, నందీశ్వరునిఁబంపెను.

౪౪ ఈసమయమున దేవతలందఱును నందీశ్వరుడాహ్వానింపగా వారు
శంకరునియంతఃపురము ప్రవేశించి శంకరునిఁజూచి విస్మయమందిరి.

౪౫-౪౬ అనంతరము బ్రహ్మదేవుడు లోకసుందరుడగు శంకరునిజూచి
నమస్కరించి దేవతలతోఁగూడ శంకరునిముందునిలిచి యివ్విధ
ముగబలికెను.

మహాప్రభో! శంకరా! దుష్టరాక్షసుడగు రావణునిసంహారమునకు
దగినప్రయత్నమును జేయుమని బ్రహ్మాదిదేవతలు ప్రార్థించిరి.

తదా శంభు రువాచేదం వచనం తాన్దివౌకసః
భవదాగమవృత్తాంతః జ్ఞాతఏవ మయాధునా॥ ౪౭

వరప్రదోఽహంతు పురా రావణస్య పితామహః!
విషవృక్షోఽపి సంవర్ధ్య స్వయంఛేత్తుమసాంప్రతం॥ ౪౮

తస్మాద్విష్ణుసమీపంతు యూయంగచ్ఛత సత్వరం
లోకరక్షావహః కుర్యాత్కార్యం వ స్సఫలంహరిః॥ ౪౯

* ఏతస్మిన్నంతరే నందీ వచనం ప్రాహ తాన్సురః
ఏకదా రావణోమాంఖాద్యత్కృత్యాస్యంమాంశశాపసః॥ ౫౦

---

* రావణస్తు పురానందినే కిమర్థం శాపం దత్తవానితి చేదత్రోచ్యతే ఏకదా దశాననే పుష్పక మారుహ్య సంచార్యచ దేవలోకా న్కైలాసోర్ధ్వభాగాద్విమానేనాగచ్ఛతిసతి తదాశంకరశ్చకైలాసేతపశ్చరతిస్మ. తదానందీశ్వరశ్శంకరస్యోర్ధ్వభాగాదాగచ్ఛంతంవిమానం దృష్ట్వా స్వమాహాత్మ్యేన తం తత్రైవ స్థాపయామాస రావణేన సర్వథా కృతేపియత్నే నచచాల. తదా దశాననస్తస్మాదవరుహ్య నందీశసన్నిధి మాగత్య స్వవిమానం తేనైవ నిరోధితమితిజ్ఞాత్వా వానరాస్యో భవేతి తం శశాప తదానందీశోపి వానరానేవ పురస్కృత్య నరస్త్వాం హన్యాదితి రావణం శశాపేతి కథాత్రానుసంధేయా.

౪౭ అప్పుడు శంకరుడు దేవతలతో నివ్విధముగఁ బలికెను ఓ దేవతలారా! మీరువచ్చిన వృత్తాంతము నాకుఁ దెలిసినది.

౪౮ ఓపితామహా! నేను పూర్వమునందు రావణునకు వరమునిచ్చి యుంటిని. వరప్రదుఁడనగు నే నెట్లు వానిసంహారమునకుఁ బ్రయత్నింతును? విషవృక్షమునైనను జేతులతోఁ దెంచి ఛేదించుట యుక్తము కాదుగదా.

౪౯ ఆకారణమువలన మీరలు శీఘ్రముగా విష్ణుసమీపమునకు బోయి చెప్పుడు. లోకములను రక్షించుభారమును వహించు శ్రీహరి, మీ కార్యమును సఫలమునుజేయును (అని శంకరుఁడు చెప్పెను.)

౫౦ ఈసమయమున నందీశ్వరుఁడు దేవతలనుగూర్చి యివ్విధముగఁ బలికెను ఓ దేవతలారా! పూర్వమునందు దోషస్థుఁడు రావణుఁడు మూఢత్వముతో నన్ను వానరముఖునిగా శపించెను.

---

* రావణుఁడు నందీశ్వరునకుఁ బూర్వము శాపమేలయిచ్చెననగా, నొకప్పుడు రావణుఁడు విమానారూఢుఁడై దేవలోకములను సంచరించి తనపట్టణమునకు వచ్చునెడ కైలాసపర్వతముమీఁద తపము జేయుచున్న శంకరునపై భాగముగఁ దనవిమానమువచ్చుచున్న కారణముచే నందీశ్వరుఁడు రావణునివిమానమును దనమహిమచే నిలిపివేసెను. రావణుఁడెంత ప్రయత్నించినను విమానముకదలనందునఁ గ్రిందిభాగమునకుదిగివచ్చి నందిచేఁదన విమానము నిరోధింపబడినదని తెలిసికొని వానరముఖునిగా నంజనిశపింపగా నందీశ్వరుఁడు తిరిగిశాపమును రావణునకిచ్చెను (ఏమ.) ఓరావణుఁడా! ఒకనరుఁడు వానరులనుఁ బురస్కరించుకొని నిన్ను సమూలముగా నశింపఁజేయుఁగాక యని"

శప్తోఽభవ న్మయా సద్యః। రావణోఽపి భయావహం
వానరాంస్తు పురస్కృత్య నరస్త్వాం హంతుమీశ్వరం॥ ౫౧

తస్మాల్లోకావనే దీక్షావహం। శ్రీహరి మద్య వై।
గత్వాయూయం ప్రార్థయధ్వం కార్యం వస్సఫలం భవేత్॥ ౫౨

ఇత్యుక్త్వా శ్శివనందిభ్యాం బ్రహ్మాద్యా దేవతాస్తదా।
క్షీరాబ్ధినికటం గత్వాస్తువంతిస్మ జనార్దనం॥ ౫౩

జయమాధవ దేవేశ జయభక్తజనార్తిహన్
కృపాం కురు మహాదేవ విలోకయ స్వసేవకాన్। ౫౪

వీరదుర్గర్వవర్మా చ క్రూరకర్మా దశాననః
సర్వాన్నో బాధతే నిత్యం కింపునర్మానుషాన్ప్రితిః॥ ౫౫

సోఽయం బిడౌజసం కర్తుం నిస్తేజస మలంభవేత్।
తనూనపాతంచ తదాఽనూనపాతం కరిష్యతి॥ ౫౬

తదగ్రే సమవర్తీ స్యాచ్ఛ్రీమవర్తీ మహాప్రభో।
తదంతికే ప్రచేతాశ్చ విచేతాస్తు భవిష్యతి॥ ౫౭

జగత్ప్రాణో గతప్రాణః ధనేశో ఘనబాధితః
రావణేన కృతో భూమ్యాం కారాస్థో తారకాపతిః॥ ౫౮

ఏవం స బాధయత్యద్య సర్వా వస్మాన్దివౌకసః
కింపునర్మానుషాన్దేవ రక్షాస్మాన్ శరణాగతాన్ ౫౯

ఇతి దేవవచశ్శ్రుత్వా పరిచింత్య హరిస్తదా
జగాద దుఃఖితమనసం వచనం త్రిదివౌకసః॥ ౬౦

౫౧ అప్పుడు నేనుగూడ రావణుని భయంకరముగ శపించితిని. (ఏమ-) ఓ రావణా! శీఘ్రములోనే యొక నరుడు వానరులను బురస్కరించుకొని నిన్ను సంహరించుగాక యని.

౫౨ ఆ కారణమువలన లోకరక్షణమునకు దీక్షవహించిన శ్రీహరినిగూర్చి యిప్పుడు మీరలువెళ్ళి ప్రార్థించిన, మీ కార్యము సఫలమగునని యనెను.

౫౩. ఇవ్విధముగ శివుడును నందీశ్వరుడును చెప్పగా బ్రహ్మాదిదేవతలు పాలసముద్రసమీపమునకేగి జనార్దనుని క్రిందివిధముగ స్తవము చేసిరి.

౫౪ సర్వదేవాధిపుడవగు మాధవా! నీకు జయము కలుగుగాక. భక్తజనుల బాధలను నివారించు నీకు జయము కలుగుగాక. ఓ మహాదేవా! నీ సేవకులగు మమ్ములను కృపారసముతో జూడుము.

౫౫ సురల కజేయుడును క్రూరకృత్యములు కలవాడును నగు రావణుడు మమ్ములను బాధించుచుండెను. మనుష్యులసంగతి జెప్పనవసరమేమి.

౫౬ ఆ యీ రావణుడు దేవేంద్రునిఁ దేజోహీనునిగాఁ జేయ సమర్థుడగును. అగ్నిహోత్రుని, మిక్కిలి పరితాపముకలవానినిగాఁ జేయగలడు.

౫౭ ఆ రావణునిముందు నిలుచుటకు యముడును భ్రమజెందును. వాని యెదుర వరుణుడు చైతన్యములేనివాడై యుండగలడు.

౫౮ వాయుదేవుడు రావణునియెదుట కంఠగతప్రాణుడై యుండెను. కుబేరుడు వానిచే బాధింపబడియుండెను. సూర్యుడు వానిముందు తేజస్సు తగ్గియుండెను. చంద్రుడు కారాగృహమున బంధింపబడెను.

౫౯ ఇవ్విధముగ మమ్ములనందఱను రావణుడు బాధించుచుండెను. దేవతలసిరి యిట్లుండ మనుష్యులసంగతి చెప్పనవసరమేమి, కావున శరణాగతులగు మమ్ములను రక్షింపుము.

౬౦ ఈప్రకారము దేవతలు చెప్పగా శ్రీహరి యాలోచించి యప్పుడు దేవతలనుగూర్చి దుఃఖోపశమనమగు వాక్యమును బలికెను.

భో బ్రహ్మాదిసురాస్సర్వే యూయం శృణుత మద్వచః
జానే దశగ్రీవభయం భవతాం సముపస్థితమ్॥ ౬౧

విజ్ఞాపితోఽహం సమయే భవంత స్తద్వధం ప్రతి
కృత్వాఽవతారమద్యైవ హనిష్యే తం సురోత్తమాః॥ ౬౨

పురీ త్వయోధ్యా సునృపైః పాలితా సూర్యవంశజైః
విరాజతే భూమితలే కృతయాగాదిసత్క్రియైః॥ ౬౩

తస్యాం దశరథో రాజా నిరపత్యః స్త్రియాన్వితః
యజత్యద్య సుతార్థం వై పాలయన్ధర్మతః ప్రజాః॥ ౬౪

* పూర్వం తు తపసా తేన తోషితోఽహం సుతార్థినా
తస్య పత్నీషు తిసృషు చతుర్ధా ప్రభవామ్యహమ్॥ ౬౫

---

* పూర్వమితి. కశ్యపప్రజాపతిః సుతార్థం శ్రీహరిం ప్రతి తపస్తేపే. తదా శ్రీహరి స్తపసా తుష్టీభూయ వరం వృణ్వితి కశ్యపమువాచ. త్రిషు జన్మసు మమ పుత్రో భవేత్యుక్తే హరిరపి తథేత్యంగీచకార. స్వవరానుసారేణ కశ్యపస్య పురా వామనరూపేణాజని తస్య కశ్యపస్య దశరథత్వేనాద్యజాతత్వాత్ పునశ్చ స్వవరానుసారేణ తస్య పుత్రత్వేనావతరితు ముద్యుక్త ఇత్యాశయః॥

౬౧ ఓ బ్రహ్మాదిదేవతలారా! మీరలందఱును నావాక్యము నువినుఁడు మీకందఱకు రావణునివలనభయము సంప్రాప్తమైనదని, నేనెఱుంగుదును.

౬౨ ఓ బ్రహ్మాదిదేవతలారా! మీరలు మంచిసమయములో రావణవధ విషయమై నాకు విన్నవించితిరి. ఇప్పుడే నేనవతరించి వాని వధోపాయము నాలోచించెదను.

౬౩ ఓ దేవతలారా యీగాదులను బాగుగఁజేసిన సూర్యవంశీయులగు రాజులచేఁ బరిపాలింపఁబడిన యయోధ్యయను పట్టణము భూమియందొప్పుచుండెను.

౬౪ ఆ పట్టణమునందు దశరథమహారాజు తనప్రజలను ధర్మమునఁబాలించుచు మహాదైశ్వర్యవంతుఁడై సంతానార్థమై యిప్పుడు యాగము చేయుచుండెను.

* ౬౫ పూర్వమునందు కశ్యపుఁడు పుత్రార్థియై నన్నుగూర్చి తపస్సుచేసి సంతోషపెట్టిన హేతువుచేతను నతఁడే యిప్పుడు దశరథుఁడుగా నవతరించిన హేతువుచేతను తన భార్యలగు కౌసల్యా సుమిత్రా కైకేయులు ముగ్గురియందును నేను నాలుగువిధములుగా జన్మింపగలను.

---

* కశ్యప ప్రజాపతి పుత్రార్థియై శ్రీహరినిగూర్చి పూర్వము తపస్సుచేయగా శ్రీహరిప్రత్యక్షమై వరమునుగోరుకొనుమనఁగాఁ గశ్యపుఁడిట్లు వరమును కోరెను ఓ శ్రీహరీ! నీవు నాకుమూడుజన్మలయందు పుత్రుడవుగా పుట్టుము; కోరగా శ్రీహరియు నట్లేయని వరమిచ్చెను. తన వరానుసారముగా కశ్యపునకు మొదట వామనుడుగాబుట్టెను ఆకశ్యపుడే దశరథుడుగాబుట్టినందున తనవరానుసారముగా కశ్యపాంశజుడగు దశరథునకు బుత్రుడుగా బుట్టుటకు శ్రీహరి యుద్యుక్తుడయ్యెనని యూహింపనగు

భయం త్యజత భద్రం వో హితార్థం యుధి రావణం
సపుత్రపౌత్రం సామాత్యం సమిత్రజ్ఞాతి బాంధవం
హత్వా క్రూరం దురాత్మానం దేవర్షీణాం భయావహం
దశవర్ష సహస్రాణి దశవర్ష శతానిచ
వత్స్యామిమానుషే లోకేపాలయన్పృథివీమిమాం॥ ౬౬-౬౭

భవంతోపి స్వకైరంశైరవతీర్య చరంత్వితః
ఋక్షవానరరూపేణ సర్వత్ర పృథివీతలే॥
ప్రాజాపత్యవరం తత్ర వేషయా౽ద్య పితామహ
కరోతి పుత్రకామేష్టిం రాజాదశరథో భుః॥ ౬౯

అన్య ద్వక్ష్యామి భో దేవాః లంకాయాం యోగినీగణైః
గౌరీ నివాసం కురుతే తత్పురీ పరిపాలినీ॥ ౭౦

* సుప్రసన్నా యథా గౌరీ తథా కుర్వంతు వై గతాః
ఇత్యుక్త్వా భగవా న్సద్య స్త్వంతర్థానం గతో హరిః॥ ౭౧

తత స్తేపి సురాస్సర్వే పితామహపురోగమాః
గౌరీనికట మాగత్య తుష్టువు ర్లోకమాతరం॥ ౭౨
మాతః పౌల స్త్యతనయో రావణో రాక్షసాధిపః
త్వదను గ్రహదర్పేణ బాధతే సకలం జగత్॥ ౭౩
కరోషి వసతిం తస్య పురే త్రిదశవందితే
విశేషత స్త్వమేవాసి స్వయం లంకేశ్వరీ శివే
దేవి త్వ మపి సాహాయ్యం కురు లోకహితాయ వై॥ ౭౪

* 1 వై॥ దే॥ భా॥

౧౬-౧౭ ఓ దేవతలారా! మీరలు భయమునువదలుడు మీకుశుభముకలుగుగాక! మీహితముకొఱకు పుత్రపౌత్రజ్ఞాతిబంధుసహితముగాదురాత్ముడగు రావణుని యుద్ధములోఁజంపి పదునొకండువేల సంవత్సరములు మనుష్యలోకమునందు భూమినిఁబరిపాలించుచుండఁగలను

౧౮ మీరలు మీమీయంశములతో వానరరూపములనుధరించి సాహసవీర్యాఢ్యులై భూమియందు సంచరించెదరుగాక

౧౯ ఓపితామహా! భూలోకమున దశరథమహారాజు పుత్రకామేష్టియాగమును నిప్పుడుచేయుచున్నాడు. కాన నచ్చటకు ప్రాజాపత్యపురుషునిఁ బంపుము.

౨౦ ఓదేవతలారా! మఱియొకసంగతిఁ జెప్పెదను. లంకాపట్టణమున గౌరీదేవి తనపరిచారికలగు యోగినీగణములతోఁగూడి లంకాపురినిఁ బరిపాలించుచుండెను.

౨౧ గౌరీదేవి, యెవ్విధమున మీకుఁ బ్రసన్నురాలగునో, యవ్విధముగఁ బ్రయత్నింపుడు, ఇవ్విధముగఁజెప్పి భగవంతుడగు శ్రీహరి యంతటనే యంతర్ధానమునొందెను.

౨౨ అనంతరము బ్రహ్మమొదలగు దేవతలందఱు గౌరీదేవియొద్దకువచ్చి యాలోకమాతయగు గౌరీదేవిని స్తోత్రముచేసిరి.

౨౩ ఓతల్లీ! విశ్రవోబ్రహ్మకుమారుడును రాక్షసరాజునగు రావణుడు నీయనుగ్రహముచేతను సమస్తజగత్తును బాధించుచుండెను."

౨౪ ఓదేవవందితురాలా! నీవు రావణునిపట్టణమున నివాసముచేయుచుంటివి నీవేస్వయముగా లంకేశ్వరివి, ఓదేవి! లోకహితార్థమైనీవు రావణసంహారవిషయమై సహాయమును జేయుమని ప్రార్థించిరి.

1 గా॥ హరౌ మానుషతాం యాతే కమలాపి సుదంశజా
మానవం దేహమాశ్రిత్య సంభవిష్యతి భూతలే॥ ౨౫*

తాం దృష్ట్వా చాతిలోభేన హరిష్యతి స దుర్మతిః
త్యక్ష్యామి నైతదా లంకాం వినాశాయ దురాత్మనః
శంభు ర్వానరరూపేణ భస్మసా త్తాం కరిష్యతి॥ ౨౬-౨౭

ఇత్యాఖ్యాతా మహాదేవ్యా తదాజ్ఞాం ప్రాప్య దేవతాః
వసుంధరాం సాంత్వయిత్వా స్వం స్వం లోకం గతా స్తదా॥ ౨౮

దేవాశ్చ సర్వే హరిరూపధారిణో స్థితా స్సహాయార్థ మిహ
స్తతో మహాబలాః పర్వతవృక్షయోధినః ప్రతీ
క్షమాణా భగవంత మీశ్వరం॥ ౨౯

ఆశ్చర్యరామాయణే నవమస్సర్గ స్సమాప్తః.

---

* అయం పూర్వానువాద ఇతి కేచిత్.

1. జై॥ దేభా 11

౨౫ గౌరీదేవి యిట్లు చెప్పదొడగెను ఓ. దేవతలారా! శ్రీహరి మానవ రూపముతో నవతరించుటతోడనే లక్ష్మియును నాయంశముతో మానుషదేహము నాశ్రయించి భూలోకమున జనింపగలదు.

౨౬-౨౭ ఆ దురాత్ముడగు రావణుడు లోభముతో నామెను హరింపగలడు. అప్పుడు నేనా దురాత్ముని వినాశనమునకై లంకాపట్టణమును విడువగలను. నేను విడుచుటతోడనే శివాంశసంభూతుడగు నొకవానరుడు లంకను భస్మము జేయును. (అని గౌరీదేవి దేవతలతో జెప్పెను)

౨౮ ఇవ్విధముగా గౌరీదేవి చెప్పగా దేవతలు తదానందొంది భూదేవి నోదార్చి తమతమ లోకముల కేగిరి.

* ౩౯ అనంతరము సమస్తదేవగణలు శ్రీహరిసహాయార్థమై వానరరూపము లనుధరించి మహాబలపరాక్రమశాలులై పర్వతములయందును వృక్షములయందును సంచరించుచు భగవంతుని సహాయమునకు నిరీక్షించు చుండిరి.

ఆశ్చర్యరామాయణమున తొమ్మిదవసర్గ ముగిసెను.

---

* ఈ కథ యనువాదమని తెలిసికొనదగు.

దశమసర్గప్రారంభః.

బ్రహ్మాఽథ పాయసం దివ్యం కల్పయిత్వా సువర్ణకే
పాత్రే నిధాయ దత్వాఽఽహ ప్రాజాపత్యాయ తం ప్రతి॥౧

ప్రాజాపత్యనర! క్షిప్రం గత్వాఽయోధ్యాం పురీం ప్రతి
పాయసం దేహి రాజ్ఞే త్వం తత్పత్నీగర్భదాయకం॥ ౨

ఇత్యుక్త్వా పాయసం పాత్రం తస్మై దత్త్వా పితామహః
ప్రాజాపత్యం నరం తత్ర ప్రేషయామాస సత్వరం॥ 3

సాకేతే నృపపుత్రేష్టిసమాప్తిసమయే పునః
ప్రాదుర్భూతో వీతిహోత్రాత్ ప్రాజాపత్యనరస్తతః॥
తప్తజాంబూనదమయీం పాత్రీం పుత్రీమివ ప్రియాం
ప్రగృహ్య విపులాం దోర్భ్యాం సమీపేత్య నృపమబ్రవీత్॥౪౫

ప్రాజాపత్యం నరం విద్ధి మాం మహోఽభ్యాగతం నృప
ఇదం తు పాయసం దివ్యం పత్నీభ్యో దేహి సత్వరం॥ ౬

తాసు త్వం ప్రాప్స్యసే పుత్రాన్ యదర్థం యజసే నృప
తథేతి నృపతిః ప్రీతః ప్రతిజగ్రాహ తాం తదా॥ ౭

ప్రాజాపత్యనరశ్చాథ తత్రైవాంతరధీయత॥ ౭౫

అథ రాజా ప్రవిశ్యాంతః కౌసల్యామిద మబ్రవీత్
పాయసం ప్రతిగృహ్ణీష్వ పుత్రీయం త్వేద మాత్మనః॥౮౫

దశమసర్గప్రారంభము.

౧ అనంతరము బ్రహ్మదేవుడు దివ్యమగు పాయసమును గల్పించి సువర్ణపాత్రమునందుంచి ప్రాజాపత్యపురుషునకిచ్చి యాపురుషునితో నిట్లు బలికెను.

౨ ఓప్రాజాపత్యపురుషుడా! శీఘ్రముగ నయోధ్యకేగి దశరథపత్నులకు గర్భధారణకరమగు నీపాయసమును దశరథునకిమ్ము.

3 అని బ్రహ్మ, ప్రాజాపత్యపురుషునితోఁ జెప్పి సువర్ణపాయసపాత్ర నతనికిచ్చి యాపురుషుని శీఘ్రముగఁ బంపెను.

౪-౫ ఆప్రాజాపత్యపురుషుడు నయోధ్యాపురికేగి దశరథుని పుత్రకామేష్టి సమాప్తమగు సమయమున, నగ్నిహోత్రము నుండి ప్రాదుర్భవించి మేలిమిబంగారపు పాయసపాత్రను ప్రియపుత్రికనువలె చేతులతో గ్రహించి దశరథునిగూర్చి యివ్విధముగఁ బలికెను.

౬ ఓదశరథా! నేను ప్రజాపతిచేఁ బంపబడినపురుషుడను; దేవనిర్మితమైన పాయసమును శీఘ్రముగ నీభార్యలకిమ్ము.

8 ఓరాజా! నీవు పుత్రకామేష్టిఁ జేసినదానికి ఫలముగ నీభార్యలందు పుత్త్రులను బడయగలవు అని చెప్పగా నవ్విధముననే చేయుదునని దశరథుడు సంతోషముతోఁ బాయసపాత్రను గ్రహించెను.

84 ప్రాజాపత్యపురుషుడును వచ్చుటనే యంతర్ధానము నొందెను.

ూ4 అనంతరము దశరథుడంతఃపురమును బ్రవేశించి కౌసల్యనుగూర్చి యివ్విధముగఁ బలికెను. ఓప్రేయసి! పుత్రప్రదమైన యీపాయసమును గ్రహింపుమనెను.

* కౌసల్యాయై నరపతిః పాయసార్ధం దదౌ తదా
అర్ధా దర్ధం దదౌ చాపి సుమిత్రాయై నరాధిపః
కైకేయ్యై చావశిష్టార్ధం దదౌ పుత్రార్థ కారణాత్ ॥ ౯-౧౦
ప్రదదౌ చావశిష్టార్ధం పాయసస్యామృతోపమం
అనుచింత్య సుమిత్రాయై పునరేవ మహీపతిః॥ ౧౧

పాయస విభాగ విచారః

*కౌసల్యేతి- నరపతిః దశరథః కౌసల్యాయై (పాయసార్ధం) పాయసస్యార్ధం దదౌ. అత్రార్ధ శబ్దః సమప్రవిభాగవాచీ. సుమిత్రాయై (అర్ధాదర్ధం) చతుర్భాగం దదౌ-అవశిష్టస్య చతుర్థాంశస్య అర్ధం. అష్టమాంశం. కైకేయ్యై దదౌ. పునరవశిష్టార్ధ మష్టమాంశం సుమిత్రాయై దదావితి పర్యవసితం- నన్వేతత్పాయస విభాగస్త్వితర పురాణ రామాయణాదీనాం విరుధ్యతే కుతఇతి చేదుచ్యతే. తత్త్వసంగ్రహ రామాయణే దశరథం ప్రతివిష్ణోర్వచనే - తస్మాత్త్వ జనిష్యేహం మాంవిభాజ్య చతుర్విధ మిత్యుక్త్యా చతుర్ధా విభాగ ఏవసూచితః.

అపిచాగస్త్య రామాయణే, చతుర్థాంశ స్తు రామస్యేత్యుక్త్యాన్యేషాం రామాదీనాం సదృశ భాగఏవనిశ్చీయతే కించ పాద్మేపి, తథైవవర్తతే, అపిచ స్కాందేపి. అత్రాంశం చతురో భాగానితి దేవాన్ప్రతి హరేరుక్త్యాచ చతుర్ణాం సమానభాగత్వమేవ స్పష్టీభవతి. కించాధ్యాత్మరామాయణేపి. కౌసల్యాయై చ కైకేయ్యై అర్ధమర్ధం ప్రయత్నతః ।

*౯-౧౦-౧౧ అప్పుడు దశరథమహారాజు సంతానార్థమై యా పాయసములో సగభాగమును కౌసల్యకిచ్చెను. మిగిలినసగములో సగమును సుమిత్రకిచ్చెను సుమిత్రకివ్వగా మిగిలినసగభాగములో సగమును కైకేయికొసగెను. పిదప సుమిత్రాదేవి, కైకేయికంటె నెక్కుడుగా దినదగినదని యాలోచించి తిరిగి యాకైకేయికివ్వగా మిగిలిన పాయసభాగమును సుమిత్రాదేవికిచ్చెను.

పాయసవిభాగవిచారము.

* నైవాక్యముచే దశరథుడు భార్యలకు పాయసము నిచ్చుటలో కౌసల్యకు సగమును, సుమిత్రకు నాల్గవపాలును, కైకేయికి ఎనిమిదవపాలును, మిగిలిన యెనిమిదవపాలను తిరిగి సుమిత్రకు నిచ్చెనని పర్యవసానము తేలినది.

2 * వ్యా॥ ఈపాయసవిభాగ మితరపురాణరామాయణములకు విరుద్ధముగా నున్నదని కొందఱుశంకించెదరు. (ఎట్లన) తత్త్వసంగ్రహరామాయణమున దశరథునిగూర్చి శ్రీహరి చెప్పుటలో “నన్ను నాలుగువిధములుగ విభజించుకొని నీకుపుట్టగలను. అని చెప్పుటచే రామాదుల నల్వురకు సమానభాగమే సూచింపబడుచున్నది. మఱియును, ఆగస్త్యరామాయణమున రాముడు చతురాంశమని చెప్పుటచే రామాదులు నల్వురకు సమానభాగమే నిశ్చితమగుచున్నది. మఱియు పాద్మమున నవ్విధమున నేయుండెను. మఱియు స్కాందమునందును దేవతలనుగూర్చి శ్రీహరిచెప్పుటలో తన్ను నాల్గుభాగములుగ విభజించుకొని పుట్టెదనని చెప్పుటచే సమానభాగమే స్పష్టమగుచున్నది. మఱియు నధ్యాత్మరామాయణమునందును దశరథుడు కౌసల్యకు సగభాగమిచ్చినట్లును కైకేయికిని సగభాగమిచ్చినట్లును పిదప వారిద్దఱును పుత్రప్రదమగు పాయసమును తాముభుజింపవలెననెడియాశతో కౌసల్యాకైకేయుల సమీపమునకు రాగావారలిద్దఱు తమతమభాగములలో సగముసగము కౌసల్యాకైకేయులు సుమిత్ర

ఏవం తాసాం దదౌ రాజా భార్యాణాం పాయసంపృథక్
తా స్త్వేతత్పాయసం ప్రాజ్యం నరేంద్రస్యోత్తమా స్త్రియః
సంమానం మేనిరే సర్వాః ప్రహర్షోదితచేతసః॥ ౧౨౫

తతస్సుమిత్రా సంప్రాప్తా జగృహుః పాత్రికంచరుం కౌసల్యా తు స్వభాగార్ధం దదౌ తస్యై ముదాన్వితా। కైకేయీచ స్వభాగార్ధం దదౌ ప్రీతిసమన్వితా॥

ఇత్యాదినా చ స్పష్టతయాసమానభాగత్వం ప్రతిపాదితం. అపిచ భోజకృతచంపూరామాయణే కౌసల్యాయై ప్రథమమదిశద్భూపతిః పాయసార్ధ మిత్యాదినా సమానభాగత్వైవ ప్రతిపాదితా-ఏవంచ చతుర్ణాం రామాదీనాం పూర్వోక్త రీత్యా సమానాంశతా పర్యవసితా - నన్వేవం వాల్మీకినా పూర్వోక్త గ్రంథ విరోధేన కథం పాయసవిభాగః కృతఇతి సమాగతే పూర్వపక్షే కేచిద్వాల్మీకికృత పాయస విభాగ రూపశ్లోకత్రయస్యార్థమిత్థం వర్ణయంతిస్మ. కౌసల్యాయైపాయసార్ధం (దదౌ) విభజితవానిత్యర్థః సుమిత్రాయై అర్ధార్ధం దదౌ - కౌసల్యాయై యదర్ధం విభక్తంతస్మా దేవార్ధం దదావిత్యర్థః, కైకేయ్యై అవశిష్టార్ధం అవశిష్టే అర్ధే అర్ధం చతుర్థాంశం దదావిత్యర్థః సుమిత్రాయై పునరవశిష్టార్థం అవశిష్టంచ తదర్ధంచ చతుర్థాంశం దదావితి-ఏతేన విష్ణోః పుత్రత్వమాగచ్ఛత్కృత్యాత్మానం చతుర్విధ మితి దేవోక్తిశ్చ సంగచ్ఛతఇతి. అపిచోత్తరత్ర లక్ష్మణశత్రుఘ్నౌ, విష్ణోరర్ధ సమన్వితావితి కథనంచ భరతః సాక్షాద్విష్ణో శ్చతుర్భాగ ఇతి కథనంచ సంగచ్ఛతఇత్యాహుః తన్నసమంజసతయా స

౧-౨౪ ఈప్రకారము దశరథుడు తన భార్యల ముగ్గురకు వేర్వేరుగా పాయసము నివ్వగా వారలు పూజనీయమగు పాయసమును భుజించి దశరథపత్నులు ముగ్గురు సంతోషాంతరంగలై సమానముగ గౌరవించెనని తలచిరి.

కిచ్చిరని చెప్పుటచే రామాదులు నల్వురకు సమానభాగమే ప్రతిపాదింపబడుచున్నది. మఱియు భోజుడు చేసిన చంపూరామాయణము నందును కౌసల్యకు ముందుగా సగభాగమిచ్చినట్లు పిదప కైకేయికి మిగిలిన సగభాగమిచ్చినట్లు వారలిద్దరు సుమిత్రాదేవికి తమతమ భాగములలో సగము సగమిచ్చినట్లును చెప్పియుండుటచే రామాదులు నల్వురు పూర్వోక్తరీతిచే సమానభాగవంతులని స్పష్టమగుచుండగాఁ బూర్వోక్తగ్రంథవిరుద్ధముగా వాల్మీకిమహర్షి పాయస విభాగమును జేసిననట యసంగతమని యాశంకరాగా గొందఱు అవ్యర్థముగ సర్వసామరస్యముగా వాల్మీకికృతపాయస విభాగ శ్లోకముల కర్థమును వర్ణించిరి. (ఏమన) దశరథుడు కౌసల్యకొసగు పాయసములో సగము (దివే) అనగా యిచ్చుటయని కాకుండగ విభజించెనని యర్థమనియు, సుమిత్రకు సగములో సగము నిచ్చె ననగా కౌసల్యకు నిచ్చుటకు విభజింపబడిన సగభాగములో సగ భాగమని యర్థమనియు నిట్లు చెప్పినఁ గౌసల్యకు నాల్గవభాగము సుమిత్రకు నాల్గవభాగమని పర్యవసానము తేలినదియనియు, అవశిష్టార్థమును కైకేయి కిచ్చెననుటనప్పుడు మిగిలినదానిలో సగమును కైకేయికిచ్చెనని యర్థము గాన నాల్గవభాగము కైకేయికిచ్చెనని తేలినదియనియు మిగిలిన నాల్గవభాగమును సుమిత్ర కిచ్చెననియు నవ్యర్థముగ నర్థమును వర్ణించిరి.

ఇట్లు చెప్పుటచే దేవతలు విష్ణుమూర్తిని ప్రార్థించుటలో, ఓ హరీ! నీవు నాలుగుభాగములుగ దశరథునకుఁ బుత్త్రుడుగాఁ బుట్టుమని చెప్పుటకూడ సంగతమగుననియు మఱియు నుత్తరగ్రంథములో లక్ష్మణ శత్రుఘ్నులిద్దరు విష్ణుమూర్తియొక్క సగభాగముతోఁ

తతస్తు తాః ప్రాశ్య తదుత్తమస్త్రియో మహీపతే రుత్తమపాయసం పృథక్ । హుతాశనాదిత్యసమానతేజస శ్చిరేణ గర్భాన్ ప్రతిపేదిరే తదా॥ ౧౩౫

భాతి - విష్ణోరర్ధ మిత్యుత్తరత్ర వక్ష్యమాణ గ్రంథాసంగతేః- చతుర్ణాం సమానభాగవత్త్వే సమానశక్తి ప్రతిపత్త్యాదిక మేవస్థాతవ్యం న తథావర్తతే. రామావతార ఇతి ప్రతీతిరివ ఇతరేషామపి తథా ప్రతీతే రభావాత్తస్మిన్ గర్భాధిక్యం వర్తత ఇత్యేవాఽఙ్గీకర్తవ్యం.

ననుపూర్వోక్త వ్యాఖ్యానాం కావాగతిరితి చేత్ ప్రతికల్పం భవేద్రామ ఇత్యాదికాళికా పురాణవచనేన, తేషుభేదః క్వచిత్క్వచిత్, ఇతీతరపురాణ వచనేనచ, తేషాం కల్పాంతరీయత్వేన సమాధాతుం శక్యతే - నను తథాపి సాక్షాద్విష్ణో శ్చతుర్భాగ ఇత్యుత్తరగ్రంథవిరోధ ఇతిచేన్న, చతుర్భాగ ఇత్యత్ర విష్ణోరర్ధస్య రామాంశస్య చతుర్థోభాగ ఇత్యర్థః వర్ణనీయః యద్వా చతుర్థస్యభాగః చతుర్భాగః అష్టమాంశ ఇత్యర్థః - అర్ధసమన్వితం విత్యత్ర అర్ధశబ్దః ఏకదేశవాచీతివర్ణనే నకాపిక్షతిః.

అపిచ వాల్మీకి రామాయణస్థ పాయసవిభాగ శ్లోక త్రయసాధారణేఽభూదిదానీత్యేవం జాతీయపద స్యాక్లిష్టార్థ కల్పనే పాయసవిభాగ విషయక విరోధ పరిహారేపి పాయసప్రదాన కర్తృత్వాంశే విరోధో దుష్పరిహారఏవ

౧౩౪ అనంతరము దశరథుని యుత్తమభార్యలగు కౌసల్యా సుమిత్రా కైకేయులు ముగ్గురు నుత్తమమైన పాయసమును వేర్వేఱుగా భుజించి సూర్యాగ్నులతో సమానమగు తేజస్సుగల గర్భములను వెంటనే చిరకాలమునకు ధరించిరి.

గూడినవారలను వాక్యమును సంగతిమగుననియు భరతుడు సాక్షాద్విష్ణుమూర్తియొక్క నాలుగవభాగమును నర్థమిచ్చు (సాక్షాద్విష్ణోశ్చతుర్భాగః) అనువాక్యము సంగతమగుననియు చెప్పవలెను. కాని యది సమంజసమైన యర్థముకానేరదు (ఏలయన) రాముడు విష్ణుమూర్తియొక్క సగభాగమును నర్థమిచ్చు (విష్ణోరర్ధం) అను వాక్యమునకు విరోధము సంభవించును.

ఆవాక్యమునకు చేయబడినముగ్గురకల్పనజేసినను రాముడు అల్పురకును సమానభాగకల్పనయందు సమానమగుశక్తియు సమానప్రాశస్త్యయు సమానజ్ఞానము మొదలగునవియే యుండవలెనని దోషాపత్తి గలుగును. అట్లైనచోఁ బూర్వోక్తములగు నితరపురాణరామాయణాదివాక్యములకు గతియేమియనిన ప్రతికల్పమునరామావతారముండుననుకాళికాపురాణవచనమువలనను, ఆయవతారములలో కొంచెము భేదముండుననునితరపురాణవచనమువలనను నితరపురాణరామాయణాదులలోని పాయసవిభాగము కల్పాంతరమునకు సంబంధించినదని సమాధానము చేసికొనదగినది. ఇవ్విధముగావర్తించినచో విష్ణుమూర్తియొక్క నాల్గవభాగము భరతుడనునర్థమిచ్చు (సాక్షాద్విష్ణోశ్చతుర్భాగః) అనునుత్తరవాక్యమునకు విరోధముకదా యని శంకవచ్చును. కాని యాశంకకుసమాధానమిట్లు చెప్పవచ్చును: చతుర్భాగమునగా విష్ణుమూర్తియొక్క సగభాగమైన రామావతారములో నాల్గవభాగము (అనగా ఎనిమిదవభాగము) యర్థము చెప్పిన దోషముపోయినది.

తతస్తు రాజా ప్రసమీక్ష్య తాః స్త్రియః ప్రరూఢగర్భాః
ప్రతిలబ్ధమానసః । బభూవ హృష్టస్త్రిదివే యథా హరి
స్సురేంద్రసిద్ధర్షిగణాభిపూజితః॥ ౧౮౫

కుతః అధ్యాత్మరామాయణే, కౌసల్యాకైకేయీద్వయా స్త్వైవ దశరథః పాయసం దత్తవానితి. వాల్మీకిరామాయణే దశరథఏవ తిసౄణాం పాయసం దత్తవానితి విరోధో దుష్పరిహార ఏవ. దదాతీత్యత్ర ణిజంతార్థకల్పనాపి న. భార్యాణామనురూపాణామశ్నీతేతి ప్రయచ్ఛవై, ఇతి తిసౄణామవిశేషేణ పాయసప్రదానస్య ప్రాజాపత్యపురుషవిహితత్వాత్. అన్యథాకరణే ప్రాజాపత్యవచనోల్లంఘనదోషాపత్తిశ్చస్యాదితి-తస్మాద్యథాశ్రుతవాల్మీకి ప్రతిపాదితపాయసవిభాగక్రమ ఏవ సమ్యగిత్యలం శాఖాచంక్రమణేన.

౧౮౪ అనంతరము దశరథుడు గర్భవతులగు భార్యలనుజూచి తనమనోరథము సఫలమైనదియని సంతోషముతో స్వర్గమున దేవర్షిసిద్ధసాధ్యాదులచే సేవింపబడుచున్న యింద్రునివలెనుండెను.

లక్ష్మణశత్రుఘ్నులు విష్ణుమూర్తియొక్క సగభాగముగలవారని యర్థమిచ్చు (విష్ణోరర్ధసమన్వితౌ) అనుత్తరవాక్యమునకు విరోధపరిహారమెట్లనగా, అర్ధమనగా ఏకదేశమని యర్థముచెప్పిన సరిపోవును. మఱియును వాల్మీకిరామాయణమునందలి పాయసవిభాగశ్లోకక్రమములో సాధారణమైన (దదౌ) అనునేకజాతీయపదమునకు నాలుచోట విభజించెనను నర్థమును గల్పించుటయు, వేఱొకచోట ఇచ్చెనను నర్థము గల్పించుటయు, నతిక్లిష్టముగానుండును. అట్టి క్లిష్టకల్పనను గల్పించినను పాయసవిభాగవిషయకమగు విరోధము పరిహారమయినను పాయసప్రదానకర్తృత్వాంశమున విరోధము దుష్పరిహరమే (ఎట్లన) అధ్యాత్మరామాయణమున కౌసల్యాకైకేయుల కిద్దఱకు దశరథుడు పాయసమునిచ్చినట్లుండెను. వాల్మీకిరామాయణమున దశరథుడే ముగ్గురిభార్యలకు పాయసమిచ్చినట్లుండెను. కావున తద్విరోధము దుష్పరిహరమైయున్నది.

(దదౌ) అనుచోట ఇప్పించెనని ప్రేరణార్థమును గల్పించుటయును కూడదు (ఏలయన) ప్రాజాపత్యపురుషుడు దశరథునకు పాయసపాత్రమిచ్చి నీభార్యలకుముగ్గురకు భేదములేకుండగ భుజించుటకు నిమ్మని చెప్పినహేతువువలన నదియెట్లగునది. ప్రాజాపత్యపురుషుడు చెప్పినదానికి విరుద్ధముగ జేసిన తద్వచనోల్లంఘనదోషాపత్తి, కలుగును కాన యథాశ్రుత వాల్మీకిప్రతిపాదిత పాయసవిభాగక్రమము సమంజసమని తెలియనగు (శాఖాచంక్రమణము చాలును.)

కౌసల్యాయాః స్వప్నకాలే సాక్షాత్కృత్వా జనార్దనః
పీతాంబరధరః శ్రీమాన్ బహుభూషణభూషితః
శ్రీవత్సకౌస్తుభోరస్కః వనమాలావిభూషితః
పద్మపత్రవిశాలాక్షః చతుర్బాహురుదారధీః
వరదోఽస్మీతి తామాహ కౌసల్యాం భక్తవత్సలః॥ ౧౫-౧౬
తం దృష్ట్వా సర్వలోకేశం కౌసల్యా హర్షసంయుతా
వవందే దేవదేవేశం ప్రహృష్టేనాంతరాత్మనా॥ ౧౭
ప్రాంజలిః ప్రణతా భూత్వా హర్షగద్గదయా గిరా
పుత్రత్వం భజ మే దేవ ప్రహృష్టేనాంతరాత్మనా
తతః ప్రసన్నో భగవాన్ కౌసల్యాం ప్రాహ వై హరిః॥ ౧౮-౧౯
ఉత్పత్స్యేఽహం త[illegible]వాఽద్య లోకకల్యాణహేతవే
ఇత్యుక్త్వాఽంతర్దధే విష్ణుః । కౌసల్యా జాగ్రతీ తతః.
స్మరంతీ స్వప్నవృత్తాంతం విస్మితాఽభూచ్ఛుభాననా॥ ౨౦
తాసాం గర్భేషు వృద్ధేషు క్రమాత్ పద్మభవాదయః
అవతారోన్ముఖే శ్రీశే సమాగత్యాఽస్తువన్ హరిం॥ ౨౧
* చైత్రేమాసి సితే పక్షే నవమ్యాం చ పునర్వసౌ
మధ్యాహ్నే కర్కటే లగ్నే ఉచ్చస్థే గ్రహపంచకే
కౌసల్యా జనయామాస రామం రాజీవలోచనం॥
కౌసల్యాయాః పురస్సోఽయం సూతికాభవనేఽచిరం
ఆవిరాసీజ్జగన్నాథః నిజరూపం ప్రదర్శయన్॥ ౨౨-౨౩

శ్రీరామావతారఘట్టః

* అత్ర సంవత్సరము ఖరోత్తరాయణవసంత చైత్రమాసశుక్లపక్ష దేవనక్షత్రదివాభిజిల్లగ్న పుణ్యనక్షత్రాద్య

౧౫-౧౬ ౧౭-౧౮-౧౯ పీతాంబరధారియును, ననేకములగు సువర్ణరత్నాభరణములను ధరించినవాడును, శ్రీవత్సమను పుట్టుమచ్చయు, కౌస్తుభమణియు వక్షస్థలమునందు గలవాడును, పాదముల పర్యంతము వ్రేలాడు వనమాలచే నలంకరింప బడినవాడును, పద్మపత్రముల వలె విశాలమగు నేత్రములుగలవాడును, నాలుగు బాహువులుగలవాడును, ఉదారబుద్ధిగలవాడును భక్తవత్సలుడునై యుండిన శ్రీహరి యొకదినమున కౌసల్యకు స్వప్నములో సాక్షాత్కరించి నీకు వరము నిచ్చెదను వేడుకొనుమనగా కౌసల్యయును సర్వలోకేశ్వరుడగు నా శ్రీహరినిం బూజించి సంతుష్టాంతరంగముతో చేతులు జోడించి గద్గదస్వరముతో నిటులంబల్కెను “ఓ దేవా! నీవు నాకు పుత్త్రుడవుగా జనింపుమని కోరగా భగవంతుడును కౌసల్యనుగూర్చి తిరిగి యిటులపల్కెను.

౨౦ ఓ దేవి! నీకోర్కె ప్రకారము లోకకల్యాణార్థమై నేను నీకవతరింపగలవాడనని చెప్పి భగవంతుడు అంతర్ధానము కాగా, కౌసల్య, మేల్కొనినదై, స్వప్నవృత్తాంతమును దలచి యాశ్చర్యమొందెను.

౨౧ కౌసల్యమొదలగు దశరథపత్నుల గర్భచిహ్నములు క్రమముగా వృద్ధినొందగా భగవానుడవతారాభిముఖుడుకాగా, బ్రహ్మాదిదేవతలు వచ్చి గర్భస్థుడగు శ్రీహరిని స్తుతించిరి.

*౨౨-౨౩ చైత్రశుద్ధనవమీదినమున, పునర్వసునక్షత్రమున, మధ్యాహ్నసమయమున, కర్కాటలగ్నమున నైదుగ్రహములు స్వోచ్చస్థానమందుండగ, కౌసల్య లోకాభిరాముని గనెను, లోకనాథుడగు పరమాత్మ, వెంటనే తనదివ్యరూపమును జూపదలచి సూతికాగృహమున కౌసల్యయొక్క పురోభాగమున దివ్యరూపముతో ప్రత్యక్షమయ్యెను.

వ్యా॥ * ఇచ్చట సంవత్సరారంభము, ఉత్తరాయణము, వసంతఋతువు, చైత్రమాసము. శుక్లపక్షము, దేవనక్షత్రము, పగటిజననము, అభిజల్లగ్నము, పుణ్యనక్షత్రము, కర్కాటలగ్నము మొదలగు సత్కృష్ట

త్కృష్టకాలే కర్కటలగ్నే ఉచ్చస్థగ్రహపంచకే గురుచంద్ర యోగే శ్రీరామోత్పత్తిః, తస్య సర్వోత్కృష్టతాం సకల గుణాభిరామతాం సకలశిష్టాదరణీయసంపత్తిం మహాపరాక్ర మం చ సూచయతి.

వ్యా॥ అథప్రశస్తఫలాని తత్ర సంవత్సరముఖస్య ప్రశస్తతాచ - "చిత్రాపూర్ణమాసే దీక్షేర న్ముఖం వా ఏతత్సంవత్సరస్య" ఇతిశ్రుత్యా చిత్రాపూర్ణమాసస్య సంవత్సరముఖత్వేన ప్రశస్తతాప్రతిపాదనా త్సిద్ధా - ముఖంవా ఏతదృతూనాంయద్వసంతః ఇతిశ్రుత్యావసంతస్య యం కామయేతేతిశ్రుత్యా పూర్వపక్షస్య, "యాన్యేవ దేవన క్షత్రాణి తేషు కుర్వీతేతిశ్రుత్యా" దేవనక్షత్రస్య చ ప్రశ స్తతా సిద్ధా "పుణ్యాహేషు కార్యాణి" ఇతి సూత్రేణ మధ్యా హ్నకాలపుణ్య నక్షత్రసంగ్రహ కృద్భిరాపస్తంబాచార్యైః ఉదగయనపూర్వపక్ష ఇతి వదద్భిః సూత్రకృద్భిః ద్రాహ్యాయ ణాచార్యైశ్చ, ఉక్తానా ముదగయనమధ్యాహ్నశుక్లపక్ష రూపాణాం సర్వోత్కృష్టకర్మసు నియమనా త్ప్రశస్తతా సిద్ధా అతఏవ, ఏతద్వ్యతిరిక్తకాలోత్పన్నస్య దుష్టఫలం, ఉక్త కాలోత్పన్నస్య ప్రశస్తంఫలం ప్రతిపాదయద్భి ర్జ్యోతిషికై రప్యుక్తకాలానాం ఫలముఖేన ప్రాశస్త్యమేవ ప్రతిపాద్యతే ప్రశస్తఫలాని జ్యోతిశ్శాస్త్రీయజాతకాభరణరీత్యా ప్రతి పాద్యంతే. తత్రోత్తరాయణస్య - శ్లో॥ నరస్సదాచారపరో ఽత్యుదారో ధీర శ్చ సౌమ్యాయనజాతజన్మా॥

సమయమున, గ్రహపంచకము స్వోచ్చస్థానములందుండగా గురుచంద్రయోగము గలిగియుండగా, శ్రీరామోత్పత్తి యయ్యెను. ఇట్టిమహత్తరమగు సమయమునఁ బుట్టిన జాతకుడు సర్వోత్కృష్టుడగునని యు, సర్వగుణాభిరాముడగునని యు, సకలశిష్టాదరణీయ సంపత్తికలవాడనియు, మహాపరాక్రమవంతుడనియు, సూచింపబడుచున్నది. ప్రశస్తఫలములు తెలుపబడుచున్నవి

సంవత్సరారంభమునకు ప్రాశస్త్యము "సంవత్సరమునకు ముఖము గాన చిత్తానక్షత్రయుక్తమగు పూర్ణిమతోఁ గూడిన మాసమందు (అనగా, చైత్రమాసమున) యాగాది శుభకర్మదీక్షలను బొందవలయునని శ్రుతిచేఁ జెప్పబడెను. (అనగా చైత్రమాసము సంవత్సరారంభము గనుక ప్రశస్తమని పర్యవసానము.)

సమస్తఋతువులకు వసంతఋతువు ముఖము (ఆరంభము) కాన శుభప్రదము" అను శ్రుతిచే వసంతఋతువునకు ప్రాశస్త్యము చెప్పబడినది. "యం కామయేత" అను శ్రుతివలన శుక్లపక్షమునకు ప్రాశస్త్యము చెప్పబడినది.

"ఏ దేవనక్షత్రములుండెనో యానక్షత్రములందే శుభకర్మలను జేయవలె" ననెడి శ్రుతిచే దేవనక్షత్రమునకు ప్రాశస్త్యము చెప్పబడినది. "పుణ్యాహములందు శుభకర్మలను జేయవలయు" ననెడి సూత్రముచే మధ్యాహ్నకాలపుణ్యనక్షత్ర సంగ్రహమును జేసిన యాపస్తంబాచార్యులును, ఉత్తరాయణము శుక్లపక్షము మధ్యాహ్నకాలము సర్వోత్కృష్టములని శుభకర్మలందు ముఖ్యమని చెప్పిన సూత్రకారులగు ద్రాహ్యాయణాచార్యులును, పై యుత్తరాయణ మధ్యాహ్న శుక్లపక్షాదికాలము లుత్కృష్టములని చెప్పుటచే వానికి ప్రాశస్త్యము సిద్ధము, కాననే పూర్వోక్తములగు కాలములకు వ్యతిరిక్తమగు కాలమునఁ బుట్టినవానికి దుష్టఫలమును, పూర్వోక్త శుభకాలము లందు బుట్టినవానికి ప్రశస్తఫలమును జెప్పిన జ్యోతిష్కులచేతను పైన జెప్పబడిన కాలములకు ఫలముఖముచే ప్రాశస్త్యము చెప్పబడుచున్నది. ప్రశస్తఫలములు జ్యోతిశ్శాస్త్రాంతర్గతజాతకాభరణగ్రంథరీత్యా ప్రతిపాదింపబడుచున్నది.

వసంతస్య- కందర్పరూపో మతిమా న్ప్రీతాపీ వసంతజన్మా మనుజః ప్రసన్నః - చైత్రమాసస్యాపి - సత్కర్మవిద్యావినయోపపన్నః భోగీ నర స్స్యా న్మధురాన్నభోక్తా పత్నీపుత్రమిత్రానురత శ్చ మంత్రీ చైత్రోద్భవ శ్చాపి విచిత్రమంత్రః- శుక్లపక్షస్య - సదా సదానందవినత కాల శ్చే జ్జన్మకాలస్తు వలక్షపక్షే - నక్షత్రస్య "దాతా ప్రతాపీ వసుధా వసుశ్చ పునర్వసూ యస్య భవేత్ప్రసూతిః"

దివాజననస్య - తేజస్వీ పితృసాదృశ్యః శుభదృష్టిర్నృపప్రియః బంధుపూజ్యో ధనాఢ్యశ్చ దివాజాతో నసంశయః కర్కాటలగ్నస్య- మృష్టాన్నభు క్సాధురతో ఽసితో విలోలబుద్ధి ర్జల కేళిశీలః ప్రహృష్టసారోఽతికరా ముదారో లగ్నే కుళీరే హినరో భవే త్సః- ఉచ్చగ్రహయోగస్య- నభశ్చరాః పంచనీ వోచ్చసంస్థాః యస్య ప్రసూతౌ సతు సార్వభౌమః- గురుచంద్రయోగస్య - పరోపకారాదరక్షైకచిత్తః సితద్యుతౌ వాక్పతినా సమేతే- మేషగతసూర్యస్య క్షితిపతి స్సుహిత శ్చ సదాశుచి స్స్యా న్మహసాం మహానా మధిపే క్రియే- బలవతాం శుభగ్రహాణాం- పుష్టాంగరో త్తమః భూషణసాదరా శ్చ సౌమ్యగ్రహై ర్బలయుతైః పురుషా భవంతి" ఇతి-తస్మాదేతేషాం కాలానాం జననే ప్రశస్తత్వాత్. సాధారణానామస్మిన్కాలే జననాసంభవాత్. అస్య చ శ్రీరామస్యతాదృశకాలే సముత్పన్నత్వాత్ సర్వోత్కృష్టత్వం సకలలోకాదరణీయాచారవత్త్వం చ సిద్ధం.

ఉత్తరాయణమునకు ఫలము- ఉత్తరాయణమునఁ బుట్టినవాడు సదాచారము కలవాడును ధీరుడు నగునని-

వసంతఋతుఫలము- వసంతఋతువునందు పుట్టిన జాతకుడు మన్మథునితో సమానమగు రూపముగలవాడును ప్రతిభాశాలియును, ప్రతాపవంతుడును, ప్రసన్నుడు నగునని- చైత్రమాసఫలము- చైత్రమాసమునందు జన్మించినమనుజుడు సత్కర్మాసక్తియు, విద్యయు, వినయము గలవాడును, భోగవంతుడును, మధురాన్నముల భుజించువాడును, సజ్జనులయందు, మిత్రులయందు దయగలవాడును, ఆలోచనపరుడగునని-

శుక్లపక్షఫలము- శుక్లపక్షమున జన్మించిన జాతకుడెల్లప్పుడును బ్రహ్మానందముచే కాలము గడుపువాడగునని-

నక్షత్రఫలము- పునర్వసునక్షత్రమునందు జన్మించినవాడు ధనముగలవాడును, ప్రతాపవంతుడునగునని.

దివాజననమునకు ఫలము- పగటియందు పుట్టినజాతకుడు తేజస్సుగలవాడును, పితృతుల్యుడును, శుభదృష్టిగలవాడును, రాజతుల్యుడును ధనాఢ్యుడగునని.

కర్కాటకలగ్నఫలము- కర్కాటకలగ్నమందు బుట్టినజాతకుడు మృష్టాన్నమును భుజించువాడును, సాధువులయందనురాగము కలవాడును, జలక్రీడాసక్తుడును, మహాబలవంతుడును, మిక్కిలి యౌదార్యము కలవాడునగును.

ఉచ్చగ్రహయోగమునకు ఫలము- ఐదుగ్రహములుచ్చయందున్నను నైదుగ్రహములు నీచయందున్నను నట్టిసమయమునఁబుట్టినజాతకుడు సార్వభౌముడగునని,

గురుచంద్రయోగమునకు ఫలము- చంద్రుడు బృహస్పతితో కలిసియుండగాఁ బుట్టినజాతకుడు పరోపకారచిత్తము కలవాడును, సకల నాదరించువాడు నగునని.

మేషగతసూర్యునకు ఫలము- సూర్యుడు మేషమునందుండగాఁబుట్టినజాతకుడు భూపాలకుడును, మంచిమిత్రులు కలవాడును, శుచిత్వము

శ్రీరామచంద్రజన్మపత్రికా లిఖ్యతే.

స్వస్తిశ్రీ వైవస్వతమన్వంతరాంతర్గతాష్టావింశతి మహాయుగాంతర్భూత త్రింశత్సహస్రావశిష్ట త్రేతాయుగే విళంబిసంవత్సరే మేషసంక్రమణే చైత్రమాసే శుక్లపక్షే నవమ్యాం బుధవాసరే పునర్వసునక్షత్రే మధ్యాహ్న సమయే కటకలగ్నే రవికుజగురుశుక్రశనిరూప పంచగ్రహేషు స్వోచ్చస్థానగతేషు శ్రీరామచంద్రావిర్భావః-

తత్కాలగ్రహసంపత్తిః-

అశ్వనీ	3	రవిః	పుష్యమీ	4	గురుః
పునర్వసు	4	చంద్రః	రేవతీ	4	శుక్రః
శ్రవణ	3	కుజః	స్వాతీ	4	శనిః
ఉ-భా	3	బుధః	పుబ్బా	4	రాహుః
			పూ-భా	2	కేతుః

గురుదశాశేష సంవత్సరాః-4 మాం-దిం-

శుబు	ర			శశు		కే	రకు
కే	రాశిచక్రం		గుచం		అంశచక్రం		చం
కు			రా				గు
		శ			రా	బు	

కలవాడౌ నగునని. శుభగ్రహబలఫలము - శుభగ్రహములు బల యుతములుగా నున్నపుడు పుట్టినజాతకుడు పుష్పములు. వస్త్రములు. అలంకారములు మొదలగువానియందాదరము కలవాడగునని.

పైకాలములం జననమందు ప్రశస్తమగుటవలనను సాధారణమైన మనుజులకీకాలమున జననము సంభవింపదు కావునను, శ్రీరాము డిట్టికాలమునం బుట్టుటవలన సర్వోత్కృష్టుడయి, సర్వలోకాదర ణీయత్వము సిద్ధమయ్యెను.

శ్రీ రా ము ని జ న న ప త్రి క

స్వస్తిశ్రీ వైవస్వతమన్వంతరమున, నిరువదియేనిమిదవ మహాయుగ మున, ముప్పదివేలసంవత్సరములు మిగులుగాగల త్రేతాయుగమున, విళంబి సంవత్సరమున, చైత్రమాసమునందు, శుక్లపక్షమున నవమీ బుధవారమున పునర్వసు నక్షత్రమున మధ్యాహ్నసమయమున కర్కాటక లగ్నమున, రవి కుజ గురు శుక్ర శను లుచ్చదశయం దుండగా శ్రీరామచంద్రమూర్తియొక్క జననమయ్యెను.

త త్కా ల గ్ర హ సం ప త్తి.

అశ్వని	3	పాదమున	సూర్యుడు	పుష్యమి	4	,,	గురుడు
పునర్వసు	4	,,	చంద్రుడు	రేవతి	4	,,	శుక్రుడు
శ్రవణ	3	,,	కుజుడు	స్వాతి	4	,,	శని
ఉత్తరాభాద్ర	3	,,	బుధుడు	పుబ్బ	4	,,	రాహువు
				పూ. భా	2	,,	కేతువు

జననకాలమునకు గురుదశాశేష సంవత్సరములు 4 నె-౦ ది-౦.

బుశు	ర		
కే	రాశిచక్రము		చగుల
శు			రా
		శ	

శను		కే	రకు
	అంశచక్రము		చం
			గు
	రా	బు	

నీలోత్పలదళశ్యామః । కోటికందర్పసన్నిభః
పద్మపత్రవిశాలాక్షః । సర్వాభరణశోభితః
అనేకసూర్యసంకాశః తేజసా మహతా వృతః ౨౪-౨౫

ఈశానస్సర్వలోకానాం యోగిధ్యేయస్సనాతనః
ఏతాదృశగుణోపేతం ప్రాదుర్భూతం పురస్తదా
కౌసల్యా సంనిరీక్ష్యాథ నత్వా ప్రాంజలిరబ్రవీత్ ॥ ౨౬

ధన్యాస్మి దేవదేవేశ లబ్ధ్వా త్వాం తనయం ప్రభో
ప్రసీద మే జగన్నాథ పుత్రస్నేహం ప్రదర్శయ ॥ ౨౭

సంసారగర్తపతితాం మహామోహాంధకారకే
దీనభావంగతాం మాం త్వం సముద్ధర మహాప్రభో ॥ ౨౮

లోకసంమోహినీం మాయాం త్వదీయాం మయి కేశవ
మా ప్రసారయ విజ్ఞానం దేహి మే త్రిజగద్గురో ॥ ౨౯

భక్తవత్సలతా హ్యద్య దర్శితా మయి మాధవ । త్వన్మా
యయా మోహితాఽహం న త్వాం తే వేత్తుముత్సహే ॥ ౩౦

అలౌకికమిదం రూపం హిత్వా దర్శయ శైశవం
యచ్ఛిశుక్రీడనాలాపాలోకాపేక్షి చిరం మనః ౩౧

1 ఇతి స్తుతోఽథ భగవాన్ కౌసల్యామాహ మాధవః
రూపమేతత్త్వయా దృష్టం ప్రాక్తనం తపసః ఫలం
మద్దర్శనం విమోక్షాయ కల్పతే హ్యన్యమర ౩౨-౩౩

---

1 అ॥ రా॥

౨౪-౨౫-౨౬ నల్లకలువ రేకులవలె శరీరచ్ఛాయ గలవాడును కోటిమన్మథులతో సమానమగు సౌందర్యము గలవాడును, పద్మపత్రములవంటి విశాలమగు నేత్రములు కలవాడును, సమస్తాభరణములచేఁ బ్రకాశించుచున్నవాడును, కోటిసూర్యప్రకాశమానుడును, సమస్తలోకాధీశుడును, యోగులచే ధ్యానింపఁదగినవాడును, సనాతనుడును, ఇట్టి బహుగుణములతోఁ గూడి తన పురోభాగమున నావిర్భవించి దివ్యరూపముతో నొప్పుచుండిన యా భగవానుని కౌసల్యాదేవి చేతులు జోడించి స్తుతించెను.

౨౭-౨౮-౨౯ మహాప్రభో! నిన్ను పుత్త్రునిగాఁ బొందుటచే నేను ధన్యాత్మురాల నైతిని. ఓ లోకనాయకా! నాయందనుగ్రహముంచి పుత్త్రస్నేహమును జూపింపుము - మోహాంధకారములలన సంసారమను గోతిలో పడియున్నట్టియు, దైన్యమును బొందినట్టియునగు నన్ను నీవు రక్షింపుము- లోకములను మోహింపఁజేయు నీ మాయను నాయందు ప్రసరింపఁజేయకుము. ఓ జగద్గురూ! నాకు విజ్ఞానమును గలుగఁ జేయుము.

౩౦ ఓ మాధవా! నీ యొక్క భక్తవాత్సల్యమును నాయందిపుడు చూపితివి నీ దయచే నేను మోహితురాలను - నీ తత్త్వమును దెలిసికొనుటకు సమర్థురాలను గాను.

౩౧ దివ్యరూపమును నిలిపి బాల్యభావమును జూపింపుము. నా మనస్సు చిరకాలమునుండి బాలక్రీడలను తత్సంభాషణములను జూడ నపేక్షించుచున్నది.

౩౨-౩౩ ఇవ్విధముగ కౌసల్యచే స్తుతింపబడి భగవంతుడామెను గాంచి యివ్విధముగఁ బలికెను ఓ దేవి! నీవు నాదివ్యరూపమును జూడగల్గుట, నీపూర్వజన్మ తపఃఫలము- ఇతరులకు దుర్లభమగు నాదర్శనము మోక్షకారణమగును.

త్వయా దశరథేనాఽహం తపసారాధితః పురా
మత్పుత్రత్వాభికాంక్షిణ్యా తథా కృత మనిందితే॥ ౩౪

భూభారహరణార్థాయ బ్రహ్మాద్యైరమరై రపి
హంతుం దశాననం పూర్వం ప్రార్థితో మర్త్యతాంగతః॥౩౫

ఇత్యుక్త్వా మాతరం రామః బాలో భూత్వా రురోద హ॥౩౫½

అథ రాజా దశరథః శ్రుత్వా పుత్రోత్సవోత్సవం
ఆనందార్ణవమగ్నోఽసా వాయయౌ గురుణా సహ ॥౩౬.½

రామం రాజీవపత్రాక్షం దృష్ట్వా హర్షాశ్రుసంప్లుతః
పురోధసా వసిష్ఠేన జాతకర్మ తదాఽకరోత్॥ ౩౭½

జగన్నాథే సముత్పన్నే దేవదుందుభయో దివి
వినేదుః పుష్పవర్షాణి వవృషుస్సురసత్తమాః॥ ౩౮½

ప్రజహర్షుర్భువస్సర్వే తత్పుష్యే నభస్థలే
జగుర్గంధర్వపతయో ననృతుశ్చాప్సరోగణాః ౩౯½

తతః పుణ్యాశ్శివా వాతాః సుప్రభోఽభూ ద్దివాకరః
జజ్వలుశ్చాగ్నయ శ్శాంతాః విమలాశ్చదిశో దశ॥౪౦½

కైకేయీ చాథ భరత మసూత కమలేక్షణా
సుమిత్రాయాంయమౌజాతౌ పూర్ణేందుసదృశాననౌ॥౪౧½

పుష్యే జాత స్తు భరతో మీనలగ్నే ప్రసన్నధీః
సార్పే జాతస్తు సౌమిత్రిః కుళీరేఽభ్యుదితే రవౌ॥ ౪౨½

తేషాం పురోధసా రాజా జాతకర్మాణ్యకారయత్ ౪౩

౩౪ నీవును, దశరథుడును బూర్వమందు నన్ను పుత్త్రునిగాఁ గోరి తపమును జేసియుంటిరి. నేను మీకు వరమిచ్చిన కారణముచే నవ్విధముగ నాచరించితిని.

౩౫-౩౬ మఱియు రావణుని సంహరించి భూభారమును తొలగింపుమని బ్రహ్మాదిదేవతలు పూర్వము నన్ను బ్రార్థింపగా, నేను మనుష్యభావము నొందితినని యివ్విధముగ కౌసల్యతోఁ జెప్పి శిశురూపుడై యేడ్చుచుండెను.

౩౭ అనంతరము దశరథుడు పుత్త్రోత్సవమును విని యానందసముద్రమున మునిగి గురువగు వసిష్ఠునితోఁ గూడ, నచ్చటకు వచ్చెను.

౩౮ పద్మపత్త్రముంబోలె విశాలమగు నేత్రములుగల యా శిశువును జూచి యానందబాష్పములను విడుచుచు, పురోహితుడగు వసిష్ఠునిచే జాతకర్మను జేయించెను.

౩౯ భగవానుడు పుట్టినపుడు దేవదుందుభులు మ్రోగినవి. పుష్పవర్షమును దేవతలు వర్షించిరి.

౩౯ బ్రహ్మాదిదేవతలాకాశమునుండి యనేకవిధములుగ స్తవముంజేసిరి. మఱియు గంధర్వరాజులు గానముల, నప్సరస్త్రీలు నృత్యమును జేసిరి.

౪౦ మలయమారుతము వీచెను. సూర్యుడు దివ్యమైన తేజస్సుగలవాడయ్యెను. అగ్నులు ప్రజ్వరిల్లెను. దశదిక్కులు నిర్మలములయ్యెను.

౪౧ అనంతరము కైకేయియును భరతునిఁ గనెను. పిమ్మట పూర్ణచంద్రునితో సమానమగు ముఖములుగల కవలగు లక్ష్మణశత్రుఘ్నులను సుమిత్ర కనెను.

౪౩-౪౪ భరతుడు దశమిదినమున పుష్యమీనక్షత్రమున మీనలగ్నమున జన్మించెను. ఏకాదశిదినమున ఆశ్లేషానక్షత్రమునందు మధ్యాహ్నసమయమున కర్కాటకలగ్నమున లక్ష్మణశత్రుఘ్నులు జన్మించిరి. వారలకు దశరథుడు, వసిష్ఠునిచే క్రమముగ జాతకర్మలను జేయించెను.

* రామాదిజన్మకాలే తు బ్రాహ్మణేభ్యో ముదా నృపః
గోభూమిస్వర్ణదానాని చకార విధినా పృథక్
ప్రదేయాంశ్చదదౌ రాజా సూతమాగధవందినాం॥ ౪౪౫

---

* అన్యత్రపుణ్యకాలః ఉత్సవకాలో నభవతి, ఉత్సవకాలః పుణ్యకాలో నభవతి పుత్రోత్పత్తి కాలస్తు పుణ్యోత్సవోభయాత్మకః తథాచ వ్యాసః- దేవాశ్చపితరశ్చైవ పుత్రే జాతే ద్విజన్మనాం ఆయాన్తి తస్మాత్తదహః పుణ్యం పూజ్యం చ సర్వదా। తత్ర దద్యాత్సువర్ణం చ భూమిం గాం తురగం రథం॥ ఇతి- అత్ర పుణ్యపూజ్యశబ్దాభ్యాముభయరూపత్వం స్పష్టం। తస్మిన్కాలే దేవానాం పితృణాం చ జాతేష్టి వృద్ధిశ్రాద్ధాదీనాం తృప్తిః కార్యా - తథాచ బోధాయనః. వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపేత్పుత్రే జాతే, ఇతి. విష్ణుపురాణేపి, సచేలస్య పితుః స్నానం జాతే పుత్రే విధీయతే।జాతకర్మ తదా కుర్యాచ్ఛ్రాద్ధమాభ్యుదయం చరేత్ - త్రివిధాని చ దానాని దేయాని- అదృష్టార్థం బ్రాహ్మణేభ్యో గవాదిదానం, ఉత్సవప్రయుక్తతయా బాంధవానాం ప్రియశంసినే జనాయ చ యత్ప్రీతిదానం - కీర్త్యర్థం నటనర్తకాదిభ్యోదానం, ఇతి - ఏవంశ్రీరామోత్సవయోగ్యః పుత్రోత్పత్తిదినసదృశో ఽన్యో దివసోనాస్తి, కింబహునా, పుత్రస్తేజాతః ఇతిశబ్దోచ్చారణం ప్రియసత్యహితరూపత్వాత్ వాఙ్మయతపోరూపం - తథాచగీతాయాం - అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చ యత్। స్వాధ్యాయాభ్యసనం

* ౮౮౪ ప్రత్యేకముగ రామాదుల జన్మకాలమున దశరథుడు బ్రాహ్మణులకు గో, భూమి సువర్ణదానములను యథావిధిగఁజేసెను. మఱియు బంధుమిత్రాదులకు సంతోషపూర్వకముగ గౌరవములనుఁజేసెను. వందిమాగధులు మొదలగువారికి నీయదగినవానినన్నిటి నిచ్చెను.

---

* మఱియొకసమయమున పుణ్యకాలము. ఉత్సవకాలము కానేరదు, ఉత్సవకాలము పుణ్యకాలము కానేరదు పుత్రోత్పత్తికాలమైతే పుణ్యోత్సవోభయరూపకమైనది. వ్యాసమునివిధానమునని చెప్పెను.

దేవతలు పితృదేవతలు ద్విజులకుఁబుత్రోత్పత్తి కలుగునెడ వచ్చెదరని యున్నందువలన. ఆ పుత్రోత్పత్తిదినము పుణ్యము పూజ్యమని యీయుత్సవమున సువర్ణ గోభూమిదానముల జేయదలయునని యీ జెప్పబడినది - ఇచ్చట పుణ్యపూజ్యశబ్దముల వలన పుత్రోత్పత్తి దినము పుణ్యపూజ్యోభయరూపమని స్పష్టమయ్యెను. ఆ కాలమున దేవతలకును పితృదేవతలకును జాతేష్టియు వృద్ధిశ్రాద్ధము మొదలగువానిచేఁ దృప్తిఁజేయవలయునని చెప్పఁబడినది - పుత్రోత్పత్తి యగుటతోడనే పండ్రెండు దినములయందు మావిస్సునుంచి హోమమును జేయదలయునని బోధాయనుడు చెప్పెను. పుత్రుని పుట్టుటతోడనే తండ్రి; సచేలస్నానముచేసి వృద్ధిశ్రాద్ధము జేయదలయునని విష్ణుపురాణమునందుఁజెప్పఁబడినది - మఱియు పుత్రోత్పత్తికాలమున త్రివిధములగు దానములఁ జేయవలయునని యున్నది. త్రివిధదానము లెవియన. 1 పుణ్యముకొఱకు బ్రాహ్మణులకీయబడు గోస్వర్ణభూమిదానము 2 ఉత్సవములకు సంబంధించినట్టియు, సంతోషముతో బాంధవులకు; ప్రియవార్తను జెప్పువారలకు నీయబడు ప్రీతిదానము, 3 కీర్తికొఱకు నటనర్తకాదులకీయబడు కీర్తిదానము, అని.

ఇవ్విధముగ శ్రౌతస్మార్తోత్సవములకుఁదగినట్టి యుఁబుత్రోత్పత్తితో సమానమైనట్టిదినము మఱియొకటి లేదని స్పష్టము - అధిక ప్రసంగమేల? నీకు పుత్రుఁడుపుట్టెనని వచనము నుచ్చరించుట యనుప్రియసత్యహిత

* కారయామాస గురుణా తేషాం నామాని భూపతిః
యస్మిన్ రమంతే మునయో విద్యయాఽజ్ఞానవిప్లవే
తం గురుః ప్రాహ రామేతిరమణాద్రామఇత్యపి॥౭౧-౭౬.

నైవ వాఙ్మయం తప ఉచ్యతే, ఇతి- భాష్యకారా అపి సత్యప్రియహితవచనత్వేన, పుత్రస్తేజాతః, ఇతి వాక్య ముదాజహ్రుః ఏతాదృశవాక్యవక్తురపి సర్వం దేయమిత్యాహ కాళిదాసః॥శ్లో॥జనాయ శుద్ధాంతచరాయ శంసతే * కుమారజన్మాఽమృతసంమితాక్షరం। అదేయ మాసీ త్త్రయమేవ భూపతేః శశిప్రభం ఛత్రము భే చ చామరే॥ ఇతి॥ అతో దశరథేన దానాని దత్తాని ఇతి గైరపి పుత్త్రజన్మన్యేవం సమాచరణీయ మితిసూచితం.

రామనామ నిర్వచనం.

* రమంతే యోగినో ఽస్మిన్నితి రామః పరాంత్ప కాలే సచ్చిదానందరూపే తస్మిన్ యోగినః క్రీడంతీతిభావః రమయతీతి రామః సౌలభ్యసౌశీల్యాదిభి స్స్వాశ్రితా న్సంతోషయతీతి భావః అథవా, రామః అభిరామః లోకోత్తరదివ్యమంగళవిగ్రహసౌందర్యవానితిభావః। తథాచార్యకాండే” జితేంద్రియాణామపిమహార యస్తస్యదివ్యమంగళవిగ్రహ

*౮౫-౮౯ అనంతరము దశరథుడు గురువగు వసిష్ఠునితో బాలురకు నామకరణము జేయించెను. వసిష్ఠుడు కౌసల్యాపుత్త్రునకు రాముడను నామకరణముజేసెను. (వానిభావమేమన) అజ్ఞాననాశనమైనపుడు జ్ఞానబలముచే యోగులు సమాధికాలమున నితనియందు రమించెదరు. (క్రీడించెదరు) కావునను, లేక, సౌందర్యాదులచే జనులనుసంతోషపెట్టువాడు కావునను రాముడనుభావముతో నామకరణము చేసెను.

రూపము కాన వాఙ్మయరూపమగుతపస్సని చెప్పబడినది. అవ్విధముననే గీతయందుఁజెప్పఁబడినది, భీతినిగలుగఁజేయనిదియును ప్రియము సత్యము హితము నగు వాక్యము, స్వాధ్యాయమునభ్యసించుటయు, వాఙ్మయమగుతపస్సని జెప్పబడినది. భాష్యకారులును నీకుఁబుత్త్రుండు పుట్టెను, అను వాక్యమును సత్యప్రియహితవచనమును గానుదాహరించి ఇట్టివాక్యమును జెప్పినవానికిని సర్వమునీయదగునని కాళిదాసుడు చెప్పెను. (ఏమన) దిలీపమహారాజుతో నీకుపుత్త్రుడుపుట్టెనని యంతఃపురజనము చెప్పగా నావాక్యమును విని దిలీపుడు ప్రియవార్తను జెప్పినజనులకు ఛత్రచామరములుతప్ప, మిగిలినయావత్తుధనము నిచ్చెనని (చెప్పెను) ఈ కారణమువలన దశరథుడు దానముల నిచ్చెను. పైకథవలనఁ దెలిసికొనదగిన నీతియేమనగా నితరులును పుత్త్రోత్సవమునఁదివ్విధముగ నాచరింపవలయునని సూచితము.

---

* రామనామనిర్వచనము.

పైన చెప్పిన విధముగ సచ్చిదానందరూపునియందు సమాధికాలమున యోగులు క్రీడించెదరు కావున రాముడనియు, లేక, సౌలభ్యసౌశీల్యాదిగుణములచే స్వాశ్రితులను సంతోషపెట్టువాడు గాన రాముడనియు చెప్పఁబడును. లేక రాముడనగా, అభిరాముడని యర్థము. (లోకోత్తర దివ్యమంగళ విగ్రహసౌందర్యముగలవాడని భావము.) అరణ్యకాండలో నీవిషయము స్పష్టమగును. రాముడు

భరణా ద్భరతో నామ లక్ష్మణం లక్షణాన్వితం
శత్రుఘ్నం శత్రుహంతార మేవం గురు రభాషత॥ ౪౭

రూపం దృష్ట్వా మోహితాః ఏకవార మాలింగన భాగ్యం దేహీతి రామం ప్రార్థయామాసుః” తదా రామః కృష్ణావతారే భవతా మభీష్టితం సఫలంభవేదిత్యాహ - యద్వా రామః శ్యామఇత్యర్థః, అథవా నైఋంరసీ భగవాన్ రాతి రాజతే మహీతలఇతి రామః యద్వా నామైకదేశే నామగ్రహణ మితిన్యాయేన, రకారః రాక్షసవాచకః మకారః మరణవాచకః ఏవంచ రాక్షసా యేన మరణం యాని సరామ ఇతి.

యద్వా రకారో ఽనలబీజం స్యాత్ । భస్మకర్మ కరోతి చ, అకారో భానుబీజం స్యా దవిద్యాం నాశయే త్తమః॥ మకార శ్చంద్రబీజం స్యా త్తాపం హరతి వై సదా॥ ఇత్యగ్నే ర్దాహకత్వశక్తిః భానో రంధకారనివర్తకత్వశక్తిః, చంద్రస్య తాపనివారకత్వశక్తి ర్వర్తతే ఏతత్త్రితయం రామనామ్ని వర్తత ఇతి. తథాచ పాపదాహకత్వాజ్ఞానాంధకార నివర్తకత్వ తాపత్రయనివారకత్వా

౮౯ కైకేయీపుత్రునకు భరతుడని వసిష్ఠుడు నామకరణము జేసెను. భరతుడనగా రాముడరణ్యమునకు వెళ్ళినపుడు రాజ్యమును భరించువాడగునని తెలిసికొని వసిష్ఠుడు నామకరణమట్లు చేసెనని భావము. సుమిత్రాపుత్రులలో జ్యేష్ఠునకు లక్ష్మణుడని నామకరణము జేసెను. (లక్ష్మణుడనగా భగవత్సేవారూపమగు లక్ష్మి గలవాడగునని వసిష్ఠుడా విధముగ నామకరణము చేసెనని భావము.) సుమిత్రాపుత్రులలో రెండవవానికి శత్రుఘ్నుడని నామకరణముచేసెను. (శత్రుఘ్నుడనగా నిత్యశత్రువులగు కామక్రోధాదులను జయించువాడగునని యావిధముగ నామకరణముచేసెను)

దండకారణ్యమునకేగినపుడు జితేంద్రియులగుమహర్షులు రాముని దివ్యమంగళవిగ్రహమునుజూచి మోహితులై యొకపర్యాయము మాకు నీశరీరాలింగనభాగ్యమును గలుగజేయుమని ప్రార్థించిరి. అప్పుడు కృష్ణావతారకాలములో మీ కోరిక నెరవేర్తునని రామచంద్రమూర్తి సమాధానము చెప్పెను. కాన జితేంద్రియులనుగూడ మోహింపజేయు దివ్యసౌందర్యము గలవాడని భావము.

లేక, రాముడనగా శ్యామవర్ణముగలవాడనియు శ్రుతిలో జెప్పబడినది. లేక, వైకుంఠవాసియగు విష్ణుమూర్తియే మహీతలమునందు ప్రకాశించుచున్నాడు కాన రాముడనియర్థము. (అనగా(రా) యనగా ప్రకాశించువాడని, (మ) అనగా మహీతలమునందని) నామములో నేకదేశమును గ్రహించినను, ఆనామమంతయు వచ్చుననెడిసంస్కృతన్యాయము చేతను రా, అనగా రాక్షసులనియర్థము, మ, అనగా మారణముచేయువాడు అనగా రాక్షసమారకుడని యర్థము, లేక రామ. అనుపదములో రకారము-అకారము-మకారము మూడువర్ణములుండెను. రకారము, అగ్నిబీజము, దానిలో పాపములను భస్మముచేయుశక్తిగలదు - అకారము సూర్యబీజము ఆబీజములో తమస్సును బోగొట్టుశక్తిగలదు. మకారము చంద్రబీజము, దానియందు తాపమునుబోగొట్టుశక్తికలదు. పైవాక్యమువలన, అగ్నికి దాహకత్వశక్తియు, సూర్యునకంధకారనివర్తకత్వశక్తియు,

ఏవం వసిష్ఠో బాలానాం కృత్వానామాని వై పృథక్
రాజ్ఞా సంపూజితో స్సమ్యగ్జగామ స్వాశ్రమంపునః॥ ౪౮

రూపశక్తిత్రయవద్రామనామేతి పర్యవసితం - అపిచాగ్ని వంశే పరశురామః సూర్యవంశే శ్రీరామః చంద్రవంశే బలరామశ్చ సంబభూవుః అగ్నేః కలాత్రయం, చంద్రస్యైక కలా, సూర్యస్య ద్వాదశకలా, స్సంభూయ షోడశకలా స్సముద్భవన్, తాదృశషోడశకలాపరిపూర్ణః రామ ఇతి. యద్వా, నామైకదేశన్యాయేన రాజ్ఞాం మహీస్థితానాం నీతిబోధకత్వా ద్రామ ఇతి అయమర్థ స్త్వయోధ్యాకాండే రామః భరతముద్దిశ్యకుశల ప్రశ్నవ్యాజేనలోకే సర్వరాజన్యానాం ధర్మాన్బోధయామాస, అథవాపూర్వోక్తన్యాయేన రాకారః రావణవాచకః మకారః మారణవాచకః తథాచ రావణ మారకత్వా ద్రామఇతి యద్వా పురా మహర్షయః లోకోపకారాయ సప్తకోటిమహామంత్రమధ్యే మంత్రద్వయం పంచాక్షర్యష్టాక్షరీరూప మైహికాముష్మికఫలప్రదత్వేన సర్వ మంత్రసారభూతత్వేన చాగణయన్ వసిష్ఠస్తుకౌసల్యాసుతస్య నామకరణే సప్తకోటి మహామంత్రసార భూతాష్టాక్షరీపంచాక్షరీ రూపమంత్రద్వయం యదస్తి, తద్ద్వయేసారభూతం రా, మ, ఇతి వర్ణద్వయం సంయోజ్యరామఇతి నామ చకారేతి. తథాచ రామనామత్వైహికాముష్మిక ఫలప్రదమితిపర్యవసితం ఏవంచ, రామో హరిహరాత్మక ఇత్యుక్తిశ్చ సంగచ్ఛతి ఇతి అథవా, రకార స్తత్పదార్థ స్స్యాత్ మకార స్త్వం

౪౮ ఈవిధముగ దశరథపుత్రులకు ! వసిష్ఠుడు నామకరణములఁజేసి దశరథానుమతిచేఁ దననివాసమునకేగెను.

చంద్రునకు తాపనివారకశక్తియు కలదు, ఆయీరెండుశక్తులు, రామ యనునామమునందు కలవు. కాన రాముడన. పాపములనుదహింపఁ జేయువాడును తాపత్రయమును నివారింపశక్తిగలవాడును, అజ్ఞానాంధకారమును పోగొట్టువాడునని పర్యవసానము.

మఱియు, అగ్నివంశమునఁ బరశురాముడును, సూర్యవంశమున శ్రీరాముడును, చంద్రవంశమున బలరాముడును పుట్టిరి. అగ్నికిమూడు కళలును, చంద్రునకొకకళయును, సూర్యునకుఁ బండ్రెండుకళలును గలవి షోడశకళలయ్యెను, (పదునారు కళలయ్యెను) అట్టి షోడశ కళాపరిపూర్ణుడు రాముడని పర్యవసానము. లేక, నామైకదేశన్యాయముచే (అనగా నొక నామములో నొక మొదటియక్షరమునుచ్చరించిన నామమంతయు వచ్చును న్యాయముచేతను,) అనగా మహీతలమునందున్న రా, యనగా రాజులకు నీతిబోధించువాడు గాన రాముడని యర్థము. ఈవిషయము మఱియోధ్యాకాండమున రాముడు భరతునిఁ గుశలప్రశ్నలడుగుట యను మిషచే, సమస్తరాజులకు నీతిని బోధించుట సూచింపబడినది. లేక పూర్వోక్తన్యాయముచే, రా, అనగా రావణుని, మ, అనగా మారణము చేయనపకరించినవాడు గాన రాముడని, లేక పూర్వకాలమున మహర్షులు లోకోపకారము కొఱకు సప్తకోటిమహామంత్రములఁ బరిశీలించి వానిలో శివపంచాక్షరీనారాయణాష్టాక్షరీరూపమగుమంత్రద్వయమునే యైహికాముష్మిక ఫలప్రదమునుగా సమస్తమంత్రసారముగాఁ బరిగణించిరి. వసిష్ఠుడు కౌసల్యాపుత్రునకు నామకరణము చేయునపుడు సప్తకోటి మహామంత్రములసారమైన, యష్టాక్షరీ పంచాక్షరీరూపమగు మంత్రద్వయములో సారమగు రా, మ, అను వర్ణద్వయమునుగూర్చి రామ యను నామకరణమును జేసెను. కాన రామనామమైహికాముష్మిక

పదార్థకః॥ తయో స్సంయోజన మసీ త్యేక తత్త్వవిదో వి
దురితి శ్రుత్యా ప్రతిపాదితమహావాక్యలక్ష్యార్థరూపః రామశ
బ్దార్థః- అథవా నామైక దేశేనామగ్రహణమితిన్యాయేన, సత్య
భామాయాః భామేతివత్ పరశురామస్య రామఇతివత్
శ్రీరామస్యాపిరామఇతి, నామ, పూర్వోక్తన్యాయేనకృతంపసి
ష్టేన "ఏవంచ" శ్రియారమతే ఇతి శ్రీరామః యథాపరశు
నారమతఇతి పరశురామః తథాత లక్ష్మీస్త్రపతి రేవాయమిత్యర్థ
స్సంభవతి-అథవా, శ్రీశబ్దాప్రయోగేఽప్య యమర్థ స్సమా
యాతి, కథమితిచేత్, (రమయా సహితః రామ ఇతివ్యుత్ప
త్త్యాలక్ష్మీపతి రే వాఽయమితి-తథాచపాద్మే-శ్రియః కమల
వాసిన్యారమణో ఽయంమహాప్రభుః।కస్మాచ్ఛ్రీ) రామఇత్యస్య
నామ సిద్ధం పురాతనమితి॥-ననుశ్రీయస్య ద్వాదశాహం
మాతకమితి న్యాయేనత్రయోదశదినే శుద్ధేః ద్వాదశదినేనామ
కరణం కథముపపన్నం భవేదితిచేన్న, లక్ష్మణజననాదారభ్యేతి

ఫలములనిచ్చునదియని పర్యవసానము. కావుననే రాముడు హరిహరోభయస్వరూపుడనుమాట సంగతమగుచున్నది. మఱియు రకారమునకు జీవబ్రహ్మైక్యమును బోధించు (తత్త్వమసి) అను, మహావాక్యములోని తత్పదార్థమగు పరబ్రహ్మయని యర్థము. మఅనగా జీవుడు, రామ, అను రెండువర్ణములయొక్క కలయికయే జీవబ్రహ్మైక్యమును బోధించు" అని, అను పదార్థము కాన మహావాక్యార్థమే రామశబ్దార్థము.

కౌసల్యాపుత్త్రునకు రాముడని నామకరణమును జేసినను నామైకదేశన్యాయముచే (అనగా నామములోఁ గొంతభాగమును జెప్పినను నామమంతయు జెప్పినట్లగు నను న్యాయమున) శ్రీరాముడనియే వసిష్ఠుని యాశయము. సత్యభామను భామయని పిలిచినట్లును, పరశురాముని, రాముడని పిలిచినట్లును, బలరాముని, రాముడనినట్లును నిచ్చటఁగూడ రాముడనగా పైన్యాయముచే శ్రీరాముడనియే వసిష్ఠుని యాశయము. అట్లు కాకపోయినచో రాముడను నామము పూర్వమే పరశురామునకుండగ నా రామయను నామము కౌసల్యాపుత్త్రునకు బుట్టుటలో విశేషమేమియుండును, వైవిధముగనైతే "శ్రీ" అనగా లక్ష్మిచే) రాముడు) క్రీడించువాడు, అనగా వైకుంఠవాసుడగులక్ష్మీపతియే యితడని తెలును (ఎట్లన) (పరశు) గండ్రగొడ్డలిచే (రాముడు క్రీడించువాడు గాన పరశురాముడనియెట్లయ్యెనో "బల" (బలముచే) రాముడు. క్రీడించువాడు గాన బలరాముడని యెట్లయ్యెనో యటులనే "శ్రీ" (లక్ష్మిచే) రాముడు క్రీడించువాడు, అనగా లక్ష్మీపతియే యీ రాముడని యభిప్రాయముతోనే వసిష్ఠుడు నామకరణమునుఁ జేసెను పద్మపురాణమునందు నవ్విధముననే చెప్పబడినది. (శ్రీ) లక్ష్మీదేవికి (రామః) రమణుడుగాన శ్రీరాముడను నామము పురాతనమైనదియు, సిద్ధమయినదనియు (చెప్పబడినది)

ఇచ్చట నొక యాశంకకలుగుచున్నది. ఏమన క్షత్త్రియులకు పండ్రెండుదినములు సూతకమనియుఁ బదుమూడవదినమున శుద్ధియనియు శ్రుతియందుఁ జెప్పఁబడియుండినందున పండ్రెండవదినమున నెట్లు నామకరణము చేయఁబడినదియనగా లక్ష్మణజననము

జ్ఞేయం - అత్రదశరథస్తు స్వపుత్రాణాం నామాన్య కృత్వా పురోహితేన కిమర్థం కారితవానితిచేత్, క్షత్రియా ణాం నామ పురోహితఏవ కుర్యాదితి సంప్రదాయానుసారేణ వసిష్ఠ ఏవ కృతవానిత్యలం పల్లవితేన.

ఇత్యాశ్చర్యరామాయణే దశమస్సర్గస్సమాప్తః

మొదలుగాని యని తెలిసికొనదగు-దశరథునుపుత్త్రులకు నామకరణము లను జేయకుండగ వసిష్ఠునిచేఁజేయించుటకుఁ గలకారణమేమనగా క్షత్త్రియులకు నామకరణమునుఁ బురోహితుడే చేయవలయుననెడి సంప్రదాయానుసారముగా వసిష్ఠుడే నామకరణములను జేసెనని తెలియనగు - శాఖాచంక్రమణము చాలును.

పదియవసర్గము ముగిసెను

ఏ కా ద శ స ర్గ ప్రా ర ం భః

పా॥పరమేశ్వరం ప్రతి, శ్లో॥ కౌసల్యాజసుతాభ్యాంతు కిం తప్తం
తప ఉత్తమం । యతో హరి స్స్వయం జాత స్తయో
ర్వద మహాప్రభో॥ ౧

సుమిత్రా కైకయీ వాపి పూర్వజన్మని కే వద ।
ఇతి దేవ్యాఽనుయుక్తోఽథ ప్రాహ తాం శంకరప్రభుః॥ ౨

1 కశ్యపేన సదారేణ పుత్రార్థం తప ఉత్తమం
కృతం వర్షసహస్రం చ తత స్తుష్టో దభూ ద్ధరిః॥
మత్తో వరం వృణీష్వేతి మునిం తం ప్రాహవై హరిః ౩౹

మునిః॥ పుత్రత్వం భజ దేవేశ త్రీణి జన్మాని చాఽచ్యుత
త్వాం పుత్రలాలసత్వేన భజామి పురుషోత్తమం॥ ౪౹

ఇత్యుక్త స్తేన లక్ష్మీశః ప్రోవాచ సుమహాగిరా
భవిష్యతి మునిశ్రేష్ఠ యత్తే మనసి కాంక్షితం॥ ౫౹

మమైవ చ మహాప్రీతి స్తవ పుత్రత్వహేతవే
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి తవాఽనఘ॥
ఏవందత్వా వరం తస్మై తత్రైవాఽంతర్దధే హరిః॥ ౬౹

అస్యాఽథా ప్రథమం జన్మ మునే ర్వామనరూపిణః
కస్యపోఽస్య త్వజసుతో జాత స్తస్యాఽస్య వై హరిః
పూర్వదత్తవరం స్మృత్వా రామ త్వేనాఽవతీర్ణవాన్॥-౭౹

---

1. స్కాందే॥

ఏకాదశసర్గప్రారంభము.

౧-౨ పార్వతీదేవి పరమేశ్వరునిగూర్చి యివ్విధముగఁ బ్రశ్నించెను. ఓపరమేశా! కౌసల్యాదశరథులగర్భమున శ్రీహరి జన్మించుటకుఁ బూర్వమునందు వారలిద్దరెట్టి యుత్తమ తపస్సును జేసిరో యనుగ్రహించి చెప్పుము. మఱియు సుమిత్రా కైకేయులు పూర్వజన్మమున నెవ్వరో యదియునుఁ జెప్పుమని పార్వతి పరమేశునిఁ బ్రశ్నించఁగా పరమేశ్వరుఁడు పార్వతితో నిట్లు చెప్పఁదొడఁగెను.

౩ ఓ ప్రేయసీ! పూర్వమునందుఁ గశ్యపప్రజాపతి, భార్యాయుతుఁడై పుత్రార్థము బహుసంవత్సరములు, తపస్సు చేయఁగా దివ్యసంవత్సరములు గడచిన పిమ్మట భగవంతుఁడగు శ్రీహరి, ప్రత్యక్షమై వరమును గోరుకొనుమని కశ్యపునిగూర్చి పలికెను.

౪-౫ అప్పుడు కశ్యపుఁ డివ్విధముగఁ జెప్పెను. ఓ శ్రీహరీ! మూఁడుజన్మములలో నాకుఁ బుత్త్రుఁడవు కమ్ము. పురుషోత్తముఁడవగు నిన్ను బుత్త్రునిగాఁ గోరి సేవించుచుంటిని యనిచెప్పఁగా శ్రీహరియును గంభీరమగు వాక్యముతో నీయభీష్టము సిద్ధింపఁగలదని చెప్పెను.

౬-౭ మఱియు భగవంతు డిట్లుఁ జెప్పెను. ఓకశ్యపుఁడా! నీకుఁ బుత్త్రుఁడనుగాఁ బుట్టుటలో నాకును మిగుల సంతసమైయున్నది. సజ్జనులను రక్షించుటకును దుర్మార్గులను శిక్షించుటకును ధర్మసంస్థాపనమునకును నీకుఁ బుట్టుచుందును. అని కశ్యపునకు వరమిచ్చి భగవానుఁ డంతర్ధానమయ్యెను.

౮-౯ ఈకశ్యపునకు మొదటిజన్మలో శ్రీహరి వామనుఁడుగాఁ బుట్టెను. ఆకశ్యపుడే యిప్పుడు దశరథుఁడుగా జన్మించెను. ఆదశరథునకు నిప్పుడు శ్రీహరి పూర్వమిచ్చిన వరమునుసరించి రాముఁడుగా నవతరించెను.

కౌసల్యా సమభూ త్పత్నీ కశ్యపస్యాఽదితి స్తు సా
మాతృభావం హరే రద్యగతా పూర్వతపోబలాత్॥ ౧౧

సుమిత్రా కైకయీ పూర్వవృత్తాంతం వచ్మి సంశృణు
వినతాయాం కశ్యపేన సంగతాయాం కదాచన
కద్రూ స్సమాగతా దృష్ట్వా వినతా మశపత్తదా
నియతే మమ కాలే త్వం యతో భర్త్రాఽసి సంగతా
తత స్తే గర్భగోళేఽగ్నిసర్పా నూనం జనిష్యతి॥ ౧౨-౧౩

వినతా తద్వచ శ్శ్రుత్వా శాపం తస్యై దదౌ పునః
లోకేఽపకీర్తి ర్భవతా చ్ఛాశ్వతీ తవ తామసి॥ ౧౪

ఏతస్మి న్సమయే జ్యేష్ఠా ఽదితి శ్చాఽగత్య తత్ర హి
వినతాపక్ష మాశ్రిత్య కద్రూమేవ చుకోప తాం॥ ౧౫

అదిత్యాః పక్ష మాశ్రిత్య దితిః కద్రూమదూషయత్॥ ౧౫½

అథ కద్రూః కశ్యపం చాఽదితిం చాఽప్యశప ద్రుషా
నరజన్మ యువాం భూమ్యాం భజతం సత్వరం త్వితి॥ ౧౬½

౧౦ మఱియు పూర్వము కశ్యపునిభార్యయగునదితి యిప్పుడు కౌసల్యగా నయ్యెను. కౌసల్య, పూర్వజన్మమునఁజేసిన తపోబలముచే శ్రీహరికి మాతృభావము నొందెను.

౧౧ ఓపార్వతి! శ్రీహరి, నిజాంశములతో సుమిత్రాకైకేయుల గర్భమున జన్మించుటకుఁగల వారలపూర్వజన్మ చరిత్రమును జెప్పెదను వినుమని శంకరుడనియె"

౧౨-౧౩ కశ్యపునకు, దేవమాతయగునదితియు, గరుత్మంతునితల్లియగు, వినతయు, సర్పమాతయగు కద్రువ, మొదలగు భార్యలనేకముగ నుండిరి. వారలలో నొక్కొక్క దినమున నొక్కొకతో నియమితముగఁజేసికొని కశ్యపుడు క్రీడించుచుండెను. ఇట్లుండ నొకదినమున వినత, కశ్యపునితోఁగలసియుండగా, కద్రువయనుభార్య, తత్సమయమున నచటకువచ్చి చూచి వినతనిట్లు శపించెను. ఓవినతా! నీవు, నాదు నియమితమగుకాలములో భర్తయైన కశ్యపునితోఁ గలసినందున నీగర్భమునందు, నాగర్భమునందువలె సర్పములు, మఱియు, అగ్నిజ్వాలయును పుట్టుగాకయని శపించెను.

౧౪ వినత, యాకద్రువవాక్యమును విని, యాకద్రువకుఁ దిఱిగిప్రతిశాపమిచ్చెను, (ఏమన) ఓతామసి! నీకు లోకమున శాశ్వతమైన యపకీర్తికలుగుగాకయని"

౧౫ ఆసమయమునందుఁ గశ్యపుని జ్యేష్ఠభార్యయగు నదితి, యచటకువచ్చి వినతపక్షము ననుసరించి కద్రువనే కోపగించెను. కశ్యపుడును అదితి ననుసరించి కద్రువనే దూషించెను.

౧౬-౧౭ అప్పుడు కద్రువ, కోపముతో" వినతపక్షముగా మాట్లాడుచున్న తన సవతియగు నదితిని, అదితిపక్షము నవలంబించి నన్నుదూషించుచున్న తనభర్తయగు కశ్యపుని" మీరుశీఘ్రముగ నరజన్మము నొందుదురని శపించెను.

పశ్చాత్తాపయుతా కద్రూర్వినతా చ హరింప్రతి
స్వస్వశాపవిముక్త్యర్థం తేపతుః పరమం తపః। ౧౭

ఏవంబహుగతే కాలే ప్రిమర్యాభ్యాము హరి స్తతః
తయో ర్ద్వయో స్సపత్న్యోశ్చ దత్వావర్శనమాహ సః
స్వస్వశాపో ఽచిరా న్నస్యా త్ఫలకారీ హ జన్మని॥
జన్మాంతరే ద్వయో ర్గర్భభూత్వా ఽహం స్వాంశతః
పృథక్ । శాపం నివారయిష్యామి త్యజతం శాపజం
భయం॥ ౧౮-౧౯-౨౦

ఏవం దత్వా ఽభయం శ్రీశ స్తయో స్సద్య స్తిరోహితః
చిరాయ కశ్యపాంశేన జాతో దశరథో భువి॥
అదితి శ్చాభవ ద్దేవి కౌసల్యారూపతోఽధునా॥ ౨౧

వినతాఽభవతాం కద్రూ ర్ద్వే సుమిత్రాఽద్య కైకయీ
కద్రూశ్శాపవశా త్తస్యా శ్శేషాంశో లక్ష్మణోఽజని
సుదర్శనోఽగ్నిరూపోఽస్యాశ్శత్రుఘ్నోఽప్యభవచ్ఛివే ౨౨
కైకేయీ వినతాశాపా దకీర్తిం ప్రాప నై భువి॥ ౨౩

అపవాదం తు తాసాంతే యత్పృష్టం చ త్వయా శివే
కథితం విస్తరాత్పశ్చాత్కథాంశ్రిణు సమాహితా। ౨౪

ఇత్యాశ్చర్య రామాయణే బాలకాండే
ఏకాదశసర్గ స్సమాప్తః.

౧౭ కద్రువ పిదప పశ్చాత్తాపము కలదియై తన శాపవిముక్తికి శ్రీహరిని గూర్చి తపము చేయుచుండెను. వినతయును నా శ్రీహరినిగూర్చి శాపవిముక్తికై గొప్పతపమును జేసెను.

౧౮-౧౯-౨౦ ఇవ్విధముగ బహు కాలము గడచినపిదప శ్రీహరి ప్రత్యక్షమై యా సతులగు వినతాకద్రువలకు నివ్విధముగఁ జెప్పెను. ఓ వినతా కద్రువలారా! మీ శాపములు వెంటనే యీజన్మమున ఫలకారులు కానేరవు. జన్మాంతరమున మీగర్భములందు స్వాంశముతో నేను వేర్వేరుగ జన్మించి మీ శాపములను నివారింపఁజేయుగల వాఁడను. శాపజన్యమగు భయమును మీరలు వదలుడనియె.

౨౧ ఈప్రకారముగఁ బరమేశ్వరుడు వినతాకద్రువలకు వరములిచ్చి యంతర్ధానము నొందెను. చిరకాలమునకు కశ్యపుడే దశరథుడుగా జన్మించెను. ఆ యదితియే కౌసల్యగా జన్మించెను.

౨౨-౨౩ ఓ పార్వతి! ఆ వినతాకద్రువలిద్దరును క్రమముగా సుమిత్రా కైకేయులైరి. కద్రూశాపమువలన సుమిత్రాగర్భమునందు శేషాంశముతో లక్ష్మణుఁడును, అగ్నిరూపముగ చక్రాంశముతో శత్రుఘ్నుడును నుదయించిరి. కద్రువయొక్క యంశముతో జన్మించిన కైకేయియును, వినతాశాపమువలన నపకీర్తినిఁ బొందెను.

ఓ పార్వతి! కౌసల్యా సుమిత్రా కైకేయుల పూర్వచరిత్రమును నీకు విస్తరించి చెప్పితిని. అనంతరకథను సావధానమనస్కురాలవై వినుమని పార్వతితోఁ బరమేశ్వరుడు చెప్పెనని సూతుఁడు శౌనకాది మహర్షులకుఁ జెప్పెను.

ఆశ్చర్యరామాయణమున బాలకాండమున
ఏకాదశసర్గము ముగిసెను.

ద్వాదశసర్గప్రారంభః.

ఏకదా డోలికాయాం తు నిక్షిప్య స్వశిశుం ముదా
మహానసగతా దేవీ కౌసల్యా దేవమందిరం॥
గత్వా దేవం సమభ్యర్చ్య భక్ష్యభోజ్యాదికం బహు
నివేదనాయ సంస్థాప్య తత్రాఽగచ్ఛద్గృహాంతరం॥ ౧-౨

ఏతస్మిన్నంతరే బాలః భక్షయం స్తాన్యదృశ్యత
విస్మితా డోలికాం గత్వా తత్రాఽపశ్యత్స్వబాలకం।
ఏవం చ బహువారం సా గత్వా దృష్ట్వాఽత్ర తత్ర చ
విభ్రమా సా త్వభూ త్తస్యాః విశ్వరూపం ప్రదర్శయన్
మోహయిత్వా చ కౌసల్యాం తిరోభూత స్తతో హరిః ౩-౫

అథైకదా దేవతా స్తు బ్రహ్మాద్యా స్తం దిదృక్షవః
సరయూస్నాననామ్నా తే సమాజగ్ము శ్ఛలేన హి॥ ౬

విమానేభ్యోఽవతీర్ణా స్తే స్నాత్వావాసాంసి పర్యధుః
తస్మిన్కాలే వసిష్ఠోఽపి విధేః పార్శ్వం సమాగతః॥
అనామయం పర్యపృచ్ఛద్రాజ్ఞో రామస్య సర్వశః॥ ౭-౮

వసిష్ఠః॥ యేషాంకుశలకామోఽసి భవ్యం తేషాంతువిద్యతే॥
ఆగమిష్యతి రాజాఽపిపుత్రైస్త్వా మభినందితుం॥ ౯

ద్వాదశసర్గ ప్రారంభము.

రామలీలా ప్రారంభము.

౧-౨ ఒకప్పుడు కౌసల్యాదేవి శిశువుగానుండిన రాముని నుయ్యాలలో బరుండబెట్టి నిద్రపుచ్చి వంటయింటిలోనికి వెళ్ళి పాకమును సిద్ధమునుజేసి, దేవతాగృహమునకు వెళ్ళి, దేవునకు షోడశోపచార పూజలు చేసి భక్ష్యభోజ్యాదులను నివేదనము చేయుటకు వచ్చుటనుంచి వంటయింటిలోనికి వెళ్ళి తిరిగివచ్చెను.

౩-౮½ ఈసమయమున శిశురూపుడుగానున్న రాముడు నివేదనమునకై దేవతాగృహమునందుంచబడిన భక్ష్యభోజ్యాదులన్నిటిని భక్షించుచుండెను. కౌసల్య, యాశ్చర్యమునొంది, యుయ్యెలలో బరుండబెట్టిన బాలుడిచ్చటికెట్లువచ్చెనని యూయెలదగ్గరకు వెళ్ళి చూడగా నుయ్యెలయందును బాలుడుండెను. భ్రాంతినొందితి నేమోయని యనేకపర్యాయములు వెళ్ళి యచ్చటనిచ్చటనుగూడ శిశువునుజూచి కౌసల్య విభ్రమమును జెందియుండ నాశిశువు దివ్యరూపమునుజూపి వెంటనే యంతర్ధానమొందెను.

౯-౧౨½ అనంతరమొకానొకప్పుడు, బ్రహ్మాదిదేవతలు రామచంద్రమూర్తిని జూడదలచి సరయూనదిలో స్నానముచేయుటకనే నెపముతో బయలువెడలి యయోధ్యకువచ్చి తమతమ విమానములనుండిదిగి సరయూనదిలో స్నానముచేసి వస్త్రములనుధరించుచుండగ, వసిష్ఠమహర్షి బ్రహ్మసమీపమునకువచ్చెను. అప్పుడు బ్రహ్మదేవుడు దశరథపుత్త్రుల క్షేమసమాచారముల నడిగెను.

౧౩½ వసిష్ఠుడు బ్రహ్మతోనిట్లు చెప్పెను. తండ్రీ! నీవెవరిక్షేమమును గోరుచుంటివో వారలందఱును క్షేమముగానే యుండిరి. దశరథుడును మీరలు వచ్చినారని తెలిసికొనినహేతువుచే మిమ్ములను గౌరవించుటకుఁ దనపుత్త్రులతోఁగూడ నిచటకుఁ రాగలడనియె.

బ్రహ్మా॥ అహమేవాఽగమిష్యామి గృహం రాజ్ఞో మహాత్మనః
దేవైస్సహాము నేయాహి బ్రూహి బ్రూహిమమాజ్ఞయా॥ ౮

రామో నారాయణ స్సాక్షాత్ మమోపాస్యస్సదా ద్విజ
ఏవం నజ్ఞాయతే పుత్రప్రియా కిం మమ చోచ్యతే॥ ౯

సంగోపనీయమస్మాభిః రామతత్త్వం చ సాంప్రతం
వసిష్ఠం ప్రేషయిత్వా తే రాజగేహం గతాస్తతః ౧౦

ప్రణనామ మహారాజో బ్రహ్మాణం చ సురాంస్తథా
పాదయోః పతయామాస రామచంద్రంచ వేధసః॥ ౧౧

రాజానం వర్ధయిత్వా తు రామచాఽంకేన్యవేశయత్
ఏతస్మిన్నంతరే తత్ర నారదోఽపి సమాగతః॥
జనకాంకగతం రామందృష్ట్వా వినయసంయుతః
తుష్టావ పరయా భక్త్యా మానసే ధ్యానమాస్థితః॥ ౧౨-౧౩

* జ్ఞానానందం జ్ఞానగమ్యం జ్ఞానరూపం సనాతనం
కారణం భుక్తిముక్తీనాం నరకార్ణవతారకం॥ ౧౪

నారదోపి మహాయోగీ విరక్తానాం శిరోమణిః
పస్పర్శ బాలంపాణిభ్యాం రక్షావ్యాజేన మస్తకం॥ ౧౫

ధాతాఽపి పునరుత్థాయ రక్షార్థం బాలకస్య చ
చతుర్భిర్వదనైస్తత తాతతాతేత్యువాచ హ॥ ౧౬

౮౪ బ్రహ్మ వసిష్ఠునితో నిట్లనియెను. ఓ పుత్రా! నేనే దేవతలతోఁ గూడ దశరథుని గృహమునకు వచ్చెదనని నా యానతిచే వారితో జెప్పుము.

౯౪-౧౦౪ పుత్రా! రాముడు సాక్షాన్నారాయణమూర్తియని యెఱుగుదును మఱియు నేను సేవింపవలసినవాడనని నీకుఁ దెలియదా! నీవు నాకు జెప్పవలయునా! కాని, రామచంద్రతత్త్వమును మన మెప్పుడు వెల్లడిచేయఁగూడదని బ్రహ్మదేవుడు వసిష్ఠునితోఁజెప్పి యమ్మునిని ముందుగా దశరథుని గృహమునకుఁబంపి దేవతలతోఁగూడ రాముని జూచుటకు దశరథుని గృహమునకు వచ్చెను.

౧౧౪ మహారాజగు దశరథుడు సంతోషముతో బ్రహ్మాదిదేవతలకు నమస్కరించి బాలుడుగానున్న రామునిచే బ్రహ్మపాదములకు నమస్కరింపఁజేసెను.

౧౨౪-౧౩౪-౧౪౪ బ్రహ్మయు, దశరథునాశీర్వదించి రామునిఁదనతొడయందు గూర్చుండబెట్టుకొని ముద్దులాడుచుండగా నీసమయమున నారదుడును నచటకువచ్చె, తనతండ్రియగు బ్రహ్మచే, లాలింపఁబడుచున్న రామునిఁజూచి సచ్చిదానందరూపుడును, జ్ఞానవేద్యుడును, సనాతనుడును, భుక్తిముక్తికారణుడును, నరకోద్ధారకుడు, నగు రామచంద్రుని మనస్సులో పరమభక్తితో ధ్యానించెను.

౧౫౪ దేవర్షియగు నారదుడు వైరాగ్యవంతులలో నుత్తముడయ్యును, రామునిదివ్య సౌందర్యమునుజూచి మోహితుడై యెత్తుకొనవలెనని తలంపుగలిగి రక్షయనెడివిషచే బాలునిశిరస్సును చేతులతో స్పృశించెను.

౧౬౪ బ్రహ్మదేవుడు తెలిసికొని బాలరక్షయనెడిమిషచే నాలుగుముఖములచే తాత, తాత, తాత, తాత యనుచు బాలుని దనయొద్దకుఁ దీసికొని ముద్దులాడుచుండెను.

ఏవం చ నిఖిలా దేవాః స్తుత్వా తం బాలకం పునః
అహో రాఘవ తే రూపమిత్యాశ్చర్యం గతాశ్చ తే॥
దేవా బ్రహ్మాదయస్సర్వే స్వం స్వం స్థానం గతాశ్చ తే॥౧౭-౧౮

భిక్షురూపధరశ్శంభు రాయయౌ రాఘవాంతికం
దృష్ట్వాశిశుం రాఘవం తం బ్రహ్మానందగతోఽవ్రజత్ ॥౧౯

ఆశ్చర్యరామాయణే బాలకాండే
ద్వాదశసర్గస్సమాప్తః.

౧౭-౧౮ ఇవ్విధముగ బ్రహ్మాదిదేవతలందఱును, బాలుని స్తుతించి ముద్దులాడి, రామచంద్రుని రూపమున కాశ్చర్యము నొందుచుఁ దమతమ స్థానములకేగిరి.

౧౯ శివుడు భిక్షురూపముధరించి రాముని యొద్దకువచ్చి దివ్యమంగళ విగ్రహమును జూచి సంతోషించి యతనిగుణములను గొనియాడుచు కైలాసమునకేగెను.

ఆశ్చర్యరామాయణమున బాలకాండమున

ద్వాదశసర్గము సమాప్తము.

త్రయోదశసర్గప్రారంభః.

తస్మి న్నాకే నారద స్తు లంకాం గత్వా దశాననం
దృష్ట్వా సన్మానిత స్తేన విశేషాం స్తస్మ దేఽవదత్ ॥ ౧

కౌసల్యాయాం దశరథా జ్జాత స్త్వమారకో హరిః
రామనామ్నా రఘో ర్వంశే జాగృహి త్వం దశానన।
ఇత్యుక్త్వా దేవలోకం తు గతవా న్నారదో మునిః। ౨

దశాననోఽథ తం రామం పరీక్షితుమనా ద్రుతం
భిక్షురూపేణ చాగత్య రుదంతం వీక్ష్య రాఘవం
నినింద నారదమునిం స్తావకో ఽనృతవా నితి॥ ౩-౪

భిక్షురూపం దశాస్యం తం జ్ఞాత్వా రామ స్తదా పునః
స్వమాయయా మోహయిత్వా అరుద త్ప్రాకృతో యథా॥ ౫

తాదృశం బాలకం రామం మత్వా సామాన్యబాలకం
దశాననోఽథ గతవాన్ లంకాం మాయావిమోహితః। ౬

రామరూపేణ భగవా నవతీర్ణ స్సతాం ముదే
ధర్మసంస్థాపనాయేతి మునయో ద్రష్టు మాగతాః
దృష్ట్వాతదద్భుతంరూపంగాయ న్తస్స్వాశ్రమంయయుః ౭-౮

పరభావం దశాస్యస్య స్వపిత్రోస్సుతభావనాం
మునీనాందివ్యరూపంచదర్శయ న్రాఘవోఽప్యభూత్ ॥ ౯

త్రయోదశసర్గ ప్రారంభము.

౧ శ్రీరామచంద్రమూర్తి జననానంతరము నారదుడు లంకాపురికేగి రావణునిఁజూచి యతనిచే సన్మానింపఁబడి విశేషములేమియని యడుగఁబడి వాని సంతసమునకై కొన్ని విశేషములనుజెప్ప నారంభించెను.

౨ ఓ రావణుఁడా! శ్రీహరి నిన్ను జంపుటకు రఘువంశమున దశరథునకుఁ గౌసల్యయందు రాముడనుపేరుతో జన్మించెను. కాన నీవు జాగ్రతగా నుండుమనియెను. ఇవ్విధముగ నారదుడు రావణునితో జెప్పి దేవలోకమున కేగెను.

౩-౪ అనంతరము రావణుడు శ్రీరామునిఁ బరీక్షించుటకు వెంటనే భిక్షురూపముతో దశరథుని గృహమునకువచ్చి తన్నుజూచి యేడ్చుచున్న యాశిశురూపుడగు రామునిఁజూచి నారదమహర్షి మూలకముగ వ్యర్థముగవచ్చితినని యనుకొనుచు స్తోత్రపాఠకుఁడనియు నసత్యవాదియనియు నారదుని నిందించెను.

౫ (వాస్తవికమేమనగా" బాలుడగు రాముడు భిక్షురూపముతో వచ్చిన వానిని, రావణుడని తెలిసికొని తనమాయచే వానిని మోహింపఁ జేయుటకు సామాన్యశిశువువలె నేడ్చుచుండెను.

౬ ఇవ్విధముగ నేడ్చుచున్న బాలుఁడగు రాముని సామాన్యబాలునిగఁ దలచి మాయామోహితుఁడై తన లంకాపట్టణమునకేగెను.

౭-౮ భగవంతుఁడగు శ్రీహరి శిష్టరక్షణమునకై ధర్మస్థాపనమునకై రామరూపమున నవతరించెనని మునులు తెలిసికొని రామదేవునిఁ జూచుటకువచ్చి రామచంద్రుని దివ్యమంగళవిగ్రహరూపమును జూచి రాముని గుణములను గొనియాడుచు బ్రహ్మానందమునొంది తమ యాశ్రమములకేగిరి.

౯ రామచంద్రమూర్తి తనదర్శనమునకువచ్చిన మహర్షులకుఁ దనదివ్య రూపమును జూపి యానందింపఁజేయుచుఁ దనమాతాపితరులకుఁ బుత్త్రభావము సేయుచు రావణుడు పరీక్షార్థమై వచ్చినపుడు సామాన్యమానవశిశురూపముఁ జూపుచుండెను.

పురస్త్రియ స్సమాగత్య దృష్ట్వారామం మనోహరం
శ్లాఘయంత్యోగతాః కాశ్చిత్కౌసల్యానియతింముహుః ౧౦

శాయయిత్వా చ డోలాయాం లాలయిత్వా చ కాశ్చన
రామంశిశుంహ స్తతాశ్శై రోన్మదమానాయయుః స్త్రియః ౧౧

సర్వదా జలసంస్థం స్వం దేవ మంతః పురస్త్రియః
జలేన స్నాపయంతీశ్చ శ్రమం దృష్ట్వా జహాస సః॥ ౧౨

రామః క్రీడ న్మాతు రంకం గత్వా స్తన్యం పిబం స్తదా
ఊౕ, శబ్దేనచ భ్రాతౄణాం స్తన్యం దేహీత్యబోధయత్ ౧౩

మకర్యా వశగో భూత్వాఽవాఽవే తి రుదితం గజం
పురా రరక్ష యో దేవోఽద్యాఽవాఽవేతి రురోదసః॥౧౪

స్తన్యపానస్య కాలేఽపి సాపత్న్య మాతృమందిరం
నయేతి సంజ్ఞాం కృత్వా నై కుర్యాదాఽజనుతాత్మజః॥ ౧౫

ఆశ్చర్యరామాయణే బాలకాండే త్రయోదశస్సర్గ
స్స మా ప్తః.

చతుర్దశసర్గ ప్రారంభము.

౧౦-౧౧ పురస్త్రీలు కొందఱు వచ్చి లోకాభిరాముడగు రామునిఁజూచి యానందించి కౌసల్యాదేవియొక్క పూర్వపుణ్యమును గొనియాడుచు వెళ్ళుచుండిరి. మఱియుఁగొందఱు స్త్రీలు వచ్చి రాముని నుయ్యాలలోఁబరుండబెట్టి కరతాళధ్వనులుచేసి యాడించి సంతోషించుచు వెళ్ళుచుండిరి.

౧౨ ఎల్లప్పుడును జలమున శయనించెడిదేవుడగు తన్ను నంతఃపురస్త్రీలు జలముచేస్నానము చేయించుచుండగా వారిశ్రమనుజూచి యాశిశురూపముతోనున్న రాముడు నగుచుండెను.

౧౩ రాముడు విలాసముగ నాడుకొనుచు తిరిగి తల్లియొక్క తొడమీదఁ గూర్చుండి స్తన్యపానమును చేయుచు, తనసోదరులకుఁగూడ స్తన్యమునీయుమని ఊఁ, ఊఁ, యని సంజ్ఞను జేయుచుండెను.

౧౪ పూర్వము మొసలిచేఁబట్టుకొనఁబడి కావు కావుమని రోదనముఁ జేసిన గజేంద్రుని నే దేవుడు రక్షించెనో, యాదేవుడగు రాముడు కావు కావుమని యేడ్చుచుండెను.

౧౫ శిశురూపుడగు రాముడు స్తన్యపానముఁజేయు కాలమునను సవతితల్లు లింటికిఁ దీసికొని వెళ్ళుమని సంజ్ఞచేసి యేడ్చుచుండెను.

ఆశ్చర్యరామాయణమున బాలకాండమున, పదుమూడవసర్గము.

సమాప్తమయ్యెను.

చతుర్దశసర్గప్రారంభః.

* కాకో నామ్నా భుశుండస్తు కదాచిచ్చాఽజగామ సః
రామభక్తాగ్రణి రేత్య రామం తం సందదర్శ హ॥ ౧

రామం శష్కులిహస్తం తం ఖాదంతం చ పునః పునః
తం దృష్ట్వా బాలకం కాక ఇతి సందిగ్ధమానసః
కథమేష పరం బ్రహ్మ వేదేన పరిగీయతే॥ ౨

ఇతి సందిహ్య మనసా రామహస్తాచ్చ శష్కులీం
ఆకృష్య రథసోడ్డీనో రామో మాం కిం కరిష్యతి॥ ౩

సర్వాత్మా రామచంద్రోఽపి తస్య విజ్ఞాయ మానసం
యత్ర యత్ర భుశుండోఽపి తత్ర తత్రోర్ధ్వబాహుః ౪

రామం నిశామ్య కాకోఽపి శమనస్య గృహం గతః
అంతకో రామచంద్రస్య పురతో భాతి దండభృత్॥ ౫

---

* కాకభుశుండో నామ పురా కశ్చన మహర్షిః మహత్వాంతరేణ కస్యచిన్మహర్షేశ్శాపాత్ కాకోఽభవత్ స తదాపి రామభక్తాగ్రణీరనేకకల్పేభ్యస్తిష్ఠతీత్యనేకరామావతారపారదృశ్వేతి చ వాసిష్ఠరామాయణే దరీదృశ్యతే.

చతుర్దశసర్గ ప్రారంభము.

* ౧ రామభక్తాగ్రేసరుడగు కాకభుశుండుడు రామచంద్రునిఁజూచుటకు వచ్చి రాముని సందర్శించెను.

౨-౩ బాలుడగురాము డప్పుడెట్లుండెననగా చక్కిలము నోటిలోపెట్టుకొనితినుచుండెను. చక్కిలముగు దినుచుండిన యారామునిఁ గాకభుశుండుడు చూచి యితడెట్లు వేదవేద్యుడగు పరబ్రహ్మమగునని సందేహము కలిగి, యీరాముడు నన్నేమిచేయునో చూచెదనని వానిచేతిలోని చక్కిలమును లాగుకొని పైకెగిరి పారిపోవుచుండెను.

౪ సర్వాంతర్యామియగు, రామచంద్రుఁడును కాకభుశుండునిమానసమును దెలిసుకొని, కాకభుశుండుడు పారిపోవుచుండగాఁ దానును వెంబడించి యదలించుచుండెను.

౫ కాకభుశుండుడును తన్ను వెంబడించుచు వచ్చుచున్న రామునిఁజూచి భయపడి యమునిగృహమున కేగెను. అచ్చటను రామచంద్రమూర్తి సింహాసనమునందుండెను. యముడా రామునిముందు దండధరుడై నిల్చబడియుండెను.

---

౧ * కాకభుశుండుడు పూర్వమొక మహర్షియై యుండెను కాని "కాలాంతరముచే మఱియొక మహర్షిచే కాకియగునట్లు" శపింపబడెను. ఆకారణమువలన కాకిరూపముతోనుండెను. అట్లయ్యును రామభక్తిగలవాడును అనేకకల్పములనుండి యున్నవాఁడును, అనేక రామావతారములను జూచినవాఁడని వాసిష్ఠరామాయణమునఁ జెప్పబడినది.

శూలినో నగరం గత్వా రామం దృష్ట్వాఽతి వేగతః
ఉత్పపాత తత శ్చోర్ధ్వం స్వర్గలోకాయ వాయసః॥
తత్రాఽపి చా గ్రేహి గచ్ఛంతం బాలకం సందదర్శ సః॥
సత్యలోకం మనశ్చక్రే గంతుం కాకో భుశుండకః
తత్ర గత్వా శిశుం రామ మజపార్శ్వే దదర్శ సః ౬-౭-౮

స్వయం తు పర్వతాకారో దీర్ఘతుండో భయానకః
తదా రామో మహాతేజాః తార్క్ష్యం సస్మార వాహనం॥౯

స్మరణా ద్రామదేవస్య సంప్రాప్తో వినతాసుతః
ఖగాధిపం సమారుహ్య రామో ధావతి వాయసం॥ ౧౦

గరుడేన పునః కాకః పాతితః పృథివీతలే
భుశుండోఽపి భయావిష్ట స్తోత్రం సముపచక్రమే॥ ౧౧

నమ ఆద్యాయ బీజాయ శుద్ధాయ పురుషాయ తే
దర్శనార్థం మహిమ్న స్తే శిషుత్వ్యాకర్షణంకృతం॥ ౧౨

అహో భాగ్యం హి మే భూరి పాదస్పర్శో హి తే కిల
ముచ్యతాం ముచ్యతాం రామ దీనోఽహం కరుణానిధే
ఇతి విజ్ఞాపితో రామః భుశుండం ముముచే ప్రభుః॥ ౧౩౧౪

ఆశ్చర్యరామాయణే చతుర్దశస్సర్గ స్సమాప్తః

౬-౭-౮ అక్కడనుండి కాకభుశుండుడు కైలాసమునకు వెళ్ళుచుండగా వచ్చటను రాముడుండెను. అక్కడనుండి పైభాగమున స్వర్గమున కేగెను అచ్చటను తనకు ముందుభాగమున నడచుచున్న రాముని జూచి విభ్రమమునొంది సత్యలోకమునకు వెళ్ళగా నాలోకమునందు బ్రహ్మదేవుని పార్శ్వమున రాముడు కన్పడెను.

౯ అప్పుడు కాకభుశుండుడు పర్వతాకారము నధరించి పొడుగైన ముక్కు గలిగి భయంకరాకారుడై పరుగిడుచుండగా మహాతేజస్సు గల రాముడును తనవాహనమగు గరుడుని స్మరించెను.

౧౦ గరుడుడు రామునిస్మరణమాత్రముచేత రాగా, గరుడునెక్కి రాముడు కాకభుశుండుని వెంబడించెను. గరుడుడు కాకభుశుండునిఁ దన పాదములతోఁ దన్నపడవేయగా కాకభుశుండు డప్పుడు భయమొంది రామచంద్రుని స్తోత్రముచేసెను.

౧౧ ఓరామచంద్రప్రభూ! నీవు సమస్తజగత్కారణభూతుండవనియు, పరమపురుషుడవనియు, లోకముల కాదిభూతుడవనియు, నిష్కళంకుడవనియు, నెఱుగనిదిట్టినీకు నమస్కారము. నీమహిమను జూడఁ గలందులకు నీచేతిలోని చక్కిలమును నేను లాగుకొని పరుగిడితిని.

౧౨-౧౩-౧౪ ఓహో! నీపాదస్పర్శమా నాకయ్యెను - ఏమి నాభాగ్యము. రామప్రభో! నేను దీనుడను నీవు కరుణానిధివి, నాతప్పును మన్నించి నన్ను విడిచిపెట్టుము- విడిచిపెట్టుము, అని కాకభుశుండుడు తన్ను బ్రార్థింపగా రాముడు కరుణించి తనభక్తుడగు కాకభుశుండుని విడిచెను.

ఆశ్చర్యరామాయణమున బాలకాండమునఁ బూర్వభాగమున పదునాల్గవసర్గము ముగిసెను.

పంచదశసర్గప్రారంభః

రాజా దశరథో రామం శ్యామసుందరవిగ్రహం
పాదయో స్స్వర్ణకటకం దధానం మణినూపురం॥ ౧
కంఠాభరణసంయుక్తం ముక్తాహారవిరాజితం
కరయో ర్వలయద్వంద్వం దధానం చాఽంగదే భుజే॥ ౨
తథా వ్యాఘ్రనఖం చోరఃస్థలే స్వర్ణపరిష్కృతం
గజముక్తాం చ నాసాయాం కర్ణయోః కుండలే శుభే॥ ౩
అలకై రావృతముఖం బిందునా చాఽంజనేన చ
ఈదృశం బాలకం చాఽంకే నివేశాఽనందవాం స్థితః॥ ౪
ఏతస్మి న్నంతరే దేవగంధర్వా స్తు సమాగతాః
స్త్రియోదశరథస్యాఽపి స్వస్వపుత్త్రి సమన్వితాః
తేన గానం కారయిత్వా ముముచు స్సకలా స్తదా॥ ౫
కించిత్కాలం తు గంధర్వః గానం కృత్వాదివం పునః
గంతుకామోఽభవత్తే చ బాలకా రురుదు ర్మహుః॥ ౬
తదా తం కైకయీ క్రుద్ధా వాక్య మేత దువాచ సా
బాలకా న్మోహయిత్వా నః కుత్ర యాస్యసి కైతవ॥
ఇంద్రోఽస్మాకం గృహే గాతుం త్వాం విషేన్స్యతినో కదా।
తథాకుర్యా ద్యది మదా తీవ్రడిత్తోఽథః పతిష్యతి॥
అథ సా బాణ మానీయ ప్రక్షిప్య నృపతేః పురః
బాణే పత్రం సమావేష్ట్య చేంగ్లోకం చ ప్రేమయ॥
గంధర్వోఽత్ర యథా తిష్ఠేత్ తథా కుర్యాచ్ఛ్వపుత్రవాః॥

పంచదశసర్గ ప్రారంభము.

౧-౨-౩-౪-పాదములయందు బంగారపు కడియములును, మణులగజ్జెలును, కంఠమునందు ముత్యాలహారములు చేతులయందు గంకణములు, బాహువులయందు బుజబందులు, వక్షస్థలమునందు బంగారపు పులిగోరు, మాకన్నెన మంచిశుద్ధముత్యము, కర్ణములయందుఁ గుండలములు, ముఖమున ముంగురులు, కస్తూరీతిలకమును ఈ మొదలగునాభరణములచే నొప్పుచు దివ్యమంగళవిగ్రహము గలిగియున్న రామునిఁ దన తొడమీఁదఁగూర్చుండబెట్టుకొని యొకదినమున దశరథుడు సంతోషముతో నుండెను.

౫ ఆట్టిసమయమున నింద్రలోకమున గానముచేయు నొకగంధర్వుడు దశరథునిగృహమునకురాగా దశరథపత్నులు మువ్వురునుతమపుత్రులతో గూడినవారలై యాదేవగంధర్వునిచే సంగీతమును బాడించి యందఱును సంతోషించిరి.

౬ అనంతరము దేవగంధర్వుడు కొంతకాలము సంగీతమును బాడి వెళ్ళబోవగా, బాలురు, సంగీతమును బాలించిన కారణముచే నేడ్వనారంభించిరి.

౭-౮-౯-౧౦ అప్పుడు కైకేయి కోపించినదై దేవగంధర్వునితో నిట్లు పలికెను; ఓధూర్తుడా! మాపిల్లలను నీసంగీతముచే మోహింపజేసి, యెచ్చటకు వెళ్ళెదవు? మాప్రభువగు దేవేంద్రుడైనను మాగృహమునందు నీవు గానముచేయుటకు యెప్పుడును నడ్డుపెట్టడు. ఒకవేళ మదముచే నతఁడు నిషేధించినచో నధఃపతితుఁడు కాగలడని దేవగంధర్వునితో కైకేయి చెప్పి యనంతరము ధనుర్బాణములను దెచ్చి దశరథునిముందుంచిఁ యోనాథా! దేవేంద్రుడీగంధర్వుని చటమందునట్లు చేయవలసినదిగా నొకయుత్తరమును వ్రాసి, బాణమునకుఁ గట్టి యింద్రుని సమీపమునకుఁ బంపుము (ఈవిధముగ కైకేయి దశరథునితో జెప్పెను.)

వాక్యం రాజ్ఞ్యా స్సమాశ్రుత్య తథా చక్రే చ తద్వశః
శక్రస్యచ పదాతాఽగ్రే సురాణాంపశ్యతాం చ సః
బాణాక్షరం విలోక్యాఽశు దూత మప్రేషయ చ్చ సః॥ ౧౧౫

అయోధ్యా మాగతో రాజ్ఞా ప్రాహ దూతో శచీపతేః ౧౨

సర్వే త్వదీయాగంధర్వా దేవా శ్చాఽపి మహాప్రభో
యదవాఽజ్ఞా భవే ద్రాజన్ ద్వారపాలా భవేమహి
ఇతి త్వయా వదే త్యస్య ప్రేషయామాస మాం పునః॥ ౧౩౫

ఇత్యుక్త్వా దేవదూతోఽపి దివం గత్వాఽవదచ్చ తం
బాలానా న్లాలయ న్నాస్తే గంధర్వస్తు తదాజ్ఞయా॥ ౧౪౫

అథ క్రీడంతి తే సర్వే మాతృభిః పరిరక్షితాః
శ్రీరామో బాలరూపేణ భ్రాతృభి స్సహ సుందరః
జానుభ్యాం సహ పాణిభ్యాం ప్రాంగణే విచచార హ॥౧౫-౧౬

రత్నస్తంభేషు మత్వా స్వం ద్వితీయం ప్రతిబింబితం
తస్యాఽననే స్వం సంయోజ్య చోచ్చైః కూజతి రాఘవః॥౧౭

జలపాత్రే రాఘవ స్తు చంద్రబింబం విలోక్యసః
గ్రహణే తస్య హస్తం తు జలే చ కురుతే ప్రభుః॥ ౧౮

౧౧½ దశరథుడు కైకేయి యొక్క వాక్యమును విని యవ్విధముగ పత్రికను వ్రాసి బాణమునగట్టి యాబాణమును విడువగా నాబాణము వెళ్ళి యింద్రుని సమీపమున దేవతలు చూచుచుండగఁ బడెను ఇంద్రుడును బాణమునకుఁ జుట్టబడిన పత్రికలోని సమాచారమును జూచి వెంటనే దూతను దశరథుని సమీపమునకుఁ బంపెను.

౧౨-౧౩½ దేవేంద్రుని దూతయును శీఘ్రముగ నయోధ్యకు వచ్చి దశరథునితో దేవేంద్రుని వాక్యములను జెప్పెను. ఓ రాజా! దేవతలు గంధర్వులు మేమందఱము నీ పరిచారకులము; నీ యాజ్ఞయైనచో ద్వారపాలకులుగ కూడ నుండెదమనియు దేవగంధర్వుని నిచ్చుటనే యుంచుకొనుమనియు మా దేవేంద్రుడు మీతో జెప్పుమని నన్ను బంపెను. (అని దేవదూత దశరథునితోఁ జెప్పెను)

౧౪½ ఇవ్విధముగ దేవదూత దశరథునితో జెప్పి స్వర్గమునకు వెళ్ళి యావద్వృత్తాంతమును దేవేంద్రునితోఁ జెప్పెను. ఇంద్రుని యాజ్ఞాప్రకారము దేవగంధర్వుఁడును గానము చేయుచు బాలకులను సంతోషపెట్టుచు దశరథుని గృహమునందే యుండెను.

౧౫-౧౬ అనంతరము బాలురందఱు తమతల్లులచే రక్షింపఁబడుచు నాడుకొనుచుండిరి. సుందరుడైన శ్రీరాముడు బాలరూపముతోఁ దన సోదరులతోఁ గూడ మోకాళ్ళతో ప్రాకుచుఁ జేతులతో దేకుచు మూఁగిలియందు విహరించుచుండెను.

౧౭ రాముడు రత్నవికారమైన స్తంభములయందుఁ దన ప్రతిబింబమును జూచి యా ప్రతిబింబమునందు ముఖమునుంచి బిగ్గరగా కేకవేయుచుండెను.

౧౮ శ్రీరాముడు జలపాత్రయందుఁ బ్రతిఫలించిన చంద్రబింబమును జూచి దానినిఁ బట్టుకొనుటకుఁ దనహస్తమును నీటిలో బెట్టుచుండెను.

పంజరస్థం శుకం దృష్ట్వా కురుతే తత్ర తర్జనీం
సారికా యత్ర రణతి కర్ణం దత్త్వా శృణోతి సః॥ ౧౯

రామచంద్రం తు కౌసల్యా చాలనం శిక్షతే ముహుః
రామస్య దక్షిణం బాహుం పాణినా గృహ్య భామినీ॥ ౨౦

మాతృపాణిం సమాలంబ్య మందం మందం చ చాలనః॥ ౨౦½

కౌసల్యా తస్య రామస్య దంతపంక్తిం నిరీక్ష్య సా
కుందముక్తాసమాకారాం జిహ్వాం బంధూకసన్నిభాం॥ ౨౧½

ఓష్ఠం సిందూరసంకాశం కపోలౌ చేంద్రనీలభౌ
తిలకం మృగనాభస్య ముఖే వీక్ష్య ముమోద సా॥ ౨౨½

లక్ష్మణో రామచంద్రేణ శత్రుఘ్నో భరతేన చ
ద్వంద్వీభూయ చరంతౌ తౌ పాయసాంశానుసారతః॥ ౨౩½

ఇంద్రనీలనిభో రామః చిక్రీడే బాలకై స్సహ
కందుకం చ కరే గృహ్య వీథిం వీథిం చ సంచరన్
ఉచ్చాల్య కందుకం ప్రోచ్చైః బిభర్తి స్మ స్వపాణినా
దూరే క్షిప్య వేగేన పతంతం ధావతి ద్రుతం
గృహీత్వా కందుకం వేగాత్ శీఘ్రం రామాయచార్పయన్
కోలాహలం తు బాలానాం శృణ్వంతి జనతా స్తదా
౨౪-౨౫-౨౬½

క్రీడిత్వా నగరే బాలాః పునరాయాంతి బాలకాః
తదా బాలాశ్చ తే సర్వే ప్రాతరుత్థాయ వై పునః
రామస్యనికటే సర్వే సమాయాంతి స్మ నిత్యశః॥ ౨౭-౨౮

౧౯ పంజరములోనున్న చిలుకనుజూచి రాముడాపంజరములోఁ దన వ్రేలినిఁ బెట్టుచుండెను. గోరింక మధురముగ ధ్వనిచేయుగాఁ జెవి నుంచి రాముడు వినుచుండెను.

౨౦ కౌసల్య, రామునికుడిచేతినిఁ దనహస్తముచే గ్రహించి నడకను మాటిమాటికి నేర్పుచుండెను.

౨౦½ రాముడును తనతల్లిచేతి నాధారముగాఁ జేసికొని మెల్లమెల్లగ నడచుచుండెను.

౨౧-౨౨½ మల్లెమొగ్గలవలెను ముత్తెములవలెను నొప్పుచున్న రాముని దంతపంక్తిని, బంధూకపుష్పములవలె నెఱ్ఱగానున్న రాముని నాలుకను, గంగసింధూరముతో సమానముగానున్న పెదవిని, ఇంద్రనీలముతో సమానమైన కాంతి గలిగియున్న చెక్కిళ్ళను, రాముని ముఖమునందలి కస్తూరీతిలకమును కౌసల్యచూచి యానందము నొందుచుండెను.

౨౩½ లక్ష్మణుడు రామునితోడను శత్రుఘ్నుడు భరతునితోడను ప్రాణ సాంగాను. సారముగ జంటలుగా సంచరించుచుండిరి

౨౪-౨౫-౨౬½ ఇంద్రనీలమణితో సమానమైన యాకారముగల రామచంద్రమూర్తి, బాలురతోఁగూడ నాడుకొనుచుండెను. బంతినిఁ దన చేతితోఁబట్టుకొని ప్రతివీధిని సంచరించుచు బంతిని నొకప్పుడు పైకియెగరవేసి తనచేతితో దానినిఁబట్టుకొనుచు నొకప్పుడు బంతిని దూరముగావిసరి క్రిందపడుచున్న బంతినిఁబట్టుకొనుటకుఁ దాను గూడ వేగముగఁ బరుగిడుచుండెను. మఱియుఁ రామునిచే నెగురవేయబడినబంతిని బాలురు పట్టుకొనివచ్చి రామునికిచ్చుచుండిరి. ఈబాలురకోలాహలమును పురవాసులువినుచు నానందించుచుండిరి.

౨౭-౨౮ ఈప్రకారముగఁ బ్రతిదినమున, రాముడు మొదలగు బాలురు ఇతరబాలురతోఁగూడ నాడుకొనుటకు వెళ్ళి తిరిగివచ్చుచుండిరి. ఇతరబాలురందఱును ప్రాతఃకాలముననే లేచి రాముని సన్నిధానమునకు వచ్చుచుండిరి. (ఇవ్విధముగ బాలక్రీడలతో రామాదులుండిరి

ఉపనీతావసిష్ఠేన గురోరాశ్రమవాసినః
అవిప్లుతబ్రహ్మచర్యాశ్చత్వారో రాఘవాదయః
* చతుర్దశసు విద్యాసు కుశలాశ్శీఘ్రకాలతః
స్నాతకవ్రతకర్మోపితే సర్వే చక్రు రంజసా॥ ౨౯-౩౦

ఇత్యాశ్చర్యరామాయణే బాలకాండే పూర్వభాగే
పంచదశసర్గస్సమాప్తః

శ్లో॥ మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే। చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళం॥

శ్రీదణపతనకృతాం సర్వమంగళానిభవంతు.

శ్రీరామచంద్ర చరణకమల సేవాతత్పరేణ విశ్వామిత్ర
గోత్రజేన రామాయణ తీర్థేత్యాఽభిరుదాంకితేన
లక్కావఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రిణా సంగ్ర
థితే ఆశ్చర్యరామాయణే బాలకాండే
ప్రథమభాగ స్సమాప్తః.
శ్రీ రా మా ర్ప ణ మ స్తు.

---

* చతుర్దశ విద్యాస్వరూపమాహ మనుః- పురాణన్యాయ మీమాంసా ధర్మశాస్త్రాంగమిశ్రితాః। వేదాస్థ్సానాని విద్యానాం। ధర్మస్యచచతుర్దశ॥ ఆయుర్వేదంధనుర్వేదంగాంధర్వం చార్థశాస్త్రకం।మిళిత్వాష్టాదశాఽభూవన్విద్యా ఇతివదంతి చ॥ ఉపపురాణాని పురాణేష్వంతర్గతాః, పూర్వమీమాంసా, మీమాంసాంతర్గతా వేదాంతశాస్త్రం మహాభారతరామాయణాదికం సాంఖ్యపాతంజల్యాదికంచ భిన్నమార్గతః పురుషార్థసాధకత్వాద్ధర్మశాస్త్రేష్వంతర్భావ ఇతిజ్ఞేయః.

* ౨౯౯-౩౦౪ అనంతరము రాముడు మొదలగు బాలురు క్రమముగా వృద్ధి నొందిరి. పిమ్మట వసిష్ఠునిచే నుపనయనములు చేయింపఁబడినవారలై గురుకులవాసముచేసి బ్రహ్మచర్యమును యథావిధిగ జరుపుచుఁ బదు నాలుగువిద్యలయందుఁ గొలది కాలములోనే పాండిత్యమును సంపాదించి స్నాతకవ్రతమును (అనగా విద్యాసమాప్తివ్రతమును) జేసికొని గృహమునకు వచ్చిరి.

ఆశ్చర్యరామాయణమున బాలకాండమున పూర్వభాగమున
పదునైదవసర్గ ముగిసెను.

మొదటి భాగము—సంపూర్ణము.

పదునాలుగువిద్యల స్వరూపమును మనువు వివరించియుండెను. పురాణములు, న్యాయశాస్త్రము, మీమాంసాశాస్త్రము, ధర్మశాస్త్రము వేదములు (4) వేదాంగములు (6) మొత్తముపదునాలుగు విద్యలని చెప్పబడినవి. ఆయుర్వేదము, ధనుర్వేదము, గాంధర్వము అర్థశాస్త్రము, కలిసి పదునెనిమిది విద్యలని చెప్పబడెను. ఇతరములైనవి వీనిలోనే యంతర్భూతములు (ఎట్లన) ఉపపురాణములు పురాణములలోను, పూర్వమీమాంస, మీమాంసాశాస్త్రములోను, మహాభారతము రామాయణము సాంఖ్యము పాతంజలి మొదలగునవన్నియు వేర్వేఱు మార్గములతో పురుషార్థసాధకములైనందున ధర్మశాస్త్రాంతర్గతములని యెఱుగనగు.